ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
7-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 248, పేజీలు : 10+6 వెల : 6.50

## ఖర్గే, రాహుల్‌ను కలిసిన శరద్‌పవార్

టీచర్‌పై కాల్పులు జరిపిన విద్యార్థులు 5లో

# 'ఉగ్రహింస' తగ్గుముఖం

### రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా అడుగులు

### పేదరిక నిర్మూలన దిశగా చర్యలు, ఢిల్లీ సమావేశంలో సిఎం జగన్


శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వామపక్ష తీవ్రవాద ఉద్యమాన్ని నియంత్రించే దిశలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్ననట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మావోయిస్టుల కదలికలు పసిగట్టి, వారి చర్యలను నియంత్రించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గతంలో తమ రాష్ట్రంలో ఐదు జిల్లాలో విస్తరించిన మావోయిస్టు కార్యకలపాలు ఇప్పుడు సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యాయన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సీఎం జగన్ రెండవ రోజు పర్యటన జరుగుతుంది, ఇందులో భాగంగా శుక్రవారం కేంద్ర అంతరంగిక(హోం)శాఖా మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో వామపక్ష తీవ్రవాద నిర్మూలన సదస్సులో సీఎం జగన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏపీలో వామపక్ష తీవ్రవాద ఉద్యమ ప్రభావ నియంత్రకు తీసుకున్న చర్యలుపై సీఎం జగన్ మాట్లాడుతూ లెఫ్ట్ వింగ్ టెర్రరిజం(ఎల్‌డబ్ల్యుటీ) ప్రాంతాల్లో హింసాత్మక సంఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా, పారదర్శకంగా, త్వరిత గతిన అందజేయడం కోసం తాము మావోయిస్టు ప్రభావిత ఆవాస ప్రాంతాల్లో 897 గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు. స్థానికులకు ఆ సచివా లయాల్లో 10మందికి ఉద్యోగులు, ప్రతి 50 గృహాలకు ఒక వాలంటీర్ ఉన్నా రన్నారు. ప్రభుత్వచర్యలు కారణంగా ఎల్‌డబ్ల్యుటీ కేడర్ బలం 2019-2023 మధ్య 150 నుండి 50కి తగ్గిందన్నారు. పొరుగు రాష్ట్రా మధ్య పటిష్టమైన సమన్వయాన్ని నిర్ధారించడానికి, నాలుగు రాష్ట్రాల అధికారులతో కూడిన జాయింట్ ట్యాస్‌ఫోర్సు లు ఏర్పాటు చేసామన్నారు. తీవ్రవాదాన్ని ఎదుర్కొవడానికి స్థిరమైన అభివృద్ధి, సామాజిక-ఆర్థిక పురోగతి కీలక పరిష్కారాలు అవసరమన్న విషయాన్ని తమ ప్రభుత్వం గుర్తించి ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. 2020-21 నుంచి ఆపరేషన్ పరివర్తన్‌లో భాగంగా, ఏపీ పోలీసులు 9,371 ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేసారన్నారు. 224 కేసులు నమోదు చేసామన్నారు. 3.24లక్షల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని తగుల బెట్టినట్లుల వివరించారు. 141 మంది నిందితులను అరెస్ట్ చేసామన్నారు. ఏఓబీ ప్రాంతాల్లో గంజాయి పంటను ధ్వంసం చేయడంతో మావోయిస్టులకు నిధులు భారీగా నిలిచిపోయాయన్నారు. ఈ నిరంతర ప్రయత్నాలువల్ల 2022 గంజాయి సాగు 1500 ఎకరాలకు తగ్గిందని, ప్రస్తుత సంవత్సరం అంటే 2023లో అది కేవలం 45 ఎకరాలకు తగ్గిందన్నారు. గంజాయి సాగు చేసే గిరిజనుల ఆలోచనల్లో మార్పు తీసుకుని రావడానికి, పోలీసులు, జిల్లా యంత్రాంగం కాఫీ, నిమ్మ, జీడీ, తీపి నారింజ, కొబ్బరి, చింత పండు, సిల్వర్ ఓక్ వంటి గిరిజనులను సంప్రదించి ప్రత్యామ్నాయ పంట మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. అటవీ ప్రాంతాల్లో అర్హులైన 1.54లక్షల మంది గిరిజన రైతులకు 3.23లక్షల ఎకరాల మేరకు ≫2

## వామపక్ష తీవ్రవాదాన్ని రెండేళ్లలో నిర్మూలిస్తాం

### మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 17,600 కి.మీ రహదార్ల నిర్మాణం

### న్యూఢిల్లీ సదస్సులో కేంద్రహోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ/విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో మరో రెండేళ్లలో వామపక్ష తీవ్రవాదాన్ని సమూలరీతిలో నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. ఉగ్రవాదం, తీవ్రవాదం ఈ రెండు ≫2



## ఇరాన్ మానవ హక్కుల పోరాట యోధురాలు నర్గెస్‌కు నోబెల్ 'శాంతి'

**ఓస్లో, అక్టోబరు 6:** ఇరాన్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త నర్గెస్ మొహమ్మదికి 2023 సంవత్సరానాకి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి వరించింది. ఇరాన్‌లో మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా, మానవ హక్కులు, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ కోసం కొన్నేళ్లుగా ఆమె చేస్తున్న పోరాటానికి ఈ అవార్డును అందజేస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. నోబెల్ బహుమతి గెలిచిన 19వ మహిళ అయిన నర్గెస్ ప్రస్తుతం జైలులో ఉన్నారు. 'హక్కుల కోసం ఆమె చేస్తున్న పోరాటంలో ఎన్నోసార్లు కఠినసవాళ్లు ఎదురయ్యాయి. అయినా ఆమె వెనకడుగు వేయలేదు. 13 సార్లు అరెస్టయ్యారు. ఐదుసార్లు జైలుకు వెళ్లారు.' అని నోబెల్ కమిటీ తెలిపింది. మహిళలపై ఆంక్షలు విధించే ఇరాన్‌లో మహిళల హక్కులపై నర్గెస్ చదువు కున్న రోజుల నుంచే గళం విప్పారు. ఇంజినీరింగ్ చదివి కొంతకాలం కాలమిస్ట్‌గా పలు వార్తాపత్రికల్లో పని చేశారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత షిరిన్ ఇబాది స్థాపించిన డిఫెండర్స్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సెంటర్‌లో 2003లో చేరారు. ఆ తర్వాత ఆ సంస్థ ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. 1998లో ఇరాన్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు తొలిసారి అరెస్టయి జైలు వెళ్లారు. అయితే జైళ్లలో ఉంటూనే మహిళా హక్కులపై ఉద్యమం కొనసాగించారు. 2022 సెప్టెంబరులో హిజాబ్ ధరించనందుకు మాసా అనే యువతిని అరెస్టు ≫2

# దొంగ కేసులతో జైల్లో పెట్టారు..

### వ్యవస్థలను మేనేజ్ చేయడం జగన్‌కు బాగా తెలుసు

### రేపు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

### త్వరలోనే టిడిపి- జనసేన జాయింట్ యాక్షన్ కమిటీ

### చంద్రబాబుతో ములాఖత్ అనంతరం మీడియాతో లోకేష్


శుక్రవారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతున్న లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 6, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం చేస్తున్న తప్పులను బయటపెట్టి ప్రజల తరుపున పోరాడుతున్నందుకే దొంగ కేసులు పెట్టి వ్యవస్థలను మేనేజ్ చేసి 28 రోజులుగా చంద్రబాబును జ్యుడిషియల్ రిమాండ్ లో ఉంచారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. రాజమహేంద్రవరం లోని కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో నారా లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి శుక్రవారం సాయంత్రం ములాఖత్ అయ్యారు. అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. పోలవరం నిర్మాణం, యువత ఉద్యోగాల కోసం పరిశ్రమలు, ఏపీ జలాల కోసం జగన్‌ను నిలదీసినందుకు, ఇసుక, మద్యం దందా గురించి ప్రశ్నించినందుకే చంద్రబాబుపై లేని ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టారన్నారు. స్కిల్ కేసులో ఈ ప్రభుత్వం మొదట రూ. 3వేల కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. తర్వాత రూ.371 కోట్లు అంటున్నారు. మరో వారం పోతే ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని తేలిపోతుందన్నారు. అవినీతి చేయాల్సిన అవసరం మాకు లేదని 1992 నుండి 2013 వరకు భువనేశ్వరి, 2013నుండి బ్రాహ్మణి హెరిటేజ్ బాధ్యతలు చూస్తున్నారని మేము సంపాదించుకున్న దాంతోనే పార్టీని నడుపుతూ రాజకీయం చేస్తున్నామని మా తల్లి మాజీ సీఎం ఎన్టీఆర్ కూతురు మాజీ సీఎం చంద్రబాబునాయుడు భార్య అయినా ఏనాడూ బయటకు రాలేదు కానీ మా కుటుంబాన్ని ఈ సైకో జగన్ రోడ్డుపైకి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించినా నమ్ముకున్న సిద్ధాంతం కోసం పనిచేస్తామన్నారు. ప్రజల తరుపున పోరాడుతున్నందుకే చంద్రబాబుపై కక్షపూరితంగా కేసులు బనాయించారన్నారు. 14 ఏళ్లు సీఎంగా, 14ఏళ్లకు పైగా ప్రతిపక్ష నేతగా నిరంతరం ప్రజలకు సేవ చేసిన వ్యక్తి చంద్రబాబు. హైదరాబాద్ లోని సైబరాబాద్‌కు పునాది వేశారు. పోలవరంలో 72శాతం పూర్తవ్వడానికి చంద్రబాబే కారణమన్నారు. ఏపిలో లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. అలాంటి వ్యక్తిపై వ్యవస్థలను మేనేజ్ చేసి 28రోజులుగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంచడందారుణమన్నారు. న్యాయమందడం ఆలస్యం కావొచ్చుకానీ అంతిమంగా న్యాయమే గెలుస్తుందన్నారు. న్యాయం మావైపే ఉందని లోకేష్ అన్నారు.

**మా ఎకౌంట్లన్నీ పారదర్శకమే:** 1992లో చంద్రబాబు హెరిటేజ్ కంపెనీ పెట్టారు. దాని ద్వారా వచ్చిన డబ్బులతో మేం రాజకీయం చేస్తున్నాం. పదేళ్లుగా మా ఆస్తులు ప్రకటిస్తున్నాం. మాకున్న ప్రతీ ఎకరా, ప్రతీగజం, ప్రతీ రూపాయి వివరాలు ప్రజల ముందు పెట్టాం. ఏనాడూ ఈ ప్రభుత్వం మేం చూపుతున్నవి తప్పని నిరూపించలేకపోయింది. నిరూపిస్తే మా ఆస్తులన్నీ రాసిస్తామని కూడా చెప్పాం. అయినా నిరూపించలేదు. షెల్ కంపెనీలకు డబ్బులు మళ్లించారని తప్పుడు ఆరోపణలు చేశారు. టిడిపికి ఒక పద్ధతి, క్రమశిక్షణ ఉన్నాయి. ఎన్టీఆర్ నుండి చంద్రబాబు వరకూ పద్ధతిగా నడిపిస్తూ వచ్చాం. ఆనాడు చంద్రబాబు ఒక్క చిటికేసి ఉంటే ఈ పిచ్చి జగన్ రోడ్డుపై తిరిగి పాదయాత్ర ≫2



## ఏపి హైకోర్టులో తొలి తెలుగు తీర్పు

### రెండు సివిల్ కేసుల్లో తీర్పు చెప్పిన జస్టిస్ మన్మధరావు

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో రెండు సివిల్ కేసుల్లో తొలిసారిగా తెలుగులో తీర్పువెలువడింది. స్థానిక భాషలో తీర్పులు ఇవ్వవచ్చునని సుప్రీంకోర్టు ఇటీవల స్పష్టం చేసింది. ఈక్రమంలో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తి జస్టిస్ మన్మధరావు రెండు సివిల్ కేసుల్లో తెలుగు తీర్పును చదివి విన్పించారు. ఉమ్మడి ఏపీహైకోర్టునుంచి విడివడి ఏపీలో హైకోర్టు ఏర్పడిన తరువాత తెలుగులో ఒక న్యాయమూర్తి తీర్పును వెల్లడించడం ఇది తొలిసారి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అప్పటి ప్రధానన్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ తెలుగులో తీర్పును వెలువరించారు. ప్రత్యేకించి ఏపీలో తెలుగులో తీర్పు వెలువడం ఇదే ప్రథమం అని న్యాయవాదులు చెబుతున్నారు. తీర్పులు ప్రాంతీయ భాషల్లో ఉండటం వలన ఫిర్యాదుదారులు, ఇతరులు వాటిని సారాంశాన్ని సులభంగా గ్రాహ్యం చేసుకుంటారని ఇటీవల సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ న్యాయవాదుల సమ్మేళనంలో ఈ విషయం కీలక ప్రస్తావించబడింది.

# ఎన్‌డిఏతోనే ఉన్నాం

### బిజెపితో సత్సంబంధాలు కొనసాగుతున్నాయి: పవన్



**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ స్వతంత్ర భావాలున్న పార్టీ అని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. పార్టీ కొన్ని నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఎవ్వరిని సంప్రదించాల్సిన అవసరంలేదన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్‌ను గద్దెదించాలంటే ఆయన ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూడాలన్నదే తమ అభిమతం అన్నారు. తాము ఎన్డీఏ నుంచి బయటకు రాలేదని, బిజెపితో సత్సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఏపీ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందన్నారు. శుక్రవారం ఆయన జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ టీడీపీ, బీజెపీ, ప్రభుత్వ వ్యతిరేక పక్షాలతో పొత్తులకు వెళ్ళాలనుకుంటున్నామన్నారు. ఈ విషయాన్ని మొదటి నుంచి తాము చెబుతున్నామన్నారు.

ఇదే విషయాన్ని నేరుగా బిజెపితో చేప్పేందుకు ఢిల్లీ వెళ్ళాలన్నారు. అయితే బిజెపి నాయకత్వం జీ20 సదస్సు బీజీలో ఉందన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన నేపథ్యంలో తాము తమ పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా టీడీపీతో పొత్తును ప్రకటించామన్నారు. ఈ విషయాన్ని బిజెపి అధిష్టానానికి తెలియజేస్తామన్నారు. బిజెపితో పొత్తు పోయిందని వైకాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారన్నారు. పోత్తులపై ఎవ్వరికి చెప్పాల్సిన పనిలేదన్నారు. ప్రజలకు పొత్తుల విషయం తెలియపరుస్తామన్నారు. తాను ఎక్కడి నుంచి పోటీ చేయాలన్నది తన స్వీయ నిర్ణయ మన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఐఏఎస్‌లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి లేదన్నారు. కన్సాలిడేటెడ్ ఫండ్ ద్వారా ఐఏఎస్‌లకు జీతాలు వస్తాయి. ఐఏఎస్‌ల జీతాలు మళ్ళించారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన అన్నారు. రాజ్యాంగ ఉల్లంఘన అధికారపార్టీ నేతలకు సహజ గుణంగా మారిందన్నారు. అసమర్ధ ప్రభుత్వ పాలనతో సమస్యలు లేవనెత్తితే దాడులు చేస్తున్నారన్నారు, తెలంగాణలో బిజెపితో తమ పార్టీ ఉంటుందన్నారు. టీడీపీతోను కలిసి పోటీ చేస్తామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాయక ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. సీఎం జగన్ ఢిల్లీకి కేసులు మాఫీ చేయించుకుంటానికి వెళ్ళారని, కొబ్బరి బోర్డు, జీడీపప్పు బోర్డు విషయంలో కేంద్రం ఆమోదం తీసుకుని రావాల్సి వుందన్నారు.



## చంద్రబాబు బెయిలు, సిఐడి కస్టడీ పిటిషన్లపై తీర్పు రిజర్వు

### సోమవారం వెల్లడికానున్న తీర్పు

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్. సీఐడీ కస్టడీ పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టులో వాదనలు ముగిసాయి. ఈ కేసులో తీర్పును కోర్టు రిజర్వు చేసింది. ఈ నెల 9వ తేది సోమవారం తీర్పును వెల్లడిస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నేరాభియోగాలను ఎదుర్కొంటున్న ఏపీ అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. ఇప్పటికి ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ వ్యవధిని మూడు పర్యాయాలు పెంచింది. ఈ క్రమంలో చంద్రబాబుకు ఈ కేసులో ఎటువంటి నేరం చేయలేదని, ఆయనకు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వాదనలువ విన్పిస్తూ వచ్చారు. ఆయనను ఏసీబీ కోర్టు ఇప్పటికే రెండు రోజులపాటు సీఐడీ కస్టడీకి ఇచ్చింది. ఈ కస్టడీ సమయంలో చంద్రబాబు సహకరించలేదని, ఆయనను మరో అయిదురోజులు కస్టడీకి అనుమతించాలని సీఐడీ ఏసీబీ కోర్టులో పిటిషన్ వేసింది. వీటితో పాటు చంద్రబాబుపై మరో రెండు కేసుల్లో సీఐడీ ఏసీబీ కోర్టులో పీటీ వారెంటు దాఖలు చేసింది. ఈ క్రమంలో శుక్రవారం ఏసీబీ కోర్టు చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సీఐడీ తరపున ఎఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.

వారు తమపరిధిలో వివిధంశాలను ఉటంకిస్తూ కోర్టులో వాడి, వేడి వాదనలు విన్పిం చారు. ఒక దశలో ఉభయపక్షాల న్యాయవాదుల నడుమ స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. అయితే అది వృత్తిపరమైన అంశంగా ఇరువురు భావిం చడంతో వాదనలు ముందుకు కొనసాగాయి. ఈ క్రమంలో ఇరువురి వాదనలను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి విని, నమోదు చేసుకున్నారు. ఈ కేసులో వాదనలు ముగిసినట్లు తెలిపారు. బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషనులపై సోమవారం తీర్పు వెల్లడిస్తామని తెలిపారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలకు

# తిరుమల ముస్తాబు

### 15 నుంచి 23 దాకా నిర్వహణ

### ధ్వజారోహణం, అవరోహణం ఉండవు..

### 17నుండి 19వరకు దాతలకు గదులు ఇవ్వరు..



**తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** అధిక మాసం రావడంతో ఈ ఏడాది వేంకటేశ్వరస్వామికి రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, ఇందులో రెండవది ఈనెల 15వతేదీ నుండి 23వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవని, 14వతేదీ రాత్రి అంకురార్పణ జరుగుతుందన్నారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 19వతేదీ గరుడసేవ, 20వతేదీ సాయంత్రం పుష్పకవిమానం, 22న స్వర్ణరథం, 23న చక్రస్నానం నిర్వహిస్తామన్నారు. శుక్రవారం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు ఇఒ ధర్మారెడ్డి భక్తులనుద్దేశించి తిరుమలలో విశేషాలు వెల్లడించారు. గతనెలలో 18వతేదీ నుండి 26వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. అదే స్ఫూర్తితో నవరాత్రి బ్రహ్మోత్సవాలను జరిపించి, భక్తులకు సంతృప్తికర సేవలందిస్తామన్నారు. ఉదయం వాహనసేవలను 8గంటలకు ప్రారంభిస్తామని, రాత్రి వాహనసేవలు 7గంటలకు మొదలవుతాయన్నారు. గరుడసేవరోజురాత్రి7గంటలకు వాహనం బయలుదేరినా12గంటల వరకు మాఢ వీధుల్లో ఊరేగించిభక్తులందరికీదర్శనం కల్పిస్తామన్నారు.

**ఆర్జితసేవలు రద్దు:** నవరాత్రి బ్రహ్మోత్సవాల కారణంగా 15వతేదీ నుండి 24వతేదీవరకు స్వామివారికి జరిగే అన్ని ఆర్జిత సేవలు రద్దుచేయడం జరిగిందని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ముందస్తుగాఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న గృహస్థులను వారికి సూచించిన వాహనసేవలకు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ఇక మిగిలిన అన్ని ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్ రద్దుచేయడం జరిగిందన్నారు. 19వతేదీ గరుడసేవ సందర్భంగా 18వతేదీ సాయంత్రం నుండి 20వ తేదీ ఉదయం వరకు తిరుమల ఘాట్‌లో ద్విచక్ర వాహనాలను అనుమతించబోమన్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన మరుసటిరోజు విజయదశమిన స్వామివారి పార్వేట ఉత్సవం పార్వేటమండపం వద్ద నిర్వహిస్తామన్నారు.

**ఎరటాసీ రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు:** తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం శనివారాలు కావడంతో ఆయా రోజుల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రద్దుచేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 7,8,తేదీలతో బాటు 13,14,15 వరుసగా శుక్ర, రెండవ శని, ఆదివారాలు కావడంతో ఎస్ఎస్‌డి టోకెన్లు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. తిరుమలకు భక్తులు వచ్చి సాధారణ సర్వదర్శనానికి వెళ్ళవచ్చని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఘాట్‌రోడ్లలో వన్యప్రాణుల సంచారం తగ్గడంతో రాత్రి 10గంటల వరకు ద్విచక్రవాహనదారులను అనుమతిస్తున్నట్లు తెలిపారు. **29న చంద్రగ్రహణం:** ≫2

## ముంబయిలో ఘోర అగ్ని ప్రమాదం: ఏడుగురు సజీవదహనం 5లో


నీలకంఠాపురంలో మాట్లాడుతున్న రఘువీరా

## అధికారంలోకి వస్తే రెండేళ్లలో 'పోలవరం'

### సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరా

**మడకశిర అక్టోబర్ 6 ప్రభాతవార్త:** దేశంలో త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ సంసిద్ధమవుతున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురంలోని ఆయ న స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగనున్నదని ఈ సమావేశంలో త్వరలో జరుగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికను రూపొందించడానికి కసరత్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అంతేకాక ఇండియా కూటమితో కలసి ప్రజలదరికి మేలు చేసే విధానాలను ముందుకు తీసుకెళ్లడానికి చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకి బలపడుతోందని ఆయన అన్నారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి, భట్టివిక్ర మార్క ఇద్దరూ సంతకం చేసిన ఆరు గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి వెళ్లి చేరవేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కర్నాటక రాష్ట్రంలో సైతం సిద్ధరామయ్య డికె శివకుమార్ అమలు చేసే ఐదు పథకాలను ఇంటింటికి చేర్చడంతోనే అక్కడ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. తెలంగాణలో అదే తరహాలో ఇంటింటికి చేరవేసి అధికారంలోకి వస్తామని పేర్కొన్నారు. ఆంధ్రరాష్ట్ర ప్రజల దుర ≫2

07-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:36 AM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలో వామపక్ష తీవ్రవాద ఉద్యమంపై జరిగిన సదస్సులో సీఎం జగన్

# 'ఉగ్రహింస' తగ్గుముఖం

ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు జారీ చేసామన్నారు.వారి భూములను సాగుచేయడం కోసం వారిని ఆదుకోవడానికి,వారి ఉత్పత్తి ఖర్చుకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైతు భరోసాగా రూ.13,500ల ఆర్థిక సహాయం తమ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.రహదారి కనెక్టివిటికి సంబంధించి పూర్తి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.ఇప్పటి వరకు తమ రాష్ట్రంలో లెఫ్ట్‌వింగ్ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల(ఆర్సీ ఎఫ్ఎల్‌డబ్లూఈఏ) పథకం కోసం రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్ట్ కింద ఎల్‌డబ్ల్యూఈ ప్రాంతాల్లో 1087 కిలో మీటర్ల రహదారిని పూర్తి చేస్తామన్నారు.రాష్ట్రంలో కేంద్ర హోం మం త్రిత్వశాఖ మద్దతుతో,ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో తీవ్రవాద సమస్యను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తన సరిహద్దులను ఒడిశా,తెలంగాణా ,ఛత్తీస్‌ఘడ్‌లతో పంచుకుంటుందన్నారు.పొరుగు రాష్ట్రాలతో పటిష్టమైన సమన్వయం ఉంది. నాలుగు రాష్ట్రాల అధికారులతో కూడిన జాయింట్ టాస్క్‌ఫోర్సు ద్వారా పరస్పరం పంచుకుంటూ సమిష్టి కార్యకలాపాలను నిర్వహిస్తున్నామన్నారు.స్థిరమైన అభివృద్ధి, సామాజిక,ఆర్థిక పురోగతి మాత్రమే తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కీలక పరిష్కారాలు అని తాము విశ్వసిస్తున్నట్లు సమావేశంలో సీఎం జగన్ స్పష్టం చేసారు.పేదరికం,అవిద్య అందుబాటులో లేని వైద్యం,సమాజాన్ని పీడిస్తున్న పరిమితమైన ఉపాధి అవకాశాలే తీవ్రవాదానికి అత్యంత అనుకూల అంశాలు,సమర్ధవంతమైన విధానాలను రూపొందించి,వాటిని అమలు చేయడం ద్వారా మాత్రమే దీన్ని రూపుమాపగలమన్నారు.వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించడంలో విద్య ప్రధానమైందన్నారు.భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆంధ్రప్రదేశ్‌లో 28 ఏకలవ్య పాఠశాలలను మంజూరు చేసిందనా న్నరు.వాటిలో 24 పాఠశాలలు వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలోనే ఉన్నాయన్నారు.వీటి ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు.81 గురుకుల పాఠశాలలు,378 ఆశ్రమ పాఠశాలలతో పాటు 179 ప్రీ,పోస్ట్ మెట్రిక్ హస్టళ్ళను నిర్వహిస్తోందన్నారు.వీటిని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు,నేడు కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ,డిజిటలైజేషన్ పరంగా తరగతి గదులన్నింటిని అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు.మరో వైపు పిల్లలను బడికి పంపే విధంగా తల్లులను ప్రోత్సహించేందుకు,వారికి ఆర్ధిక సహాయం అందించేందుకు అమ్మఒడి కార్యక్రమం ద్వారా సంవత్సరానికి రూ.15000లు అందిస్తున్నామన్నారు.మరో వైపు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కొత్తగా 879 విలేజ్ క్లినిక్కులను ఏర్పాటు చేసిందన్నారు.దీంతోపాటు అత్యవసర ఆరోగ్యసంరక్షణ సేవలను అందించేందుకు గిరిజన ప్రాంతాల్లో 75వరకు 108 అంబులెన్సులు నడుస్తున్నాయన్నారు.సికిల్‌సెల్ అనీమియా,, తలసీమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకుఉ ఆరోగ్యఫించను కింద నెలకు రూ.10వేలు అందజేస్తున్నట్లు తెలిపారు.వృద్ధాపత్య ఫించను కింద గిరిజన ప్రాంతాల్లో 50 ఏళ్ళ నుంచే నెలకు రూ.2750లు ఇస్తున్నామన్నారు.ఆయా ప్రాంతాల్లో శాంతి భద్రతల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశం అయినప్పటికి,వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలకు అక్కడ పోలీసు బలగాల ఆధునీకరణ,అభివృద్ధి కార్యక్రమాల్లో ఆర్ధిక,వ్యూహాత్మక మద్దతునను కేంద్రం అందించడం కీలకమన్నారు.కేంద్ర హోం మంత్రిత్వశాఖ దృఢమైన మార్గదర్శకత్వం,మద్దతుతో తాము రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద సమస్యను విజయవంతంగా రూపుమాపుతామని,మా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందిస్తామని తాను విశ్వసిస్తున్నాను అన్నారు..ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి.డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఈ సమావేశంలో సీఎం జగన్‌తో కలిసి పాల్గొన్నారు.

# దొంగ కేసులతో జైల్లో పెట్టారు..

చేసేవాడు కాదు. 2014, 2016, 2018లో పార్టీ సభ్యత్వాలు చేశాం. 2022లో కూడా సభ్యత్వాలు చేశాం. దీనికి రుసుముగా రూ.100 చొప్పున తీసుకున్నాం. 1300 బ్రాంచిల్లో మా కార్యకర్తలు రుసుమును జమ చేశారు. ఆ డబ్బులు టిడిపి మెయిన్ అకౌంట్‌కు వచ్చాయి. టిడిపి కార్యకర్తలకు ఇచ్చిన హామీ మేరకు ప్రమాదంలో చనిపోయిన వారికి భీమా కూడా చెల్లించాం. దేశంలో మరెక్కడా లేని విధంగా రూ.110 కోట్లు ప్రమాద భీమా సొమ్మును టిడిపి కార్యకర్తలకు అందించాం. అద్భుతమైన ప్రమాద భీమాను మేము ఏర్పాటు చేశాం.

**నాపై చేస్తున్నవన్నీ తప్పుడు ఆరోపణలే..**

చంద్రబాబు అరెస్టు తర్వాత నాపైనా అనేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంలో 41 ఏ నోటీసు ఇస్తామన్నారు. ఫైబర్ గ్రిడ్‌లో నా పాత్రలేదు. ఆధారాలుంటే 41 ఏ నోటీసు ఇస్తామని కోర్టుకు చెప్పారు. ప్రజల ఆశీస్సులతో 1982 నుండి పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా టిడిపి రాష్ట్ర ప్రజానికానికి సేవ చేస్తోంది. కర్నూలు జిల్లాలో వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం కన్నా చంద్రబాబు ముందు స్పందించారు. కోవిడ్ సమయంలో ప్రజలకు మాస్కులు, మందులు అందించాం. ఉత్తరాఖండ్ వరదల్లో తెలుగువాళ్లు చిక్కుకుంటే ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి ఇంటి దగ్గర వరకు సురక్షితంగా వదిలిపెట్టాం. అది ప్రజల పట్ల మా పార్టీకి ఉన్న చిత్తశుద్ధి, 28 రోజులు వ్యవస్థలను మేనేజ్ చేసి జ్యుడిషియల్ రిమాండ్‌లో పెట్టినా ప్రజల కోసం పోరాడాలని చంద్రబాబు మాతో చెప్పారు. నేను గానీ, మా కుటుంబ సభ్యులు ఏనాడూ తప్పు చేయలేదు. నేను తప్పుచేస్తే జైలుకు పంపే మొదటి వ్యక్తి చంద్రబాబు. న్యాయ పోరాటం చేస్తున్నాం. సుప్రీంకోర్టులో క్వాష్‌తోపాటు, ఎసిబి కోర్టులో బెయిల్‌పై తీర్పు సోమవారానికి వేశారు. చంద్రబాబు నాయుడుపై మోపిన తప్పుడు కేసులపై శాంతియుతంగా ఆందోళనలు కొనసాగిస్తాం.

**రేపు రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం:** చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా సాయంత్రం 7గంటలకు ప్రతీ ఒక్కరూ లైట్లు ఆపి కొవ్వొత్తులు, కాగడాలు లేదా సెల్‌ఫోన్ టార్చ్‌లైట్ వేసి సంఘీభావం తెలుపుతాం. టిడిపి ఏ పిలుపిచ్చినా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత రాష్ట్రపతి నుండి ఇతర పార్టీల వారిని కలిశాం. వారంతా చంద్రబాబు తప్పు చేయరనే చెప్పారు. టిడిపి అకౌంట్లు సిఐడీ అడిగితే మెయిల్ ద్వారా అందించామని అన్నారు.

**త్వరలో టిడిపి-జనసేన జాయింట్ యాక్షన్ కమిటీ:** టిడిపి- జనసేన జాయింట్ యాక్షన్ కమిటీని త్వరలో ప్రకటిస్తాం. ఆ కమిటీ నిర్ణయించిన కార్యక్రమాలను అమలు చేస్తాం. టిడిపి-జనసేన పొత్తుపై వైసిపి ఎందుకు కంగారు పడుతోంది. టిడిపి-జనసేన కలిసే ఎన్నికలకు వెళ్తాయి. మమ్మల్ని చూస్తే వైసిపికి ఎందుకు భయపడుతోంది? ఎక్కడ నుంచి పోటీ చేయాలన్నది మేం నిర్ణయించుకుంటాం. కంచుకోటలో కాకుండా మరోచోట పోటీ చేయాలని జగన్‌ను మేము ఏనాడైనా అడిగామా ? వైసిపి నేతలు పోలీసులు లేకుండా వస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ప్రజల తరుపున పోరాడుతుంటే పవన్‌కు నోటీసులిచ్చారు. దాడి చేయడానికి ప్రయత్నించారు. రెండు రోజులు చంద్రబాబును కస్టడికి తీసుకున్నారు. సిఐడి చంద్రబాబును ప్రశ్నలు అడిగిందో.. సిఐడిని చంద్రబాబు ప్రశ్నలడిగారో అర్థం కాలేదు. ఎక్కడా తాను చట్టాలు ఉల్ల ంఘించలేదని బల్లగుద్ది మరీ చెప్పారు. ఏనాడూ చంద్రబాబు చట్టాన్ని దుర్వినియోగం చేయలేదు. నేను మంత్రిగా ఉన్నప్పుడు 2వేల ఫైల్స్ క్లియర్ చేశాను. ఏ చిన్న తప్పుకూ ఆస్కారమీయలేదు. పని వేగంగా జరగాలని చంద్రబాబు చెప్పేవారు. టిడిపి పోరాటం ఆగలేదు. 175 నియోజకవర్గాల్లో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇంటింటికి బాబుతో నేను అనే కార్యక్రమం జరుగుతోంది. నా పాదయాత్రపైనా అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటా. ప్రధాని, హోంమంత్రి అపాయింట్మెంట్ నేను అడగలేదు. రాష్ట్రపతిని కలిసి ఈ రాష్ట్రంలో జరిగే రాజ్యాంగ ఉల్లంఘన, దొంగ కేసులు గురించి చెప్పాను

**చంద్రబాబు భద్రతపై ఆందోళన ఉంది..**

చంద్రబాబు ఎప్పుడూ ఆయన ఆరోగ్యం కాపాడుకుంటారు. కానీ ఇప్పుడు ఫిజికల్ సేఫ్టీపైన ఆందోళన ఉంది. రాజమహేంద్రవరం జైలులో చంద్రబాబుపై దాడి చేస్తామని ఎస్పీకి లేఖ కూడా వచ్చింది. చంద్రబాబు జైల్లో సరైన భద్రత లేదు. జైల్లో నక్సల్స్, గంజాయి బ్యాచ్ జైల్లో ఉంది. చంద్రబాబు జైల్లోకి వెళ్లే వీడియోలు ఎందుకు బయటకు వచ్చాయి. దానిపై ప్రభుత్వం స్పందించలేదు. వైసిపి అనుకూల మీడియా కూడా ఆ వీడియోలను ప్రసారం చేశారు. దీనిపై మేము కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేస్తాం. బయటకు వచ్చిన యువగళం వాలంటీర్లలో కొందరిని మళ్లీ జైల్లో పెట్టారు. మేం అధికారంలోకి వచ్చాక చట్టాన్ని ఉల్లంఘించిన పోలీసు అధికారులపైనా జ్యుడిషియల్ విచారణ వేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబు

29వతేదీ ఆదివారం వేకువజామున పాక్షిక చంద్రగ్రహణంకారణంగా 28వతేదీ సాయంత్రం 6గంటలకు ఆలయాన్ని మూసివేస్తామన్నారు. 29న ఉదయం 9గంటలకు తిరిగి ఆలయం తలుపులు తెరిచి వైఖానస ఆగమోక్తంగా కైంకర్యాలు జరిపించిన తరువాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో నూతనంగా వేదాశీర్వచనం, కుంకుమార్చన ఆర్జిత సేవలు ప్రవేశపెట్టడం జరిగిందని, టిటిడి వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. సెప్టెంబర్‌నెలలో 21.01లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 111.65కోట్లు రూపాయలు హుండీ కానుకలు లభించాయి. 1.11కోట్లు లడ్డూలు విక్రయించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, రాజేంద్ర, ఉద్యానవనవిభాగం డిడి శ్రీనివాసులు, పిఆర్ఒ డాక్టర్ తలారిరవి తదితరులు పాల్గొన్నారు.



వామపక్ష తీవ్రవాద ఉద్యమంపై జరిగిన సదస్సులో కేంద్రమంత్రి అమిత్‌షా,ఇతర ముఖ్యమంత్రులతో సీఎం జగన్

# రెండేళ్లలో నిర్మూలిస్తాం

దేశాభివృద్ధికి గొడ్డలి పెట్టు అన్నారు.ప్రజా ఉద్యమాలతో మిళితమైన వామపక్ష తీవ్రవాదంపై బహుముఖ వ్యూహంతో ముందడుగులు వేస్తూ మంచిఫలితాలను సాధిస్తున్నామన్నారు.శుక్రవారం ఉదయం ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో వామపక్ష ఉగ్రవాదంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది.అమిత్‌షా అధ్యక్షోపన్యాసంలో పలు కీలకంశాలపై మాట్లాడుతూ వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో అభివృద్ధి,మౌలిక సదుపాయాలను సృష్టించడం ద్వారా తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించడమే ఈ సమావేశ ప్రధాన లక్ష్యమన్నారు,2015 నుండి జాతీయ విధానం- కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తోందన్నారు.తద్వారా మావోయిస్టుల హింసను కట్టడి చేయడంతో పాటు ఏక కాలంలో వారి ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఊతమిచ్చే చర్యలు చేపడుతోందన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పేద,బలహీన ప్రజలకు చేరేలా అభివృద్ధి కార్యకలపాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.ఈ ప్రాంతాలో మరో పక్క పోలీసు యంత్రాంగాలను బలోపేతం చేసేందుకు కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 17,600 కిమీ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సహకరిస్తుందన్నారు.ప్రభావిత రాష్ట్రాల్లోని మారుమూల ప్రాంతాల్లో టెలికాం కనెక్టివిటిని పెంచుతామన్నారు. ఈ పోరాటంలో కేంద్రమంత్రిత్వశాఖ జాతీయ విధాన కార్యచరణలో భాగంగానే రాష్ట్రాల్లో భద్రత దళాల విషయంలో కేంద్రం పూర్తి దృష్టి సహకరిస్తోందన్నారు.దేశంలో ఉగ్రవాద శక్తులకు అందుతున్న నిధులు,క్రిప్టో,హవాల ఆర్థిక వ్యవహారాలపై ప్రధాని నేతృత్వంలో ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. నేషనల్ ఆటోమేటేడ్ ఫింగర్‌ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్(ఎన్ఎఎఫ్ఐఎస్) ద్వారా 90లక్షల కంటే ఎక్కువ మంది తీవ్రవాద శక్తుల వేలిముద్రల రికార్డులు,యుఏపీఏ నమోదు కేసుల్లో పర్యవేక్షణ కోసం 22,000 తీవ్రవాద కేసుల డేటా అందుబాటులో ఉన్నాయన్నారు. సుమారు లక్షమంది మానవ అక్రమరవాణాదారులు స్కానర్‌లో ఉన్నారన్నారు,అరాచకశక్తులు,దేశద్రోహులు జాతీయ కార్యాచరణ దృష్టి నుంచి తప్పించుకోలేరన్నారు.ఈ సమావేశంలో ఏపీ సీఎం జగన్,మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే,జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరేన్.తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ఉన్నతాధికారులు కేంద్రమం త్రులు నిత్యానంద్‌రాయ్, అశ్విని చౌబే,అర్జున్ ముండా,దేవుసింగ్ చౌహన్.జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్,కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్‌బాల.కేంద్రసాయుధ బలగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నర్గెస్‌కు నోబెల్ 'శాంతి'

చేయగా ఆమె తీవ్రంగా గాయపడి కస్టడీలోనే మరణించింది. దీంతో అక్కడ పెద్ద ఎత్తున ఆందోళనలు చోటుచేసుకున్నాయి. దీనిపై కూడా నర్గెస్ తన గళం దృఢంగా వినిపించారు. అంతేకాదు.. జైలులో ఎన్ని ఆంక్షలు ఉన్నా.. అక్కడి నుంచే సంచలన నివేదికలు రాసి పలు అంతర్జాతీయ పత్రికలకు పంపించారు. అలా ఆమె రాసిన కథనాలు న్యూయార్క్ టైమ్స్, బిబిసి వంటి పత్రికల్లో వచ్చాయి. 2011లో జాతి విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతు న్నారన్న కారణంతో మరోసారి ఆమెను అరెస్టు చేసి 11 యేళ్ల జైలు విధించారు. అయినప్పటికీ ఆమె బెదరలేదు. రెండేళ్ల తర్వాత బెయిల్‌పై బయటకొచ్చిన ఆమె.. ఇరాన్‌లో విచ్చలవిడిగా అమలు చేస్తున్న మరణశిక్షలకు వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రపంచంలోనే యేటా అత్యంత ఎక్కువగా మరణశిక్షలను అమలు చేస్తున్న దేశాల్లో ఇరాన్ ఒకటి. దీనికి వ్యతిరేకంగా ఆమె పోరాటం చేపట్టారు. దీంతో 2015లో మరోసారి ఆమెను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇరాన్‌లో రాజకీయ ఖైదీలు, ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా నర్గెస్ జైలులోనే ఉద్యమం ప్రారంభించారు. అక్కడ కూడా ఆమెకు మద్దతుదారులు పెరగడంతో జైలు అధికారులు ఆమెకు కఠిన ఆంక్షలు విధించారు. ఆమె ఎవరితోనూ ఫోన్‌లో మాట్లాకుండా, కలవకుండా నిషేధం విధించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆమె తన పోరాటాన్ని కొనసాగించారు. నోబెల్ ఇతర బహుమతుల మాదిరిగా కాకుండా శాంతి బహుమతిని నార్వే నోబెల్ కమిటీ ఓస్లోలో ప్రకటిస్తుంది. ఈ యేడాది ఈ పురస్కారానికి మొత్తం 351 నామినేషన్లు వచ్చినట్లు కమిటీ తెలిపింది. ఇందులో 259 మంది వ్యక్తులు కాగా, 92 సంస్థల పేర్లున్నాయి. కాగా, నోబెల్ శాంతి బహుమతి కింద 11 మిలియన్ స్వీడిష్ క్రౌన్ల నగదు బహుమతిని ఓస్లోలో డిసెంబరు 10న జరిగే కార్యక్రమంలో అందజేస్తారు.

# అధికారంలోకి వస్తే రెండేళ్లలో 'పోలవరం'

దృష్టమో లేదా కాంగ్రెస్ పార్టీ దురదృష్టమో కానీ 2014లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఉంటే 2019 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉండేవారమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే పోలవరం ప్రాజెక్టును అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే 2014 వరకు ప్రాజెక్టు పనులను 80శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. కానీ భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జగన్ ప్రభుత్వాలు దాగుడుమూతలతో పోలవరం ప్రాజెక్టును ఇప్పటివరకు పూర్తి చేయలేదని అన్నారు.

నేడు మాత్రం ప్రాజెక్టు వ్యయం పెరిగిందని గగ్గోలు పెడితే ప్రయోజనం ఏంటని ఐదు సంవత్సరాలలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును పది సంవత్సరాలైన పూర్తి చేయకపోతే ఖర్చు పెరగడం తప్ప మరి ఏంటని ప్రభుత్వాలను ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రాజెక్టును నిర్మించవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించి ఆలస్యం జరుగుతోందని కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దానిని వారి ఆధీనంలో ఆరు నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే ఇండియా ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి అన్నారు.

పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే కృష్ణ జలాలను సమృద్ధిగా రాయలసీమ ప్రాంతానికి వినియోగించుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటి శ్రీధర్, మంజునాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షాతో సీఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ సీఎం జగన్ బేటీ అయ్యారు. రెండురోజులుగా ఢిల్లీ పర్యటిస్తున్న సీఎం జగన్ శుక్రవారం ఉదయం 11గంటల తరువాత విజ్ఞాన్‌భవన్‌లో వామపక్ష ఉగ్రవాదంపై హోంశాఖ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.తరువాత జన్‌పథ్‌లోని తన నివాసగృహానికి చేరుకున్నారు,ముందుగా లభించిన అపాయింట్‌మెంట్‌ను అనుసరించి రాత్రి 8గంటలు దాటిన తరువాత కేంద్రమంత్రి అమిత్‌షా ఇంటకి చేరుకున్నారు.ఆయనతో 45 నిమిషాలు పాటు బేటీ అయ్యారు.ఈ సందర్భంలో ఇరువురి మధ్య రాష్ట్ర విభజనంశాలతో పాటు కీలక విషయాలపై బేటీ జరిగింది.అందిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో తమ ప్రభుత్వం కేంద్ర సహకారంతో అనేక సంక్షేమ పథకాలను అవినీతి లేకుండా పారదర్శకంగా అమలు చేస్తోందని సీఎం జగన్ అమిత్‌షాకు వివరించారు.వివిధ పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి నుంచి సామాజిక ఆడిట్ ఉంటుందని అమిత్‌షాకు సీఎం జగన్ వివరించారు.రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సహకారం పట్ల అమిత్‌షాకు సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.అమిత్‌షా, జగన్‌ల బేటీ సౌహార్ద్రవతావరణంలో జరిగినట్లు సమాచారం.వారి బేటీలో ఏపీలో తాజా రాజకీయ పరిణామాలపైకుడా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.రాష్ట్రంలో విపక్షాల తీవ్ర తాకిడిని తట్టుకుని ప్రజాభిమానంతో ముందుకు వెళ్తున్న సీఎం జగన్ అమిత్‌షా ప్రత్యేకంగా అభినందించినట్లు సమాచారం. చంద్రబాబు అరెస్ట్ పరిణామాలపై సీఎం జగన్‌ను అమిత్‌షా ఆరా తీసినట్లు చెబుతున్నారు.రాష్ట్రానికి సంబంధించి తాజా పరిణామాలను ఆసరాగా తీసుకుని అవాంఛనీయ పరిస్థితులు సృష్టించేందుకు ప్రయత్నిస్తే వెంటనే గమనించి, స్పందించాలని సీఎం జగన్‌కు అమిత్‌షా సూచించినట్లు సమాచారం. రాష్ట్రంలో దిశ చట్టం అమలుకు అనుగుణంగా అవసరమైన చర్యలకు కేంద్ర సహకారం ఇవ్వాలని సీఎం జగన్ అమిత్‌షాను అడిగారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు,సంబందిత ప్రతిపాదనలను ఇప్పటికి కేంద్ర అంతరంగిక మంత్రిత్వశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని సీఎం జగన్ కేంద్రమంత్రి అమిత్‌షాకు తెలిపారు.బిల్లు త్వరగా ఆమోదించాలని కోరారు.

## వారం - వర్జ్యం

తేది : 07-10-2023, శనివారం

శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,

భాద్రపద మాసం, దక్షిణాయనం,

వర్షఋతువు, బహుళపక్షం

అష్టమి ఉ.8.08, పునర్వసు రా.11.56,

వ.ఉ.10.44-12.29,

దు.ఉ.5.59-6.46

శుభసమయం - లేదు, హస్త కార్తె

రాహుకాలం - ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు.

**మిథునం:** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**కర్కాటకం:** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వాహనయోగ సూచన.

**సింహం:** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**కన్య:** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**తుల:** పట్టుదలతో శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ఎంతో ఓర్పును కనబరుస్తారు.

**వృశ్చికం:** చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు అధికమవుతారు.

**ధనుస్సు:** ఆర్థికంగా పురోగతి సాధించడానికి మీరు చేసే శ్రమ ఫలిస్తుంది. ధనలాభ సూచన.

**మకరం:** ధనం ఖర్చు చేసే విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తారు.

**కుంభం:** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది.

**మీనం:** తల్లితరపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. జమా ఖర్చులు పరిశీలించుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:06/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 315627
2nd Prize Rs.7000/- 24831
3rd Prize Rs.3500/-
09319 29960 32004 41418 67125
68698 72670 72743 78448 87386
4th Prize Rs.200/-
0925 0962 1476 4473 6235 7349 7855
8355 9134 9468
5th Prize Rs.100/-
0327 1310 2955 2967 3877 4247 6301
6457 6827 7893
6th Prize Rs.50/-
0047 1233 2850 5009 6377 8149 9275
0069 1414 2893 5015 6480 8223 9325
0262 1546 2943 5038 6496 8326 9340
0335 1587 3294 5065 6497 8689 9595
0348 1642 3417 5147 7120 8789 9631
0374 1650 3563 5190 7244 8792 9809
0530 1770 3699 5273 7252 8794 9910
0596 2070 3768 5442 7262 8805 9929
0783 2122 3984 5690 7269 8956 9950
1015 2469 4210 5706 7271 9048 9996
1038 2522 4301 5761 7326 9055
1040 2582 4577 5872 7362 9135
1060 2593 4589 5902 7460 9162
1124 2646 4603 6288 7882 9172
1191 2803 4679 6289 8002 9191

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 491286
2nd Prize Rs.7000/- 20331
3rd Prize Rs.3500/-
02579 13110 17735 19505 24767
53718 60213 86742 92633 96584
4th Prize Rs.200/-
0472 1300 1532 2818 3278 4003 4735
5767 6844 7426
5th Prize Rs.100/-
0753 3625 3833 4917 5742 5950 8354
8972 9291 9880
6th Prize Rs.50/-
0140 1946 3085 4334 5837 7464 9367
0626 1950 3137 4506 6090 7848 9375
0794 1966 3208 4542 6175 7866 9548
0840 2129 3212 4551 6177 7935 9562
0876 2190 3295 4621 6205 8039 9630
1209 2436 3327 4739 6300 8289 9864
1339 2451 3359 4787 6324 8420 9865
1389 2573 3604 4824 6340 8755 9899
1467 2585 3711 4875 6451 8826 9945
1509 2613 3767 4925 6528 8967 9976
1561 2780 3871 5210 6540 9070
1564 2855 3990 5248 6623 9279
1724 2952 4147 5314 6674 9283
1791 2969 4177 5513 6963 9316
1878 3058 4229 5602 7422 9355

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:06/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 532549
2nd Prize Rs.7000/- 11312
3rd Prize Rs.3500/-
06794 33045 48850 50618 60637
60845 72587 81280 82823 88733
4th Prize Rs.200/-
0441 0722 1185 1428 3149 5034 5443
5487 6349 9027
5th Prize Rs.100/-
0559 2159 2207 2756 2895 2990 3415
4368 7698 9585
6th Prize Rs.50/-
0062 1540 2477 3721 5204 6897 8506
0368 1549 2509 3964 5206 7053 8591
0438 1718 2580 4037 5254 7060 8829
0444 1724 2633 4060 5257 7085 9012
0463 1801 2655 4168 5324 7198 9276
0551 1841 2736 4224 5340 7339 9427
0592 1842 2759 4255 5469 7561 9497
0626 1915 2804 4381 5747 7720 9518
0671 2016 2898 4696 5784 7781 9598
0977 2223 3110 4716 5806 7788 9695
1112 2282 3280 4794 5954 8075
1236 2382 3456 4802 6236 8153
1292 2410 3584 4887 6402 8285
1298 2438 3595 5061 6676 8418
1434 2469 3662 5153 6727 8449

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 665120
2nd Prize Rs.7000/- 34751
3rd Prize Rs.3500/-
05389 48794 56214 60277 76342
80659 84924 87615 90607 96855
4th Prize Rs.200/-
0808 2022 2839 3891 4550 5994 6388
6905 8403 8438
5th Prize Rs.100/-
0936 2641 2854 2962 3897 4102 5731
6449 8165 9327
6th Prize Rs.50/-
0084 0932 2356 4497 6150 7344 9018
0144 0950 2462 4626 6278 7631 9034
0146 1060 2477 4771 6315 7632 9097
0244 1193 2800 4778 6376 7828 9354
0338 1356 2831 4847 6484 8099 9512
0345 1428 3134 4899 6540 8183 9532
0360 1472 3427 5008 6595 8187 9615
0368 1505 3431 5118 6720 8245 9679
0472 1647 3622 5142 6745 8312 9855
0508 1661 3775 5407 6830 8346 9941
0656 1796 3973 5831 7018 8356
0765 2011 3974 5842 7021 8368
0807 2102 4112 6011 7076 8580
0838 2180 4396 6050 7132 8762
0914 2196 4417 6137 7339 8800

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:06/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 225405
2nd Prize Rs.7000/- 77133
3rd Prize Rs.3500/-
06345 08392 09236 09258 43715
74735 77826 87432 95326 96976
4th Prize Rs.200/-
0657 1653 3296 3462 4103 4708 4777
6058 8065 8724
5th Prize Rs.100/-
0690 1974 2310 2724 3073 5404 7053
7083 8067 8627
6th Prize Rs.50/-
0050 1500 2934 4896 6205 7604 8931
0066 1511 2983 5052 6211 7652 8970
0164 1514 3020 5056 6326 8006 9012
0266 1542 3178 5281 6423 8046 9114
0303 1592 3382 5324 6466 8087 9190
0315 1806 3388 5346 6769 8128 9292
0321 1823 3580 5415 6971 8233 9318
0557 2015 3676 5483 7016 8257 9742
0627 2068 3678 5711 7101 8426 9854
0945 2082 3680 5713 7113 8534 9955
0964 2196 3986 6016 7135 8732
1152 2351 4147 6112 7307 8760
1306 2694 4169 6118 7344 8768
1406 2741 4551 6145 7548 8881
1409 2892 4764 6156 7566 8929

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 672899
2nd Prize Rs.7000/- 83360
3rd Prize Rs.3500/-
06335 18828 19551 63889 67302
69502 77180 79285 91691 92372
4th Prize Rs.200/-
5456 6015 6182 6319 6665 6889 7675
8478 8576 9836
5th Prize Rs.100/-
0182 0678 1208 1346 2077 3796 4541
5613 6636 9464
6th Prize Rs.50/-
0005 1230 2649 3741 5445 6698 9108
0061 1254 2700 3760 5724 6885 9155
0158 1341 2826 3905 5742 6924 9183
0172 1372 2960 4168 5769 7100 9189
0198 1646 3118 4448 5774 7215 9232
0318 1688 3207 4510 5847 7588 9452
0378 1735 3282 4815 5916 7787 9677
0478 1799 3344 4930 6067 7825 9764
0741 1867 3395 4941 6140 8164 9867
0819 1991 3450 5053 6316 8434 9964
0845 2270 3539 5106 6317 8486
0939 2286 3583 5305 6434 8774
0950 2400 3584 5316 6444 8886
0977 2546 3598 5352 6491 8917
1142 2571 3699 5418 6634 9080

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:06/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 374148
2nd Prize Rs.7000/- 48902
3rd Prize Rs.3500/-
07757 10008 27339 35508 49513
67292 76543 88263 97400 97823
4th Prize Rs.200/-
0150 1589 2022 2496 4359 5620 5633
7891 7952 8213
5th Prize Rs.100/-
1399 1519 2438 3568 5451 6391 7361
7372 8355 8665
6th Prize Rs.50/-
0160 1725 2959 5135 6561 7818 9511
0178 1932 3058 5150 6670 7922 9523
0392 2085 3138 5209 6672 7938 9618
0798 2096 3236 5272 6700 7974 9644
0846 2498 3509 5299 6744 8014 9647
0860 2512 3586 5310 6792 8417 9813
0961 2514 3755 5779 6825 8427 9864
0973 2568 3950 5794 6966 8546 9926
1065 2591 4068 5830 7362 8660 9954
1069 2651 4156 5884 7405 8878 9977
1080 2661 4186 5902 7440 9277
1290 2849 4490 5961 7522 9376
1321 2853 4585 6037 7524 9442
1413 2887 4955 6339 7729 9463
1488 2923 5017 6520 7813 9506

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 948499
2nd Prize Rs.7000/- 61903
3rd Prize Rs.3500/-
11324 39784 44117 44722 48347
57238 62900 85015 96841 98154
4th Prize Rs.200/-
0871 2260 2933 3071 3074 3754 6062
7151 7656 9974
5th Prize Rs.100/-
0666 1217 1292 1586 2373 3305 4571
7259 7779 9601
6th Prize Rs.50/-
0053 1540 3148 4520 5786 7280 9021
0090 1647 3317 4573 5928 7492 9096
0109 1837 3350 4600 5973 7676 9133
0158 1918 3464 4616 6025 7756 9135
0184 1928 3684 4628 6034 7807 9137
0231 2108 3764 4661 6181 7884 9145
0237 2258 3804 4689 6221 8028 9225
0311 2259 3974 4855 6232 8061 9235
0379 2269 3988 4899 6420 8087 9435
0520 2337 4125 4910 6490 8443 9880
0622 2395 4181 4913 6578 8622
0848 2778 4201 5133 6661 8642
0869 2951 4310 5203 6722 8706
1298 3098 4370 5552 6851 8926
1386 3132 4506 5673 7277 8936

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:06/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 824708
2nd Prize Rs.7000/- 39547
3rd Prize Rs.3500/-
08095 08555 26403 43077 49206
65488 67483 93392 94535 96231
4th Prize Rs.200/-
0205 0953 1472 3593 4822 5096 5712
6060 7292 8320
5th Prize Rs.100/-
0185 1334 1402 2443 3023 4000 5118
5372 5509 9829
6th Prize Rs.50/-
0115 2171 3604 5280 6592 7615 9290
0379 2390 3695 5298 6651 7645 9460
0749 2417 4025 5398 6658 7843 9581
0778 2502 4061 5521 6734 7854 9595
0829 2541 4273 5547 6778 7860 9605
0835 2710 4286 5768 6787 7863 9688
0876 2728 4411 5798 6882 7981 9755
1133 2786 4417 5833 6913 8018 9776
1551 2831 4539 6001 6946 8134 9890
1552 2884 4777 6051 7025 8544 9975
1767 2904 4791 6086 7069 8568
1893 2983 4921 6225 7126 8619
1929 3155 4993 6357 7181 9174
1994 3195 5087 6436 7484 9207
2024 3208 5248 6558 7606 9267

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 234331
2nd Prize Rs.7000/- 56929
3rd Prize Rs.3500/-
26944 36019 40477 47670 48709
53876 80004 87295 87433 98220
4th Prize Rs.200/-
0348 1978 2309 2599 4385 7532 7614
7860 9487 9662
5th Prize Rs.100/-
1126 2229 2642 2662 2778 5011 5238
5580 6558 8068
6th Prize Rs.50/-
0119 1429 3703 5295 6061 6873 8847
0128 2043 4079 5407 6263 7242 8859
0177 2065 4218 5439 6270 7293 8893
0201 2320 4267 5445 6360 7294 9327
0368 2489 4296 5451 6429 7319 9345
0505 2648 4343 5514 6441 7602 9605
0528 2896 4373 5744 6486 7607 9700
0572 2911 4488 5832 6511 7654 9884
0675 2945 4529 5847 6519 7658 9976
0689 2949 4594 5862 6564 7660 9983
0718 3021 4598 5881 6688 7720
0942 3120 4964 5887 6801 7729
1002 3245 5034 5889 6834 8115
1022 3486 5090 6000 6863 8494
1030 3695 5291 6012 6867 8563

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:06/10/23


SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 795946
2nd Prize Rs.7000/- 49848
3rd Prize Rs.3500/-
27248 27910 38292 49225 51441
62240 62412 73629 84470 95285
4th Prize Rs.200/-
2621 2935 3383 3993 5947 6111 8238
9161 9205 9576
5th Prize Rs.100/-
1758 3063 4164 4247 5433 5486 7299
7595 8060 8116
6th Prize Rs.50/-
0430 1191 3097 4877 5865 7360 9379
0442 1197 3121 4976 5871 7539 9555
0461 1245 3324 5008 5883 7584 9613
0507 1479 3462 5049 5894 7837 9664
0516 1536 3855 5146 5960 7896 9670
0566 1636 3971 5201 6025 7963 9686
0769 1877 4212 5232 6128 8011 9711
0829 2073 4240 5313 6283 8176 9823
0931 2178 4256 5446 6366 8449 9829
0936 2433 4291 5478 6599 8476 9834
1050 2444 4345 5521 6724 8653
1064 2445 4498 5568 6871 8941
1076 2480 4638 5582 7170 9131
1154 2717 4717 5664 7280 9196
1159 3090 4768 5750 7284 9226

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 237804
2nd Prize Rs.7000/- 61855
3rd Prize Rs.3500/-
15763 26117 37245 48984 59578
72550 83358 83622 94404 98796
4th Prize Rs.200/-
0630 3352 4607 5549 6428 7160 8182
8511 9325 9420
5th Prize Rs.100/-
0584 1608 2770 3333 4146 5238 8026
8122 8144 8747
6th Prize Rs.50/-
0013 1865 2742 4304 5726 7529 9433
0204 1871 2753 4513 6288 7577 9535
0277 1882 2885 4557 6349 7667 9571
0518 1900 3103 4578 6565 7880 9579
0628 2034 3277 4603 6719 8100 9717
0701 2122 3360 4605 6824 8296 9849
0704 2135 3425 4615 6870 8343 9881
0745 2143 3479 4654 6931 8436 9976
0749 2155 3743 4693 7107 8539 9984
0766 2183 3790 4708 7121 8611 9994
0978 2304 3800 4857 7135 8686
1122 2436 4060 4994 7158 8983
1566 2604 4115 5217 7170 9089
1759 2635 4127 5557 7290 9251
1786 2665 4145 5628 7390 9357

07-10Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:36 AM Page 1



# తిరుమల పవిత్రతకు ప్రాధాన్యత



## ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించండి

### వైకుంఠద్వార దర్శనాలకు ఆన్‌లైన్‌లో ఎస్ఇడి 2లక్షల టిక్కెట్లు

### ఆఫ్‌లైన్‌లో 5లక్షల టోకెన్లు

### 'డయల్ యువర్ ఇఒ'లో ధర్మారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రత, విశిష్టతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అన్నారు. శ్రీవారి ఆలయ పవిత్రతను, వైభవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి ధర్మమన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ టిటిడికి సహకరించాలని ఆయన కోరారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశంనలుమూలల నుండి 25మందిభక్తులు ఫోన్‌ద్వారా తమ సూచనలు, సలహాలు, ఫిర్యాదులు తెలియజేశారు. ప్రకాశంజిల్లానుండి శ్రీహరి మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పర్వదినాలకు సంబంధించి దర్శన టిక్కెట్లు ఎప్పుడు విడుదల చేస్తారని కోరారు. ఈ ప్రశ్నకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానంగా డిసెంబర్ 23వతేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు అనుమతి ఉంటుందని, ఆయా రోజులకు సంబంధించి 2లక్షలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు (300 రూపాయలవి)ఆన్‌లైన్‌లో , తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో 5లక్షలు సర్వదర్శన టోకెన్లు విడుదల చేస్తామన్నారు. పాండిచ్చేరి నుండి గణపతి మాట్లాడుతూ ఎస్ఎస్‌డి టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయాలని కోరారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీ జరుగుతోంది. ఆన్‌లైన్‌లో వీలు కాదన్నారు. బెంగుళూరునుండి గిరిధర్, మదనపల్లినుండి నరేశ్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ డిప్ సేవా టిక్కెట్ల బుకింగ్‌లో పాత విధానం బాగుందని, దాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు. దీనిపై స్పందిస్తూ పాత విధానం అమలు లేదని, ప్రతినెలా పరిశీలించి తిరుమలలో డిప్ విధానంలో కేటాయిస్తున్నామన్నారు. 2050వ సంవత్సరం వరకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు అడ్వాన్స్ బుకింగ్ పూర్తయ్యిందని , శ్రీవారి అనుగ్రహంతో లక్కీడిప్‌లో పొందవచ్చని ఇఒ తెలిపారు. కరీంనగర్‌నుండి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నప్రసాద భవనంలో భక్తులు కూర్చోకముందే అన్నప్రసాదాలు వడ్డిస్తున్నారు. చల్లగా అయిపోతున్నాయి,భక్తులు వచ్చాక వడ్డించేలా చూడాలని తెలిపారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా ప్రతిరోజూ లక్షమందికిపైగా భక్తులకు అన్నప్రసాదాలు అందించాలని, కావున కూర్చున్న తరువాత వడ్డించడం సాధ్యంకాదన్నారు. పరకామణిసేవకులకు ప్రతిరోజూదర్శనం కల్పించాలని తెనాలినుండి సాంబశివరావు కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా శ్రీవారిసేవకులకు,పరకామణి సేవకులకు ఇకసారి స్వామివారి దర్శనం,ఒక లడ్డూ ఇస్తున్నాం.కావున రోజూ దర్శనం కల్పించడం వీలుకాదు. మధురై నుండి ధర్మరాజురెడ్డి మాట్లాడుతూ ఇ దర్శనం కౌంటర్లలో దర్శన టిక్కెట్లు ఇవ్వాలని సూచించారు. దీనిపై ఇఒ స్పందిస్తూ అందరికీ ఇంటర్నెట్ అందుబాటులోఉంది, కావున దర్శనం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవాలన్నారు. విశాఖపట్నంనుండి చంద్రశేఖర్ మాట్లాడుతూ కల్యాణకట్టలో క్షురకులు తలనీలాలు తీసేందుకు డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదు చేశాడు. ఇందుకు స్పందించిన ఇఒ భక్తులను డబ్బులు డిమాండ్ చేసేవారిపై చర్యలు తీసుకున్నాం. భక్తులు ఎవరూ కూడా క్షరకులకు, గదుల వద్ద లగేజీ కౌంటర్ల వద్ద వున్న సిబ్బందికి డబ్బులు ఇవ్వరాదని సూచించారు. బెంగళూరునుండి రాజేశ్ మాట్లాడుతూ తిరుమలలోని హోటళ్ళలో అధిక ధరలు వసూలు చేస్తున్నారని, నాణ్యత సరిగా లేదని ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఇఒ ధర్మారెడ్డి వేలంలో అధిక ధరలకు కోట్‌చేసి హోటళ్ళు పొందుతున్నారు. ఎక్కువ ధరలకు ఆహారం విక్రయిస్తున్నారు. వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అన్నమయ్యభవనం, నారాయణగిరి వద్ద పర్యాటకశాఖకు కేటాయించాం. అక్కడ తక్కువ ధరలకు ఆహారపదార్థాలు భక్తులకు అందిస్తారన్నారు. బెంగళూరునుండి గంగాధర్ మాట్లాడుతూ తిరుమలలో ట్యాక్సీ డ్రైవర్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

ఇందుకు ఇఒ సమాధానంగా తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీ సేవలు ప్రతిపాదనలు చేశా మని, ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివి ఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, రాజేంద్ర, ఉద్యాన వనవిభాగం డిడి శ్రీనివాసులు, పిఆర్ఒ డాక్టర్ తలారిరవి తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతిలో కుండలతో టిడిపి వినూత్న నిరసన

**తిరుపతి,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కుట్రకక్ష పరిపాలన నశించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశంపార్టీ నాయకులు వినూత్నంగా కుండలతో నిరసన తెలిపారు. రాష్ట్రంలో సైకో పోవాలి..సైకిల్ పాలన రావాలి"అని నినాదాలు కుండలపై ఒక్కో అక్షరం రాసి వినూత్నరీతిలో నేతలు నిరసన తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగేళ్ళ వైసిపి పాలనలో ప్రజలు అన్ని విధాలా విసిగిపోయారని, చాలనిదానికి ప్రభుత్వ అధికారులను మేనేజ్‌చేసి ప్రతిపక్షాలపై కుట్రలతో అక్రమ కేసులు నమోదు చేసి బెదిరిస్తున్నారని వాపోయారు. ఎంతోమంది యువతకు శిక్షణనిచ్చి ఉపాధి కల్పించిన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలో అక్రమాలంటూ ప్రజలను నమ్మించడానికి జగన్ సిఐడిని పావుగా వాడుకుని చంద్రబాబును జైలుకు పంపారన్నారు. దీన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని, ఈ అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలియజేస్తున్నా అణచివేయాలని పోలీసులతో పథకం వేస్తున్నారని మండిపడ్డారు.వైసిపి వికృతచేష్టలతో టిడిపికి ప్రజాబలం పెరిగిందని, చంద్రబాబు ను జైల్లో పెట్టేవరకు జగన్ పిచ్చి పరాకాష్టకు చేరిందని టిడిపి నేతలు ఎం.సుగుణమ్మ, నరసింహ యాదవ్, ఆర్‌సి మునికృష్ణ,కంకణాల రజనీకాంత్ నాయుడు,ఊట్ల సురేంద్రనాయుడు, పులిగోరు మురలి, మబ్బు దేవనారాయణరెడ్డి, పవన్‌కుమార్,గంజి సుధాకర్‌రెడ్డి, మునిరామయ్య, మహబూబ్‌బాషా, మధు,మునిరాజా,దేవాచారి, మునికుమార్,మహిళలు పాల్గొన్నారు.



# శ్రీవారిసేవలో బాలీవుడ్ నటుడు అనిల్‌కపూర్

**తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని బాలీఉడ్ నటుడు అనిల్‌కపూర్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయంలోనికి చేరుకున్న ఆయన మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జాగ్రత్తలతోనే విపత్తుల నివారణ

### పటిష్ట ప్రణాళికలతో ప్రత్యేక విభాగాలు సిద్ధంకావాలి

### విపత్తుల నిర్వహణ సంస్థ ఇడి డాక్టర్ నాగరాజు



**తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని రకాల జాగ్రత్తలతోనే పలు రకాల విపత్తులను నివారించడానికి వీలవుతుందని , ఇందుకు పటిష్ట ప్రణాళికలు అమలుచేసే దిశగాపనిచేయాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సి.నాగరాజు, యూనిసెఫ్ కన్సల్టెంట్ అమల్‌కృష్ణ తెలిపారు. తిరుమల ఘాట్‌రోడ్లు, అగ్నిప్రమాదాలు, వరదలు తదితర ఇతర విపత్తులను ఎదుర్కొనేందుకు ఎప్పటికప్పుడు సంబంధిత నిపుణుల సహకారం తీసుకోవాలన్నారు. విపత్తుకు ముందు, విపత్తు జరిగిన సమయంలో ఆ తరువాత టిటిడిలోని ప్రతి విభాగంలో తీసుకోవాల్సినముందస్తు జాగ్రత్తలు గురించి వివరించారు. శుక్రవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో విపత్తుల నిర్వహణకు సంబంధించి టిటిడిలో తీసుకోవాల్సిన చర్యలపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి ఇతర విభాగాల అధికారులతో కలసి విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సి.నాగరాజు, యూనిసెఫ్ కన్సల్టెంట్ అమల్‌కృష్ణ సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఉత్సవాల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో వచ్చే యాత్రికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. టిటిడిలోని పలు విభాగాల్లో విపత్తుల నివారణ చేయడం, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను పొందుపరిచినట్లు తెలిపారు. డాక్యుమెంట్‌లో క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు వ్యూహాలు, ఉత్సవాల నిర్వహణ, మహిళలు,చిన్నపిల్లలు, వృద్ధులు,దివ్యాంగుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రకృతి విపత్తులు, మానవ తప్పిదాలు వల్ల జరిగే విపత్తులు,అగ్నిప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాలు, తాగునీరు,కల్తీ ఆహారం, ఘాట్ రోడ్లు,నడకదారుల్లో సంభవించే విపత్తుల నివారణ చర్యలను పొందుపరిచారు.



రైల్వే సమస్యలపై డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ ప్రతినిధి బృందం

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు మీదుగా నడపాలి

### తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు వరకు పొడిగించాలి: డిఆర్‌ఎంకు సిపిఐ వినతి

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** రైల్వే శాఖ కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడల మధ్య ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు రైల్వే జంక్షన్ మీదుగా నడపాలని సిపిఐ ప్రతినిధి బృందం డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌కు వినతిపత్రం సమర్పించింది. గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టన కార్యదర్శి గోపినాథ్, మండల కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి రామాంజినేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్రతో కలిసి డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్‌తో రైల్వే సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. గుంతకల్లు రైల్వే డివిజన్ కేంద్రం కావడంతో గుంతకల్లు జంక్షన్ మీదుగా ప్రతి రోజు నిత్యం పదివేల మందికిపైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని అన్నారు. కరోనా కారణంగా రైల్వే రద్దు చేసిన యశ్వంతర్‌పూర్-విజయవాడ-యశ్వంతపూర్ పాసింజర్ రైళ్లను తక్షణం పునరుద్దరించాలని, ప్రస్తుతం సికింద్రాబాద్-కర్నూలు-సికింద్రాబాద్‌ల మధ్య తిరుగుతున్న తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైళ్లను గుంతకల్లు వకు పొడిగించాలని కోరారు. స్థానిక రైల్వే ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం దయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు దిగేందుకు వీలుగా ఎక్స్‌లేటర్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్‌సురేష్,ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్‌నాయక్, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్,పుల్లయ్య పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఆశావర్కర్ మృతి

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ శివారు తాడేపల్లి ప్రకాశ్‌నగర్ వైఎస్సార్ అర బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో జరుగుతున్న 'జగనన్న ఆరోగ్యసురక్ష' హెల్త్ క్యాంపులో అపశృతి చోటు చేసుకుంది.శుక్రవారం ఈ క్యాంపు జరుగుతుండగా విధి నిర్వహణలో ఉన్న కృపమ్మ అనే ఆశావర్కర్ కుప్పకూలి పోయారు.ఆమెను వెంటనే అక్కడ వున్న సిబ్బంది విజయవాడ జీజీహెచ్‌కు తరలించారు.అయితే ఆమె వైద్యచికిత్స అందేలోపుగానే మృతి చెందారు. ఈ ఘటన వైద్యశిబిరంలో ఉన్నవారందరిని దిగ్భ్రాంతికి గురయ్యారు.కృపమ్మ కొన్ని ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నట్లు ఆమె సహచరఉద్యోగులు తెలిపారు.అయితే కృపమ్మ పని ఒత్తిడి కారణంగా మృతి చెందారని, ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆశా వర్కర్లు యూనియన్(సీఐటీయు) ఆరోపించింది. ఆమె కుటుంబానికి రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేసింది.

# ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద రెండు కల్యాణమండపాలు

### ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో రెండు కళ్యాణమండపాలను నిర్మించాలని శుక్రవారం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో చర్యలు తీసుకుంటున్నామని చైర్మెన్ శ్రీనివాసులు వివరించారు. తాము అధికారం చేపట్టిన తరువాత ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఎంతో కాలంగా ఎన్నో రకాల ఇబ్బందులతో వాయిదా పడుతున్న మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి ద్రోణ కన్సల్టెన్సి ప్రతినిధితో చర్చించినట్లు వివరించారు. బంగారమ్మ ఆలయం వద్ద ఫ్యాబ్రిక్ పద్ధతిలో కళ్యాణమండపం నిర్మించుటకు ప్రతిపాదించగా ఇంజనీరింగ్ విభాగం అంచనాలు తయారు చేయాలని సమావేశం తీర్మానించింది. వేయి లింగాల కోనకు తమిళనాడు, కర్నాటకల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.కాబట్టి అక్కడ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆలయ గోపుర నిర్మాణం పునర్నిర్మాణం చేయటానికి తీర్మానించామన్నారు. శుకబ్రహ్మాశ్రమం సమీపంలో శిధిలావస్థకు చేరుకున్న కోనేరును మరమ్మత్తులు చేసి చుట్టుపక్కల భూగర్భ జలాలను అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు.భక్తుల సౌకర్యార్థం బ్రహ్మగుడి నుంచి భరద్వాజ సదన్ వరకు రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేటకు ఇటీవల జరిగిన సమావేశంలో తీర్మానించామన్నారు. రామసేతు వంతెన నుంచి జలవినాయక ఆలయం వరకు విశాలంగా ఉన్న స్థలంలో తూర్పు అభిముఖంతో సూర్యనారాయణ స్వామి విగ్రహాన్ని,అలాగే పడమర అభిముఖంగా కాలభైరవ స్వామి విగ్రహాన్ని దక్షిణా ముఖంగా గురుదక్షిణామూర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు నిర్ణయించి ఇంజనీరింగ్ విభాగం ద్వారా అంచనాలు రూపొందిస్తున్నట్లు వివరించారు. అలాగే సన్నిధిలోని దేవస్థానం పర్యవేక్షణలోని కర్మక్రియల మండపం ఆధునీకరణ చేయాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు. భక్తకన్నప్ప కొండపై నిర్మించిన శివపార్వతుల చుట్టు పూల మొక్కలు పెంచుటకు ఇటీవల జరిగిన ధర్మకర్తల మండలి సమావేశం తీర్మానించామన్నారు.ప్రసన్న వరదరాజస్వామి ఆలయం ఆవరణలో వరలక్ష్మీ వ్రతం జరుపుకొనుటకు గోదాదేవి కళ్యాణం, సీతారాముల కళ్యాణాలు జరుపుటకు నైరుతి భాగంలో మండపాన్ని నిర్మించుటకు దేవస్థానం అనుబంధ ఆలయ ఆవరణలోని శ్రీకృష్ణుని మండపాన్ని నిర్మించి నూతన మండపం నిర్మించుటకు ప్రహరి గోడను నిర్మించుటకు నిర్ణయం తీసుకున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. దేవస్థానం సారధ్యంలో చేపట్టే కార్యక్రమాలకు సంబందించి దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు.అనుమతుల కోసం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వయంగా ఫైళ్ల తీసుకెళ్ళి అనుమతి సాధించుటకు ప్రయత్నిస్తున్నారని వివరించారు.

# గుంతకల్లు రైల్వే అదనపు డిఆర్‌ఎం బదలీ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుతకల్లు అదనపు డిఆర్‌ఎం (ఆపరేషన్స్)గా పనిచేస్తున్న కె.సూర్యనారాయణ బదలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రస్తుతం దక్షిణమధ్య రైల్వే జోన్‌లో చీఫ్ సిగ్నల్, టెలికాం ఇంజినీర్ (ప్లానింగ్) పనిచేస్తున్న యన్.భూపతి సింగ్‌ను నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. సూర్యనారాయణను ఎక్కడ పోస్టింగ్ క ల్పించేది, ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. కాగా భూపతిసింగ్, 1998లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షలో ఎంపికై, సికింద్రాబాద్‌లోని ఇండియన్ రైల్వేస్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్, టెలికమ్యూనికేషన్స్ (ఇరిసెట్)లో శిక్షణ ముగించుకున్న అనంతరం 1999 డిసెంబర్ 27 రైల్వేలో చేరారు.అలాగే కేంద్ర పౌర విమానయాన శాఖలో డిప్యూటేషన్‌లో పని చేస్తున్న ఐ ఆర్ ఎస్ఇ క్యాడర్‌కు చెందిన రాజీవ్ కుమార్, ఈశాన్య రైల్వే జోన్ పరిధిలోని లక్నో జంక్షన్ అదనపు డిఆర్‌ఎంగా నియమించారు.

# ప్రజల నమ్మకం కోల్పోయిన జగన్

### ప్రజాబలం ముందు అధికారం, ధనబలం నిలువలేదు

### ఎన్నికలకు సమాయత్తం కాకుండా చేయాలన్నదే జగన్ కుట్ర

### రాజమండ్రి క్యాంప్‌లో ముఖ్యనేతలతో నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 6, ప్రభాతవార్త:** జగన్ ప్రజల నమ్మకం పూర్తిగా కోల్పోయాడని కేవలం పోలీసులను సిఐడిని మాత్రమే నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని నారా లోకేష్ అన్నారు. రాజమహేంద్రవరంలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో యువనేత నారా లోకేష్ శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. చంద్రబాబుపైన తనపైన ప్రభుత్వం వరుసగా పెడుతున్న అక్రమ కేసుల విషయంలో ఢీల్లీలో ఉండి గత మూడు వారాలుగా చేస్తున్న న్యాయ పోరాటాన్ని నేతలకు వివరించారు. ఇటూ ప్రజా క్షేత్రంలో, అటు న్యాయ స్థానాల్లో పోరాటం కొనసాగించాల్సి ఉందన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన 28 రోజుల తర్వాత కూడా దర్యాప్తు సంస్థ ఆధారాలు చూపలేకపోవడంతో కేసుల్లో డొల్లతనాన్ని ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. రాజకీయ పార్టీగా టిడిపికి వచ్చిన విరాళలనే అవినీతి సొమ్ము అని స్కిల్ డెవలప్మెంట్ కేసులో నమ్మించే ప్రయత్నం చేసి సిఐడి మరింత అభాసుపాలైందని లోకేష్ అన్నారు. ప్రజాబలం ముందు అధికార బలం, ధన బలం నిలిచే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలపై మరింత ఉధృతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని లోకేష్ నేతలకు సూచించారు. కార్యకర్తల నుంచి అధినేత వరకు అందరిపై కేసులు పెట్టడం ద్వారా ఎన్నికలకు సమాయత్తం కాకుండా చేయాలన్నదే జగన్ కుట్ర అని పేర్కొన్నారు. ఆధారాలు లేని కేసులు ఎక్కువ రోజులు న్యాయ స్థానాల్లో నిలువలేవని, త్వరలో తప్పుడు కేసుల నుంచి బయటకు వచ్చి, రెట్టిం చిన ఉత్సాహంతో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు నిమ్మకాయల చిన రాజప్ప, చిక్కాల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం రాజమహేంద్రవరంలో ముఖ్యనేతలతో సమావేశమైన నారాలోకేష్



లోకేష్‌కు సంఘీభావం తెలుపుతున్న అమరావతి రైతులు

# లోకేష్‌కు మద్దతుగా కదిలిన అమరావతి రైతులు

### జాతీయ రహదారి వెంట సంఘీభావం

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 6, ప్రభాతవార్త:** అమరావతి రాజధాని పరిధిలోని వివిధ గ్రామాల రైతులు రాజమండ్రిలో యువనేత నారా లోకేష్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. అమరావతి రాజధాని పరిధిలోని మందడం నుంచి బయలు దేరిన రైతులు ప్రయాణించే బస్సులను మధ్యలో అడ్డుకున్నారు. దారి పొడవునా పోలీసులు అడ్డంకులు సృష్టించినా వివిధ మార్గాల్లో రాజమండ్రిలోని క్యాంప్ వద్దకు చేరుకున్నారు. రాజధాని రైతులు ఏర్పాటు చేసుకున్న బస్సులను మార్గమధ్యంలోనే నిలిపివేసినా మద్యాహ్నాం లోకేష్ రాగానే జై చంద్రబాబు, జైలోకేష్ అంటూ రాజధాని రైతులు నినాదాలు చేశారు. ఇదిలా వుండగా ఉండవల్లి నివాసం నుండి రాజమహేంద్ర వరానికి రోడ్డు మార్గాన బయలు దేరిన నారా లోకేష్ ను కలిసేందుకు మార్గమధ్యంలో టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున రోడ్లపైకి రాగా పోలీ సులు అడ్డుకున్నారు. లోకేష్ వచ్చే మార్గంలో ఎవరూ రోడ్లపైకి రాకుండా ఆంక్షలు విధించారు. టోల్‌గేట్ల దగ్గర తనిఖీలు నిర్వహించి పార్టీ శ్రేణులుగా అనుమా నమున్న వారిని నిలిపివేశారు. పోలీసుల ఆటంకాలు ఛేధించుకుని వేలాదిమంది మహిళలు, కార్యకర్తలు, రోడ్లపైకి వచ్చి లోకేష్‌కు సంఘీభావం తెలిపారు. బాబుతో నేను ప్లకార్డులు పట్టుకుని మద్దతు తెలిపారు. తమను కలిసేందుకు వచ్చిన మహిళలు, కార్యకర్తలు, రాజధాని రైతులకు లోకేష్, భువనేశ్వరి ధైర్యం చెప్పారు. ఎవరూ అధైర్యపడ వద్దని, త్వరలోనే చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని భరోసా ఇచ్చారు.



# రాష్ట్ర ఖజనాను దోచుకున్న వ్యక్తి చంద్రబాబు

### మాజీ మంత్రి కొడాలి నాని

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఖజనాను దోచుకున్న వ్యక్తి చంద్రబాబు అని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ఆరోపించారు. చంద్రబాబు దొరికిపోయిన దొంగ, చీటర్ అంటూ తీవ్ర విమర్శలు చేసారు.జనసేన అధినేత ఎప్పుడు ఏ పార్టీతో ఉంటాడో, విడిపోతాడో ఆయనకే తెలియదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.శుక్రవారం కొడాలి నాని మీడియాతో మాట్లాడుతూ టీడీపీ అధినేతను చట్టప్రకారమే ప్రభుత్వం అరెస్ట్ చేసిందన్నారు. పవన్ కల్యాణ్ తాను పావలా అని తనకు తానే చెప్పుకుంటున్నాడన్నారు.ఆయన టీడీపీ కూటమి కట్టినా 25 సీట్లు రావని దాని అర్థమన్నారు. 2004లో ముఖ్యమంత్రిగా దిగిపోయే నాటికి చంద్రబాబు కమీషన్లుకు కక్కుర్తి పడేవారనన్నారు. 2014లో లోకేష్ ఎంటరయ్యాక దొంగ అకౌంట్లకు ప్రభుత్వ సొమ్ము తరలించి విచ్చలవిడిగా దోచేసారన్నారు. చంద్రబాబు అవినీతి చేయలేదని కాకుండా గవర్నర్ పర్మిషన్ తీసుకోలేదని కేసు కొట్టేయమనడం సిగ్గుచేటు అన్నారు. చంద్రబాబు,టీడీపీ ఎన్ని డ్రామాలు చేసినా, గరిటెలు, పళ్ళాలు కొట్టినా ప్రజలు క్షమించారరన్నారు. చంద్రబాబు లోపలుంటే ఏంటీ, బయట ఉంటే ఏంటీ, ఎవ్వరికి పనికొస్తారన్నారు.తమ పార్టీ 175కి 175 అనే లక్ష్యంతో ముందుకు వెళ్తుందన్నారు .పవన్,చంద్రబాబు అధికారంలోకి రావడం జరిగే పనికాదన్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడం, రాకపోవడమనేది న్యాయంస్థానం పరిధిలోని దన్నారు. చంద్రబాబు నేరాలనుంచి తప్పించుకోలేరన్నారు.లోకేష్ అక్రమాలు బయటకు వస్తాయన్నారు.

7-10Pg4 :Layout 1 1/1/02 6:35 AM Page 1



వార్త

సముద్రం తన తీరాన్ని దాటి ఎరగదు.
మనిషి జీవన మరణాలు దాటి ఎరగదు.

-గుంటూరు శేషేంద్రశర్మ

# ధూమపాన నిషేధంలో ద్వంద్వవైఖరి?

రోజామొక్కకు ముళ్లుమొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పికలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. ప్రభుత్వాలు చేసే చట్టాలు కొందరికి బాధకలిగించవచ్చు. మరికొందరికిఊరట కలిగించవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్ర అధ్యయనంచేసి తాముచేసే చట్టాలవల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం?నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి?అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలుఅసలు ఆచట్టాన్ని అమలు చేసేసామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది, వనరులున్నాయా?తదితర అంశాలు ప్రధానంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధ్యయనం చేసి చట్టం చేయాలి. చట్టంచేసిన తర్వాత మరోకోణంలో ఆలోచించకుండా త్రికరణశుద్ధిగా అమలుకుకృషి చేయాలి. అంతేకానీ ఓట్ల కోసమో, సీట్ల కోసమో మరే ప్రయోజనం ఆశించో చట్టాలుచేసి చేతులు దులుపుకుంటే నవ్వులపాలవుతారు. ధూమపానం నిషేధం విషయంలో ద్వంద్వ విధానాన్ని అవలంభించడం దురదృష్టకరం. మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచి. ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయవనరుగా మలుచుకుంటున్నారు. అయితే ధూమపానం విషయంలో కేంద్ర పాలకులు కొంతలో కొంత చర్యలు తీసుకుంటామని చెప్పడం కొంతవరకు మేలే. మద్యపానం కంటే ధూమపానంప్రజారోగ్యం విషయంలో చాలా తీవ్రమైన నష్టం చేస్తుందనేది వైద్యరంగ నిపుణులే పదేపదే చెప్తున్నారు. చుట్టా, బీడి, సిగరెట్, గుట్కాహుక్కా రూపురేఖ విలాసాల్లో వ్యత్యాసాలే కానీ వాటన్నింటికి మూలంపొగాకే. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు అనారోగ్యంకారణాల్లో ధూమపానం మూడోస్థానం నుంచి రెండోస్థానానికి చేరు కున్నదంటే పరిస్థితి ఏ రకంగా పరిణమిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. సిగరెట్టు, బీడీలు, చుట్టా కాల్చేవారే కాదు. చుట్టుపక్కల ఉన్న పాపానికి పీల్చేవారిని కూడా కబళిస్తు న్నది. ముఖ్యంగా ఈ పొగతో ఊపిరితిత్తులు, కేన్సర్ మరెన్నో రోగాలకు కేంద్రబిందువని వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందల ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని గుర్తించారు. నేటికీ భారత్ లో దాదాపు ముప్పైకోట్ల మంది ధూమపానంలో చితికి పోతున్నారు. ప్రతియేడాది సుమారు పధ్నాలుగు లక్షల మంది మృత్యువాతపడుతున్నారు. ఇక రకరకాల గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు ప్రపంచ మానవాళిపాలిట మరణమృదంగంగా మారిప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. పురుషుల్లో వచ్చే కేన్సర్‌లో నలభై శాతానికిపైగా మహిళల్లో పదిహేడు శాతానికిపైగా దాదాపు ఎనభైశాతం ధూమపానమే కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పొగాకుతో వ్యాధులుసోకి అనా రోగ్యంపాలై దాదాపు కోటికిపైగా కుటుంబాలు కొత్తగా పేదరికంలోకి జారిపోతున్నాయి. మొన్నటి కరోనావైరస్ విస్తరించడానికి ధూమపానం కూడా తనవంతు పాత్రపోషించింది. భారత్ లో సగటున రోజుకు ఐదువేలమందికి పైగా ఈ వ్యసనానికి అలవాటుపడుతున్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై క్రమేపీఅలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. ఈవిషయం అనేక అధ్యయనాల్లో వెలుగుచూడడంతో చిన్నపిల్లలు విరివిగా కొనుగోలు చేసే బిస్కెట్లు, చాకెట్లు, శీతలపానీయాలు లభ్యమయ్యే చోట పొగాకు ఉత్పత్తులు ఏవీ అమ్మకూడదని కేంద్రప్రభుత్వం ఇచ్చిన సూచనలు అనేకరాష్ట్రాలు పట్టించుకోవడం లేదు. పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నియంత్రించేందుకు 2003 లోనే చర్యలు ప్రారంభించారు. బీడీ కట్టలమీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీచేశారు. పొగతాగడం ఎంతప్రమాదకరమో హెచ్చరిస్తూ సిగరెట్ల డబ్బాలమీద, బీడీకట్టల మీద ముద్రించాలని ఆదేశించారు. ఇందుకు పాలకులను అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దీంతో ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ లక్షలాది మంది బీడీకార్మికులు తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తంచేశారు. బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న గిరిపుత్రుల కుటుంబాలకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా వారికి ప్రత్యామ్నాయం చూపకుండా ఏ పరిస్థితుల్లోనూ ధూమపానాన్ని పూర్తిగా నిషేధించలేరు. మరొకపక్క లక్షలాది మంది పొగాకు సాగుకుపై రైతులు, కూలీలుఆధారపడి ఉన్నారు. అంతేకాదుపొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై వివిధ పన్నుల రూపంలో వేలాది కోట్లాది రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. ధూమపానాన్ని నిషేధిస్తే ఆకుటుంబాలన్నీ జీవనోపాధికోల్పోయి వీధినపడతాయి. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సినబాధ్యత పాలకులపై ఉన్నది. ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు నేటికీ అధికారికంగానే లైసెన్సులిస్తున్నారు. దేశవ్యాప్తంగా మంచినీరు దొరకని గ్రామాలు, ప్రదేశాలున్నాయేమోకానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలులేవు. ఆదాయంకోసమే ప్రభుత్వం లైసెన్సులిచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క ప్రజారోగ్యాన్ని హరిస్తున్నపొగాకు వినియోగాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలనచేసుకోవాలి. ప్రభుత్వానికి నిజంగా ప్రజారోగ్యాన్ని కాపాడే శ్రద్ధఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి ధూమపానంపై నిషేధం విధించాలి. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం, ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.



ఆడమ్ బెక్

# నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడొద్దు!

**చదివిన చదువులకు తగినట్లుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారి వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితుల్లో కూలికి వెళ్లినా అలవాటు లేక కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పని చేసే శక్తి ఉంది, ఉన్నంతలో కొద్దో గొప్పో మేధాశక్తి ఉంది, కష్టపడి పని చేయాలని ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక అసంతృప్తితో అల్లాడిపోతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు ఒకటి ఒంటబట్టడం లేదు మరొకటి వదిలిపెట్టడం లేదన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశంలో కోట్లాది మంది యువతీ యువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారనేది పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవలసిన చర్యల గురించి కూడా పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. కానీ ఆ వైపు త్రికరణ శుద్ధిగా అడుగులు వేయలేకపోతున్నారేమోనని అనిపిస్తున్నది. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మధన పడుతుంటారు. ఆధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు, ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాళాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందని నేతలు వక్కాణిస్తున్నారు. అంతేకాదు కాగితాలపై కలాల విన్యాసంతో సిద్ధించేవి కావని పల్లె పల్లెలో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా యువజనులందరూ కృషి చేస్తేనే ఉజ్వల భవిష్యత్తు సుసాధ్యమని పాలకులు సెలవిస్తూనే ఉంటారు. ఇందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టారు. మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ప్రధానంగా విద్యా విధానాల్లో మార్పులు చేయవలసిన అవసరం ఉందని స్పష్టంగా తెలుసు. చాలా మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండా పోతున్నది. ఇంజినీరింగ్ అభ్యసించిన విద్యార్థులెందరో ఆ చదువులతో సంబంధం లేని హోమ్‌గార్డు, పోలీసు ఇతర ఉద్యోగాలకు వెళ్తున్నారు. ఒకరిద్దరు కాదు, వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజర య్యేందుకు సిద్ధమవుతున్నారు. ఆ ఉద్యోగాల కోసం లక్షలు ఖర్చుపెట్టేందుకు కూడా ఎగబడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. దళారుల చేతిలో మోసపోయిన వారెందరో ఉన్నారు. అసలు ప్రభుత్వ ఉద్యోగమనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ప్రభుత్వ కొలువులో చేరితే ఆ వ్యక్తికే కాదు ఆ కుటుంబానికే ఆర్థిక సెక్యూరిటీతోపాటు అన్ని సౌకర్యాలు లభిస్తాయనే ఆశలు పెరిగిపోయాయి. తెలంగాణా ప్రభుత్వం మొట్టమొదటిసారిగా దాదాపు లక్షప్రభుత్వ ఉద్యోగాలకు శ్రీకారం చుట్టడం లక్షలాదిమంది నిరుద్యోగుల్లో ఆశలు పెంచాయి. దీంతో గ్రామాల్లో వున్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపట్టారు. దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్నికోచింగ్ సెంటర్లు తమ శక్తికొలదీ ప్రయత్నాలు చేసాయి, చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమయ్యేకొద్దీ ఈ కోచింగ్ సెంటర్లకు అంతగా లక్ష్మీ ప్రసన్నం ఉంటుంది. ఏది ఏమైనా ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా దళారుల ప్రమేయం లేకుండా ఉద్యోగాల ఎంపిక పూర్తి చేస్తామని పాలకులు ప్రయత్నాలు చేయలేదని చెప్పడం లేదు. అయితే శతకోటి దరిద్రా లకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు దళారుల ఏదో ఒక రూపంలో ఎక్కడో ఒకచోట తమ హస్తలాఘవం ప్రదర్శిస్తూనే ఉంటారు. బయటపడి పట్టుబడుతూ కేసులను తప్పించుకొనేందుకు చేయని ప్రయత్నం అంటూ ఉండదు. వెలుగు చూడకపోతే ఆ ప్రశ్నాపత్రాలు అమ్ముకొని లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకొని రారాజుల్లా వెలిగిపోతుంటారు. ప్రశ్నాపత్రాల వ్యాపారం ఇప్పటికిప్పుడు మొదలు కాలేదు. ఏనాటి నుండో జరుగుతున్నది. ఇంటర్ విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే ఎంసెట్ పరీక్షా పత్రాలు ఎన్నిసార్లు లీక్ అయ్యాయో చెప్పలేం. రైల్వే రిక్రూట్‌మెంట్ పరీక్షలు, ఉత్తర భారతదేశంలో ఎన్నో ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షాపత్రాలు లీక్‌అయిన సందర్భాలెన్నో ఉన్నాయి. కానీ అత్యంత ప్రతిష్టాకరమైన గ్రూప్-1 పరీక్షలు లీక్ కావడం, పరీక్షలు రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహించడం, నిర్వహకాలోపాలు కారణంగా మళ్లీ ఆ పరీక్షలను న్యాయస్థానం రద్దు చేయ డం మాత్రం దేశచరిత్రలో బహుశా ఇదే మొదటిసారి కావచ్చు. దేశంలో సివిల్స్ తరువాతస్థానం గ్రూప్-1దేననిచెప్పొచ్చు. అందులో అత్యధిక మార్కులతో విజయం సాధించి అటురెవెన్యూ శాఖలో కాని పోలీసుశాఖలో కానీ ఉద్యోగం సంపాదించాలనేది నిరుద్యోగులకు ఒక జీవిత స్వప్నం. దాన్నీ సాఫల్యం చేసుకొనేందుకు కొందరు యువతీ యువకులు పడతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఏళ్ల తరబడి శిక్షణ పేరుతో రాత్రింబవళ్లు ఇల్లు ఒళ్లు మరిచి చదివే లక్ష్యంగా చివరకు కొందరు నిరుద్యోగులు ఆరోగ్యాన్ని పణంగా పెట్టిన వారు ఉన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా 2022 ఏప్రిల్‌లో గ్రూప్ 1 నోటిఫికేషన్ 503 పోస్టులకు జారీ అయింది. దాదాపు మూడు లక్షల ముప్పై వేల మంది దరఖాస్తు చేశారు. వారికి గత ఏడాది అక్టోబరు 16న గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు రెండు లక్షల ఎనభైఆరు వేలమంది అభ్యర్థులు హాజరు కాగా ఫలితాల అనంతరం మెయిన్స్‌కు ఇరవై ఐదువేల యాభై మందిని మాత్రమే ఎంపిక అయ్యారు. ఈ దశలో పరీక్షా ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లు వెలుగు చూసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరీక్షను నిర్వహించిన తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో పని చేస్తున్న కొందరు ఉద్యోగులే ఈ లీకులో కీలకపాత్ర వహించారని ఆరోపణలు వచ్చాయి. దర్యాప్తు లోతుకు వెళ్లేకొద్దీ విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. కోట్లాది రూపాయలు చేతులుమారాయి. ఇంకా దర్యాప్తు జరుగుతూనే ఉంది. ఇప్పటివరకు వంద మందికి పైగా దీనికి బాధ్యులైన వారిని, పేపర్లు కొని పరీక్షలు రాసినవారిని పోలీసులు అరెస్టు చేసారు. దీంతో పరీక్షలు రద్దు చేసారు. మళ్లీ రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తానికి ఎవరో చేసిన నేరానికి తాము శిక్ష అనుభవిస్తున్నామని ఈ లక్షలాదిమంది నిరుద్యోగులు బాధపడుతూనే మళ్లీపరీక్షలకు సమాయత్తమై రాసారు. అయితే పరీక్షల నిర్వహణ సమయంలో నిబంధనలు పాటించలేదని అవకతవకలు జరిగాయని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులే కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరి పిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జివారి వాదనలతో ఏకీభవిస్తూ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని తీర్పునిచ్చింది. దీంతో ఒక్కసారిగా నిరుద్యోగులు నిరాశానిస్పృహల్లో మునిగిపోయారు. టీఎస్‌పీఎస్‌సీ సింగిల్ జడ్జ్ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టు బెంచిని ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచి కూడా సింగిల్‌జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఇప్పుడు ప్రభుత్వ టీఎస్‌పీఎస్‌సీ సుప్రీంకోర్టును ఆశ్రయించే విషయం పరిశీలిస్తున్నట్లు సమాచారం. మళ్లీ పరీక్షలకు సిద్ధం కావడమంటే నిరుద్యోగుల పరిస్థితి ఎలా వుంటుందో అర్థంచేసుకోవచ్చు. ఇప్పటివరకు ఇన్ని అవకతవకలకు కారణమైన టీఎస్పీఎస్సీ పెద్దలపై చర్యలు తీసుకోకపోవడంపై అనేక విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఏదిఏమైనా నిరుద్యోగుల విషయంలో ఎంతో కీలకమైన గ్రూప్ 1 పరీక్షల్లో రెండు సార్లు వైఫల్యం చెందడం మాత్రం ఏ కోణంలో చూసినా సమర్థనీయం కాదు. ఇలాంటివి నిరుద్యోగుల్లో అసంతృప్తి, ఆవేదనలు పెంచుతున్నాయి. ఉన్నత చదువులు అభ్యసించిన యువతీ యువకులే కాదు నిరక్షరాస్యులు కూడా నిస్పృహకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో వున్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగినట్లుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారి వ్యవ సాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితు ల్లో కూలికి వెళ్లినా అలవాటు లేక కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది ఉన్నంతలో కొద్దో గొప్పో మేధాశక్తి ఉంది, కష్టపడి పని చేయాలని ఉత్సాహం వుంది. సంఘంలో తమకు స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా ఈ ప్రశ్నాపత్రాల లీకులు నిరుద్యోగుల లేత మనసులను గాయపరుస్తున్నాయి. సమాజంపై ప్రేమ, అభిమానం వున్న యువతీ యువకుల్లో కొందరు పగ, ద్వేషంతో రగిలిపోతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడేవారు కూడా లేకపోలేదు. ఇక తల్లిదండ్రుల పరిస్థితి అగమ్యగోచరం. తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి ఏళ్లతరబడి తమ బిడ్డలకు శిక్షణల కోసం వ్యయం చేస్తున్న ఆ తల్లిదండ్రుల మానసిక వేదన ఎలా ఉంటుందో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఇందుకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నది. అందుకు కారణాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. పరీక్ష నిర్వహణలో ఉద్యోగాల నియామకాల్లో త్రికరణ శుద్ధిగా అవినీతికి, అవకతవకలకు అవకాశం లేకుండా త్రికరణ శుద్ధిగా వ్యవహరించే ప్రయత్నం చేయాలి. ఏ కోణంలో చూసినా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. ●

## ఒక్క మాట

# సామాజిక న్యాయానికి బాట వేసిన బీహార్

డాక్టర్ తిరునవారి శేషు

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా చేపట్టిన బీహారీ జాతి ఆధారిత గణన నివేదికను అక్టోబరు రెండున గాంధీ జయంతి నాడు విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం మొత్తం 13.07కోట్ల బీహార్‌జనాభాలో ఒబిసిలు 3.50 కోట్లు (27 శాతం) ఎంబిసిలు 4.70 కోట్లు (36 శాతం) అంటే ఇతర వెనుకబడిన తరగతులు అత్యంత వెనుకబడిన తరగతులు మొత్తం జనాభాలో 63శాతంగా ఉన్నారు. ఎస్సీలు 2.6 కోట్లు (20 శాతం) ఎస్టీలు 22 లక్షలు (1.6 శాతం) ఇతరులు 15.5 శాతంగాఉంటే మతలవారీగా హిందువులు 81.99శాతం ముస్లిం మైనార్టీలు 17.7 శాతంగా ఉన్నారు. బీహార్‌లోని మొత్తం 38 జిల్లాల్లో మొదటి దశలో జనాభాకు సంబంధించిన వివరాలు రెండవ దశలో జనాభా ఆర్థికసామాజిక అంశాలను సేకరించారు. ఒక రాష్ట్రం ఇంతసవివరమైన జనాభా లెక్కలను సేకరించడం స్వతంత్ర భారతచరిత్రలో ఇదే ప్రథమం. సహజంగాజనాభా లెక్కలు సేకరించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే కానీ సామాజిక ఆర్థిక న్యాయమే లక్ష్యంగా అన్ని అవాంతరాలను కోర్టుల అవరోధాలను అధిగమించి బీహార్ రాష్ట్రప్రభుత్వం కులాల ఆధారంగా జనాభాలెక్కలు సేకరించడం ఒక సామాజిక విప్లవాత్మక ప్రయోగంగానే చెప్పాలి. బ్రిటిష్ పాలనా కాలంలోనే 1881 నుండి దేశంలో ప్రతి పదిసంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1931 వరకు జనగణనలో భాగంగా కులగణన చేపట్టేవారు కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుండి2011 వరకు జనాభా లెక్కలను సేకరించినా కులాలను గడించడం ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే పరిమితం చేశారు. 2011లో జనాభా లెక్కల సేకరణలో భాగంగా సోషియో ఎకనామిక్ క్యాస్ట్ సెన్సెస్‌ని సేకరించినా సమాచారం సమగ్రంగా లేదని కులాల వారి జనాభాను బయట పెట్టలేదు. దశాబ్దాలుగా బలహీనవర్గాలు ఇతర వెనుకబడిన వర్గాలవారు జనాభా లెక్కల్లో కులగణనను కూడా చేపట్టాలని ప్రభుత్వాలనుడిమాండ్ చేస్తున్నా కులగణనకు పార్టీలుగా మద్దతిచ్చినా ప్రభుత్వాలుగా కులగణనను చేపట్టకపోవడం శోచనీయం. కానీ సామాజికన్యాయ సిద్ధాంతానికి కట్టుబడి బీహార్ ప్రభుత్వం తమ రాష్ట్ర జనాభాలో ఏ కులం, ఏవర్గం జనాభా ఎంత? వారి ఆర్థిక స్థితిగతులను కూడా లెక్కించడం జనగణనలో ఒక కొత్తఒరవడిని సృష్టించినట్లే. బీహార్‌తోపాటు మరొక నాలుగురాష్ట్రాలు ఒడిశా, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలు కూడా కులగణనకి పూనుకోవడం ఆహ్వానించదగిన పరిణామమే. ఈరాష్ట్రాలు చూపిన మార్గంలోనే దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేయడం ద్వారా మెజార్టీవర్గ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొన వారి డిమాండ్‌ని నెరవేర్చినట్లు అవుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన ఈ ఏడు దశాబ్దాల కాలంలో కుల ఆధారిత జనాభా లెక్కల సేకరణ చేపట్టకపోవడం వలన జనాభాలో అత్యధిక శాతం జనాభాకల ఇతర వెనుకబడిన కులాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అంచనా వేయలేకపోయాం కాబట్టి జనగణనలో బలహీనవర్గాల కులగణనను కూడా చేపట్టాలని వెనుకబడిన తరగతులు డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేపట్టడం వలన ఏ కులం, ఏవర్గం జనాభా ఎంతో అంచనావేయడం వలన అసమానతలస్థాయిని తెలుసుకోవడమేకాదు ప్రభుత్వవిధానాలరూపకల్పనికి నిధులు కేటాయింపునకు సంక్షేమ పథకాల అమలుకి వనరుల పంపిణీకి విద్యాఉద్యోగాలలో రిజర్వేషన్లు మెరుగ్గా అమలు చేయడానికి అర్హులైనవారికి ప్రభుత్వ పథకాలను అందచేయడానికి అసలైనవెనుకబడిన వారిని గుర్తించడానికి కులగణన సహాయపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెజార్టీప్రజల ప్రయోజనాలను కాపాడటానికి కులగణన దోహదపడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దేశంలో 2600 ఇతర వెనుకబడిన కులాలు ఉంటే వాటిలో 37శాతం కులాలు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు పొందలేదని జస్టిస్ రోహిణి కమిటీ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి తన నివేదికను అందచేసిం ది. కనీసం కులగణనతోనైనా మా వెనుకబడితనం ప్రపంచానికి తెలుస్తుందని బలహీనవర్గాలు ఆశిస్తున్నాయి. కాబట్టి బీహార్ బాటలోనే ఇతరరాష్ట్రాలు, భారతప్రభుత్వం కూడా కులగణనను చేపట్టి సామాజిక, ఆర్థికన్యాయానికి కృషి చేయాలి. ●

## ప్రజావాక్కు

### జీతాలు సకాలంలో చెల్లించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రవ్యాప్తంగా పదమూడు లక్షల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు, పెన్షన్లు అందక నెలసరి జీతాల కోసం, పెన్షన్ల కోసం రోజుల తరబడి ప్రతినెల ఎదురుచూడవలసి వస్తోంది. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారినెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకుపెనాల్టీలు చెల్లించవలసివస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, వారికుటుంబాలు ప్రతినెల జీతాల కోసం ఎదురుచూడడం నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీ కట్టడం సాధారణ ప్రక్రియ అయిపోయింది. ఈ పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అనిఅందరూ ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలైన 11వ పీఆర్సీ బకాయిలు, 2022 జులై నుంచి ఇప్పటివరకు పెండింగ్ ఉన్నటువంటి మూడు విడతల కరవు భత్యం, గత రెండు సంవత్సరాలుగా చెల్లింపునకు నోచుకొని సంపాదిత సెలవు నగదీకరణ బిల్లులు, భవిష్య నిధిరుణాలు, జీవిత బీమా చెల్లింపులు, తదితర ఆర్థిక ప్రయోజనాలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఆర్థిక ఇబ్బందులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ప్రజాధనం వృధా!

**రాష్ట్ర** రాజధానిలో ఇళ్లస్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సిసి రోడ్లు నిర్మించండి

**ఇటు** పట్టణాల్లో, అటు పల్లెల్లో వీధులు, రోడ్లు గోతులమయం కావడంతో వర్షం కురిస్తే వాహనచోదకులు, పాదచారులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా స్కూల్ పిల్లలు, వృద్ధులు ఇబ్బందికి గురవుతున్నారు. వీధుల్లో సిసి రోడ్లు నిర్మించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. వెంటనే వాటిని అమలు చేయాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### సామాజిక భద్రత కల్పించాలి

**సామాజిక** భద్రతలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలకింద దేశంలోని వయోధికులకు వితంతువులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు, ఇతరులకువారు ఇతరులపై ఆధారపడకుండా ఉండటానికి సగౌరవంగా జీవనయానం సాగించడం కోసంకొంత మొత్తంప్రతినెల చెల్లిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకంకింద ప్రతినెల కొంతమొత్తాన్ని ఏవిధమైన ఆసరా లేని వ్యక్తులకు చెల్లిస్తున్నది. బొగ్గు ఉద్యోగులు దేశీయంగా బొగ్గు డిమాండ్‌ను తీర్చడం, దేశంలోని అన్ని గృహాలను విద్యుదీకరించడానికి దిగుమతిని తగ్గించడం వంటి సవాళ్లను స్వీకరిస్తున్నారు. ఇది ప్రభుత్వం ఆశించిన విధంగా పెరుగుతోంది. బొగ్గుమైనింగ్ చాలా ప్రమాదకరమైన ఉద్యోగం. ఇక్కడ ప్రతిరోజూ మైనింగ్‌పరిస్థితిమారుతుంది. జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలో ఉంటుంది. బొగ్గుగనుల భవిష్యత్తు నిధిపై 2021లో ఉభయ సభలలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికను వివరణాత్మకంగా సమర్పించారు. కానీ ఈ నివేదిక ప్రకారం ఇప్పటికి కూడా కేంద్రప్రభుత్వం తగుచర్యలు తీసుకొనడం లేదు.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### గీతకార్మికులను ఆదుకోవాలి

**కొన్ని** వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి. దీనినే నమ్ముకొని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. పల్లెల్లో ఈ వృత్తిని నమ్ముకుని ఎక్కువగా ఉన్నారు. పూర్వం ఈవృత్తికి గౌరవమర్యాదలు మెండుగా ఉండేవి. నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్ని కాపాడలేకపోవటమే కాక గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. నేటి గీతకార్మికుల స్థితిగతులు ఛిద్రమై, అస్తవ్యస్తంగాఉన్నాయి. గౌడకులవృత్తి అధమపాతాళంలో పడిపోయింది. అనాదిగా వస్తున్న గీతవృత్తిని సవ్యంగా చేసుకునే విధంగా ప్రభుత్వాలు వృత్తిరక్షణ కల్పించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ధరల పట్ల అప్రమత్తత అవసరం

**దేశీయంగా** పంచదార ధరలు పెరుగుతుండడం పట్ల ప్రభుత్వం అప్రమత్తంకావాలి. అతివృష్టి, అనావృష్టిల కారణంగా ఇసారి చెరకు ఉత్పత్తి 30 శాతం తగ్గిందని, ఈ ప్రభావం రాబోయే రోజులలోపంచదార ధరలపై గణనీయంగా పడుతుందని క్రిసిల్ రిపోర్టు ప్రకటించింది. ఇప్పటికే కిలో ఒక్కింటికి గత రెండు నెలలో 10-15 శాతం దాకా ధరలు పెరిగాయి. అదను చూసుకొని దళారులు పంచదార అక్రమ నిల్వలకు పాల్పడుతూ ధరలు పెంచే యోచనలో ఉన్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పడకేసిన సర్కారు వైద్యం

ఐ.ప్రసాదరావు

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం మహారాష్ట్రలోని నాందేడ్, థానే వంటి పట్టణాల ప్రభుత్వ ఆస్పత్రుల్లో పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడుతూ ఉండటం చూస్తుంటే దేశంలో ప్రభుత్వ వైద్యరంగం ఎంత బలహీనంగా ఉందో తెలుస్తుంది. గతంలో కరోనా కాలంలో కూడా దేశవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యరంగం నాసిరకంగా ఉందని బహిర్గతం అయినా, అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు కానీ వైద్యరంగానికి సరైన ప్రాధాన్యత, నిధులు, మౌలిక సదుపాయాలు, సరిపడా డాక్టర్లు, నర్సులు, ఆస్పత్రులు, మందులు సమకూర్చుకోలేకపోవడంతో వందల సంఖ్యలో రోగుల ప్రాణాలుగాల్లో కలిసిపోతున్నాయి. ఏ దేశమైనా అభివృద్ధి సాధించాలి అంటేవిద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి అని ప్రపంచంలో చాలా దేశాలు గుర్తించి ముందుకు సాగుతున్నా, మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకులు మాత్రం ఓట్లు దండుకునే పథకాలకే ప్రాధాన్యం ఇవ్వడం హాస్యాస్పదం. ప్రపంచంలో నెదర్లాండ్స్, బ్రిటన్, జర్మనీ వంటి దేశాల్లో ప్రభుత్వ వైద్య రంగం బలోపేతంగా ఉంది. హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించారు. దీనికితోడు నార్డిక్ దేశాలు మానవాభివృద్ధి సూచికల్లో గత దశాబ్దకాలంగా ముందు వరుసలో ఉండటానికి ప్రధాన కారణం విద్యావైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడమే అని తేటతెల్లమైంది. దీనికి విరుద్ధంగా మనదేశంలో ఈ రెండు రంగాల్లో భారీ ఎత్తున కార్పొరేట్స్ ప్రవేశించారు. ప్రైవేటీకరణను ప్రభుత్వాలు ప్రోత్సహించడం గమనార్హం. దీంతో ముఖ్యంగా దేశంలో పేదవర్గానికి చెందిన వారికి ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన వైద్యం, వసతులు, మందులు దొరక్క మృత్యువాతపడుతున్నారు. ఆయుష్మాన్ భవ, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేస్తున్నా పేదలకు, బడులు, బలహీన గిరజనులకు అందరికీ వైద్యం అందుబాటులో లేక అనారోగ్యాలు సోకినప్పుడు ఊపిరిలు గాల్లో కలిసిపోతున్నాయి. నేటికీ అనేక గిరిజన ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో సరైన రహదారులు, ప్రయాణ సౌకర్యాలు లేకపోవడంతో డోలీల్లో అనారోగ్యవంతులను, గర్భిణీ స్త్రీలను మోసుకుంటూపోతున్న సంఘటనలు కోకొల్లలుగా కనపడుతున్నాయి. కొన్ని సమయాల్లో దారిలో ప్రాణాలు కోల్పోవడం మరికొన్ని సందర్భాల్లో దారిలోనే, రోడ్డుపక్కన ప్రసవాలు జరుగుతున్న వైనం ఈ 76 సంవత్సరాల స్వతంత్ర భారత్‌లో మనం సాధించిన ప్రగతి విశ్లేషణ చేసుకోవాలి. దేశ ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, తిండి, గుడ్డ, గూడు సమకూర్చడంలో ఇప్పటివరకూ పాలించిన పాలకులు తమ పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టు పారదర్శకంగా ప్రజల



ముందర ఉండాలి. లోపాలు సరిచేసుకుంటూ ముందుకు సాగాలి. అంతేగానీ ఎన్నికల ముందు ధరలు తగ్గించడం, కొత్త కొత్త పథకాలు ప్రకటించి ప్రజలను మోసం చేయడం మానుకోవాలి. వందే భారత్ రైళ్లు ఎవరికి లాభం? అభివృద్ధి ముసుగులో పేదలకు అన్యాయం చేయడమే కదా? ప్యాసింజర్ రైళ్లు రద్దు చేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు తగ్గించడం ఏమీ ఈ దుర్నీతి. కార్పొరేట్ వ్యక్తులకు ప్రోత్సాహం పేరుతో భారీఎత్తున రాయితీలు ఇవ్వడం మానుకోవాలి. ప్రస్తుతం దేశంలో ప్రజలకు సరిపడే వైద్యులు, నర్సులు ఆస్పత్రులు మందులు ఉన్నాయా? ఇంకా ఎంత అవసరం బేరీజు వేసుకుని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలి. వైద్య కళాశాలల సంఖ్య పెంచాలి. తక్కువ ఖర్చుతో కూడిన మందుల ఉత్పత్తి చేపట్టాలి. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు వసతులు ఏర్పాటు చేయాలి. పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పరిసరాల పరిశుభ్రతకు అందరూ కలిసి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కాలుష్య నియంత్రణ చేపట్టాలి. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు మొక్కుబడిగా చేపట్టరాదు. వైద్య సిబ్బందికి తగు శిక్షణ, ఆధునిక సౌకర్యాలు సమకూర్చాలి. ముఖ్యంగా మానవ వనరుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పారామెడికల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, పారిశుధ్య యంత్రాలు కొనాలి. ముఖ్యంగా అన్ని కేటగిరీ ఉద్యోగ, కార్మికులకు నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. సీజనల్ వ్యాధులపై ముందుగా అవగాహన, చైతన్య కల్పించాలి. ఈగలు, దోమలు నియంత్రణకు చర్యలు చేపట్టాలి. మురుగు కాల్వలు తరచూ శుభ్రం చేయాలి. డ్రైయినేజీ నీరు, వర్షం నీరు నిల్వలేకుండా చూడాలి. ప్రజలు కూడా తమ తమ పరిసరాల్లో, పనిచేసే ప్రాంతాల్లో పరిశుభ్రతకు అందరూ కలిసి కృషిచేయాలి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగంలో ప్రైవేటీకరణకు స్వస్తిపలకాలి. బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించి ఖర్చు చేయాలి. వైద్య పరిశోధనకు, రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్లో నిధులు పెంచాలి. ఫార్మాస్యూటికల్ కంపెనీలకు అవసరమైన ముడి సరుకు ఇక్కడే తయారు చేసుకునే విధానాలు రూపొందించుకోవాలి. ప్రజలందరికీ ఆరోగ్యం గురించి అవగాహన కల్పించాలి. దేశంలో చాలా మంది ప్రజలు తమతమ ఆదాయంలో ఎక్కువ భాగం విద్యావైద్యం కోసం ఖర్చు చేయడం వల్ల వారివారి ఆర్థిక పరిస్థితి క్షీణించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. దేశం వెనుకబడిపోతుంది. ఇకనైనా పాలకులు ఆరోగ్య భారత్ ద్వారానే భారత్ సుస్థిర అభివృద్ధి సాధిస్తుందని భావించి, తగురీతినా భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలి. పైపైసంఖ్యలు, ర్యాంకులు, నాలుగు రహదారులు, ఆరు విమానాశ్రయాలు, పదిబహుళ అంతస్తుల భవనాలు అభివృద్ధి అని అనుకుంటే పొరపాటే అవుతుంది. ఇది వాస్తవం కూడా. ●

# సిక్కింలో వరదలతో భారీ ప్రాణనష్టం

## డ్యామ్ నిర్మాణంపై సిఎం సంచలన కామెంట్లు



**గ్యాంగ్‌టక్, అక్టోబరు 6:** ఈశాన్య రాష్ట్రం సిక్కింలో సంభవించిన ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య 40కి చేరుకోగా వారిలో 22 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. అదేవిధంగా 22 మంది ఆర్మీ అధికారులు సహా గల్లంతయిన వారి సంఖ్య 98కి పెరిగింది. ఈ నేపథ్యంలో వరదలపై సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నాసిరకం నిర్మాణం కారణంగా సిక్కింలోని చుంగుతాంగ్ డ్యామ్ కొట్టుకుపోయిందన్నారు. కాగా, సిక్కిం సిఎం ప్రేమసింగ్ తమాంగ్ మాట్లాడుతూ డ్యామ్ నిర్మాణం సరైన పద్ధతిలో జరగలేదు. ఫలితంగా ఇది కొట్టుకుపోయింది. రాష్ట్రం ఉత్తరభాగంతో మిగిలిన ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి. క్లౌడ్‌బర్స్టింగ్ కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో డ్యామ్ పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. 1200 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్ట్ కూడా వరదల కారణంగా కొట్టుకుపోయినట్లు స్పష్టం చేశారు. ఇది సిక్కిం రాష్ట్రానికి భారీ నష్టాన్ని కలిగించిందని చెప్పుకొచ్చారు. రోడ్లు కొట్టుకుపోయాయి. వంతెనలు ధ్వంసమయ్యాయి. తీస్తాపై 13 వంతెనలు కొట్టుకుపోయాయని తమాంగ్ వివరించారు. ఇదిలా ఉండగా ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు సైజు గత 30 ఏళ్లలో మూడు రెట్లు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. తాజాగా చుంగుతాంగ్ డ్యామ్‌కు గండిపడిన సమయంలో లోనాక్ సరస్సు నుంచి పూర్తి నీరు డ్యామ్‌లోని చేరలేదు. ఈ సరస్సులో ఇంకా నీరు ఉన్నట్లు శాటిలైట్ ఫొటోలు వివరిస్తున్నాయి ఈ నీరు కూడా డ్యామ్‌లోకి చేరితే పెనువిపత్తు చోటు చేసుకునేదని నిపుణులు చెబుతున్నారు. సిక్కింలో ఇలాంటి సరస్సులు మొత్తం 14 వరకు ఉన్నాయి. వీటిల్లో కుంభవృష్టిలు, భారీ మంచుపెళ్లలు విరిగిపడినా ఇవి గట్లు తెంచుకుని ఊళ్లపై పడతాయి. లోనాక్ సరస్సు ప్రదేశం సెస్మిక్ జోన్‌లో ఉండటంతో భూకంపాల కారణంగా ఇది లీకయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ 'విధానపర నిర్ణయాలను' అడ్డుకోలేం: సుప్రీం



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** బీహార్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనకు సంబంధించి తదుపరి సమాచారాన్ని వెల్లడించకుండా నిరోధించడానికి భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొనే విధానపరమైన నిర్ణయాన్ని అడ్డుకోలేమని స్పష్టంచేసింది. బీహార్ ప్రభుత్వం చేపట్టిన కుల ఆధారిత సర్వే రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్ల విచారణ 2024 జనవరికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. బీహార్ ప్రభుత్వం చేపట్టిన కుల ఆధారిత సర్వేను సమర్థిస్తూ ఆగస్టు 2న పాట్నా హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ సర్వే రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ యూత్ ఫర్ ఈక్వాలిటీ,' ఏక్ సోచ్ ఏక్ ప్రయాస్' అనే స్వచ్ఛంద సంస్థలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. వీటిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టీ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పటికీ రాష్ట్రప్రభుత్వం ఇటీవల సర్వే వివరాలు వెల్లడించిందని పిటిషనర్ తరపు న్యాయవాది అపరాజితా సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధమని దీనిపై స్టే ఇవ్వాలని వాదించారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ 'రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏదైనా ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాన్ని అడ్డుకోలేం.

అది తప్పిదమే అవుతుంది. ఒకవేళ డేటాకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే, దాన్ని పరిశీలనలోకి తీసుకుంటాం. ఇటువంటి సర్వే చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలు, తదితర అంశాలను పరిశీలిస్తాం' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

ఈ సందర్భంగా సర్వేకు సంబంధించి తదుపరి సమాచారాన్ని ప్రకటించకుండా యధాతథ స్థితిని పిటిషనర్ కోరినప్పటికీ, సుప్రీం ధర్మాసనం అందుకు నిరాకరించింది. ఈ క్రమంలో పిటిషనర్ల సవాలుపై రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది.

# స్నేహితులకు సమస్యలు వద్దనే భారత్‌కు రాలేదు: పుతిన్



**సోచి, అక్టోబరు 6:** భారత్, రష్యా మధ్య విభేదాలు సృష్టించేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. అయితే ఢిల్లీ ప్రభుత్వం తమ పౌరుల ప్రయోజనాల కోసం స్వతంత్రంగా పనిచేస్తోందని, అందువల్ల పశ్చిమ దేశాల కుతంత్రాలు ఆ దేశంపై పనిచేయవన్నారు. సోచి నగరంలోని రష్యన్ బ్లాక్ సీ రిసార్ట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు.'పశ్చిమ దేశాలు తమ గుత్తాధిపత్యాన్ని అంగీకరించని ప్రతి దేశాన్ని శత్రువుగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ సహా అన్ని దేశాలు ప్రమాదంలోనే ఉన్నాయి. కానీ భారత ప్రభుత్వం తమ దేశ ప్రజయోనాల కోసం స్వతంత్రంగా పనిచేస్తోంది. అది స్వతంత్ర దేశం. అందువల్ల రష్యా నుంచి ఢిల్లీకి దూరం చేసే ప్రయత్నాలు, అర్థం లేని చర్యలే' అని పుతిన్ పశ్చిమ దేశాలపై విమర్శలు గుప్పించారు. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్య నేపథ్యంలో మాస్కో నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా, ఐరోపా సమాఖ్య వంటి పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. అయినప్పటికీ భారత్ రష్యా నుంచి చౌక ధరకు చమురు దిగుమతి చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఢిల్లీ నిర్ణయాన్ని కొన్ని దేశాలు తప్పుబట్టాయి. ఈ పరిణామాలపైనే పుతిన్ స్పందిస్తూ పశ్చిమ దేశాలను దుయ్యబట్టారు. ఇక భారత్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన జి20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశంతో పాటు దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు హాజరుకాకపోవడంపై పుతిన్ తాజాగా స్పందించారు. తన వల్ల ఆ సదస్సులు' పొలిటికల్ షో'గా మారకూడదనే తాను ఆ సమావేశాలకు గైర్హాజరైనట్లు తెలిపారు. 'సమావేశాల సమయంలో నా స్నేహితులకు ఎందుకు సమస్యలను సృష్టించాలి?' అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీపై పుతిన్ మరోసారి ప్రశంసలు జల్లు కురిపించారు. మోడీ నాయకత్వంలో భారత్ మరింత బలంగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు. రష్యా మాదిరిగానే భారతీయులు కూడా ప్రపంచవ్యాప్తంగా తమ ముద్ర వేస్తున్నారని ప్రశంసించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు పాల్పడినందుకుగానూ ఈ యేడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేసిన విషయం విదితమే. దీంతో ఐసిసి సభ్య దేశాల్లో ఆయన పర్యటిస్తే అరెస్టు చేసే అవకాశాలుంటాయి. అందుకు ఆయన రష్యా నుంచి ఏ దేశానికి వెళ్లట్లేదు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 39

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 39 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,243కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,846 మంది కోలుకోగా 363మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,034కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,668కి చేరగా,80,23,006 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,325కి చేరింది.అందులో 68,35,256 మంది కోలు కున్నారు.72,043మంది మరణించారు.

# అంతరిక్ష విజ్ఞానం అందరి ముందుకు

## - స్పేస్ గురించి ఇస్రో విస్తృత ప్రచారం




**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 6 ప్రభాతవార్త** అంతరిక్ష విజ్ఞానం అందరి ముందు ఉంచడానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ఉపయోగించుకుంటోంది. ముఖ్యంగా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు వరల్డ్ స్పేస్ వీక్‌ను ఘనంగా జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యాన వివిధ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు, సామాన్యులకు సైతం అంతరిక్ష విజ్ఞానం గురించి తెలియజేస్తున్నారు. షార్ శాస్త్రవేత్తలు శుక్రవారం కూడా పలుచోట్ల సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించారు. ముఖ్యంగా తమిళనాడు, ఒరిస్సాలలో రాకెట్లు, ఉపగ్రహాల విజ్ఞాన ప్రదర్శనలు తిలకించడానికి పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఒడిస్సాలోని పూరీ జగన్నాథ్ ఆలయం వద్ద షార్ శాస్త్రవేత్తలు అక్కడి సంస్కృత విశ్వవిద్యాలయం విద్యార్థులతో కలిసి స్పేస్ వాక్ నిర్వహించారు. తమిళనాడులోని విల్లుపురంలో ఎగ్జిబిషన్‌తో పాటు వర్షంలోనూ ప్రదర్శన కొనసాగింది. కోయంబత్తూరు, కొంగునాడు సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలోనూ శుక్రవారం కళాశాలల పిల్లల కోలాహలంతో కార్యక్రమం నిర్వహించారు. తిరుచ్చిలో జమాల్ మొహమ్మద్ కాలేజి వద్ద ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ఇప్పటిదాకా ఇస్రో ప్రయోగించిన వివిధ రాకెట్ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఏపీలోని రాజమండ్రిలో అయితే అట్టహాసంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మొత్తంమీద షార్ శాస్త్రవేత్తలు తమ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి పలు చోట్లకు వెళ్లి అక్కడ భారత విజ్ఞాన సంపద గురించి బడి పిల్లలతో తమ అనుభవాలను పంచుకుంటూ ఇటీవల జరిగిన చంద్ర, సూర్య గ్రహాల పరిశోధనలు, త్వరలో జరగనున్న గగన్‌యాన్ ప్రయోగం గురించిన విశేషాలు పంచుకుంటున్నారు.

# నాసిరకం నిర్మాణంతోనే డ్యామ్ కొట్టుకుపోయింది!

## సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్


**సిక్కిం, అక్టోబరు 6:** నాసి రకం నిర్మాణం సిక్కింలోని చుంగ్‌తాంగ్ డ్యామ్ కొట్టుకు పోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ వెల్లడించారు. దీనికి తోడు బుధవారం ఒక్కసారిగా కుంభవృష్టి కురవడంతో లోనాక్ సరస్సులో నీటిమట్టం భారీగా పెరిగిపోయింది. దీంతో వరద మొత్తం చుంగ్‌తాంగ్ డ్యామ్ వైపు మళ్లింది. ఈ కారణంగా డ్యామ్ తెగి దిగువ ప్రాంతాలపైకి వరద పోటెత్తింది.' డ్యామ్ నిర్మాణం సరైన పద్ధతిలో జరగలేదు. ఫలితంగా ఇది కొట్టుకుపోయింది. రాష్ట్రం ఉత్తరభాగంతో మిగిలిన ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి' అని ముఖ్యమంత్రి తమాంగ్ వెల్లడించారు. ఈ వరదల్లో ఎన్‌హెచ్-10 జాతీయ రహదారి పలు ప్రాంతాల్లో దారుణంగా దెబ్బతింది. ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు సైజు గత 30 యేళ్లలో మూడు రెట్లు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 1990లో ఇది 0.42 చదరపు కిలోమీటర్లు ఉండేది. 2019 నాటికి ఇది 1.35 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దీనిలో 6.5 కోట్ల క్యూబిక్ అడుగుల నీరు నిల్వ ఉంది. ఇది ఎప్పుడో పెను వరదలకు కారణం అవుతుందని 2021లో బెంగళూరు ఐఐఎంకు చెందిన ఓ రీసెర్చర్ హెచ్చరించారు. తాజాగా చుంగుతాంగ్ డ్యామ్‌కు గండిపడిన సమయంలో లోనాక్ సరస్సు నుంచి పూర్తి నీరు డ్యామ్‌లోని చేరలేదు. ఈ సరస్సులో ఇంకా నీరు ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాలు చెబుతున్నాయి. ఈ నీరు కూడా డ్యామ్‌లోకి చేరితే పెనువిపత్తు చోటు చేసు కునేదని నిపుణులు చెబుతున్నారు. సిక్కింలో ఇలాంటి సరస్సులు మొత్తం 14 వరకు ఉన్నాయి. వీటిల్లో కుంభవృష్టిలు, భారీ మంచు పెళ్లలు విరిగిపడినా, ఇవి గట్లు తెంచుకొని ఊళ్లపై పడతాయి. లోనాక్ సరస్సు ప్రదేశం సెస్మిక్ జోన్‌లో ఉండడంతో భూకంపాల కారణంగా ఇది లీకయ్యే ప్రమాదం ఉంది. ఈ సరస్సుల సమీపంలో హైడ్రోపవర్ డ్యామ్‌లు భారీగా నిర్మించడం కూడా ప్రమాదకరంగా మారిందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. తాజాగా గ్లేషియర్ల వద్ద దాదాపు 650 హైడ్రోపవర్ డ్యామ్‌లు భారీగా నిర్మించడం కూడా ప్రమాద కరంగా మారిందని, పర్యావరణవేత్తలు చెబు తున్నారు. తాజాగా గ్లేషియర్ల వద్ద దాదాపు 650 హైడ్రో పవర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి.



# రాజస్థాన్‌లో మొదటి వారసత్వ రైలు ప్రారంభం

**జైపూర్, అక్టోబరు 6:** రాజస్థాన్‌లో మొదటి హెరిటేజ్ రైలును ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. 150 యేళ్లనాటి ఆవిరి ఇంజిన్‌ను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ రైలు పాలీ జిల్లాలో మార్వార్ ప్రాంతం నుంచి ఖామ్లిఘాట్ వరకు ప్రయాణించనుంది. ప్రముఖ చారిత్రక ప్రదేశాలను కలుపుతూ పర్యటన సాగుతుంది. అందమైన లోయల గుండా సాగే ఈ ప్రయాణం భారత రైల్వే చరిత్ర, వారసత్వ సంపదను ప్రతిబింబిస్తుంది. ఈ హెరిటేజ్ రైలులో 60 మంది ప్రయాణికులు ప్రయాణించ నున్నారు. పర్యటక ప్రదేశాలను చూడడానికి ట్రైన్‌లో పెద్ద ద్వారాలు ఏర్పాటు చేశారు. గోరమ్ ఘాట్ (రాజస్థాన్ మినీ కశ్మీర్), భిల్ బేరీ వాటర్‌ఫాల్ వంటి ప్రదేశాలను కలుపుతూ రైలు ప్రయాణం సాగుతుంది. రైలు రూపకల్పన 150యేళ్ల నాటి ఆవిరి ఇంజిన్‌ను ప్రతిబిం బిస్తుంది. మార్వార్ జంక్షన్ వద్ద ఉదయం 8:30కు ప్రారంభమైన ఈ రైలు కామ్లిఘాట్ వద్దకు ఉదయం 11 గంటలకు చేరుతుంది. వారానికి నాలుగు సార్లు ఈ రైలు ప్రయాణం ఉంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ హెరిటేజ్ రైలు, సాయంత్రం 5:30కి మార్వార్ చేరుతుంది. హెరిటేజ్ రైలు ప్రయాణానికి ఒక్కో టిక్కెట్‌కు రూ.2వేల వరకూ చేయనున్నారు. హెలిటేజ్ రైలు ప్రారంభం సందర్భంగా బిజెపి ఎంపి దివ్యా కుమారి తన మొదటి ప్రయాణం అద్భుతంగా ఉందని వెల్లడించారు. యుఎన్‌ఇఎస్‌సిఒ భారత్‌లో నాలుగు రైల్వే లైన్లకు ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా గుర్తించింది. డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే, నీలగిరి మౌంటైన్ రైల్వే, కల్కా సిమ్లా రైల్వే, ఛత్రపతి శివాజీ టెర్మినస్, ముంబైలు అందులో ఉన్నాయి. మథెరన్ లైట్ రైల్వే, కాంగ్రా వ్యాలీ రైల్వే తాత్కాలిక జాబితాలో ఉన్నాయి.

# ప్రిగోజిన్ శరీరంలో గ్రెనేడ్ శకలాలు.. పుతిన్ వెల్లడి



**మాస్కో, అక్టోబరు 6:** రష్యాకు చెందిన కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ బాస్ ప్రిగోజిన్ మరణం దర్యాప్తుపై తొలసారి ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ బహిరంగంగా స్పందించారు. విమాన ప్రమాద అనంతరం ప్రిగోజిన్ సహా దానిలో ప్రయాణిస్తున్న వారి శరీరాల్లో గ్రనేడ్ శకరాలు లభించాయని వెల్లడించారు. పుతిన్ తన వార్షి సమావేశం సందర్భంగా విలేకర్లకు ఈ విషయాన్ని వెల్లడించారు. ఆగస్టులో మాస్కో-సెయింట్ పీటర్స్ బర్గ్ మధ్యలో ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోయింది. అతడి వాగ్నర్ దళం రష్యా సైనిక నాయకత్వంపై తిరుగుబాటు చేసిన కొన్ని నెలల్లోనే ఈ ఘటన చోటు చేసుకొంది. ఈ ఘటనలో క్రెమ్లిన్ హస్తం ఉందని పశ్చిమ దేశాలు ఆరోపించాయి. కానీ తాజాగా పుతిన్ మాత్రం విమానం బయట నుంచి దాడి జరగలేదని వెల్లడించారు. ఈ విషయాన్ని తనకు దర్యాప్తు కమిటీ అధిపతి కొన్నాళ్ల క్రితం వాలిదాయ్ డిస్కషన్ క్లబ్‌లో వెల్లడించారన్నారు. ప్రిగోజిన్ సహా మిగిలిన వారి శరీరాల్లో గ్రనేడ్ శకలాలు కనిపించాయన్నారు. కుట్ర కోణం సహా అన్ని రకాలుగా దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు. మరోవైపు పుతిన్ ఈ దర్యాప్తు బృందం తీరును కూడా తప్పుబట్టారు. మృతులకు మద్యం, డ్రగ్ టెస్టులు నిర్వహించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు ఐదు కిలోగ్రాముల కొకైన్‌ను గతంలో వాగ్నర్ కార్యాలయం నుంచి స్వాధీనం చేసుకొన్న విషయాన్ని వెల్లడించారు.' ఆల్కహాల్ కోసం రక్త పరీక్ష చేయలేదు. గతంలో తిరుగుబాటు తర్వాత సెయింట్ పీటర్స్ బర్గ్ ఆఫీస్‌లో ఎఫ్‌ఎస్‌బి తనిఖీలు నిర్వహించింది. ఆ సమయలో 10 బిలియన్ రూబుల్స్, ఐదు కిలోల కొకైన్‌ను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు' అని పుతిన్ గుర్తు చేశారు. ప్రిగోజిన్ మరణం తర్వాత ఓ సందర్భంలో అతడి గురించి మాట్లాడుతూ జీవితంలో చాలా తప్పులు చేసినా, లక్ష్యాలను సాధించిన వ్యక్తిగా అభివర్ణించారు. అణు శక్తితో దూసుకెళ్లే సరికొత్త క్రూజ్ క్షిపణిని తాము విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెల్లడించారు. అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంధించిన అంతర్జాతీయ ఒడంబడిక నుంచి తాము వైదొలిగే అవకాశాలు ఉన్నాయని కూడా తెలిపారు. దాదాపు 30యేళ్ల తర్వాత అణ్వాయుధ పరీక్షలు నిర్వహించే అంశాన్ని కొట్టిపారేయలేమని వెల్లడించారు. బురెవెస్ట్నిక్ క్రూజ్ క్షిపణి రేంజి కొన్ని వేల మైళ్లు ఉంటుందన్నారు. అదే సమయంలో రష్యా అణుశక్తిని మరోసారి ప్రపంచానికి గుర్తుచేశారు. తమ దేశంపై దాడి జరిగితే,వందల కొద్ది క్షిపణులు ఏకకాలంలో గాల్లోకి లేచి ఒక్క శత్రువు కూడా మిగలకుండా వేటాడతాయని హెచ్చరించారు.

# ఖర్గే, రాహుల్‌ను కలిసిన శరద్‌పవార్



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ సుప్రీం శరద్‌పవార్ న్యూఢిల్లీలోని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో కలుసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ కూడా వీరితో చేరారు. వీరి సమావేశం వెనుక కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు. అయితే ఎన్సీపి పేరు, గుర్తుకు సంబంధించిన అంశంపై ఎన్నికల కమిషన్ ముందు తన వాదన వినిపించేందుకు శరద్ పవార్ ఢిల్లీలో ఉన్నారు. అజిత్ పవార్ వర్గం సైతం పార్టీ పేరు, గుర్తును క్లెయిమ్ చేస్తుండటంతో ఆయన వర్గం సైతం ఎన్నికల కమిషన్ ముందు విచారణకు హాజరుకానుంది. ఇటు శరద్‌పవార్, అటు అజిత్ పవార్ తమ వాదనలకు బలం చేకూర్చే డాక్యుమెంట్లను ఇసికి సమర్పించాల్సి ఉంది. ఈ కేసు ఇసిఐ ముందు తొలిసారి విచారణకు వస్తోంది. దీనికి ముందు, ఇరు వర్గాలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణకు హాజరుకావాలని ఇసిఐ వీరికి నోటీసులు పంపింది. ఇటీవల ఎన్సీపిలో తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అజిత్‌పవార్ తన వర్గానికి చెందిన 8 మంది ఎమ్మెల్యేలతో శివసేన, బిజెపి సారథ్యంలోని మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరారు. ఉపముఖ్యమంత్రిగా అజిత్ పవార్, క్యాబినెట్ మంత్రులుగా ఆయన వర్గం ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. తమ వెంట 42 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, తమదే అసలైన ఎన్సీపి అని అజిత్ వర్గం వాదనగా ఉంది. అయితే ఎన్సీపి వ్యవస్థాపకుడు ఎవరనేది మహారాష్ట్ర ప్రజలకే కాకుండా యవద్దేశానికి తెలుసునని, పార్టీని వీడిన వారికి పార్టీతో సంబంధం లేదని శరద్‌పవార్ తెగేసి చెబుతున్నారు.

# టీచర్‌పై కాల్పులు జరిపిన విద్యార్థులు

### ఇంకా కాల్పులు జరుపుతాం వీడియోలో విద్యార్థుల బెదిరింపు!

**లక్నో, అక్టోబరు6:** ఇద్దరు విద్యార్థులు ఒక టీచర్‌పై తుపాకీతో కాల్పులు జరిపారు. తాము గ్యాంగ్‌స్టర్లమని పేర్కొన్న ఆ యువకులు ఆ టీచర్‌పై ఇంకా 39 సార్లు కాల్పులు జరుపుతామని వీడియోలో బెదిరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖండౌలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మలుపూర్‌లో సుమిత్‌సింగ్ అనే వ్యక్తి ఒక కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. అతడి కోచింగ్ సెంటర్‌లో చదివిన ఇద్దరు విద్యార్థులు ఆ టీచర్‌ను బయటకు పిలిచారు. వెంట తెచ్చిన గన్‌తో ఆయనపై కాల్పులు జరిపారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. కాలికి బుల్లెట్ గాయమైన టీచర్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు టీచర్ కాలుపై కాల్పులు జరిపి పారిపోయిన విద్యార్థులు అనంతరం ఒక రీల్ చేశారు. తమను తాము గ్యాంగ్‌స్టర్‌గా అందులో పేర్కొన్నారు. ఆరు నెలల తర్వాత తిరిగి వస్తా. ఆ టీచర్‌ను 40 సార్లు కాల్చుతా, ఇంకా 39 బుల్లెట్లు మిగిలి ఉన్నాయి అని ఒక విద్యార్థి అందులో పేర్కొన్నాడు. కాగా ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. టీచర్‌పై కాల్పులతో పాటు బెదిరింపు వీడియోపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముంబయిలో ఘోర అగ్నిప్రమాదం ఏడుగురు సజీవ దహనం



**ముంబై, అక్టోబరు 6:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. గోరేగావ్ ప్రాంతంలో ఓ బహుళ అంతస్తుల నివాస భవంతిలో మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో 40 మందికిపైగా గాయపడ్డారు. శుక్రవారం తెల్లవారు జాముల ఈ దుర్ఘటన చోటు చేసు కుంది. వేకువజామున మూడు గంటల ప్రాంతంలో స్థానిక ఉన్నత్ నగరంలోని ఏడం తస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. చూస్తుండగానే భవనమంతా వ్యాపించాయి. సమాచార మందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు మూడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. మరో 40 మందికిపైగా గాయపడగా వారిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదంపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అటు ముఖ్యమ ంత్రి ఏక్‌నాథ్ శిండే విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. క్షతగాత్రుల చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

# భారత్‌తో భాగస్వామ్యం కొనసాగుతుంది చైనా సవాలుగా నిలుస్తుంది: పెంటగాన్

**వాషింగ్టన్, అక్టోబరు 6:** భారత్‌తో బలమైన రక్షణ బంధాన్ని పెంపొందించుకొంటామని అమెరికా రక్షణ శాఖ కార్యాలయమైన పెంటగాన్ వెల్లడించింది. ఈ మేరకు పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ పాట్ రైడర్ విలేకర్ల సమావేశంలో ప్రకటించారు' రక్షణ రంగంలో భారత్‌తో మా బంధానికి సంతోషిస్తున్నాం. ఈ బంధాన్ని భవిష్యత్తులో మరింత బలపర్చడంపై దృష్టిపెట్టాం. భవిష్యత్తులో మా రెండు దేశాలు కలిసి ఎలా ముందడుగు వేస్తాయో మీరు కూడా చూస్తారు' అని పాట్ రైడర్ వెల్లడించారు. మరోవైపు ఓ విలేకరి చైనా పరిస్థితిపై ఆయన్ను ప్రశ్నించగా, అమెరికా రక్షణ రంగానికి చైనా ఓ సవాలుగానే నిలుస్తుందని వెల్లడించారు. 1997లో భారత్-అమెరికా మధ్య రక్షణ కొనుగోళ్లు పెద్దగా ఏమీ లేవు.

# భారత్‌ను వీడిన కెనడా దౌత్యవేత్తలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** భారత్‌లో ఉన్న కెనడా దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించాలని కేంద్రం కోరిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కెనడా స్పందించింది. తమ దౌత్య వేత్తలను భారత్ నుంచి ఖాళీ చేయించింది. సింగపూర్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు పరిణామాల అనంతరం దౌత్యవేత్తల సంఖ్యను సమానంగా ఉంచాలని భారత్ కోరిన నేపథ్యంలో కెనడా ఈమేరకు చర్యలు తీసుకుంది. భారత్‌లో ఉన్న కెనడా దౌత్య వేత్తలను దాదాపు 40 మంది వరకు బయటకు పంపించాలని భారత్ కెనడాకు హెచ్చరికలు జారీ చేసింది. ఇరుదేశాల్లో దౌత్యవేత్తలు సమాన సంఖ్యలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పింది. అక్టోబర్ 10 నాటికి చివరి గడువును విధించింది. అప్పటికీ ఖాళీ చేయకపోతే రక్షణను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసుపై ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ భారత్ ఘాటుగా స్పందించింది. అయితే కెనడా దౌత్యవేత్తలు ఎంత మంది భారత్‌ను వీడారనేది మాత్రం స్పష్టంగా తెలియదు. కానీ వారిని మాత్రం సింగపూర్‌కు తరలించినట్లు కెనడాకు చెందిన ఓ మీడియా కథనం వెల్లడించింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ప్రమేయం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. ట్రూడో వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ట్రూడో ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడింది. అనంతరం ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

7-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:45 AM Page 1



# నేడు 'కాంతితో క్రాంతి' పిలుపు

## - ఇళ్లలో లైట్లు ఆఫ్‌చేసి 5నిముషాల పాటు కొవ్వొత్తులు వెలిగిద్దాం
## - చీకట్లను తరిమేద్దామని నారా బ్రాహ్మణి పిలుపు

అమరావతి, అక్టోబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రాన్ని, ప్రజల భవిష్యత్తును నిర్వీర్యం చేసి తీసుకొచ్చిన చీకటిని తరిమికొట్టటానికి తెదేపా కాంతితో క్రాంతి' అనే కార్యక్రమానికి పిలుపునిచ్చిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి ట్వీట్ చేశారు.. రాష్ట్రంలో అలముకున్న చీకట్లను దాన్ని కనిపెట్టనీయకుండా మనల్ని కళ్లు మూసుకో అని కొందరంటున్నారని, చంద్రబాబు అనే చైతన్యాన్ని నిర్బంధించి తిరుగలేదని అనుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. కానీ రాష్ట్రంలో చీకటిని తరిమకొట్టే క్రాంతి మొదలైందని వాళ్లకు తెలీదన్నారు. మనమెందుకు చీకట్లో ఉండాలని, తెదేపా కాంతితో క్రాంతి' అనే కార్యక్రమం చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా అక్టోబర్ 7వ తేదీ (నేడు) రాత్రి 7 గంటలకు ఇళ్లల్లోని లైట్లు ఆఫ్ చేసి బయటకు వచ్చి 5నిముషాలపాటు దీపాలు, సెల్‌ఫోన్ టార్చ్ లేదా కొవ్వొత్తులను వెలిగిద్దామని బ్రాహ్మణి పిలుపునిచ్చారు.

# ప్రసాద్‌బాబుకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ప్రతిభా పురస్కారం



జగ్గయ్యపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఉపాధ్యాయుడు తూములూరి ప్రసాద్‌బాబును డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ప్రతిభా పురస్కారం వరించింది. గుంటూరులోని కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్టు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మాకినేని బసవ పూర్ణయ్య విజ్ఞాన కేంద్రం (విజయవాడ)లో ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు తలిదండ్రుల పేరుతో స్థాపించిన కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ఎంపికచేసి పురస్కారాలు బహూకరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు చేతుల మీదుగా ప్రసాద్‌బాబు ఈపురస్కారం పొందారు. జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామ ఎంపిపి పాఠశాలలో ఎస్‌జిటిగా పనిచేస్తున్న ప్రసాద్‌బాబును పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

# 'స్కిల్' పూర్తి వాస్తవాలు



శుక్రవారం టిడిపి కార్యాలయంలో స్కిల్‌పై నిందలు వేయడమటే యువత భవితపై దాడిచేయటమే ' పుస్తకాన్ని ఆవిష్కంచిన అచ్చెన్నాయుడు, పార్టీ నేతలు

అమరావతి, అక్టోబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి: నాలుగు దశాబ్దాల తన రాజకీయ జీవితాన్ని ప్రజల కోసమే అంకితం చేసిన గొప్ప నాయకుడు చంద్రబాబును 28 రోజులుగా జైల్లోనే ఉంచారని, ఆయన్ని అరెస్టు చేసినప్పటినుంచి నేటి వరకు జరుగుతున్న పరిణామాలు గమనిస్తే తెదేపా అధినేత ఏతప్పు చేయలేదనే విషయాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకున్నారని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి దుష్ప్రచారం చేస్తూ, లేని అవినీతిని ఉన్నట్టు చూపే ప్రయత్నం చేస్తూనే ఉందని అన్నారు. శుక్రవారం స్కిల్‌పై నిందలు వేయడమంటే యువత భవితపై దాడిచేయటమే' అనే పుస్తకాన్ని తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించిన పర్తివాస్తవాల ప్రతిరూపమే ఈ పుస్తకం అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలు, కార్యకర్తలు ఇచ్చిన నిధులకు, జగన్ సర్కార్ చెబుతున్న అవినీతికి సంబంధం ఏంటని అన్నారు. రూ.3,300 కోట్ల అవినీతి అని విషప్రచారం చేసి, చివరకు రూ.27కోట్ల పార్టీఫండ్‌ను అవినీతి సొమ్ముగా భూతద్ధంలో చ ూ ా ే ప ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ వ్యవహారానికి సంబంధించి ఒక పుస్తకాన్ని ఆవిష్కరించామని, అలాగే ఫైబర్‌నెట్, ఇన్నర్ రింగ్ రోడ్ అంశాలను కూడ ప్రజలకు తెలి యజేసేందుకు వాటికి సంబంధించిన పూర్తిసమాచారంతో పుస్తకాలు విడుదల చేయబోతున్నామని తెలిపారు. తెలుగు దేశం పార్టీకి ప్రజలు, కార్యకర్తలు ఇచ్చిన నిధులకు, జగన్‌సర్కార్ చెబుతున్న అవినీతికి సంబంధం ఏంటని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.. చంద్రబాబు ఏ తప్పుచేయలేదని మేం తొలినుంచి చెబుతున్నామని, కానీ పిచ్చి జగన్, పిచ్చిమంత్రులు స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో రూ.3,300 కోట్ల అవినీతి జరిగిందని నోటికొచ్చిటన్టు మాట్లాడారని అన్నారు. తర్వాత రూ.330 కోట్ల అవినీతి అని కారుకూతలు కూశారన్నారు.

నిన్నటికి నిన్న ప్రభుత్వ న్యాయవాది పొన్నవోలు రూ.27కోట్లు టిడిపి ఖాతాకు వెళ్లాయంటున్నారని, పొన్నవోలు మతి చలించి పిచ్చిపిచ్చిగా మాట్లాడారని ఆయన మాటల్నిబట్టి అర్థమవుతోందన్నారు. తెదేపా అకౌంట్‌కు వచ్చిన నిధులకు, ప్రభుత్వం చెబుతున్న అవినీతికి ఏం సంబంధం అని ప్రశ్నించారు.. వచ్చిన నిధులకు లెక్కలున్నాయని, ఇలా వచ్చిన నిధులను అవినీతి సొమ్ము అనే దుస్థితికి ఈ ప్రభుత్వం, ఈసిఎం వచ్చారంటే వీరు ఎంత దిగజారిపోయారో అర్థం చేసుకోవాలన్నారు. సభ్యత్వాల ద్వారా పార్టీకి వచ్చిన సొమ్మని అవినీతి సొమ్ముగా చూపటం ఈ సిఎం, అతని మోచేతి నీళ్లుతాగే వ్యవస్థల మతిలేనితనానికి నిదర్శనమన్నారు. తెదేపా ఎపుడూ ప్రైవేటు వ్యక్తులు, ప్రజల నుంచి పార్టీ నిర్వహణ కోసం నిధులు సేకరించలేదని, పార్టీని స్థాపించిన దివంగత నందమూరి తారకరామారావుగారైనా, చంద్రబాబు అయినా కార్యకర్తల నుంచి సభ్యత్వరూపంలో వచ్చిన సొమ్ముతో పార్టీ కార్యకలాపాలు నిర్వహించారన్నారు.

పార్టీ ఏరకంగా నడుస్తోంది.. సభ్యత్వం ద్వారా వచ్చే సొమ్ము వివరాలను ఎప్పటికపుడు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆధారాలతో సహా తెలియజేస్తున్నామన్నారు.. అలా వచ్చిన సొమ్మని అవినీతి సొమ్ముగా చూపి చంద్రబాబు ద్వారా లబ్ధిపొందినవారే పార్టీకి నిధులిచ్చారని చెప్పటం ఈ పనికిమాలిన సిఎం, అతని మోచేతినీళ్లు తాగే వ్యవస్థల మతిలేనితనానికి నిదర్శనమని అచ్చెనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు నిమ్మల రామానాయుడు, దూళిపాళ్ల నరేంద్రకుమార్, బొండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, పంచుమర్తి అనురాధ, ఎంఎస్ రాజు, పంతగాని నరసింహ ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు మూలపురుషుడు చంద్రబాబునాయుడు: పేర్నినాని

విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి: రాజకీయాల్లో కుట్రలు,కుతంత్రాలు,అక్రమ కేసులకు మూలపురుషుడు చంద్రబాబునాయుడన్న విషయం దాయలేని నిజమని ఏపీ సమాచార శాఖా మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు.స్కిల్‌స్కామ్ వ్యవహారంలో ఆయనను సీఐడీ అరెస్ట్ చేసింది.ఆయన నేరానికి తగిన లక్ష్యాలు చూపిందన్నారు.రూ.341కోట్లుపైగా ఈ స్కామ్‌లో డబ్బు డొల్లకంపెనీల పేరుతో చంద్రబాబు వేరొందన్నారు.అందులో రూ.27కోట్లు టీడీపీ అకౌంట్‌కు జమ అయిందన్నారు.నాని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు,నారా లోకేష్‌పై విరుచుకుని పడ్డారు.వ్యవస్థలను తమ ప్రభుత్వం మేనేజ్ చేసిందని,తాము నీతిమంతులమని,నారా లోకేష్ చెప్పుకుంటున్నారన్నారు.ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.రూ.వందల కోట్లు స్కామ్ జరిగిందని,అందులో నీ పార్టీకి ఇంత వేరిందంటే ఆ విషయాన్ని తాము నిర్దోషులమంటానికి నిదర్శనమని లోకేష్ మాట్లాడుతున్నాడన్నారు.కేసుతో సంబంధం లేదన్న మాట తప్ప నేరం జరగలేదని చంద్రబాబు,లోకేష్ చెప్పగలరా ? అన్నారు.చంద్రబాబు అరెస్ట్ తరువాత ఆయన తరుపున నా ్యయవాదులు,న్యాయకోవిదులు విజయవాడ పురవీధుల్లో తిరుగుతున్నారు. తమ ప్రతిభాపాటవాలను ఉపయోగించి కోర్టులో వాదిస్తుంటే నారా లోకేష్ మాత్రం ఢిల్లీలో 25 రోజులుగా తిరుగుతున్నాడన్నారు,ఆయన తల్లి,భార్య సెంటిమెంట్ ప్లే చేసి ప్రజలను పక్కదోవపట్టించాలనుకుంటున్నారన్నారు.ఎవరిని మేనేజ్ చెద్దామనని ఢిల్లీ వెళ్ళారు లోకేష్,మీకు సీఆర్పీ నోటీసులు ఇస్తారని తెలిసినా బెయిల్‌కి హడావిడి చేసారు.గంధం చెక్కల దొంగ వీరప్పన్ అక్రమ స్మగ్లింగ చేసి,అడవికి న్యాయం



చేస్తున్నాడన్నారు.40 ఏళ్ళ రాజకీయ జీవితంలో తగిన ఆధారాలతో చంద్రబాబు ఇప్పుడే దొరికాడన్నారు.ఈ కేసులో నేరం చేసినందునే తాను అరెస్ట్ అయ్యే అవకాశం ఉందని ముందే చెప్పాడన్నారు.పైగా పీక్కోమన్నాడన్నారు.తన ముఖ్య అనుచరులను దొడ్డిత్రోవన విదేశాలకు పంపారన్నారు.పవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లాలో ఐయిదురోజులు ఆటవిడుపు యాత్ర చేసారు.కొల్లేటి అమ్మవారి ఆలయాని వంతెన లేదన్నారు.ఆయన వస్తే నేను కారులో వంతెన దాటించి అమ్మవారి దగ్గరకు తీసుకుని వెళ్ళాన్నారు,కొల్లేరు తప్పుడు ప్రచారం సరికాదన్నారు.మేము ఏండేసామో మాపిస్తాం రా అన్నారు.ఎన్నిసార్లు బయటకు వచ్చారు, బీజేపీ కంటే చంద్ర బాబు ముఖ్యమన్నారు, అక్కడ ఎన్డీఏలో ఉంటానంటాడు, సీఎం జగన్ ఢిల్లీ ఎందుకు వెళ్ళారో తెలియని అజ్ఞాని పవన్ అన్నారు.ఆయన దేశ,రాష్ట్ర భద్రతకు సంబంధించిన కీలకాంశాల కోసం వెళ్ళారు,ఇది బహిర్గతమన్నారు.పవన్‌కు ఇది తెలియదా!.నీ ఆటవిడుపు యాత్రలో ఏమీ జరిగింది.జనం ఎందుకు స్పందించలేదు,మాట్లాడితే పాస్‌పోర్టు కావాలా? రాష్ట్రానికి రావడానికి పవన్ పాస్‌పోర్టు కావాలా? అని అడుగుతున్నారన్నారు.

# తిరుపతిలో జంట హత్యల కలకలం

## భార్య, బామ్మర్ది దారుణంగా హత్య

తిరుపతి క్రైం, అక్టోబర్ 6, ప్రభాతవార్త తిరుపతి నగరంలో ఓ ప్రైవేటు హోటల్లో శుక్రవారం జంట హత్యలు కలకలం, అలిపిరి సిఐ అబ్బన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన యువరాజ్, మనిషాకు సుమారు 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాలు, ఆరు సంవత్సరాలు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడాది కాలంగా భార్యాభర్తలు ఇరువురికి కుటుంబ గొడవలు జరిగాయి. దీంతో యువరాజ్ భార్య పిల్లల్ని వదిలిపెట్టి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బయట పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. సుమారు రెండు నెలల క్రితం భార్య మనిషాకి ఫోన్ చేసి మనం మాట్లాడుకుని సమస్య పరిష్కరించుకుందాం. పిల్లలను చూడాలని తీసుకొని రమ్మని పిలిచాడు. ఈ నేపథ్యంలో మనిషా ఇద్దరు కుమారులను తన సోదరుడు హార్షవర్దన్‌ని తీసుకుని గురువారం తిరుపతికి చేరుకుంది. యువరాజ్ కపిల్ తీర్థం సమీపంలో ఎస్‌కె ఓరియన్ హోటల్‌లో 31 గదిని అద్దెకు తీసుకున్నాడు. భార్య, బామ్మర్ది పిల్లల్ని తీసుకుని హోటల్ గదికి వెళారు. రాత్రి సమయంలో భార్య మనిషా (30) బామ్మర్ది హార్షవర్దన్ (25)తో గొడవపడి అతి దారుణంగా హత్య చేశాడు. హోటల్ నిర్వాహకులు సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం రయా హాస్పిటల్‌కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# అవినీతి చెత్తను ఊడ్చేయటం తథ్యం

## - చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న నిరసన దీక్షలు
## - 24వ రోజున భారీగా పాల్గొన్న టిడిపి శ్రేణులు

అమరావతి, అక్టోబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోపోలీసు వ్యవస్థ పూరి ్తగా నిర్వీర్యం అయ్యిందని, పోలీసు వ్యవస్థను జగన్ తన ప్రైవేటు సైన్యంలా మార్చుకుని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని తెదేపా శ్రేణులు మండిపడ్డారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెదేపా శ్రేణుల ఆందోళన, నిరసన దీక్షలకు 24వ రోజుకు చేరాయి.. ఈసందర ్భంగా నేతలు మాట్లాడుతూ, అర్ధరాత్రి దొంగల్లా వచ్చి తెదేపా నేతలను అరెసు ్ట చేసు ్తన్నారని, అధికారంలో ఉండి పోలీసులు, పరదాలు చాటున్న తిరుగుతున్న ఏకైక సిఎంగా జగన్ రెడ్డి రికార్డులకెక్కారన్నారు..



చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నా ధైర్యంగా దర్జాగా ప్రజల్లో తిరిగారని అన్నారు. ఆ అక్కసుతోనే తపుడు కేసు నమోదు చేసి అక్రమంగా అరెస్టు చేశారన్నారు. వైకాపా ప్రభుత్వం అరాచకాలు, అక్రమాలు అంతమయ్యేరోజు త్వరలోనే ఉందన్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో జగన్‌పార్టీకి దిమ్మతిరిగే తీర్పు ఇవ్వనున్నారని అన్నారు.. ఎన్ని కుట్రలుచేసినా చంద్రబాబు నిర్దోషిగా విడుదల అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టులు చేసి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైకాపాను గద్దెదంపే వరకూ పోరాటం ఆగదని తెదేపానేతలు పేర్కొన్నారు. ఈమేరకు బాబుతో నేను దీక్షల్లో భాగంగా 24వ రోజు రాష్ట్రవ్యాప్తంగా రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఆయా నిరసన కార్యక్రమంల్లో పొలిట్ బ్యూ ్యరో సభయలు అశోక్ గజపతిరాజు, నిమ్మకాయల చినరాజప్ప, కిమిడి కళావెంట్రావు, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనంద్‌బాబు, ఎంఎ షరీఫ్, రెడ్డప్పగారి శ్రీనివాసులరెడ్డి, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, కాలవ శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షుడు కూనరవికుమార్, బుద్దా నాగజగదీవ్వరరావు, జ్యోతల నవీన్, కెఎస్‌జవహర్, గన్నీ వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, తెనాలి శ్రావణ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు, మల్లెల రాజశేఖగౌడ్, బిటినాయుడు, బికెపార్ధసారధి, గొల్లా నరసింహయాదవ్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, పిజివిఆర్ నాయుడు (గణబాబు), వేగుళ్ల జోగేశ్వరరావు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, గద్దె రామో ్మహన్‌రావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, గొల్లపల్లి సూర్యారావు, మాజీ మంత్రులు దేవినేని ఉమా, ఆలపాటి రాజా, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నాలక్ష్మీనారాయణ, భూమ అఃల ప్రియ, పల్లెరఘునాధరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర,మండల పార్టీ నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.



## విరాళాల సేకరణలో వైఎస్సార్సీ జాతీయస్థాయిలో 5వస్థానంలో ఎలా నిలిచిందో జగన్‌రెడ్డి చెప్పగలరా?

### టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

అమరావతి, అక్టోబర్6, ప్రభాతవార్త ప్రతినిధి: తెదేపాతో పోలిస్తే సగం కూడా కార్యకర్తలు లేని వైకాపా విరాళాల సేకరణలో జాతీయస్థాయిలో 5వ స్థానంలో, ప్రాంతీయంగా అగ్రస్థానంలో ఎలా నిలిచిందో జగన్‌రెడ్డి చెప్పగలరా? అని తెదేపా పొలిట్ బ్యూరోసభ్యుడు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. విరాళాలిచ్చే కంపెనీలకే ప్రత్యేకించి మీ ప్రభుత్వంలో ప్రాజెక్టులు, ఇతరత్రా ప్రయోజనాలు ఎందుకు దక్కుతున్నాయని ఆయన నిలదీశారు. తెలుగు దేశం పార్టీ పుట్టుక, వైకాపా మాదిరిగా అవినీతి నుంచి అక్రమార్జన నుంచి జరిగింది కాదన్నారు.. ప్రజలసొమ్ము కొట్టేసినవారి మద్దతుతో టిడిపి పుట్టలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1200 బ్యాంకు ఖాతాల ద్వారా 60లక్షలకు పైగా క్రియాశీలక సభ్యులైన కార్యకర్తల ద్వారా పార్టీకి సభ్యత్వ రుసుముల రూపంలో నిధులు వచ్చాయన్నారు.. తప్పుడు సమాచారంతో అటు న్యాయస్థానాన్ని,

ఇటు ప్రజల్ని నమ్మించేందుకు జగన్‌రెడ్డి తాపత్రయపడుతున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న సమాచారం ఆధారంగా టిడిపికి వచ్చిన విరాళాల సొమ్ముని అవినీతి సొమ్ముఅని చెప్పటం జగన్‌లాంటి అవినీతి పరుడికి చెల్లిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షెల్ కంపెనీలు, క్విడ్‌ప్రోకో, ఇన్‌సైడ్ ట్రైడిగ్‌కు కేరాఫ్ అడ్రస్‌ఆ నిలిచిన జగన్‌రెడ్డి అవినీతి నుంచి పుట్టిన అతని పార్టీ అవినీత దోపిడీల కలయికగా నడస్తున్న అతని ప్రభుత్వం చంద్రబాబుపై,టిడిపిపై బురదజల్లటం సిగ్గుచేటని అన్నారు.

# జగ్గయ్యపేటకు 2024లో పాసింజర్ రైలు

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త : సుధీర్ఘకాలంగా జగ్గయ్యపేట ప్రాంత ప్రజలు నిరీక్షిస్తున్న పాసింజర్ రైలు కోరిక అతి త్వరలో తీరబోతుందని, ఆరు నుండి తొమ్మిది నెలల్లో ఈ కోరిక తీరబోతోందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ, తిరుమల తిరుపతి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను సంతోషం వ్యక్తంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం రెండు తెలుగు రాష్ట్రాలకు సరిహద్దు పట్టణంగా అభివృద్ధి చెందుతున్న దశలో ఇంతవరకు గూడ్స్ రైళ్ళకు మాత్రమే పరిమితమైన రైల్వేస్టేషన్ అతి తొందరలో పాసింజర్ రైలు రాకతో కళకళలాడనుందని విప్ ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని రైల్వేస్టేషన్‌ను శుక్రవారం సాయంత్రం సందర్శించిన ఉదయభాను వంద గ్రామాలకు పైబడిన ప్రజలు జగ్గయ్యపేటకు ఎప్పుడు పాసింజర్ రైలు వస్తుందాని ఎదురు చూస్తున్నారని, తాము అవిశ్రాంతంగా చేసిన కృషికి ఫలితం రాబోతుందని అన్నారు. జగ్గయ్యపేటకు పాసింజర్ రైలు కావాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర రైల్వేశాఖ వారికి ప్రతిపాదనలు పంపి వాటిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న నేపథ్యంలో రైల్వేశాఖ మంత్రి, ఆశాఖ ఉన్నతాధికారులను కలుసుకోగా రూ.1,200ల కోట్లతో డిపిఆర్ కూడా అందివ్వటం జరిగిందన్నారు. పాసింజర్ రైలుకు సంబంధించి డబ్లింగ్



జగ్గయ్యపేట రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న సామినేని ఉదయభాను

పనులు కూడా కొనసాగుతున్నాయన్నారు. కొత్తగా పది రైల్వే స్టేషన్లు రానున్నాయని, టెండర్లు పిలవటం కూడా పూర్తయ్యిందని అఅన్నారు. మోటమర్రి, జగ్గయ్యపేట, మేళ్ళచెరువు తదితర స్టేషన్లలో ప్లాట్‌ఫామ్స్ నిర్మించటానికి కూడా టెండర్లు పిలిచారన్నారు. రాబోవు సోమవారం రైల్వేబోర్డు సమావేశం ఉన్నందున అధికారులతో మాట్లాడేందుకు మరోసారి ఢిల్లీ వెళ్తున్నట్లు తెలిపారు. మోటమర్రి జగ్గయ్యపేట, విష్ణుపురం లైన్‌లను తప్పకుండా నడుపుతామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు.

# ఎలక్ట్రోల్ బాండ్స్ నిధులు ఏ విధమైన అవినీతి?

## ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షుడు నేతి మహేశ్వరరావు

విజయవాడ,,అక్టోబరు 6, ప్రభాతువార్త' : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేశారని అర్థమవుతోందన్నారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ అధ్యక్షులు నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ ఈ కేసులో ఎలక్ట్రోల్ బాండ్స్ రూపంలో వచ్చిన కోట్ల రూపాయలను అవినీతి నిధులు అంటున్నారంటే, దేశంలో ప్రభుత్వాలు నచ్చినోళ్లకి కాంట్రాక్టులు ఇవ్వడం తద్వారా నిధులు ఎలక్ట్రోల్ బాండ్స్ రూపంలో సేకరించడం చట్టబద్దత అన్నసంగతి మరచి, ఈ పరమానందయ్య శిష్యులు రాష్ట్ర ప్రజలను నెలరోజుల పాటు గొర్రెలను చేయడం కాక మరేమిటని ప్రశ్నించారు. ఎలక్ట్రోల్ బాండ్స్ వివరాలు 2021-22 వరకు చూస్తే బిజెపి - 5271 కోట్లు, కాంగ్రెస్ 952కోట్లు, వైఎస్సార్సీపి 330 కోట్లు, టిడిపి 112 కోట్లు, ఆరోపణలో ఉన్న నిధులు ఎలక్ట్రోల్ బాండ్స్ ద్వారా 2018-19లో టిడిపి తీసుకున్నది 27.5కోట్లు, ఇవి అన్ని అందరిలాగే ప్రభుత్వం నుంచి కాంట్రాక్టు తీసుకున్న వాళ్ల నుంచి చట్టబద్ధంగా తీసుకున్న పార్టీ నిధులన్నారు. ఇలా ప్రభుత్వం నుంచి కాంట్రాక్టులు తీసుకున్న కంపెనీలు ఆయా పార్టీలకు నిధులు ఇవ్వడం తప్పే అయితే బిజెపి మొదటి ముద్దాయి, కాంగ్రెస్ రెండో ముద్దాయి, వైఎస్సార్సీపి మూడో ముద్దాయి అవుతాయి. అన్ని పార్టీల అధినాయకుల మీద విచారణ



చేయాల్సిన అధికారులకు ఒక టిడిపి మీద అవినీతి ఆరోపణలు విచారణ అంటే రాజకీయాలకు లొంగి రాజ్యాంగం కల్పించిన బాధ్యతలను విస్మరించారా అనే అనుమానం కలుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరమ్ చెబుతున్నట్లు రాజ్యాంగ రక్షకులే రాజకీయ ఒత్తిళ్లతో భక్షకులు అవుతున్నారా" అన్న విధంగా విచారణ చేస్తున్న అధికారులు రాజ్యాంగంలో ఆర్టికల్ 309 ఇచ్చిన రక్షణని ఉపయోగించుకుంటూ ఎలక్ట్రోల్ బాండ్స్ గురించి కొంచెం కూడా ఆలోచన పరిజ్ఞానం లేకుండా ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసినందుకు అలాగే కోర్టులను తప్పుదోవ పట్టించినందుకు ఈ కేసును కోర్టులో సుమోటోగా తీసుకుని దేశ అత్యున్నత విచారణ సంస్థ సిబిఐతో విచారణ చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్ ఫోరం కోరుచున్నది.

# కృష్ణా జలాల పంపిణీలో కుట్ర పన్నుతున్న ప్రధాని నరేంద్ర మోడీ

## - చోద్యం చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
## -మోడీ దిష్టిబొమ్మ దగ్ధం విఫలయత్నం
## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

అనంతపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త బ్యూరో 'ృష్ణా జలాల పంపిణీ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగితే సహించేది లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ఆ పార్టీ నాయకులతో కలిసి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనానికి విఫలయత్నం చేశారు. కృష్ణా జలాల పంపిణీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీల నికరజలాలు కేటాయించగా అందులో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారని ఈ నిర్ణఆన్ని బచావత్ ట్రిబ్యూనల్ సహా కృష్ణా జలాల కమిటీ అంగీకరించిందన్నారు. కొత్తగా మరోసారి బ్రిజేష్ ట్రిబ్యూనల్ కమిటీ ఏర్పాటు చేసి ఆంధ్రరాష్ట్రానికి అన్యాయం చేసి తెలంగాణలో నరేంద్రమోదీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాడని ఏకరువు పెట్టారు. అదే



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జరిగితే ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతింటాయని నాగార్జున సాగర్ కుడి ఎడమ కాలువల కింద 15 లక్షల ఎకరాల ఆయకట్టు, కృష్ణా డెల్టా పరిధిలో 13 లక్షల ఎకరాలు, రాయలసీమలో రెండు లక్షల ఎకరాలు మొత్తం 30 లక్షలెకరాలు బీడుబారే ప్రమాదం ఏర్పడుతోందన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తలొగ్గడమేనని విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉన్న ఈడి కేసుల నేపథ్యంలో బెయిల్ రద్దుఅవుతుందనే భయంతోనే బిజెపికి ఊడిగం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఆంధ్రరాష్ట్రాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టారని ఎంపికి అన్యాయం జరిగితే సహించేది లేదని జగదీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ దిష్టి బొమ్మను ర్యాలీగా తీసుకెళ్లి దగ్ధం చేసే క్రమంలో ఒకటో పట్టణ సిఐ రామసుబ్బయ్య, రెండో పట్టణ సిఐ గణష్ సిబ్బందితో కలిసి సిపిఐ నాయకులను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గుంతకల్లు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, నియోజకవర్గ అధ్యక్షులు కార్యదర్శిలు వేణు, వెంకటనాయక్, కోశాధికారి వినోద్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు మణి, మల్లయ్య, మహ్మద్, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరిగా గెలిచి బిఆర్ఎస్‌కు బుద్ధి చెబుతా

## ఆ పార్టీలో మహిళలకు గౌరవం లేదు..పార్టీకి రాజీనామా చేశా: రేఖానాయక్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: నిర్మల్ జిల్లా ఖానాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రభుత్వంపై తీవ్రస్థాయి ఆరోపణలు చేస్తూ ధ్వజ మెత్తారు. పార్టీలో మహిళలకు సరైన గౌరవంలేదని ఒంటరిగా పోటీచేసి ప్రజల్లో తనకున్న మద్దతు ఏమిటో నిరూపిస్తానని, స్నేహితుని కోసం మంత్రి కెటిఆర్ తనను పార్టీకి దూరంచేశాడని, నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో నిధులు అందించకుండా జాప్యంచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి వాళ్లే ఆటంకం కల్పించి అభివృద్ధి చేయలేదని తనపై నిందలు వేయడం తగదని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. రెండుపడక గదులు ఇళ్లు తన నియోజకవర్గానికి మంజూ రయితే 400 ఇళ్లను ఇక్కడినుండి వేరేచోటికి బదలాయించారని, పేదలకు చెందాల్సిన 'దళితబంధు'ను ఆపేసారని, గృహలక్ష్మి పథకాన్ని ఆపివేశారని ఆమె ఆరోపించారు. పార్టీ మారతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు చూద్దాం లే అని సమాధానం చెప్పడంతో తనపై ఉన్న కక్షతో నా అల్లుడ్ని వేరేచోటికి బదలీ చేశారని అన్నారు. జాన్సన్‌నాయక్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొ న్నాడా, ప్రజలకు ఏంచేశాడని, ఏం అనుభవం ఉందని పార్టీ టిక్కెట్టు ఇచ్చారు. కెటిఆర్ తన స్నేహితుడిని కోసం సిరిసిల్ల లాగా ఖానాపూర్‌ని అభివృద్ధి చేసి ఓట్లు అడగాలని ఆయనకు సూచించారు. నేను కాళ్లు పట్టుకొని అర్థించినా కూడా కనికరించలేదని ఇప్పుడు ఇలా అభివృద్ధి మంత్రం జపిస్తున్నారని ఆమె వాపోయారు.

# కనకదుర్గమ్మకు 214గ్రాముల మంగళ సూత్రాలు

ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6, ప్రభాతువార్త" : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయాభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మాణంలో ఉన్న శ్రీ మల్లేశ్వరస్వామి వారి నూతన ఆలయ పనులను ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, దేవదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప'లు పరిశీలించి పనుల స్టేటస్ తదితర వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణంలో భాగంగా అవసరమయ్యే 23 నూతన విగ్రహాలు ఆలయానికి చేరగా ఆలయ స్థంభ వర్గము నందు 13 విగ్రహాలు 1.శ్రీ త్రిపురాంతకమూర్తి, 2.శ్రీదక్షిణామూర్తి, 3.శ్రీ గజసంహార మూర్తి, 4. శ్రీ భిక్షాటన మూర్తి, 5.శ్రీ హరిహర మూర్తి, 6. శ్రీ అర్ధనారీశ్వర మూర్తి, 7. శ్రీ వృషబారూఢ మూర్తి, 8. శ్రీ వీరభద్ర స్వామి, 9. శ్రీ చతుర్ముఖ బ్రహ్మ, 10. శ్రీ చంద్రశేఖర మూర్తి, 11. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, 12. శ్రీ లింగోద్భవ మూర్తి, 13. శ్రీ గణపతి స్వామి



కాగా, మొదటి కర్ణకూటము నందు అష్టదిక్పాలకులు 8 విగ్రహాలు, పడమర భాగంలో మొదటి కర్ణకోట మధ్య భాగంలో శ్రీ శరభమూర్తి మరియు శిఖర భాగంలో చతుర్ముఖ బ్రహ్మను అమరుస్తారు.ఆలయ నిర్మాణ పనులు పరిశీలన అనంతరం ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టరుకు త్వరితగతిన పనులు పూర్తి చేయవలసినదిగా తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు అలంకారం నిమిత్తం ఎఎంఆర్ ఇండియా లిమిటెడ్, విజయవాడకు చెందిన మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులతో సహా 214 గ్రాముల బరువు గల బంగారు చైన్‌తో 2 సూత్రాలను ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. వీరితో ట్రస్టుబోర్డు సభ్యులు కట్టా సత్తయ్య పాల్గొని దాతలకు దర్శన ఏర్పాట్లు గావించిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందించి వేదాశీర్వచనం చేశారు.



# రూ. 350 కోట్లెక్కడివో వైసీపీ సమాధానం చెప్పాలి

- టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇన్చార్జ్ శ్రీభరత్ డిమాండ్

- తూర్పు నియోజకవర్గంలో నిరాహార దీక్ష శిబిరానికి మద్దతు



విశాఖపట్నం, అక్టోబర్6, ప్రభాతవార్త

ఎలక్టోరల్ బాండ్ల రూపంలో తెలుగు దేశం పార్టీ ఖాతాలోకి ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా జమ చేసిన విరాళాలను సీమెన్స్ కంపెనీయే జమ చేసిందని ప్రచారం చేయడం తగదని టీడీపీ విశాఖ పార్లమెంట ఇన్చార్జి ఎం. శ్రీభరత్ ఖండించారు. అలా అయితే వైసీపీ ఖాతాలోకి జమైన రూ. 350 కోట్లకు పైగా నిధుల సంగతేంటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో లాసన్స్ బే కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షా శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఇందులో పాల్గొని సంఘీ భావం తెలిపిన శ్రీభరత్ అనంతరం మాట్లాడుతూ ప్రతీ రాజకీయ పార్టీ స్వచ్ఛంద విరాళాలను స్వీకరించడం ప్రజాస్వామికంగా కలిగి ఉన్న హక్కుగా గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఇచ్చిన రూ. 27 కోట్ల విషయంలో రాద్ధాంతం చేసే వైసీపీ నేతలు మరి వారి పార్టీ ఖాతాల్లో జమైన రూ. 350 కోట్ల విషయంలో నోరు మెదపరెందుకని నిలదీశారు. లేనిదాన్ని ఉందని - మిగతా 11లో

## 99 ఏళ్లకు పైగా జీవిస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు



**అక్టోబర్ 1 న 99వ పుట్టిన రోజు జరుపుకున్న 39 వ అధ్యక్షుడు జిమ్మీకార్టర్ : ఎంపీ విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

అమెరికా 39వ అధ్యక్షుడు జిమ్మి కార్టర్ ఈ అక్టోబర్ 1న 99వ పుట్టిన రోజు జరుపుకున్నారని రాజ్యసభ సభ్యుడు వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి అన్నారు. అత్యధిక కాలం జీవించిన అమెరికా మాజీ అధ్యక్షులుగా కార్టర్‌దే ప్రస్తుతం రికార్డు కానుందన్నారు. తన పదవీకాలంలో అనేక సమస్యలు ఎదుర్కొన్న అగ్రరాజ్యం అధినేతగా ఆయనకు మరో ప్రత్యేకత కూడా ఉందన్న ఆయన 20వ శతాబ్ధం చివరి 30 ఏళ్ల నుంచి 2021 జనవరి 20 వరకు అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన వారిలో ఒకసారి మాత్రమే ఈ అత్యున్నత పదవి ఎన్నికైన ముగ్గురిలో మొదటి నేత జిమ్మికార్టర్. మిగిలిన ఇద్దరు జార్జి హెచ్‌డబ్లుబుష్ డొనాల్డ్ ట్రంప్, 20వ శతాబ్ధం చివరి కాలంలో అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన నాయకులు 90 సం.లకు మించి జీవించడం ఏకైక అగ్రరాజ్యం మరో ప్రత్యేకత అని - మిగతా 11లో

# పేదలకు చింత లేని జీవనమే ప్రభుత్వ ధ్యేయం

-డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





11లో

# టీడీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

-మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



11లో



## స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం



11లో

## శ్రీకాకుళం రోడ్డు-విశాఖ విభాగాలను తనిఖీ చేసిన డిఆర్ఎం సౌరబ్‌ప్రసాద్



11లో

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

-పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్





విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జీవీఎంసీ 56వ వార్డులో వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కంచరపాలెం ఆర్ పి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి గడపకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వాటిని - మిగతా 11లో

# విశాఖ విమానాశ్రయం పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

-రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ కార్యదర్శి కోరిన ఎంపీ జీవీఎల్





విశాఖపట్నం అక్టోబర్ 6, ప్రభాతవార్త

విశాఖపట్నం విమానాశ్రయం పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ కార్యదర్శిని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కోరార. నెలల పాటు విమానాశ్రయ రన్‌వేను మూసివేయడం వల్ల ప్రయాణీకులకు అసౌకర్యం, వ్యాపార కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని జీవీఎల్ అన్నాడు. శుక్రవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అరమానేను కలిసి ఇండియన్ నేవీ నియంత్రణలో ఉన్న విశాఖపట్నం విమానాశ్రయంలో చేపట్టనున్న ప్రతిపాదిత రన్‌వే రీసర్ఫేసింగ్ - మిగతా 11లో

## విశాఖ పోర్టు అథారిటీ 90వ ఆవిర్భావ దినోత్సవం



11లో

## రానున్న ఎన్నికల్లో వైకాపా విజయానికి పాటుపడాలి

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



11లో

# జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని వైస్ యంపిపి పాంద్రంగి శ్రీను ఆధ్వర్యంలో గిడిజాల పంచాయితీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గిడిజాల కార్యక్రమంకి వచ్చేసిన ముత్తంశెట్టి అడగడుగునా ప్లెక్సీల అలంకరనతో సాదర స్వాగతం పలకడం జరిగింది. సుదీర్ఘ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమం ను ఉద్దేశించి పేదలు అందరికీ ఉచిత వైద్యం సంపూర్ణంగా అందించడం దేశంలో ఇదే ప్రప్రథమం అని ఇంత వరకూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైద్య విధానంలో నూతన సంస్కరణలు తీసుకువచ్చి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం ప్రతీ గడపకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందించారు. దీనిని ప్రతీ ఒక్కరు వినియోగించుకునే విధంగా నాయకులు ప్రచారం చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు వైద్యులు వైద్య బృందం ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు సచివాలయం కన్వీనర్లు గృహసారదులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# పాయకరావుపేటపై హోంమినిస్టర్ గురి...

**పేటలో మారు మోగుతున్న వనిత పేరు**

**వైసిపి టికెట్ ఆశిస్తున్న హోంమినిస్టర్ తానేటి వనిత!!**

**వైసిపి అధిష్ఠానం వనిత పేరు పరిశీలిస్తున్నట్లు తాజాసమాచారం!!**

పాయకరావుపేట, అక్టోబర్ 6 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ టికెట్‌పై తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుఎమ్మెల్యే రాష్ట్రహోంశాఖ మంత్రి తానేటివనిత గురిపెట్టినట్లు సమాచారం. వైసిపి అధిష్ఠానం ఎమ్మెల్యేగొల్ల బాబూ రావుకు టికెట్ ఇవ్వని పక్షంలో వైసిపికి అత్యంత నమ్మకస్తురాలు హోంమినిస్టర్‌గా మంచిపేరు ప్రతిష్టలు సంపాదించు కున్న వనిత అయితే పాయకరావుపేటలో గెలుపు సునాయాసం అవుతుందని వైసిపి భావిస్తున్నట్లు తెలిసింది. పాయకరావుపేట అసెంబ్లీటికెట్ కోసం అనేకమంది ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రముఖంగా మాజీఎమ్మెల్యే చెంగలవెంకట్రావు పేరుకూడా వినిపిస్తుంది. 2019లో టిడిపి తరుపున పోటీచేసి ఓటమిచెందిన డాక్టర్ బంగారయ్య వైస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఆయనకూడా వైసిపి టికెట్ ఆశిస్తున్నారు. నిన్న ఢిల్లీలో వైఎస్ జగన్‌ను కలిసి తనకు పాయకరావుపేటలో పోటీచేసే అవకాశం ఇవ్వాలని పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలకు వైద్యపరంగా అనేక సేవలు అందించాలని చెప్పారు. ఇంకా అనేకమంది వైసిపి టికెట్‌కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే గొల్లబాబూరావు పార్టీ ఆదేశాలమేరకు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా గడపగడపకు కార్యక్రమం నిర్వహించడంపై ఎమ్మెల్యే గొల్లబాబూరావును ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిసింది. రాజకీయం అంటే రాటుతేలడం నిస్వార్థ స్వభావం కలిగిన బాబూరావు ఒకసారి కాంగ్రెస్ రెండుసార్లు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీతరుపున ఈనియోజకవర్గంలో విజయం సాధించారు. వైసిపి తరుపున పోటీచేసిన రెండుసార్లు భారీమెజార్టీతో గెలుపొందారు. అయితే ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన గొల్లకు ప్రజల్లో ఎంతోకొంత అసంతృప్తి ఉండే అవకాశాలు ఉన్నాయని పార్టీ అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలిసింది. దీనికితోడు ఈసారి ఎన్నికల్లో ప్రతినియోజక వర్గం ఒక ఛాలెంజ్‌గా తీసుకుని గెలుపొందాలని వైసిపి భావిస్తోంది. ఈనేపధ్యంలో గొల్లబాబూ రావుకు టికెట్ ఇవ్వనిపక్షంలో పార్టీలో సీనియర్ ఎమ్మెల్యేగా అత్యంతప్రాధాన్యత ఇవ్వడంతోపాటు 2024లో వైసిపి అధికారంలోనికి వస్తే గొల్లకు వైసిపిలో ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా హోంమినిస్టర్ తానేటివనిత కొవ్వూరు నియోజకవర్గంలో మంచిపేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు. 2019 ఎన్నికల్లో పాయకరావుపేట టిడిపి ఇంచార్జి వంగలపూడి అనితపై కొవ్వూరులో వైసిపితరుపున తానేటివనిత పోటీచేసి భారీమెజార్టీ సాధించారు. ఈసారి కూడా టిడిపి ఇంచార్జి అనితపై తానేటివనిత అయితే ఈజీగా గెలుపు ఉంటుందని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలిసింది. అదే జరిగితే ఇప్పటివరకూ మంత్రి పదవిని చూడని పేటనియోజకవర్గం తానేటివనిత రూపంలో హోంమినిస్టర్‌ను చూస్తారు. మళ్ళీవనిత గెలిచి వైసిపి ప్రభుత్వం అధికారం లోనికి వస్తే పాయకరావుపేటకు హోంమినిస్టర్ పోస్టు పర్మినెంట్ అయినట్లే. పాయకరావుపేట టికెట్‌రేసులో ప్రచారం అవుతున్న తానేటి వనితపేరు అధిష్ఠానం ఎంతవరకూ పరిశీలిస్తుందో వేచిచూద్దాం.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన శ్రీప్రకాష్ విద్యార్థులు

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త



స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4వతేదీన విశాఖపట్నం పోర్టుస్టేడియంలో నిర్వహించిన అండర్-19 బాస్కెట్‌బాల్ బాలుర అలాగే బాలికల జట్టుఎంపికలో శ్రీప్రకాష్ జూనియం కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభకనపరచి బాలురజిల్లా జట్టుకు బిక్రాంతి, బాలికలజట్టుకు పిశ్రీనిది, కేవివిలక్ష్మీప్రసన్న, ఆర్‌శ్రీరమావర్షిత ఎంపికయ్యారు. వీరు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విశాఖజిల్లాజట్టుతరుపున పాల్గొంటారని శ్రీప్రకాష్ జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ భానుమూర్తి తెలియచేసారు. విద్యాసంస్థల యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ఇంచార్జి శ్రీలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు బాలరాజు, దుర్గబాబు అభినందించారు.

## కిక్‌బాక్సింగ్‌లో గిరిధర్‌కు గోల్డుమెడల్

పాయకరావుపేట, అక్టోబర్ 6 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ పెదిరెడ్డికొబ్బరితోట శ్రీచైతన్యఇంగ్లీషు మీడియంస్కూలు 5వతరగతి విద్యార్థి జానాగిరిధర్ అండర్-14 కిక్‌బాక్సింగ్‌పోటీలలో గోల్డుమెధల్ సాధించినట్లు స్కూలు నిర్వాహకులు తెలియచేసారు. గోవాలో ఇటీవల కిక్‌బాక్సింగ్ పోటీలు జరిగాయి. అండర్-14లో 30నుంచి 32వరకూ బరువు కేటగిరిలో తెలంగాణా, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలకు సంభందించి జరిగిన కిక్‌బాక్సింగ్ పోటీలలో అత్యుత్తమంగా రాణించి క్రీడాప్రతిభ సాధించిన గిరిధర్‌కు గోల్డుమెధల్ బహు మతిగా ప్రధానం చేసారు. ఈమేరకు శ్రీచైతన్య ఇంగ్లీషుమీడియంస్కూలు వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన అనేక కార్యక్రమాల సంధర్భంగా గోల్డుమెధల్ సాధించిన గిరిధర్‌కు స్కూలు నిర్వాహకులు సత్కరించారు. అలాగే కోచ్‌రామకృష్ణను ప్రశంసించారు. విద్యార్థులు విద్య తోపాటుగా అన్నిరంగాలలోనూ రాణించాలని ఈసంధర్భంగా తెలిపారు. స్కూలు ఉపాధ్యాయులు, స్టూడెంట్సు కిక్‌బాక్సర్‌లో గోల్డుమెధల్ సాధించిన గిరిధర్‌కు అభినందనలు తెలియచేసారు.

## ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలి

రంపచోడవరం.అక్టోబర్7. ప్రభాతవార్త.

ప్రతి ఇక్కరూ ఇంటి పన్ను బకాయిలు తప్పనిసరిగా చెల్లిం చాలని ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశీ కుంజం కోరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి సచివాలయంలో నిర్వహించిన వాలంటీర్ల సమావేశంలో ముసురుమిల్లి ఎంపీటీసి సభ్యులు వంశి కుంజం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిపన్నులు చాలా బకాయిలు ఉన్నాయని ఇంటిపన్నులు ప్రతి ఒక్కరూ కట్టేలా చూడాలని పన్నులు కడితే పంచాయితీ పరిధిలో సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చుఅని సూచించారు. ఈ నెల జరిగే జగనన్న రెండొ విడత ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి సర్వేలో పాల్గొంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి భారతి, మహిళా పోలీస్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించండి

**యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు**


రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ఆలస్య మరణ, జనన ధ్రువపత్రా లకు రిజిస్ట్రేషన్ నమోదు చేయాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తయారు చేస్తున్న బోజనాల నాణ్యతను మహిళా పోలీసులు తనిఖీలు చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న త్రాగునీటి పథకాలను ప్రతీ 15 రోజులకొకసారి శుభ్రం చేయాలని, క్లోరినేషన్‌పై డ్వాక్రా సంఘాలకు అవగాహన కల్పించాలన్నారు. ఆధార్ సమస్యలు ఉన్నవాటిని గుర్తించి పరిష్కరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అందించిన వలంటీరు

రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ చినరెల్లంగిపాడు గ్రామానికి చెందిన వలంటీరు వజ్రకాయల బాల మురళీ నరసింహారాజు వారి తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులకు పలకలు, పెన్ను లు, పుస్తకాలను అందిం చారు. స్థానిక పెద్దలు పాశెం శేషగరి చేతులు మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలను పంపిణీ చేసారు. వలంటీరు ఔదార్యాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కాయితి లక్ష్మణ్, పాశెం శేషగిరి, తూపూరి నాగలోవశేషు, నీలాద్రి చంద్ర, తాడే లక్ష్మి, తూపూరి నూకరత్నం, తూపూరి లోవలక్ష్మి పాల్గొన్నారు.

## అందరం కలిసి పనిచేద్దాం!!

**టిడిపి సస్పెండ్‌వర్గం నేతలతో మాజీ ఎమ్మెల్యే అనిత అభిమాన నేతలు భేటీ!!**


పాయకరావుపేట, అక్టోబర్ 6 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీని మరింతపటిష్టం చేసేందుకు విభేదాలు చిన్నచిన్న లోటుపాట్లను ప్రక్కన పెట్టి అందరూ కలిసి పనిచేయాలని అనితకు మద్దతు పలుకుతున్న కొంతమంది నేతలు అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. పాయకరావుపేటకు చెందిన మాజీమండలపార్టీ ఉపాధ్యక్షులు గొర్రెలరాజబాబు, తాపీమేస్త్రిసం ఘం అధ్యక్షులు మజ్జూరినారాయణరావులను టిడిపి కొంతకాలం క్రితం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. వీరికి మద్దతుగా కొంతమంది టిడిపి నాయకులు వెన్నుదన్నుగా ఉండి పార్టీకార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీలో చాలాకాలంగా తర్జనభర్జనలు జరుగుతున్నాయి. సస్పెండ్ నేతలు వర్గానికి మాజీమంత్రి గంటాశ్రీనివాసరావు అండ పూర్తిగా ఉంది. కాగామాజీ వైస్‌ఎంపిపిరాజబాబు, మజ్జూరి నారాయణరావుతో మాజీఎమ్మెల్యే వంగలపూడిఅనిత ఆదేశాలు మేరకు ఆమె అభిమానులు యాళ్ళవరహాలబాబు, కంకిపాటివెంకటేశ్వరరావు, వంకావెంకటరమణ, చిక్కాలశ్రీను, సీతారాం తదితరులు చర్చలు జరిపారు. మీరంతా పార్టీకి అండగా ఉండాలని పార్టీ గెలుపుకు కృషిచేయాలని రాజబాబు, నారాయణరావులను కోరారు. ఈమేరకు వారు తమకు టిడిపి అంటే ఎప్పుడూ ఎనలేని అభిమానం అని అయితే మాజీఎమ్మెల్యే అనిత తమల్ని తప్పుగా అపార్ధం చేసుకుని పార్టీకి దూరంగా ఉంచే ప్రయత్నం చేసారని ఆవేదన వ్యక్తంచేసారు. మాజీఎమ్మెల్యే అనిత మమ్మల్ని పట్టించుకోకపోవడంవల్లే ఆమె దగ్గరకు వెళ్ళలేక దూరంగా ఉంటూ తెలుగుదేశం మీద అభిమానంతో కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అనిత అభిమానులు కలిసి పనిచేద్దాం అని చెప్పిన ప్రతిపాదనలు మేరకు మేముకూడా పనిచేయడానికి సిద్దంగా ఉన్నామని రాజబాబు, నారాయణరావు చెప్పారు. అయితే మమ్మల్ని పార్టీనుండి సస్పెండ్ చేసిన తర్వాత తమకు అన్నివిధాలుగా అండగా ఉంటున్న మాజీమంత్రి గంటాశ్రీనివాసరావుతో చర్చించి అనంతరం అందరూ కలిసి పనిచేసే విషయంపై నిర్ణయం తీసుకుంటామని రాజబాబు, నారాయణరావు పేర్కొన్నారు.

## తుని నియోజకవర్గ టిడిపి పరిశీలకులుగా నియమితులైన పేట మండల పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్డికి సన్మానం

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త



రాష్ట్రతెలుగుదేశం పార్టీఆదేశాలమేరకు కాకినాడజిల్లా తుని నియోజకవర్గ తెలుగు దేశంపార్టీ అబ్జర్వేటర్ (పరిశీలకులుగా)గా నియమితులలైన పాయకరావుపేట మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబుకు ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్చాలు చేతికిఅందించి అభినందనలు తెలియచేసారు. ఈమేరకు శుకృవారం ముందుగా మాజీముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అన్యాయమంటూ మంగవరం రోడ్ పార్టీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈకార్య క్రమంలో పట్టణపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, పల్లావిలియంకేరి, సూరాసుబ్రహ్మణ్యం, చింతకాయల రాంబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, కురందాసుశివ, గారాకృష్ణప్రసాద్, కాశీవిశ్వనాథం, సూర్యభాస్కరచౌదరి, కశింకోట సత్తిబాబు, గుల్లానాగరాజు, లక్ష్మీనారాయణ, లెక్కలగోవిందు, చిరుకూరిపేర్రాజు, జూరెడ్డిప్రసాద్, పెదిరెడ్డిపండు, యాళ్ళసన్నబాబు, బోడపాటిశ్రీను, కీర్తిసీతారామ్, రాజాన ఆది, దువ్విశ్రీను, రమాకుమారి, వేములదుర్గాప్రసాద్, శాంతమ్మ, పిర్లకళ్యాణి, పెన్నింటిసూరిబాబు, గంపలచినరాజు, గంగాధర్, ముంజులూరిదుర్గాప్రసాద్, రావాడగోవిందరెడ్డి, కుప్పిలిసురేష్‌రెడ్డి, రోకళ్ళతాతారావు, పల్లెలసత్తిబాబు, బంగారిలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## లాగరాయి పిహెచ్‌సికి జాతీయస్థాయి గుర్తింపుపై హర్షం

రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సికి జాతీయస్థాయి గుర్తింపు పొందటం పట్ల యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచులు మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి హర్షం వ్యక్తం చేసారు. జాతీయ గుర్తింపు రావడానికి కృషి చేసిన డా. ఉషశ్రీ, డా. రవీంద్రలు వైద్యసిబ్బందిని ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. డిల్లీ నుండి వచ్చిన నేషనల్ హెల్త్ రీసెర్చి సెంటర్ వైద్యబృందం రాజవొమ్మంగి మండలంలో రాజవొమ్మంగి, జెడ్డంగి, లాగరాయిపిహెచ్‌సిలను తనిఖీలు చేసారు. వైద్యప్రమాణాలకు అనుగుణంగా ఉన్న లాగరాయి పిహెచ్‌సిని గుర్తించారని యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. పిహెచ్‌సి నిర్వహణకు ఏడాదికి రూ.10 లక్షలు వంతున మూడేళ్ళపాటు నిధులు వస్తాయని, ఈనిధులుతో పిహెచ్‌సిని అభివృద్ధి చేయవచ్చునని ఆసుపత్రికమిటీ సభ్యులు అన్నారు.

## లబ్బర్తిలో రూ.5లక్షలు జెడ్‌పిటిసి నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లబ్బర్తి గ్రామంలో శుక్రవారం రూ.5 లక్షలు జెడ్‌పిటిసి నిధులుతో చేపడుతున్న సిసి రహదారి పనులను లబ్బర్తి పంచాయితీ సర్పంచ్ మిరియాల సత్యవతి పూజలను చేసి ప్రారంబించారు. గ్రామానికి చెందిన బసా జగన్నాధం ఇంటి నుండి పసగడుగుల అర్జున్ ఇంటివరకూ 120 మీటర్లు సిసి రోడ్డు నిర్మాణం వలన వీధి రోడ్డు సమస్య తీరుతుందని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మిరి యాల సత్యవతి, వార్డుమెంబరు నీలి అంజిబాబు, వైసిపి పార్టీ శ్రేణులు సీతారపు సత్తిబాబు, పస గడుగుల నూకరాజు, మాడెం నాగేశ్వరరావు, తూపాకుల వీర్రాజు, మాడెం అప్పారావు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణపై వ్యాస..చిత్రలేఖన పోటీల్లో గిరిజన విద్యార్థినుల ప్రతిభ

రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాద్యాయులు శైలజ ఆద్వర్యంలో అటవీశాఖ సెక్షన్ ఆఫీసరు సుబ్బయ్యమ్మ విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహిం చారు. 16 మంది విద్యార్థినులు పోటీలో పాల్గొనగా, వారిలో ప్రధమ, ద్వితీయ, తృతీయస్థా నాల్లో ప్రతిభను చాటిన వారికి బహుమతులను హెచ్.ఎం శైలజ చేతులు మీదుగా అందించారు. మిగతా విద్యార్థినులకు పెన్నులు, స్వీట్లును అటవీశాఖ అధికారులు పంపిణీ చేసారు. ఈసందర్భంగా సెక్షన్ ఆఫీసరు సుబ్బయ్యమ్మ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల నేపద్యంలో నిర్వహించిన ఈ పోటీలను ఒకస్ఫూర్తిగా తీసుకుని బావితరాల ప్రతీ ఒక్కరికీ వన్యప్రాణులు అవశ్యకతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు శైలజ, సెక్షన్ ఆఫీసరు శైలజ, బీట్ ఆఫీసర్లు లక్ష్మి, నరేష్, ఉపాద్యాయులు శ్రీదేవి, పద్మ, కన్నయ్యమ్మ, లక్ష్మమ్మ, సత్యనారాయణమ్మ, సత్యవేణి, సుజాత, శాంతి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గోకులపాడులో ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి

నక్కపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా పాయకరావుపేట నియోజకవర్గం ఎస్‌రాయవరం మండలం గోకులపాడు గ్రామం తులసి కళ్యాణమండపంలో 7వతేదీ శనివారం మధ్యాహ్నం 2గంటలకు ఎమ్మెల్యే గొల్లబాబూరావు అధ్యక్షతన పేట నియోజకవర్గ స్థాయిలో ఎందుకు ఆంధ్రాకు జగన్‌కావాలి అనేకార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆపార్టీనాయకులు శుక్రవారం తెలియచేసారు. జరగనున్న ఈకార్యక్రమానికి నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటిసిలు, మండల అధ్యక్షులు, వైస్‌ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎ స్సార్‌సిపి నాయకులు సచివాలయంకన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లు తదితరులు తప్పక హాజరుకావలసిందిగా కోరారు.

## మాకవరపాలెంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

మాకవరపాలెం సెప్టెంబరు 6 ప్రభాతవార్త



మాకవరపాలెం జగనన్నకు చెబుదాం కార్యాక్రమానికి విచ్చేసిన కలెక్టర్ రవిపటాన్‌శెట్టి ఈసందర్భంగా తదనంతరం సుడిగాలి పర్యటన చేసారు. స్థానిక ప్రాధమిక రోగ్యకేంద్రం అంగనవాడి కేంద్రం జిల్లాపరిషత్ హైస్కూల్ పరిశీలించారు. అంగనవాడికేంద్రం చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార అందించే తీరుపై అరా తీయగా సిడిపిఓ దీనికి సంబంధించి వివరాలు కలెక్టర్‌కు తెలియజేసారు. చిన్నారులకు అటపాటలతోపాటు వారికి పరిశుభ్రత పాటించడం చదువు పట్ల అసక్తి కలిగేలా చేయవలసిన భాధ్యత అంగనవాడి కార్యకర్తపై ఉందన్నారు. అంగనవాడి కేంద్రాలు పౌష్టికాహారం అందించే కేంద్రాలు మాత్రమే కాదని వీరికి ప్రాధమిక విధ్యపట్ల ప్రత్యేకమైన శద్ధ కలిగేలా వారిలో తర్ఫీదుకు ప్రదాన కేంద్రాలుగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పరంగా అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు వారికి సంపూర్ణ అరోగ్యంతోపాటు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ అవలవడేలి చర్యలు తీసుకోవాలన్నారు.అదే విదంగా మాకవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌ల్లో కలెక్టర్ పర్యటించి అక్కడ పరిసి ్థతులను పరిశీలించారు. ప్రధానంగా విధ్యార్థులు హాజరుపై ఉపాద్యాయులు మరింత కృషిచేయాలన్నారు.కార్యక్రమంలో నర్సీపట్నం అర్‌డిఓ జయరామ్ తహశీల్థార్ ఎం.వి.ప్రసాద్‌రావు వైసిపి నాయకులు రుత్తల శ్రీనివాసు పెట్లబద్రాచలం పాల్గోన్నారు.

## కలెక్టర్ స్పందనకు అధికంగా అర్జీలు... పోటీపడిన రాజకీయపార్టీలు


మాకవరపాలెం అక్టోబరు 6 ప్రభతవార్త



జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం(స్పంధన) కార్యక్రమా నికి విశేష స్పందన వచ్చింది. ఈమే రకు శుక్రవారం మండలపరిషత్ సమావేశ మందిరంలో చేపట్టిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రవిపట్టం శెట్టి, జాయింట్ కలెక్టర్ జాహ్నవి అసిస్టెంట్ కలెక్టర్‌తోపాటు జిల్లాల్లోని అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ వస్తున్నట్లు ముందుగా తెలుసుకున్నారు వారి సమస్యలపై ధరఖాస్తులు అందజేయడం దీనిపై వెనువెంటనే సంబందించి అధికారుల తో చర్చిం చి అవసరమైన అధేశాలు జారీచేయడం జరిగింది. ప్రదానంగా స్పంధనలో సుమారు 3 వందల ధరఖాస్తులు రాగా వాటిలో రెండువందల సుమారు రెవిన్యూ పరమైన ధరఖాస్తులు అత్యధికంగా వచా ్చయి. కుటుంబంలో సభ్యులు మద్య అత్యధికంగా సమస్యలు వచ్చినట్లు కలెక్టర్ పట్టంశెట్టి తెలిపారు. రెవిన్యూ అధికారులు రీసర్వే క్రమంలో ఒకరిభూమి వేరొకరికి నమోదుచేసినట్లు పలు ఫిర్యాధులు రావడంతో ఒకధశలో కలెక్టర్ రెవిన్యూ అధికారులపై మండిపట్టారు.కాగా మండల కేంద ంలో ప్రజలు అందుబాటు స్పంధన కార్యక్రమం చేపడితే సామాన్యప్రజలకు సేవలు అందబాటు లోనికి వస్తాయని ప్రవేశపెట్టిన కార్యక్రమంలో అధికార,ప్రతిపక్షపార్టీలకు చెందిన నాయకులు సామాన్యుల కంటే ముందు వరుసలో వచ్చి ఎవరికి తోచిన అర్జీలు వారి అందజేయడం పట్ల అర్జీలతో వరుస క్రమంలో నిల్చున్న సామాన్యులకు అర్ధంకాని స్థితి ఏర్పడింది. ముందుగా ఎంపిపి సత్యన్నారాయణ పార్టీఅధ్యక్షులు శ్రీనివాసు సీనియర్ నాయకులు పెట్టబద్రాచలం కలెక్టర్ స్పంధనలో వచ్చి నర్సీపట్నంలో మంజూరయిన ఇరిగేషన్ ఎద్యుక్యూటీవ్ ఇంజనీరింగ్ కార్యాలయం అనకాపల్లికి తరలింరాదని ధరఖాస్తుచేసారు. కాగా ప్రతిపక్షపార్టీ టిడిపి నుంచి పార్టీ అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లురామునాయుడు తదితరులు తనపార్టీ అధినేత చంద్రబాబును అన్యాయంగా అరస్టుచేసారని దీనిపై అధికారులు స్పంధించాలంటూ వారు స్పంధనలో ఫిర్యాదు చేసారు. దీంతో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో అధికారి విపక్షపార్టీలు వినియోగిం చుకున్న తీరును సామాన్యులకు అర్ధం కాని స్థితి ఏర్పంది.కార్యక్రమంలో నర్సీపట్నం ఎఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా అసిస్టెంట్‌కలెక్టర్ స్మరణ్‌రాజ్ డిఅర్‌డిఎ పిడి లక్ష్మీపతి అన్నిశాఖ అధికారులతోపాటు అర్‌డిఓ జయరామ్ ఎంపిడిఓ అరుణశ్రీ తహశీల్థార్ ఎం.వి.ప్రసాద్‌రావు మండల ప్రత్యేకాధికారి రమేష్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గోన్నారు.

## పిహెచ్‌సి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ-అసుపత్రి పనితీరుపై ప్రశంస

మాకవరపాలెం అక్టోబరు 6 ప్రభతవార్త



మాకవరపాలెం ప్రాధిక అరోగ్యకేంద్రంలో వైధ్యులు అందిస్తున్న సేవలు అసుపత్రి పనితీరుపై కలెక్టర్ రవిపట్టంశెట్టి అభినందిం చారు. ఈమేరకు శుక్రవారం స్పంధన కార్యక్రమానికి వచ్చిన కలెక్టర్ ఈసందర్భంగా సా ్ధనిక పిహెచ్‌సిని సందర్శించి పరిశీలించారు. అసుపత్రి పరిసరాలతో పాటు ప్రజలకు వైద్యం అందిస్తున్నతీరును కలెక్టర్ నేరుగా పరిశీలించారు. కలెక్టర్ వచ్చే సమయానికి అసుపత్రికి వచ్చిన రోగులకు వైధ్యసిబ్బంది సేవలు అందిస్తున్న తీరును గమనించారు. ఈసందర్భంగా అసుపత్రి పరిదిలో ప్రజలకు అందుతున్న సేవలు మందులు వివరాలు వ్యాదుల పట్ల తీసుకుటుంన్న చర్యలను వైధ్యులు శ్రీవిధ్య,సీతామహలక్ష్మిలను అడితెలుసుకున్నారు ఈసందర్భంగా అసుపత్రిలో కలియతిరిగిన కలెక్టర్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం వైధ్యపరికరాలు వినియోగిస్తున్న తీరును క్షుణంగా పరిశీలించి అసుపత్రి వైధ్యులు శ్రీవిధ్య సీతామహలక్ష్మిలను అయన అభినందించారు. ప్రస్తుత వర్షాలు పడుతున్న తరుణంలో వ్యాధులు మరింత ప్రబలే ప్రమాధం ఉందని ముందస్తుగా మరింత జాగ్రత్తవహించి చర్యలు తీసుకోవాలని వైధ్యాదికారులకు సూచించారు. కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్‌ఓ ఎ.హేమంత్ పిహెచ్‌సి అరోగ్యవిస్తరణాధికారి రమేష్ పిహెచ్‌సి సిబ్బంది పాల్గోన్నారు.

## 5లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్టు


కొయ్యూరు, అక్టోబర్6, ప్రభాతవార్త



నాటుసారా తయారిచేసి విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన వ్యక్తిని కొయ్యూరు పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని రాజేంద్రపాలెం పంచాయితీ, సూరేంద్రపాలెం గ్రామానికిచెందిన పాటిపెంటయ్య తను తయారుచేసిన 5లీటర్ల నాటుసారాను విక్రయించడానికి సిద్ధంగా ఉన్నసమయంలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు, సిబ్బంది దాడిచేసి పట్టుకుని, కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. జిల్లాపోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఆపరేషన్‌పరివర్తనలో భాగంగా కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో నాటుసారా నిర్మూలనకు ప్రత్యేకచర్యలు చేపట్టినట్టు కొయ్యూరు ఎస్ఐ రాజారావు తెలిపారు. నాటుసారా తయారుచేసినా, విక్రయించినా కఠినచర్యలు తప్పవని ఎస్ఐ రాజారావు హెచ్చరించారు.

## ప్రథమ వర్ధంతిలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎంవివిప్రసాద్

కొయ్యూరు, అక్టోబర్6, ప్రభాతవార్త



ఉత్తమాభిలాషులు, ఎంతోసౌమ్యులు మన కాకూరు రాములు' అంటూ జిసిసి మాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ కొనియా డారు. మండలంలోని రావణా పల్లిసర్పంచ్ కాకూరులక్ష్మి భర్తయైన క్రీ.శే.కాకూరు రాములు ప్రధమవర్ధంతిని శుక్రవారం గ్రామంలో కుమారులు కాకూరుచంద్రరావు, అప్పలరాజు తదితర కుటుంబసభ్యుల నేతృత్వంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, అనిశెట్టిచిరంజీవి తదితరుల చేతులమీదుగా సుమారు 200మంది వృద్ధులకు చీరలు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా క్రీ.శే.రాములు సేవలను, ఉత్తమ నడవడికను గుర్తుచేసుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే యువతకు వాలీబాల్‌కిట్లను కూడా అందించారు. కార్యక్రమంలో టిడిపినేతలు బి.శివరామరాజు, పాంగిరాజు, కురుజుశ్రీను, గోమంరామకృష్ణంరాజు, నొట్లరాజా, కిముడుశ్రీరాములు, ఎస్‌కెబిఖాన్, జనసేననేతలు సాగినబుజ్జిబాబు, సిహెచ్.సిద్ధూ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి, సమానత్వ సాధనకు ఆధ్యాత్మికతే మార్గం!

**క్రైస్ట్ చర్చి ప్రారంభోత్సవంలో 'నేనుసైతం' శివప్రసాద్**

కొయ్యూరు, అక్టోబర్6, ప్రభాతవార్త



సమాజంలో శాంతి,సమానత్వం, ప్రేమాభిమా నాలను పెంపొందించుకునేం దుకు ఆధ్యాత్మికతే ఉత్తమమార్గమని, కావున ప్రతీఒక్క మానవుడు ఆధ్యాత్మిక తను అలవర్చుకోవాలని నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అరకుఎంపి గొడ్డేటిమాధవి భర్త కె.శివప్రసాద్ అభిప్రా య పడ్డారు. దైవసేవకులు, దైవజనులు, అతిధులు నడుమ ఎంతోకోలాహలంగా శుక్రవారం మండ లంలోని కొయ్యూరులో ఎన్.సి.కె. క్రైస్తచర్చి ప్రారంభోత్సవం జరిగింది. దీనికి ఎంతోమంది అతిధు లు హాజరై దైవవాఖ్యాన్ని ఆశ్వాదించి, ప్రేమవిందును స్వీకరించారు. ఇందులో పాల్గొన్న శివప్రసాద్ మాట్లాడుతూ-ప్రభువైన యేసుమార్గంలో అందరూ నడవాలని, యేసును ప్రార్థించే ప్రతీకుటుంబానికి మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో చర్చిపాస్టర్ దోమ మోజెస్, సంఘసభ్యులు, పలువురు దైవసేవకులు జెపన్యాశాస్త్రి,భూషణం,విల్సన్,గాబ్రియేలు పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబ ఆరోగ్యభద్రతే ప్రభుత్వ లక్ష్యం

### మండల వైసిపి కన్వీనర్ యస్.రామకృష్ణ



రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త

ప్రతీ కుటుంబ ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాజవొమ్మంగి మండల వైసిపి కన్వీనర్, సొసైటీ అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామ పాఠశాల వద్ద సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక వైద్యనిపుణులుతో ఉచితంగా వైద్యపరీక్షలను చేసి అందిస్తున్న సేవలు సామాన్యులకు ఒక వరమని అన్నారు. కార్పోరేట్ వైద్యానికి వెళ్ళి వేలాది రూపాయిలు ఖర్చు చేసుకోకుండా మన వద్దకే వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వ చేస్తున్న కృషి హర్షనీయమని సర్పంచ్ శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలా దేవి అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు రాకుండా గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని ఇంటి వద్దకే అందిస్తున్నట్లు సిడిపిఓ యల్.దేవమణి అన్నారు. అనంతరం ఐసిడియస్ సెక్టార్ సూపర్ వైజర్ అమ్మిరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను ప్రజాప్రతినిధులు పరిశీలించారు. చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను ప్రజాప్రతినిధులు రుచి చూసి అంగన్‌వాడీ వర్కర్లుని అభినందించారు. వైద్యులు డా.జాహ్నవి, డా.లిఖిత, డా.ఉషశ్రీ ఆధ్వర్యంలో 210 మందికి వైద్యపరీక్షలను చేసారు. 56 మందికి కంటిపరీక్షలను నిపుణులు నానాజీ పరీక్షలను చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, సిడిపిఓ యల్ .దేవమణి, సూపర్‌వైజర్ అమ్మిరాజు, సిహెచ్ఓ పద్మావతి, హెచ్‌వి.రమాబాయి, ఫార్మాసిస్ట్ అప్పల రాజు, ఎల్‌టి సిహెచ్.వెంకటలక్ష్మి, 104 డిఇఒ శ్రీనివాస్, శివకనకరాజు, ఏఎన్ఎమ్ ఎల్.కృష్ణకుమారి, హెల్త్‌అసిస్టెంట్ లక్ష్మయ్య, యం.యల్.హెచ్.పిలు కె.లక్ష్మణరావు, జి.రమణారావు, జి.రేవతి, వి.దేవి, ఆశలు. అంగన్‌వాడీ వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రతిపేదవాడికీ వైద్యంఅందించేందుకే 'జగనన్నఆరోగ్యసురక్ష'

### 'ఆడాకుల'లో ఎంపిపి బడుగురమేష్,వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ

కొయ్యూరు, అక్టోబర్6, ప్రభాతవార్త



ప్రతిపేదవాడికీ వైద్యంఅందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని అమలులోనికి తెచ్చిందని ఎంపిపి బడుగురమేష్, వైస్ఎంపిపి అప్పన వెంకట రమణ అన్నారు. శుక్రవారం మండలం లోని ఆడాకులలో మండల స్థాయి అధికారులు, వైద్యసిబ్బంది జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ–రాష్ట్రంలో ఏ ఒక్కరూ వైద్యం అందక మృతిచెందకూడదన్న సదుద్దేశ్యం తోనే సిఎంజగన్ ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈయొక్క కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ సద్వినియోపర్చుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో అధికారులు, వైద్యసిబ్బంది తోపాటు మాజీపిఎసిఎస్‌చైర్మన్ అప్పన గజ్జయ్యదొర, బిసిడైరెక్టర్ గాడినాగమణి, చింతపల్లి ఎంఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, మండలపార్టీ అధ్యక్షులు జల్లిబాబులు, మండలసచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, సీనియర్‌నేత గాడిసత్య నారా యణ, మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు రేగటిముసిలినాయుడు, పలువురునేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ80లక్షల విలువచేసే బియ్యం తగలబెట్టినవారిని రిమాండుకు పంపిన పేట పోలీసులు

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామపరిధిలో ఈనెల 23వతేదీ తెల్లవారు 2గంటలప్రాంతంలో బాబుపుడ్‌రైసుమిల్లులోనికి ప్రవేశించిన గుర్తుతెలియని ఇద్దరువ్యక్తులు రూ80లక్షల విలువైన బియ్యం తదితర సామగ్రినితగలబెట్టినట్లుగా సిసిపుటేజ్ సహాయంతో మిల్లుయజమాని చింతలశేఖర్ ఇచ్చిన రిపోర్టుప్రకారం జిల్లాపోలీసుశాఖ ఆదేశాలమేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు శుక్రవారం రాత్రి తెలియచేసారు. సిసిపుటేజ్‌లు ఆధారంగా బిచంద్రశేఖర్, కెశివ అనే ఇద్దరు వ్యక్తులపై కేసునమోదుచేసి రిమాండుకు తరలించినట్లు ఈసంధర్భంగా తెలియచేసారు.

## విశ్వవిద్యాలయానికి గంటందొర,మల్లుదొర పేర్లుపెట్టాలి

### ఆదివాసీజెఎసి మహిళానేత శ్యామలవరలక్ష్మి డిమాండ్



కొయ్యూరు, అక్టోబర్6, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజుజిల్లాలో ఏర్పాటుకాబోయే కేంద్రీయవిశ్వ విద్యాలయానికి ప్రముఖ గిరిజనస్వా తంత్ర్య సమరయోధులు గాంగంటం దొర, గాంమల్లుదొర విశ్వవిద్యాల యంగా నామకరణం చేయాలని ఆదివాసీజెఎసినేత శ్యామలవరలక్ష్మి శుక్రవారం ఒకప్రకటనలో డిమాండ్ చేసారు. అల్లూరి జిల్లాలో ఎంతోమంది స్వాతంత్ర్యసమరయోధులు ఉన్నారని, కొంతమందికి ఇప్పటికీ సరైన గుర్తింపు, గౌరవం దక్కటంలేదన్నారు. ముఖ్యంగా అల్లూరిసీతారామరాజు అనుచరులుగా ఉన్న గాంగంటందొర, మల్లుదొరలకు సరైన గుర్తింపు రావాలంటే ఖచ్చితంగా వారి ఇరువురిపేర్లు విశ్వవిద్యాలయానికి పెట్టాలని ఆమె అభిప్రాయపడ్డారు. తెలంగాణాలో విశ్వవిద్యాలయానికి సమ్మక్క,సారక్కగా నామకరణం చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేసారు. ఎంతోమంది గిరిజన స్వాతంత్ర్యసమరయోధులు ఉన్నారని, వారిలో ఎవరిపేరు పెట్టినా తమకు అభ్యంతరంలేదని ఆమె అన్నారు.

## సూరంపాలెం గ్రామంలో నీటి సమస్య పరిష్కారం

రాజవొమ్మంగి, అక్టోబరు 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పంచాయతీ సూరంపాలెం గ్రామంలో నీటిసమస్య ఏర్పడంతో రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి వెంటనే స్పందించారు. త్రాగునీటి పథక మోటార్, గేట్‌వాల్‌ను మరమ్మత్తులు చేయించి నీటి సమస్యను వేగవంతంగా తీర్చినందుకు గ్రామస్థులు సర్పంచ్ రమణికి అభినందనలు తెలిపారు.

## రామాలయాభివృద్ధికి మున్ముందు మరింతసహకరిస్తా!

### రూ.20వేలు ఆర్థికసాయమందించిన 'నేనుసైతం' శివప్రసాద్


కొయ్యూరు, అక్టోబర్6, ప్రభాతవార్త



రామాలయఅభివృద్ధికి మున్ముందు మరింతసహకారం అందించనున్నట్టు నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, అరకుఎంపి గొడ్డేటిమాధవి భర్త కె.శివప్రసాద్ మండలంలోని చింతలపూడి పంచా యితీ, లొద్దిపాకలు గ్రామస్థు లకు హామీఇచ్చారు. శుక్రవారం గ్రామానికి విచ్చేసిన ఆయన గ్రామంలో రామాలయనిర్మాణానికిగాను తనవంతుగా రూ.20వేలు విరాళంగా అందించారు. ఈ సంధర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ–గ్రామాల్లో దేవాల యాలు నిర్మించడంతో మంచి వాతావరణం నెలకొంటుందన్నారు. కాగా విరాళం అందించడంపట్ల గ్రామస్థులు, భక్తులు హర్షంవ్యక్తంచేస్తూ అరకుఎంపి గొడ్డేటిమాధవికి, నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో నిర్వహించనున్న అన్నసం తర్పణ కార్యక్రమానికి సాయమందించాలని కోరగా, అందుకు కె.శివప్రసాద్ సానుకూలంగా స్పందించారు.

## మీడియాపై దాడులు నిరసిస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ధర్నా

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



దేశ రాజధాని ఢిల్లీలో న్యూస్ క్లిక్ ఎడిటర్ అరెస్టు మరి కొంతమంది మీడియాపై ప్రతినిధులపై దాడి జరగడాన్ని నిరసిస్తూ శుక్రవారం జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏపీ బ్రాడ్ కాస్ట జర్నలిస్టుల అసోసియేషన్లు సంయుక్తంగా ధర్నా చేపట్టాయి. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఢిల్లీలో న్యూస్ క్లిక్ ఎడిటర్, మరికొంతమంది మీడియా ప్రతినిధులను అరెస్టు చేయడం సరికాదని ఇది మీడియా స్వేచ్ఛను హరించినట్లు అవుతుందన్నారు. మీడియాలో ప్రతికూల వార్తలు వచ్చిన సందర్భంలో ఇతర మార్గాలు ద్వారా తమ అసంతృప్తి తెలియజేయవచ్చుని అన్నారు. చట్టపరమైన నిభంధనలు పాటించకుండా మీడియా స్వేచ్ఛకు భంగం కల్గించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛలో దేశం స్థానం 16కి పడిపోవడం పత్రికల దుస్థితిని తెలియజేస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు రోణ కల్పించాలని కోరారు. ఫెడరేషన్ నాయకులు మధు మాట్లాడుతూ ఢిల్లీలో 30ప్రాంతాల్లో న్యూస్ పోర్టల్ కార్యాయాల్లో సోదాలు నిర్వహించడం దారుణమన్నారు. జర్నలిస్టుల ఇళ్ళపై దాడులు వారికి ఎంతో కీలకంగా ఉన్న ల్యాప్‌టాప్స్ మొబైల్ ఫోన్లు పోలీసులు లాక్కోవడం సరికాదన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి రవికుమార్, ఏపీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఇతర నేతలు జి శ్రీనివాస్, బొప్పన రమేష్, బి సీతారామమూర్తి వై రామకృష్ణ, అప్పలనాయుడు, కృష్ణమూర్తినాయుడు నగేష్ తదితరులు పాల్గొన్నారు. సీపీఎం నేతలు లోకనాథం జగ్గునాయుడు రాజు సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొన్నారు.

## బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రలు పంపిణీ

### -మాజీ శాషనసభ్యులు పీలా గోవింద్

విశాఖపట్నం అక్టోబర్ 6, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణం 81వ డివిజన్ ఎన్టీఆర్ ఆసుపత్రి దగ్గర రామ్ నాయుడు కాలనీలో డివిజన్ ఇంచార్జి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో బాబుతోనే నేను కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ శాసనసభ్యులు పీలా గోవింద పాల్గొని కర పత్రాలను ఇంటింటికి వెళ్లి మహిళలకు, ప్రజలకు పంపిణీ చేసిన పీలా గోవింద్ మల్ల సురేంద్ర ఈ సందర్భంగా పీలా గోవింద్ పాల్గొని కర ప్రతాలను ఇంటింటికి వెళ్లి మహిళలకు ప్రజలకు పంపిణీ చేసిన పీలా గోవింద మల్ల సురేంద్ర ఈసందర్భంగా పీలా గోవింద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అక్రమ కేసులో ఏ విధంగా ఇరికించారు. చంద్రబాబు నాయుడు ని ఏ ఆధారాలు లేని కేసులో ఏ విధంగా అరెస్ట చేసారో ప్రజలకి అవగాహన కల్పించడం కోసం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబుతో నేను అనే కార్యక్రమం చేపట్టి కర పత్రాలను మహిళలకు రైతులకు ప్రజలకు అందజేసి అక్రమ కేసు ఏ విధంగా పెట్టారో వివరిస్తూ చంద్రబాబు నాయుడుకి సంఘీభావం తెలుపుతూ 9261292612కి మిస్ట కాల్ ఇవ్వమని తెలియజేశారు. మల్ల సురేంద్ర మాట్లాడుతూ చంద్రబాబుకి మద్దతుగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు రేపు రాత్రి కాంతితో క్రాంతి పేరుతో అనకాపల్లి ప్రజలందరూ రేపు రాత్రి 7నుంచి 7.05 వరకు లైట్లు వేసి నిరసన తెలపాలని దీపాలు కొవ్వోత్తులు మొబైల్ టార్చ్ వేసి చంద్రబాబు నాయుడుకి సంఘీభావం తెలపాలని వాకిళ్ల బాల్కనీలు వీధుల్లోకి వచ్చి లైట్లు వెలగించాలని రోడ్లపై ఉంటే వాహనాలు లైట్లు బ్లింక్ చేసి బాబుతో నేను అనే కార్యక్రమంలో అందరూ భాగస్వాము అవ్వాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పోలవరపు త్రినాధ్, ఆళ్ళ రామచంద్రరావు, వేదుల సూర్యప్రభ, జామి రాజు మారిశెట్టి శంకర్రావు పోలవరంశెట్టి చందు, వేగి కృష్ణ తిప్పన అప్పారావు, ఎండకుర్తి అప్పలరాజు, శ్యాంసుందర్ కాండ్రేగుల చిన్న సాలుపునాయుడు, వానపల్లి కోటేశ్వరరావు, ఆకుల నానాజీ దాడి బుజ్జి, బుద్ధ జోగు నాయుడు మద్ది దొర చంటి, కర్రి మహాలక్ష్మి, నాయుడు , పెంటకోట వరప్రసాద్ భానుచంద్ర అధిక స్థాయిలో మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా కమిటీ సెక్రటరీ మారిశెట్టి కి శుభాకాంక్షలు తెలిపిన వంశీకృష్ణయాదవ్

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

వైసీపీ జిల్లా కమిటీ సెక్రటరీగా మారిశెట్టి నాగేశ్వరరావు నియామకమైన నేపథ్యంలో శివాజీపాలెం క్యాంప్ కార్యాయలయంలో విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కి శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి వైసీపీ లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొని ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ పెద్దలు కనకరాజు, వెంకటలక్ష్మి,జార్జ్ రాజు నాని, సత్యవాణి, దుర్గా రావు పాల్గొన్నారు.

## ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్ పేరుతో శామ్సంగ్ రాయితీ అమ్మకాలు

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

సాంసంగ్ గాలక్సీ స్మార్ట ఫోన్స్ టాబ్లెట్స్ లాప్ టాప్స్ యాక్సెసరీస్ వేరబుల్స్ టీవీలు డిజిటల్ ఉపకరణాలు స్మార్ట మానటర్స్ పై గొప్ప ఆఫర్స్ , ఉత్తేజభరితమైన క్యాష్ బాక్స్‌తో సాంసంగ్ ఇండియా తమ అతిపెద్ద పండుగ సేల్ ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట నునేడు ప్రకటించింది ఇంతకు ముందు ఎన్నడూ చూడని ఈ ఆఫర్స్ సాంసంగ్ ఆఫ్ లైన్, ఆన్లైన్ ప్రత్యేక స్టోర్స్ లో శామ్‌సంగ్ షాప్ యాప్‌లో లభిస్తాయని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట సమయంలో వినియోగదారలు గెలాక్సి జెడ్ ఎస్ , ఏ ఎం ఎఫ్ సిరీష్ స్మార్ట ఫోన్స ఎంపిక చేయబడిన మోడల్స్ 45శాతం తగ్గింపు పొందవచ్చునన్నారు. గెలాక్సీ టాబ్లెట్స్ యాక్సెసరీస్, వేరబుల్స్ ఎంపిక చేయబడిన మోడల్స్ కొనుగోలు పై హౌసింగ్ డవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ , ఇండస్ట్రియల్ క్రెడిట్ ఇన్వెస్ట మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , ఇతర ప్రముఖ బ్యాంక్సు ఇతర ప్రముఖ బ్యాంక్స్ కు అదనంగా 41శాతం వరకు తగ్గింపు పొందవచ్చున్నారు. సేల్ సమయంలో గాలక్సీ ల్యాప్ టాప్స్ కొత్త శ్రేణి కొనుగోలు పై 36శాతం వరకుతగ్గింపు తో పాటు ప్రముఖ బ్యాంక్స్ క్రెడిట్ డెబిట్ కార్డ్స పై 20శాతం వరకు క్యాస్ బ్యాక్ కూడా పొందవచ్చునని చెప్పారు.

## ఎక్సీడ్ ఛార్జ్ ఏహెడ్ మొదటి ఫుల్లీ ఎలక్ట్రిక్ బిఎండబ్ల్యు నైంత్ వన్

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జీరో ఎమిషన్స్ అధిక సామర్ధ్యం 440కిమీల వరకు అకట్టుకునే రేంజ్, ఫాస్ట్ ఛార్జింగ్ ఇది 5.6సెకన్లఓ 0-100కిమీ/గంటలకు ఇన్‌సె ంట్ యాక్సలరేషన్ 313 హెచ్‌పి ఉత్పత్తి చేస్తుంది. భారతదేశంలో మొట్టమొదటి ఫుల్లీ ఎలక్ట్రిక్ బిఎండబ్ల్యూ నైంత్ వన్ పెట్రోల్ ,డీజీల్ డ్రైవ్‌ట్రైన్‌లకు అదనంగా కొత్త ఎలక్ట్రిక్ అవతార్‌ను అందించే దాని విభాగంలో మొదటిది కంప్లీట్లీ బిల్డ ఆప యూనిట్‌గా అందుబాటులో ఉంది. షాప్.బిఎండబ్ల్యూ.ఇన్ లో బుక్ చేసుకోవచ్చు డెలివరీలు అక్టోబర్ నుంచి ప్రారంభమవుతాయి. ప్రెసిడెంట్ విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ సస్టైయినబిలిటీ మెబిలిటీ లో మార్గదర్శలకుగా ఇండియాస్ ఎలక్ట్రిక్ ఆఫెన్సివ్ ప్రారంభమైంది. పవాహ్ మరింత వివరిస్తూ మొదటి ఫుల్లీ ఎలక్ట్రిక్ బిఎండబ్ల్యూ దాని సెగ్మెంట్‌కు గేమ్ ఛేంజర్ విశ్వాసం దృఢ నిశ్చయంతో ప్రేరణ పొందిందన్నారు. తక్షణమే అందుబాటులో ఉండే డ్రైవింగ్ ప్లెజర్ జీరో ఎమిషన్లతో ఆధునిక బహుముఖ ప్రజ్ఞాను అందిస్తుంది టేటెస్ట ఇడ్రైవ్ టెక్నాలజీ షార్ప డిజైన్ పూర్తిగా సస్టైయినబిలిటీ అత్యాధునిక డిజిటలైజేషన్ విన్నింగ్ పర్సనాలిటీకి షేప్‌ను ఇస్తుంది. అన్ని నమూనాలను విచ్ఛిన్నం చేసి ముందుకు ఛార్జ్ చేసేందుకు వారి ఎంపికలను అధిగమించేందుకు ఇష్టపడతారు. షోరూమ్ ధర ఇన్ఆర్ 69,90,000 అని తెలిపారు.

## ఫెడల్ ఫర్ ఫ్రీడమ్ 2023 కార్యక్రమం నిర్వహణ

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



రెడ్ రోప్ సంస్థ పిలుపుమేరకు ఏపీ కళాశాల విద్య కమిషనరేట్ ఆధ్వర్యంలో ఫెడల్ ఫర్ ఫ్రీడమ్ 2023 అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి ఎంపిక కాబడిన విద్యార్థులు గంటూరు నుంచి ప్రారంభమై అనంతపురం వరకు సైకిల్ ర్యాలీ ద్వారా వివిధ పట్టణాలు గ్రామాలలో అక్షరాస్యత ఎయిడ్స్ మహిళా సాధికారత లైగింక వేధింపుల నివారణ పట్ల అవగాహన కార్యక్రమాన్ని కలిగించి సుమారుగా ఒక్కో విద్యార్థి తొమ్మిది వందల కిలోమీటర్లు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డా. వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ విశాఖపట్నం కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు బి అశోక్ కుమార్ ఎంసీఐసీ గ్రూపు నుంచి పి సతీష్ బి ఎ స్పెషల్ ఇంగ్లీషు నుంచి పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు సర్టిఫికేట్ ఆఫ్ అచీవ్మెంట్ ని కూడా కమిషనర్ గా చేతుల మీదుగా ఈ విద్యార్థులు తీసుకున్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు, ఇంక్లూజివ్ సెంటర్ కోఆర్డినేటర్ డా. జి లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికా రులు, డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, డా. టి శామ్యూల్ డేవిడ్‌రాజు, ఇతర అధ్యాపకులు, కళాశాల విద్యార్థులను అభినందించారు.

## గీతంలో కాశ్మీరి యువత సందడి

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త




భారత ప్రభుత్వం యువజ , క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వ ర్యంలో కాశ్మీర్‌కు చెందిన వివిధ జిల్లాల నుంచి విశాఖ వచ్చిన 120మంది కాశ్మీరి యువత శుక్రవారం గీతం డీమ్డ విశ్వవిద్యాలయంలో సందడి చేశారు. ఈసందర్భంగా ఏర్పాటైన కార యరకమంలో నెహ్రూ యువ కేంద్ర రాష్ట్ర డైరెక టర్ ఎ విజయరావు మాట్లాడుతూ కాశ్మీర్ యువత చెడ్డ మార్గలో ప్రయాణించకుండా భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ద్వారా కాశ్మీరి యూత్ ఎక్సైంజ్ కార్యక్రమాన్ని విశాఖలో అక్టోబర్ 2వ తేదీన ప్రారంభించామని తెలిపారు. కాశ్మీరి యువతకు దేశ శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధిస్తున్న ప్రగతిని తెలియజేయడం పారిశ్రామిక అభివృద్ధి దేశంలోని వివిధ ప్రాంతాలలో యువత ఆకాంక్షలను తెలుసుకునే అవకాశం కల్పించడం కార్యక్రమం ముఖ్యఉదేద్శ్యం అన్నారు. గీతం స్టూడెంట్ లెఫ్ డైరెక్టర్ డాక్టర్ రీమా చౌదరి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువజనులు ఉన్నదేశం భారత్ అని తెలిపారు ప్రభుత్వం యువతను ప్రోత్సహించడానికి నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలతో పాటు స్టారప్ట లను సహితం ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తోందన్నారు. గీతం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె సురేష్‌కుమార్ యువత సేవా కార్యక్రమంలో పాల్గొనడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ఎస్ వంశీకిరణ్ వివిధ కోర్సుల ద్వారా లభించే ఉపాధి అవకాశాలను తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రో గ్రామ్ ఆఫీసర్ గోపీనాధ్ ఆధ్వర్యంలో గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కాశ్మీర్ యువత తమ అభిప్రా యాలను పంచువోడంతో పాటు తమ సంస్కృతి సాంప్రదాయాలపై అకట్టుకునేలా ప్రధర్శన ఇచ్చారు.

## రేడియేషన్ ప్రభావం పై పరిశోధనకు అవకాశాలు

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



వైద్య ఆరోగ్య రంగం నుంచి అంతరిక్ష రంగం వరకు మానవ ఆరోగ్యంపై రేడియేషన్ ప్రభావం ఏ విధంగా ఉందో అధ్యయనం చేయడానికి పరిశో ధనలకు విస్తృత అవకాశాలు ఉన్నా యని ముంబై లోని బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం మెడికల్ గ్రూప్ అధిపతి శాస్త్రవేత్త డాక్టర్ కె భల్వీందర్ కె సప్ర పేర్కొన్నారు. గీతం డీమ్డ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మానవ ఆరోగ్యంపై రేడియేషన్ ప్రభావం , పరిశోధన అవకావాలు ఆమె ప్రసంగించారు. వాతావర ణంలో ఉండే రేడియేషన్ ప్రభావాన్ని తీసుకోవలసిన జాగ్రత్తలను అధ్యయనం చేసే అవకాశం తమకు లభిం చిందన్నారు. అణుభౌతిక శాస్త్రం అభ్యసించే విద్యార్థులకు ఈ రంగంలో పరిశోధనకు అవకా శాలు ఉన్నాయని ఆమె తెలిపారు. బార్క్‌లోని తమ విభాగం పలు శిక్షణ కార్యక్రమాలతో డిప్లొమా కోర్సు లను నిర్వహిస్తోందని వాటిని పూర్తి చేసిన వారికి దేశ విదేశాలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వివరించారు. కార్యక్రమానికి గీతం జీవ శాస్త్ర విభాగాల విశిష్ట ప్రొపెసర్ హరిమిశ్ర అద్యక్షత వహించారు.

## చంద్రబాబు అక్రమ కేసులకు నిరసనగా కొవ్వోత్తులు ప్రదర్శన

### -బుద్ధ నాగజగదీష్



విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

84వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కుప్పిలి జగన్మోహన్‌రెడ్డి పిళ్ళా తార కేసు బోడి వెంకట్రావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా బాబుతో నేను చేసిన కార ్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగజగదీష్ 84వ వార్డు ఇంచార్జి మాదంశెట్టి నీలబాబు పాల్గొనగా కొవ్వోత్తులతో భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు సైకో పోవాలి సైకిల్ రావాలి బాబు అక్రమ అరెస్టు ను ఖండించాలి అంటూ నినాదాలు చేసుకుంటూ పిళ్ళా వారి వీధి జంక్షన్‌నుంచి వడ్డీ వీధీ గొల్ల వీధి, కర్నాల వీధీ, వెంకటేశ్వర దియోటర్ రోడ్డు బొగ్గారపు వీధి చినరాజుపేట మీదగా ఎర్ర వారి వీధి జంక్షన్ వరకు కార్యక్రమం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసులో వైసీపీ ప్రభుత్వం జగన్‌రెడ్డి పచ్చి అబద్దాలు కోర్టుకు తెలుపుతున్నారని ఈ కేసులో ఏ ఒక్క సాక్ష్యం కూడా సిబిఐ కోర్టులో సిబిఐ అధికారులు గానీ ప్రభుత్వం న్యాయవాదులు కానీ నిరూపణ చేయలేకపోయారని రాజకీయ పార్టీలకు వచ్చే సానుభూతు పరులు తెలుగుదేశం పార్టీ కి అన్ని రాజకీయ పార్టీలు కి నిదులు ఇస్తారని అదే అంతా పారదర్శకంగా ఎన్నికల అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉంటారని ఆ విధంగా టీడీపీ ఇచ్చిన 27కోట్లు స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో చంద్రబాబు కు వచ్చాయని పచ్చి అబద్దాన్ని నిజం చేయాలని అడ్వకేట్ జనరల్ తాపత్రయం పడ్డారని అన్నారు. జగన్‌రెడ్డి వైసీపీ పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నిన నిజం నిలకడ మీదే తెలుస్తుందని కాబట్టే ధైర్యంగా జైల్లో ఉన్నారని నేరం రుజువు చేయలేక జగన్‌రెడ్డి కి సలహాలు ఇచ్చిన వారందరూ వినకుండా నడిపించిన వారు కూడా నోరు మెదపకుండా ఉన్నారని టీడీపీ అక్రమ కేసులు పెట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు నిజాయితీ రాష్ట్ర అభివృద్ధి నిరుద్యోగ నిర్మూలన పేదరికం లేని రాష్ట్రాన్ని దేశం ముందుంచాలని ఆలోచన తప్ప అవినీతి అక్రమాలకు ఎన్నడు అవకాశం ఇవ్వలేదని ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం పనిచేశారని అదే రోజుకు చంద్రబాబు నాయుడు కు శ్రీరామరక్షగా దేశ విదేశాల్లో చంద్రబాబు నాయుడు కు శ్రీరామక్షగా దేశ విదేశాల్లో చం ద్రబాబు సంఘీభావం తెలియజేస్తున్నారని జగన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి హించిస్తున్నారని రాష్ట్ర ప్రజలుజగన్‌రెడ్డి అక్రమకేసులు పెట్టి హింసిస్తున్నారని రాష్ట్ర ప్రజలు జగన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. ఈకార్యక్రమం లో శ్రీకాకుళం జగ్గారావు కోట్ని సూరిబాబు గుడాల సత్యనారాయణ పూడి త్రినాధ్ కాండ్రేగుల జగదీష్ ఎర్ర సత్యనారాయణ అలంక బోగేష్ కర్రి కృష్ణ కాండ్రేగుల వెంకటరావు కాయల ప్రసన్న కోట్ని ఉమాభీశెట్టి హేమ బత్తుల లక్ష్మీ కసిరెడ్డి వరలక్ష్మీ అండిబోయిన శేషు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకునిరసనగా నాగేశ్వరరరావు నిరాహార దీక్ష

గాజువాక,అక్టోబర్ 6,ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తేదేపా నేత శివంగి నాగేశ్వరరావు ఒక రోజు నిరాహారదీక్ష చేపట్టారు. గాజువాక కూడలిలో గత 26రోజులుగా మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్ల మెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసనదీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలకు సంఘీభావంగా శివంగి నాగేశ్వరరావు ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో తేదేపా నేతలు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నిప్పు అని, అవినీతి ఎరుగని మహానేత అని అన్నారు. కేవలం రాజకీయ కక్షతో జైలు పాలు చేసారని, నిర్దోషిగా చంద్రబాబు నాయుడు బయట పడతారని అన్నారు. సైకో జగన్‌కు ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆశన్నమైందని అన్నారు. రానున్న ఎన్నికలలో జనసేనా, తెదేపా పొత్తుతో ఘన విజయం సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావల్సిందే!



### -సుపరిపాలన కొనసాగాల్సిందే

### -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

అనకాపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని పార్టీలు కలిసి ఒక్కటై జగన్మోహన్‌రెడ్డి ని ఢీకొనేందుకు ప్రయత్నిస్తున్నాయని కానీ వారి ప్రయ త్నాలు సఫలం కావని ఈ రాష్ట్రానికి జగన్ మోమన్‌రెడ్డిని ఢీకొనేందుకు ప్రయత్నింస్తున్నాయని కానీ వారి ప్రయత్నాలు సఫలం కావని రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని సుపరిపాలన కొనసాగాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న ఎందుకు ఆంధ్రకి జగనన్న కావాలి అన్న కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులకు వివరించే కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గంలో కసింకోట అనకాపల్లి లో మంత్రి అమర్నాథ్ శుక్రవారం సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు 14సంవత్సరాలు పాటు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉండి రాష్ట్రానికి ఎటువంటి ప్రయోజనం చేకూర్చులేదని పైగా ఆయన ఇచ్చిన హామీలన్నీ ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదని పైగా ఆయన ఇచ్చిన హామీలన్నీ అమలకు నోచుకోలేదని అన్నారు. అదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు 98శాతం అమలు అయ్యా యని అన్నారు. బాబు మోసాన్ని చూసి ప్రజలు ఓట్లు వేస్తారా హామీలు నెరవేర్చిన జగన్మోహన్‌రెడ్డి ఓట్లు వేస్తారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు జగన్మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తే పథకాలు మరింత సమర్ధవంతంగా కొనసాగుతాయని అమర్నాథ్ హామీ ఇచ్చారు. తమ పార్టీ అమలు చేస్తున్న పథకాలతో పాటు మరికొన్ని ఇతర పథకాలను చంద్రబాబు కాపీ కొట్టి, వాటిని అమలు చేస్తానని చెప్పి ప్రజలను మళ్ళీ మోసం చేయడానికి సిద్ధపడుతున్నా డని అమర్నాథ్ విమర్శించారు. ఎందుకు ఆంధ్రాకి జగనన్నే కావాలి కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, జడ్పీటీసీలు ఎంపీపీలు పార్టీ మండల అధ్యక్షులు కచ్చితంగా పాల్గొనాలని అమర్నాథ్ చెప్పారు. పవన్ కళ్యాణ చంద్రబా బుది అక్రమ సంబంధం ఇదిలా ఉండగా పవన్ కళ్యాణ్ పై మంత్రి అమర్నాథ్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. పవన్‌కళ్యాణ్ ఒకప్పుడు చంద్రబాబుతో పొత్తు పెట్టుకుని ఆ తర్వాత విడిపోయి మళ్లీ ఇప్పుడు పొత్తు కుదుర్చుకోవడాన్ని చూస్తే విడాకులు తీసికున్న వాళ్ళు మళ్ళీ పెళ్లి చేసుకున్నట్లు ఉందని వీరిది అ క్రమ సంబంధం అని వ్యాఖ్యా నించారు. ఈరెండు పార్టీల వలన రాష్ట్రానికి ఎటు వంటి ప్ర యో జనం చేకూరదని అమ ర్నా ధ్ విమర్శిం చారు. ఎన్నికల మరో ఐదు నెలల్లో రానున్న నేప ధ్యం లో పార్టీ శ్రేణులు అంతా కష్టపడి పని చేయా లని కోరారు. ఈకార్య క్రమంలో ము వజ న విభాగం అధ్య క్షులు జాజుల రమేష్ నూకాంబిక గుడి చైర్మన్ కొణతాల మురళీకృష్ణ జిల్లా ప్రధాన కార ్యదర్శి సూరిశెట్టి రవణ అప్పారావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక టర బొడ్డేడ శివ, జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లి బాబు గొల్ల విల్లి శ్రీనివాస రావు రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ ల క్ష్మి నరసిం హారావు, దేవాల యాల చైర్మన్ లు కన్వీనర్ లు గృహ సారధులు కార్య కర్తలు తదితరు లు పాల్గొన్నారు.

meil
WE ARE HIRING
HSE PROFESSIONALS
FOR OUR REFINERY PROJECTS
Date & Time
8th Oct 23 (10 am to 6 pm)
WALK-IN INTERVIEWS
@VISHAKAPATNAM
Venue : Keys Select by Lemon Tree Hotel
75 Ft. Road, Daba Gardens
Visakhapatnam, AP-530020
Contact :
Mr. Chaatur Bhuj-7981147917

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, YAMARAPU JYOTSNA W/o Prashant Nalanagula R/o 1-23/11, Vudalayout, Chinamushidi wada, Vizag, Changing my Name from Yamarapu Jyotsna to Yamarpu Jyotsna W/o Prashant Nalanagula henceforth being called as YAMARPU JYOTSNA for all purposes.
(Ro.No.29887)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## రొమ్ము క్యాన్సరు మాసోత్సవాలు సందర్భంగా అవగాహన : డా. కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలను రొమ్ము కాన్సరు అవగాహన నెలగా పాటించబడుతుంది. మన దేశంలో మహిళలకు సోకే క్యాన్సర్లలో రొమ్ము కేన్సరు మొదటి స్థానం. ఈ క్యాన్సర్కు చికిత్స ఉన్నప్పటికీ భారతీయ మహిళలు మొహమాటంతోనో లేదా అవగాహన లోపంతోనో పరిస్థితులు చేయి దాటే వరకు వైద్యుని సంప్రదించటం లేకపోవడం వలన, పరిస్థితులు చేయి దాటి ప్రాణాంతకంగా మారుతుంది. కనుక రొమ్ము క్యాన్సర్ విషయంలో ప్రజలను చైతన్యవంతులను చేసి సరైన అవగాహన చేసేందుకు అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలగా ఎంపిక చేశారు. దీని ముఖ్య ఉద్దేశం రొమ్ము క్యాన్సరు లక్షణాలు, నివారణ, చికిత్స, రోగ నిర్ధారణ మొదలగునవి. రొమ్ము క్యాన్సర్ అవగాహన అంతర్జాతీయ చిహ్నము పింక్ రిబ్బన్. ఈ రొమ్ము క్యాన్సర్ అవగాహనలో, సమాజ సేవలో భాగంగా డిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖ శాఖ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు మాట్లాడుతూ అసలు ఈ కేన్సర్ అంటే ఏమిటి అనగా ఈ రొమ్ము క్యాన్సర్‌లో శరీరంలో కణజాలాలు బాగా పెరిగి ఒక గడ్డగా తయారై విపరీతమైన నొప్పి కలిగిస్తుంది. అలాగే ఆగకుండా పెరిగి ప్రమాదకరంగా మారి మరణమునకు దారితీస్తుందని ప్రమాద కారకాలు ఏమనగా ఇది కొంతమంది జన్యువులలో ఉంటుంది. ఒకవేళ కుటుంబంలో ఎవరికైనా ఈ రొమ్ము క్యాన్సర్ ఉంటే వారి కుటుంబ సభ్యుల మహిళలకు వచ్చే అవకాశం ఎక్కువని వయసును బట్టి యువతులతో పోలిస్తే 40సం.లు కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిలో ఇది ఎక్కువగా వచ్చునని పన్నెండు సం.ల కంటే ముందు రజస్వల అయిన లేదా 55సం.ల తర్వాత నెలసరి వచ్చిన మహిళలకు, ఎన్నడు పిల్లలు లేని మహిళలకు ఈ రొమ్ము క్యాన్సర్ ప్రభావం ఎక్కువ. పెరిగిన బరువును శరీర బరువును బట్టి ఊబకాయం లేదా అధిక బరువు ఉన్న వ్యక్తులకు ఈ రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ, తినే ఆహారాన్ని బట్టి కూడా ఆహారంలో కొవ్వు ఎక్కువ ఉంటే ఇది కణితి పెరుగుటకు ఇంధనంగా ఉండే ఈస్ట్రోజన్ హార్మోను ప్రేరేపించునని పొగాకు మద్యపానం ధూమపానం చేసే వారిలో ఈ రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువని లక్షణములు ఏమనగా – రొమ్ములు నొప్పిగా ఉండడం, రొమ్ము చర్మం ఎర్రగా మారడం, చనుమొనలపై దద్దుర్లు, పుండ్లు, చనుమొనల గుండా స్రావాలు రావడం, సొట్ట పడడం, చనుమొనలు లోపలికి ఉండడం, చేయవలసిన వైద్యపరీక్షలు ఏమనగా ఫైన్ నీడిల్ యాస్పిరేషన్ టెస్ట్ లేదా బయాప్సీ, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు ముందు మెమో గ్రఫీ పరీక్ష చేస్తారు. దీనివలన క్యాన్సరు ఏ దశలో ఉన్నది తెలియును, ఇతర పరీక్షలు క్యాన్సరు మిగిలిన శరీరానికి వ్యాపించిందా లేదా అని చూడడానికి గుండె ఎక్సరే ఊపిరితిత్తుల ఎక్స్రే, కడుపు స్కానింగ్, ఎముక స్కానింగు, పెట్ స్కానింగు, కొన్ని క్యాన్సర్ మార్కర్ రక్తపరీక్షలు కూడా వైద్యులు సూచిస్తారు. క్యాన్సర్ దశను బట్టి చికిత్స నిర్ణయిస్తారు. అవి ఏవనగా శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ, హార్మోన్ థెరపీ, ఇలా రోగి పరిస్థితిని బట్టి డాక్టరు నిర్ణయం తీసుకుంటారు. నివారణ ఏమనగా రొమ్ము క్యాన్సర్ రాకుండా ముందే జాగ్రత్త పడాలి. ఇందుకోసం యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న పుష్కల ఆహారము పుట్టగొడుగులు, దానిమ్మ, బీన్స్, నల్ల ద్రాక్ష, గుడ్డు, చేప మహిళలు అధికంగా తినాలి. రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ దీని ప్రయోజనాలు గురించి వైద్య సలహా పొందాలి. మహిళలు క్రమం తప్పకుండా స్వీయ తనికి చేసుకోవాలి. మద్యం సేవించడం ఆపాలి .శరీరమున చురుగ్గా ఉంచే యోగా ధ్యానం వంటివి చేయాలి. ఆరోగ్యకరమైన జీవన శైలి వార్షికంగా లేదా ఆరు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, స్వయం ఆరోగ్య తనిఖీలు వలన అవగాహన మెరుగై శారీరక మానసిక ఆరోగ్యం మంచిగా పొందగలరు. ప్రారంభదశలో క్యాన్సర్ని గుర్తించి నిపుణులైన వైద్యులను సంప్రదించి సరైన చికిత్సను తీసుకోవడము, కౌన్సిలింగ్ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, తగినంత శారీరక వ్యాయామాలు, ధ్యానము, క్యాన్సర్‌ను అధిగమించే చర్యలు. క్యాన్సర్ రోగులు నిరాశ నిస్పృహకు లోనవుతారు. కనుక స్నేహితులు, కుటుంబ సభ్యులు, సంరక్షకులు, క్లిష్టమైన దశను అధిగమించడానికి ప్రోత్సాహాన్ని అందించాలి. నైతిక సామాజిక మద్దతు కీలకంపై విధంగా డా.సురేష్ క్యాన్సర్‌పై అవగాహన కలిగించారు.

## అల్లూరి జిల్లాలో మూడు పిహెచ్‌సిలకు అరుదైన గుర్తింపు రావడం ఆనందంగా ఉంది

### ఎంపీపీ అనూషదేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య



చింతపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మూడు పీహెచ్ లకు ఢిల్లీకి చెందిన నేషనల్ హెల్త్ రీసెర్చ్ సెంటర్ వైద్య బృందం గుర్తించినందుకు ఆనందంగా ఉందని ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి పోతు రాజు బాలయ్య తెలిపారు. శుక్రవారం ప్రభాతవార్తతో వారు మాట్లాడుతూ నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్ కి అనుగుణంగా సేవలందిస్తున్న చింతపల్లి మండలం లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జి.మాడుగుల ఆరోగ్య కేంద్రం, రంపచోడవరం రాజవొమ్మంగి మండలం లాగరాయి ఆరోగ్య కేంద్రాలకు ఈ అరుదైన గుర్తింపు లభించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈపీహెచ్సీలకు సంబంధించి ఒక్కొక్క దానికి ప్రభుత్వం నుంచి పది లక్షల రూపాయలు, వరుసగా మూడు సంవత్సరాలు పాటు ప్రభుత్వం అందిస్తుందన్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి ఆరోగ్య కేంద్రం ఇటువంటి గుర్తింపునకు నోచుకుంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని ఎంపీపీ అనూషదేవి జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

## వృత్తి నైపుణ్యా రంగాలలో శిక్షణ దరఖాస్తుల గడువు10 వరకు పొడిగింపు : ఎంపీడీవో ఆశాజ్యోతి



చింతపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువత నుండి వృత్తి నైపుణ్య రంగాలలో శిక్షణ అందించడానికి దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 10 వరకు పొడిగించామని స్థానిక ఎంపిడిఓ ఆశాజ్యోతి శుక్రవారం తెలిపారు. వృత్తి నైపుణ్య శిక్షణ అందించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామని పాడేరు ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి అభిషేక్ తెలిపారన్నారు. ఐటీడీఏ పరిధిలోని 11 మండలాలకు చెందిన నిరుద్యోగ గిరిజన యువత ఎంపీడీవో కార్యాలయంలో 10లోగా దరఖాస్తులు అందించాలన్నారు.

## ఏపీఆర్ జూనియర్ కళాశాల విద్యా కమిటీ చైర్మన్‌గా రఫీ కార్యదర్శిగా నాగమణి ఎంపిక



చింతపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

స్థానిక ఆంధ్రప్రదేశ్ గురుకుల ఆశ్రమ జూనియర్ కళాశాల విద్యా కమిటీ చైర్మన్‌గా షేక్ రఫీ ఏకగ్రీవంగా నియమితులైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కేవీ రామేశ్వరం శుక్రవారం తెలిపారు. ఈ విద్యా కమిటీ నియామకానికి సంబంధించి పాడేరు నుంచి గురుకులం కళాశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ వై.పారయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యా కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ రఫీ, నాగమణిలు ఏకగ్రీవంగా నియమితులయ్యారనీ వీరితోపాటు కమిటీ సభ్యులుగా ఐదుగురిని నియమించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, నూతన విద్యా కమిటీతో సమావేశమైన పారయ్య మాట్లాడుతూ విద్యార్థులు, విద్యతోపాటు, క్రమశిక్షణ కలిగి ఉండే విధంగా అధ్యాపకులతో పాటు విద్యా కమిటీ కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. గురుకులం నియమ, నిబంధనలను అనుసరించి విద్యా బోధన జరపాలని అధ్యాపకులకు ఆయన సూచించారు. అదే క్రమంలో మెరుగైన ఉత్తీర్ణత శాతం తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మూర్తి, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏం.కోడూరులో కళ్యాణ మండపానికి శంకుస్థాపన



మాడుగుల, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో 36 లక్షల రూపాయలతో నిర్మించి తలపెట్టిన కళ్యాణ మండపానికి గ్రామ సర్పంచ్ గొల్లవెల్లి సంజీవరావు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కృషితో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నిధుల నుంచి ఈ నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణం వల్ల గ్రామస్తులకు ఎంతో ఉపయోగం ఉంటుందని అనేక కార్యక్రమాలు ఈ మండపంలో నిర్వహించుకోవచ్చని చెబుతూ ఎందుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రికి రాజ్యసభ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంజి రాజేష్ సహకార సంఘం అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్ మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


## లోకేష్‌ను అడ్డుకున్న పోలీసులతో దేశం నాయకులు వాగ్వివాదం



మాడుగుల, అక్టోబర్ 6, ప్రభాతవార్త

విజయవాడ నుంచి శుక్రవారం రాజమండ్రి వస్తున్న తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రయాణిస్తున్న కారును రాజమండ్రి సమీపంలో పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా లోకేష్ తో పాటు ప్రయాణిస్తున్న తెలుగుదేశం నాయకులు మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, మాడుగుల టిడిపి నేత పైలా ప్రసాదరావు, బండారు అప్పలనాయుడు తదితరుల వాహనాలను మార్గమధ్యలో అడ్డుకున్న పోలీసులతో వాగ్వివాదం చేసి ఇలా అడ్డుకోవడం తప్పంటూ మండిపడ్డారు.

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి : నర్సీపట్నం ఎమ్మెల్యే' ఉమాశంకర్ గణేష్




నర్సీపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం అమలు చేయడంలో భాగంగా నర్సీపట్నం మండలానికి సంబంధించి మండల స్థాయి సమావేశం శుక్రవారం నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, గృహసారధులు, వాలంటీర్లు ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే ప్రచారం, జగనన్న ప్రభుత్వం చేసిన నిజమైన అభివృద్ధిని ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 2024 ఎన్నికలకు మళ్లీ బూటకపు హామీలతో వస్తున్న చంద్రబాబు గురించి తెలియజే యాలన్నారు. ప్రతి ఇంటికి ఏదో రకమైన మేలు చేసిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చేశారన్నారు. రాష్ట్రంలో సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గానికి వందల కోట్లు విడుదల చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనమోహన్ రెడ్డి

## కోట్లు కొల్లగొట్టినవాడు బయట తిరుగుతుంటే ఏ నేరం చేయనివారు జైల్లో ఉన్నారు : నాగ జగదీష్



మాడుగుల, అక్టోబర్ 6, ప్రభాతవార్త

వైసిపి కుళ్ళు కుతంత్ర రాజకీయాలు మధ్య ఏ తప్పు చేయని చంద్రబాబు జైల్లో మగ్గుతుంటే వేల కోట్ల రూపాయలు అవినీతి పరుడు బయట దర్జాగా తిరుగుతున్నాడు అంటూ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బుద్దా నాగజగదేశ్వర రావు మండిపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా 24వ రోజు శుక్రవారం ఆయన మాడుగుల పార్టీ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరసన దీక్షలో పాల్గొని ముఖ్యమంత్రి విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు. నిజం నిలకడమే తేలుతుందని నిర్దోషిగా బాబు బయటకు వస్తారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం అధికరణకు వచ్చిన తర్వాత ఇలాంటి వారి భరతం పడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మంత్రులు ఎక్కడ సక్రమంగా పనిచేయడం లేదని జిల్లాలో ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేకపోయారని సరైన రహదారులు లేవని జిల్లా మంత్రులపై మండిపడ్డారు. మరోపక్క మంత్రి రోజా కొడాలి నాని ఏం మాట్లాడుతున్నావ్ అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. వైసిపి వారి దుశ్చర్యలు ఇంకా ఎంతకాలం సాగమని తమ ప్రభుత్వం రాబోతుందని ప్రజలకు మంచి జరగనుందని అని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా చంద్రబాబుకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యకర్తలు నాయకులు కూడా ఆందోళన కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అద్దెపల్లి జగ్గారావు, పుప్పాల రమేష్, జూ రెడ్డి రాము, వి రంజిత్ వర్మ, వై రాంబాబు, నియోజకవర్గంలో గల పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమై పనిచేయాలి



చోడవరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రజలతోనూ అధికారులతోనూ మమేకమై కార్యకర్తలు పని చేయాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం చోడవరం మండలం లక్కవరం గ్రామంలో నిర్వహిం చిన మండల స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ రాష్ట్రానికి జగనే రావాలి జగన్ కావాలి అనే కార్య క్రమంలో బాగంగా సచివాలయం కన్వీనర్లు గృహసారథలు గ్రామ వాలంటీర్లకు రాష్ట్రానికి జగనే రావాలి జగన్ కావాలి జగన్ రాష్ట్రానికి ఎందుకు కావాలి ఎందుకు కావాలి అనే దానిపై ప్రజలకు వివరించే దుకు శిక్షణా తరగతులు ప్రారంభించి వారందరికీ ఈ సభ ద్వారా తెలియపరచడం వారందరికీ శిక్షణ తరగతులతో రానున్న ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు ఏ విధంగా చేరువవుతున్నాయో తెలుసుకోవడం కొరకు అర్హులై ఉండి పథకాలు నోసుకోలేని వారిని గుర్తించి వారికి తక్షణమే ప్రభుత్వం పరంగా అర్హులకు రావలసిన లబ్ధిని చేకూర్చాలని నిత్యం అధికారులతో సచివాలయం సిబ్బందితో మమేకమై ప్రజల్లో మెలగాలని ప్రతిగడపకు వెళ్లాలని ధర్మశ్రీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, డిసిఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు, చోడవరం ఎంపీపీ గాడి కాసులమ్మ, వైసీపీ మండలపార్టీ అధ్యక్షులు డివి రమణ, సూర్య నారాయణ, టౌన్ అధ్యక్షులు సత్య, నెద్రా వివిధ సంఘాల రాష్ట్ర జిల్లా డైరెక్టర్లు వైసిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులు జాతీయస్థాయిలో గెలిచేందుకు ఐటిడిఏ ప్రత్యేక కృషి...



రంపచోడవరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఏజెన్సీలోని విద్యార్థులు జాతీయస్థాయి ఆటల పోటీలో పాల్గొనే విధంగా ఐటీడీఏ ప్రోత్సహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారి ఛాంబర్‌లో మహారాష్ట్ర నాసిక్‌లో సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 10వ తేదీ వరకు జరుగుతున్న జాతీయస్థాయి క్రీడల పోటీల్లో ఆంధ్రప్రదేశ్లో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో రంపచోడవరం మండలం బందపల్లి బాలురు ఆశ్రమ పాఠశాల నుండి 9వ తరగతి చదువుతున్న కోసు లోకేష్ దొర డబల్ డచ్ స్పీడ్‌లో రెండవ స్థానంలో ఒక సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థికి. ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సిహెచ్ కళ్యాణ్ రావు దొర డబల్ డచ్ స్పీడ్‌లో రెండవ స్థానంలో రెండు సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ ఇరువురు కలిసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ మన ఏజెన్సీ ప్రాంతానికి జాతీయస్థాయిలో వివిధ రకాల క్రీడల్లో పాల్గొని విద్యార్థులకు వివిధ రకాల ఆటలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్‌పై మక్కువ ఉన్న విద్యార్థులకు ప్రతిరోజు ఏ రకమైన ఫుడ్ అందజేయుచున్నది సంబంధిత ఉపాధ్యాయులను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఖర్చులు నిమిత్తం ఈ పోటీల్లో పాల్గొని విద్యార్థులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం కూడా అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని విద్యార్థులు వివిధ రకాల ఆటల పోటీల్లో రానున్న రోజుల్లో బంగారు పథకాలు తీసుకురావాలని విద్యార్థులను ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ఎటీడబ్ల్యుఓ రామ తులసి, ప్రధానోపాధ్యాయులు ఎం.రాములు. ఫిజికల్ డైరెక్టర్ కె.తిరుపతిరావు పాల్గొన్నారు.

## సమస్యను పరిష్కారించే దిశగా జిల్లా యంత్రం కృషి చేయాలి



హుకుంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రజల విన్నపాలను వమ్ము చేయకుండా ప్రతి సమస్యను పరిష్కారించే దిశగా జిల్లా యంత్రం కృషి చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలను విన్నపాల రూపాల్లో పరిష్కారం కోసం రికార్డ్ స్థాయిలో 334 విజ్ఞప్తులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలలో అధిక శాతం రెవిన్యూ భూ సమస్యలు, పంచాయితీరాజ్ రహదారులు, పింఛన్లు, ఉపాధి కల్పన, పోడు భూముల పట్టాల కోసం దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చి విన్నపాలు విన్నవిస్తుంటే అవి ఇంత తొందరగా పరిష్కారం దొరికితే వారిలో అంత నమ్మకం పెరుగుతుందన్నారు. కావున స్పందన కార్యక్రమానికి వచ్చిన సమస్యలన్నీ జిల్లా స్థాయి అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి సమస్యపై ఒక విచారణ అధికార నియమించి సకాలంలో పరిష్కరించే దిశగా చేయాలని కోరారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కొన్నిముఖ్యమైన సమస్యలు కలెక్టర్ దృష్టికి సమర్పించారు. మండలానికి సమీపాన గల సూకూరు పంచాయితీ మెరిసింది గ్రామమునకు చెందిన పంతాల పొట్టమ్మ తన కుమారుడు(25) శారీరకంగా మానసికంగా వికలాంగుడయినందున పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. అదే కాక రంగశీల పంచాయితీ వంటిపాక గ్రామానికి చెందిన గంజాయి బాలరాజు ప్రమాదవశాత్తు రెండు కాళ్లు పోగొట్టుకున్నడూ అతను డిగ్రీ మరియు ఐటిఐ పూర్తి చేశాడు కావున ఆయనకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 334 విజ్ఞప్తులు వచ్చాయని త్వరితగతిన సమస్యలు పరిష్కరించ గలిగితే ప్రభుత్వానికి ప్రజలు మరింతగా చేరువవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, తహశీల్దార్ రాజలక్ష్మి, ఎంపీడీవో వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## వలిసెలు సాగుపై శిక్షణా కార్యక్రమం



ముంచంగిపుట్టు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం మాకవరం గ్రామ పంచాయితీ మేబ గ్రామంలో ఏరువాక కేంద్రం పాడేరు, మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వలిసెలు సాగుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏరువాక కేంద్రం పాడేరు సమన్వయ కర్త డా.జే.జగన్నాధం మాట్లాడుతూ సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతులు పాటించాలని సూచించారు. విస్తరణ శాస్త్రవేత్త డా.పి.వెంకటరావు విత్తన మోతాదు, విత్తే పద్ధతి, కలుపు యాజమాన్యం గురించి వివరించారు. కీటక శాస్త్రవేత్త డా.జి.చిట్టిబాబు సస్యరక్షణ సహజ పద్ధతులు గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఎం.శ్రీనివాసబాబు వ్యవసాయ శాఖ కార్యక్రమాలను రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇంద్ర కుమారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. క్షేత్ర సందర్శన చేసి రైతులకు తగు సూచనలు చేశారు.

## గొలుగొండ మండలం హైస్కూల్స్‌ను సందర్శించిన యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి



గొలుగొండ, అక్టోబర్ 6, ప్రభాతవార్త

యూటీఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్‌లో భాగంగా గొలు గొండ మండలంలోగల పలు హైస్కూల్స్‌ను యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. విద్యా వ్యవస్థలో జరుగుతున్నటువంటి అనేక విషయాల మీద ఉపాధ్యాయులతో చర్చిస్తూ సభ్యత్వ క్యాంపెయిన్ కొనసాగింది. ముఖ్యం గా సిపిఎస్ రద్దు చేస్తానని గద్దెనెక్కిన ప్రభుత్వం రద్దు చేయకపోగా జిపిఎస్ అనే గుదిబండను ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల మీద మోపిందని ఆరోపించారు. ఉపాధ్యాయులు ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ఉత్తేజితులై ఢిల్లీలో రైతులు చేసిన ఉద్యమం తరహాలో పోరాడి ముందుకు సాగాలని అను నిత్యం పాలకవర్గాలు విద్యా వైద్యం మీద పెడుతున్నటువంటి పెట్టు బడుల నుండి తప్పించుకోవాలనే నెపంతో కార్పొరేట్ వర్గాలను ఈ ప్రాథమిక రంగాలలో ఆహ్వానించడం ద్వారా పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు విద్యావైద్యం అనే సౌకర్యాలు అందకుండా చేయాలని చూస్తున్నారు. ఇలాంటి విషయాల మీద యుటిఎఫ్ ప్రధాన నినాదాలు అయినా అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహలో భాగంగా సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను కూలంకషంగా అధ్యయనం చేసి సమాజాన్ని చైతన్యం చేస్తూ ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమ అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు సమాధిని సందర్శించి పూలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు గాయత్రి, మండల అధ్యక్షులు కోటి రాజబాబు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు చిటియ్య

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ఆదివాసీలకు మెరుగైన వైద్యం

### గుమ్మిరేవులలో 604 మందికి వైద్య పరీక్షలు -జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ బోయిన కుమారి



గూడెంకొత్తవీధి,అక్టోబర్ 6, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ఆదివాసీలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు గూడెంకొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. శుక్రవారం గుమ్మిరేవుల గ్రామపంచాయితీ కేంద్రంలో ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరానికి హాజరైన 604 మంది గిరిజన రోగులకు దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు, నాగభూషణం, సీలేరు వైద్యాధికారి సౌమ్య, ప్రత్యేక వైద్య నిపుణులు దీపక్, అనితలు వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ శిబిరాల్లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో పాటు ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షలు చేయిస్తున్నామన్నారు. ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా పారామెడికల్ ఉద్యోగులు 14 రోజులపాటు గ్రామాల్లో ప్రతి గృహాన్ని సందర్శించి ప్రజలకు ఆరోగ్య తనిఖీలు చేశారన్నారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులను యాప్లో నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, శిబిరంలో పరీక్షలు అనంతరం మెరుగైన చికిత్స అవసరమైన రోగులను మైదాన ప్రాంతాలకు పంపిస్తున్నామన్నారు. వైద్యాధికారి డీకే హిమబిందు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల వద్దకే కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుందన్నారు. దీర్ఘకాల రోగులు సాధారణ వ్యాధులతో బాధపడుతున్న రోగులు శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవాలన్నారు. నాటు వైద్యం పసర మందులకు దూరంగా ఉంటూ వ్యాధి సోకిన వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలని ఆమె తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఐసిడిఎస్ ఉద్యోగులు ప్రదర్శించిన వివిధ పోషకాహా రాల స్టాల్ అమితంగా ఆకట్టుకున్నది. ఈవోపీఆర్డి పాపారావు, కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచులు కమలమ్మ, నడిగట్ల రాజు, ఎంపీటీసీ సభ్యురాలు జ్ఞాన దీపిక, వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు బుజ్జి పాల్గొన్నారు.

## చంద్రబాబు త్వరగా బయటికి రావాలి.. దుర్గమ్మను మొక్కుకున్న టిడిపి నాయకులు..



నక్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరుతూ మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు విజయవాడలో ఉన్న దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయం గెలవాలి చంద్రబాబు బయటకు రావాలంటూ ప్రత్యక్షంగా చేశారు పెదకాపు నాయకత్వంలో అమ్మవారిని దర్శించుకున్నారు.

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన రెడ్డి రామకృష్ణ



నక్కపలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

విశాఖ డైరీ డైరెక్టర్ సీనియర్ రాజకీయ నాయకులు రెడ్డి రామకృష్ణ రీజనల్ కో–ఆర్డినేటర్, మాజీ టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి విశాఖపట్నంలోని ఒక కార్యక్రమంలో కలిశారు. ఆ సమయంలో పలు రాజకీయ విషయాలు వైవితో మాట్లాడారు ఆయనతోపాటు విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఉన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



నర్సీపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలోని వెంకునాయుడుపేటలో ప్రసాద్ అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మెకానిక్‌గా పని చేస్తున్న ప్రసాద్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రసాద్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గోడ నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదు



గొలుగొండ, అక్టోబర్ 6, ప్రభాతవార్త

లింగంపేట నూకాలమ్మ అమ్మవారి గుడి వెనుక నిర్మించిన తాగు నీరు సరఫరా చేసే రక్షిత మంచినీటి ప్రాజెక్ట్ పైపులైన్ వద్దకు వెళ్ళే దారిలో అడ్డంగా గోడ నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదు చేశారు.

## చీడిగుమ్మలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



గొలుగొండ, అక్టోబర్ 6, ప్రభాతవార్త

చీడిగుమ్మల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో గొలుగొండ జడ్పిటిసి ఎస్వీ గిరిబాబు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాతైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక కార్యక్రమాలు పేదల కోసం ప్రవేశ పెట్టడం జరిగింది ఇందులో బాగంగానే పల్లెటూర్లలో హాస్పటల్‌కు రాలేనటువంటి రోగులను క్షేత్రస్థాయిలోనే ఎమ్మెల్యే ఆశ కార్యకర్తల సాయంతో ముందుగానే ప్రతి ఇంటిని స్కీనింగ్ చేసి రోగులను గుర్తించి వారిని గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తరలిస్తారని అన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా చీడిగుమ్మల గ్రామంలో సుమారుగా 350 మంది రోగులను చర్మవ్యాదుల నిపుణులు డా.జి.సువర్ణ, ఆర్థోపెడిక్ నిపుణులు శ్రీకాంత్, స్థానిక పిహెచ్‌సి వైద్యులు డా.బుద్దా ధనుంజయ్, డా.గొర్ల మధుసూదన్‌లు రోగులు పరీక్షించి మందులు ఉచితంగా అందజేశారు. 129 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 12 మందికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఎమర్జెన్సీస్ 104 సర్వీసెస్ నర్సీపట్నం డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కె.వేటంకట అప్పారావు మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అరబిందో ఎమర్జెన్సీస్ 104 ఎంప్లాయిస్ గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 13న నక్కపల్లికి జిల్లా కలెక్టర్ రాక.! జగనన్నకి చెబుదాం కార్యక్రమం



నక్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి సంబంధించి పూర్తిస్థాయిలో ప్రజలను భాగస్వాములు చేసి వారి సమస్యలు తెలుసుకునేందుకు కార్యక్రమాన్ని ఆ మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా 13న నక్కపల్లిలో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి కలెక్టర్ రవి పటాన్ శెట్టి ప్రత్యేకంగా పాల్గొంటున్నారు. మండలంలో ఇప్పటివరకు జగన్ అన్నకు చెబుదాం వినతులు ఎంత మేరకు వచ్చాయి.. ఎన్ని పరిష్కారమయ్యాయి... ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అనే విషయంపై నేరుగా ఆయనే సమీక్షించనున్నారు. ఆ సందర్భంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి పలు సమస్యలపై వినతుల సేకరించినన్నారు. అందుకు ఆ ఆ కార్యక్రమం జరిగే ప్రదేశంలో అన్ని విభాగాలకు చెందిన సెక్షన్లులను ఏర్పాటు చేస్తారు. ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మండల స్థాయిలో అధికారులతో పాటు డివిజన్ స్థాయిలో అధికారులు హాజరు కావాల్సి ఉంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయంలో సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక నివేదికలతో సిద్ధం కావాలని ఆదేశాలు అందాయి. ఈ మేరకు తహశీల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి ఈనెల 13న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

## 7 నుంచి ఛాంపియన్‌షిప్ డాగ్ షో

మాధవధార, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఛాంపియన్‌షిప్ డాగ్ షోతో విశాఖపట్నం అలరించబోతుంది. అక్టోబర్ 7వ, 8వ 2023 తేదీలలో ఉదయం 10గం.కు ఎంజిఎం గ్రౌండ్స్, విఎంఆర్‌డిఎ పార్క్ బీచ్ రోడ్, వైజాగ్‌లో విశాఖ కెన్నెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా డాగ్ షో నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసుపల్లి గణేష్ కుమార్, డా.ఎ.మల్లికార్జున, ఐ.ఎ.ఎస్. కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, సిఐ.రంగయ్య, డిప్యూటీ కలెక్టర్, సెక్రటరీ, విఎంఆర్‌డిఎ కె.రామారావు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, యశోధర ఆల్ రౌండర్ ఎఫ్.సి.ఐ.న్యాయమూర్తి, టి.ప్రీతం కె.సి.ఐ.న్యాయమూర్తిహాజరు కాబోతున్నారు.



మండలం కేంద్రం నక్కపల్లి పట్టణంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు పర్యటించిన సందర్భంలో పలు చిన్నారులతో సరదాగా గడిపారు. మీ జగన్ మామయ్య పంపించారు బాగా చదువుకోమనీ చెప్పమన్నారంటూ వారితో మాట్లాడిన దృశ్యం. ఆయనతోపాటు మండల పరిషత్

# పేదలకు చింత లేని జీవనమే ప్రభుత్వ ధ్యేయం

అనకాపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఇతర వైద్య శిబిరాల కంటే ఎంతో ప్రత్యేకమైనవని, ఈ శిబారాల్లో నిర్వహించిన వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారంతో ప్రతి వ్యక్తికీ ఒక హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ ప్రొఫైల్ ఆయా వ్యక్తులకు భవిష్యత్తులో ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు నిర్వహించే వైద్యచికిత్సల సందర్భంగా ఇది ఎంతో కీలకంగా వుంటుందన్నారు. శిబిరాల్లో అందజేసి హెల్త్‌ప్రొఫైల్‌ను ప్రతిఒక్కరూ భద్రపరిచి జాగ్రత్తగా వుంచుకోవాలని సూచించారు. దేవరాపల్లి మండలం పెదనందిపల్లి చీడికాడ మండలం శరీజం మాడుగుల యండలం వీరవల్లి ఆగ్రహారం గ్రామలలో ఏర్పాటు చేసిన వైద్య విబిరాల ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పలు స్టాళ్లను సందర్శించి వైద్యులతో మాట్లాడి ఆయా శిబిరాల నిర్వహణ కోసం చేసిన ఏర్పా ట్లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని కోట్ల ప్రజలు ఆరోగ్యంగా వుండాలని వారి ఆరోగ్య అవసరాలు తీర్చి ఆనందమైన జీవనం అందించడమే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటువంటి కార్యక్రమంలో గతంలో ఎన్నడూ జరగలేదని మంత్రి జగన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రజలంతా ఈ శిబిరాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా పరిష్కరించి నయం చేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నా ఈ శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిబిరాల్లో పరిష్కరించలేని ఆరోగ్య సమస్యలను పై స్థాయి ఆసుపత్రులకు సిఫారుసు చేసి అక్కడ నయం చేసే బాధ్యత తీసుకుంటారని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు వైద్యాధికారులు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గత కొన్ని రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం 24వ వార్డులో ఆ వార్డు ప్రెసిడెంట్ బర్ల బాలకృష్ణ పద్మలత ల ఆధ్వర్యతన రిలే నిరాహార దీక్ష నిర్వహించడమైనది అనంతరం చంద్రబాబునాయుడు కి మద్దతుగా సంతకాల సేకరణ చేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ సైకా జగన్మోహన్‌రెడ్డి 2019ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అని చెప్పి ఎన్నో హామీలు ఇచ్చి నవరత్నాలు పేరిట మోసం చేసి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి గత ప్రభుత్వం చంద్రబాబునాయుడు హాయాంలో పేద ప్రజల జీవన శైలిని ఇబ్బందుకులు గురి చేశారు కేవలం కక్షపూరిత స్వార్ధ రాజకీయాలకే పరిమితమైన ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో చంద్రబాబు ప్రభుత్వం హాయాంలో స్కిల్ డెవలప్మెంట్ పై జరిగిన అభివృద్దిని తామే చేశామని చెప్పుకుని నేడు చంద్రబాబుని స్కిల్ డెవలప్మెంట్ పథకాలపై అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా జైలు పాలు చేయడం ప్రజలకు అర్ధమై అన్ని విభాగాల ప్రజలు రోడ్డుపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు కేవలం సూర్యడికి కమ్మిన మేఘాలని తిరిగి ఉదయంచే సూర్యుడిలా చంద్రబాబు త్వరలోనే బయటకు వచ్చి ముఖ్యమంత్రి అవుతారని తెలియజేసుకుంటూ స్కిల్ డెవలప్మెంట్ దేశంలోనే ఆంధ్ర రాష్ట్రంలో ది బెస్ట్ స్టేట్ అని జగన్మోహన్‌రెడ్డి ప్రచారం చేసుకుని అతి జనవరి 2020 అంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో తర్వాత ప్రకటించిన ప్రకటన అంటే గతంలో గత ప్రభుత్వంలో చంద్రబాబు హాయాంలో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో స్కాం జరిగిందని అక్రమ కేసులు బనాయించి చంద్రబాబుని ఏ విధంగా అరెస్టు చేయిస్తారని ఈసందర్భంగా ప్రశ్నిస్తున్నామన్నారు. చంద్ర బాబు నాయుడు తిరిగి వచ్చేంత వరకు ఈ నిరసన మరింత ఉధృతం చేస్తామని తెలియజేసుకుం టున్నాను. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు రాజానరమేష్ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి విజయ్‌బాబు,రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు భోగి రమణ ఆడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ 24వ వార్డు సెక్రటరీ దేముడుబాబు ఎం. రమణారెడ్డి రాష్ట్ర తెలుగు దేశం పార్టీ తెలుగు యువత కార్యదర్శి పుట్టా కార్తీక్ విశాఖ పార్లమెంటరీ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బొడ్డేటి మోహన్, పార్లమెంటర2ఈ పార్టీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ విశాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోయిలాడ వెంకటేష్, విశాఖ పార్లమెంటరీ పార్టీ తెలుగు యువత కార్యదర్శి ధనాజీ గౌడ్, తోట శ్రీదేవి, కోఆర్డినేటర్ సాయిదినేష్, ధర్మారావు, 25వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవికుమార్, ఎస్సీ సెల్ గంట్యాడ ఆదినారాయణ, 26వ వార్డు ప్రెసిడెం ట్ ముక్కాకిషోర్, మల్ల లక్ష్మీ, నిర్మల, 45వ వార్డు ప్రెసిడెంట్ భరణీకాన రాజు, 46వార్డు ప్రెసిడెంట్ పైడికొండ, జోష్ యాదవ్, 47వ వార్డు ప్రెసిడెంట్ చెంగల శ్రీనుబాబు, సెక్రటరీ సత్యనారాయణ, రాజు ఏడుకొండలు నూకరాజు, 48, 55, 49వ వార్డుల ప్రెసిడెంట్లు, సీనియర్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

7వ పేజీ తరువాయి..

పరిష్కరించడమే ధ్యేయమని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. పేదల ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. పరీక్షలు చేయించుకుని వెళ్ళిపోవడమే కాకుండా నిరంతరం వైద్యులు సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు, మిమ్మల్ని పర్యవేక్షించి మీకు సహాయ సూచనలు ఇచ్చి ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించి ఇంటికి పంపించేవరకు బాధ్యత తీసుకోవడం జరుగుతుంది అన్నారు. వైద్యులతో మాట్లాడి వీరు అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదేవిధంగా పరీక్షలు నిర్వహించు కున్న ప్రజలతో మాట్లాడి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లును అందజేశారు. ముందుగా వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు మందులు అందజేసిన నేపథ్యంలో ఎంటర్ చేయడం జరిగింది. ఈకార్య క్రమంలో జోన్ 5, జోనల్ కమిషనర్ కృష్ణ, 55వ వార్డు కార్పొరేటర్ శశికళ , 55వ వార్డు అధ్యక్షులు పైడి రత్నాకర్ డిసి ఎస్ కన్వీనర్ వల్లా ఎర్ని కుమార్ 56వ వార్డు మహిళా నాయకురాలు సర్వసిద్ధి సాయిలత ఏపీఓలు పద్మావతి చిరంజీవి ఏఎన్ఎంలు వైద్యులు వివిధ ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయం పునరుద్ధరణ పనులు పూర్తిచేయాలి

7వ పేజీ తరువాయి..

కారణంగా నవంబర్ 15, 2023 అండ్ ఏప్రిల్ 1, 2024 వరకు రాత్రి 9గంటల నుంచి ఉదయం 8గంటల మధ్య రన్‌వేని మూసివేయాల్సిన నిర్ణయించినట్లు ఇది విశాఖ ప్రయాణికులు చాలా ఇబ్బందికరమైన చర్య అనీ తెలియజేశారు. 4,5 నెలల పాటు ఎయిర్‌పోర్టు రన్‌వే మూసివేయడం వల్ల వ్యాపార కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడుతుందని రన్‌వే మూసివేత సమయంలో పలు విమానాలు రద్దు కావడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతారని అందువలన ఈ విషయంలో రక్షణ మంత్రి రక్షణ కార్యదర్శి జోక్యం చేసుకోవాలని జీవీఎల్ కోరారు.అధునిక పద్ధతులు సాంకేతికతలను అనుసరించడం ద్వారా విశాఖపట్నం విమానాశ్రయంలో పునరుద్ధరణ పనుల వ్యవధిని బాగా తగ్గించవచ్చని హైదరాబాద్ పూణె విమానాశ్రయాల్లో ఆధునిక పద్ధతులు సాంకేతికతలను వాడి రోజుల వ్యవధిలో పునరుద్ధరణ పనులు పూర్తి చేశారని జీవీఎల్ తెలిపారు. పై విధానంలో విశాఖలో 4.5 నెలల కంటే చాలా తక్కువ వ్యవధిలో పునరుద్ధరణ పనులు పూర్తి చేయవచ్చని రక్షణ మంత్రి కార్యదర్శి ని జీవీఎల్ కోరారు. పుణే విమానాశ్రయంలో రన్‌వే కొంత భాగాన్ని రిసార్ఫేసింగ్ సమయంలో మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో రీసర్ఫేసింగ్ పనులను త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం రించి ఎంపీ జీవీఎల్ ప్రస్తావిస్తూ మూడు నెలలతో పోలిస్తే కేవలం 15రోజులలో పూర్తి చేసిందని , విశాఖ విమానాల రాకపోకల షెడ్యూల్ కనీస అంతరాయాన్ని తగ్గించడానికి రీసర్ఫేసింగ్ పనుల కోసం ఎయిర్‌పోర్టు రన్‌వే మూసివేసే సమయాన్ని రాత్రి 11గంటల నుంచి ఉదయం 6గంటలవరకు మాత్రమే కుదించాలని అభ్యర్థించారు. సమావేశానంతరం ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ రక్షణ మంత్రి రక్షణ కార్యదర్శి ఇద్దరూ సానుకూలంగా స్పందించారని విశాఖ ఎయిర్‌పోర్టులో రీసర్ఫేసింగ్ పనులు త్వరగా పూర్తయ్యే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఉత్తరాంధ్ర ప్రయాణికులు వ్యాపారులకు అసౌకర్యం తగ్గించేందుకు తాను ఈ విషయంపై మరింత కృషి చేస్తానని తెలిపారు.

# రూ. 350 కోట్లెక్కడివో వైసీపీ సమాధానం చెప్పాలి

7వ పేజీ తరువాయి..

ప్రజలను మభ్య పెట్టి లబ్ధి పొందాలని భావిస్తున్నారని దుయ్యబట్టారు చంద్రబాబుని నమోదై అక్రమ కేసు కూడా ఇదే కోవలోకి వస్తుందని మినహా ఎటువంటి అవినీతి అస్కారం లేదని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ప్రజలకు చంద్రబాబుపై ఉన్న విశ్వాసమే వచ్చే ఎన్నికల్లో టీడీపీ అఖండ మెజార్టీకి బాటలు వస్తాయని ప్రకటించారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, నేతలు,కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళంరోడ్డు-విశాఖపట్నం విభాగాలను తనిఖీ చేసిన డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్

జగదాంబ,అక్టోబర్ 6,ప్రభాతవార్త

వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ వాల్తేరు డివిజన్ విశాఖపట్నం-శ్రీకాకుళం సెక్షన్‌లో వాల్తేరు డివిజన్, దూసి నుండి విశాఖపట్నం వరకు విండోట్రైలింగ్ తనిఖీని డివిజన్ సీనియర్ అధికారులతోకలిసి నిర్వహించారు. ప్రయాణీకుల సౌకర్యాలు, ఇతర భద్రతా అంశాలు అభివృద్ధి కార్యకలాపాలు సమీక్షకు ప్రధాన ప్రాధాన్యత ఇచ్చారు. డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ శ్రీకాకుళం స్టేషన్, కాలనీ, పక్కనే ఉన్న ప్రాంతాలను 3వ లైన్ అగ్మెంటేషన్ ప్రాజెక్టు కింద ప్రయాణీకుల సౌకర్యాలు, ఇతర సౌకర్యాల ప్రణాళిక కోసం పరిశీలించారు.ఇంకా శ్రీసౌరభ్ ప్రసాద్ 3వ లైన్ కోసం అగ్మెంటేషన్ ప్రాజెక్ట్ కింద గూడ్స్ సైడింగ్ , ఇతర సౌకర్యాల ప్రణాళిక కోసం సీనియర్ అధికారులతో కలిసి దూసి స్టేషన్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆయన వెంట ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) శ్రీసుధీర్‌కుమార్ గుప్తా, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి.సునీల్‌కుమార్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కో ఆర్డినేషన్) కెకె మోహారణ, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (తూర్పు) ఎం.రమణ, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎంఎస్ఎన్ మూర్తి,అధికారులు పాల్గొన్నారు.

# స్థాయి సంఘం సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన జివిఎంసీ స్థాయి సంఘ సమావేశ మందిరంలో నిర్వహించడమైనది ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ స్థాయి సంఘం అజెండాలో 10అంశాలతో పాటు 13టేబుల్ అజెండాలలో అంశాలను పొందుపరచగా మొత్తంగా 23అంశాలను స్థాయి సంఘ సభ్యులు చర్చించి ఆమోదించడమైనదని చైర్‌పర్సన్ తెలిపారు. ఇంజనీరింగ విభాగానికి సంబందించి సుమారు రూ. 102.47 లక్షల పనునలకు ప్రజా రోగ్య విభాగానికి సంబంధించి 3వ జోన్ నుంచి కాలపులుప్పాడ డంపింగ యార్డ్ కు 2 టీప్పర్ల ద్వారా వ్యర్థాలు తరలించేందుకు 30రోజులకు రూ. 4.80లక్షలు జీ-20 సదస్సులో స్వచ్ఛ సర్వేక్షణ కొరకు అదనంగా వంద మంది పారిశుధ్య కార్మికులు నెల రోజుల పాటు విధులు నిర్వమించుటకు గానూ 15లక్షలు రూపాయలు అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కొరకు విధులు నిర్వహించుటకు గానూ 36మంది వాలంటరీలను మూడు నెలల కాల పరిమితికి రూ. 10.80లక్షలు ఖర్చు చేసేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందన్నారు. రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు పొడిగింపులు ఉద్యోగుల ప్రొబేషన్ సర్వీస్ క్రమబద్ధికరణకు సంబందించిన అంశాలతో పాటు ఇతర అంశాలను సభ్యులు ఆమోదించడమైనదన్నారు. సమావేశంలో స్థాయి సభ్యులతో పాటు ప్రధాన వైద్యాధికారి డాక్టర నరేష్ కుమార్ కార్యదర్శి పి. నలనయ్య జోనల్‌కమిషనర్ మల్లయ్య నాయుడు అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు కార్యనిర్వాహక ఇంజనీర్లు ఎ ఎం ఒ హెచ్ సి హెచ్ సత్యనారాయణ డాక్టర సునీల్ కుమార్ అడ్మినిస్ట్రేషన్ అఫీసర్ పి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# 99 ఏళ్లకు పైగా జీవిస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు

తెలిపారు. దేశాధ్యక్షునిగా రెండోసారి 1980 నవంబర్ పోటీ చేసినప్పుడు డెమోక్రాటిక్ పార్టీకి చెందిన కార్టర్‌ను ఆయన కంటే వయసులో 13 ఏళ్లు పెద్దవాడైన రిపబ్లికన్ అభ్యర్థి అప్పటికే మాజీ హాలీవుడ్ నటుడు రోనాల్డ్ రేగన్ ఓడించారని గుర్తు చేశారు. రెండోసారి కూడా అధ్యక్షుడిగా ఎన్నికైన రేగన్ 93 ఏళ్లు నిండే వరకు జీవించారని చెప్పారు. రేగన్ రెండో పదవీకాలం ముగిసిన తర్వాత జరిగిన ఎన్నికల్లో గ్రాండ్ ఓల్డ్ పార్టీ పేరొందిన ఆయన పార్టీ రిపబ్లిక్ పార్టీకి చెందిన జార్జి హెచ్‌డబ్ల్యూ బుష్ దేశాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రెండోసారి 1992 నవంబర్‌లో పోటీ చేసి తన కన్నా వయసులో 22 ఏళ్లు చిన్నవాడైన డెమొక్రాట్ అభ్యర్థి బిల్ క్లింటన్ చేతిలో ఓడిపోయారు. అయితే, ఆయన పెద్ద కుమారుడు జార్జి డబ్యు బుష్ మిలేనియం అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించడమే గాక, తర్వాత జరిగిన 2004 ఎన్నికల్లో కూడా గెలిచి తండ్రి సాధించలేదనిదాన్ని సాధించారని చెప్పారు. కొడుకు జూనియర్ బుష్ 8సం.ల పదవీకాలంలో జీవించే ఉన్న సీనియర్ బుష్ 94 ఏళ్లు బతికారు. ఈ విషయంలో కొత్త రికార్డు స్థాపించారు. ఆయన 2018 నవంబర్‌లో కన్ను మూశారు. ఆయన భార్య, మాజీ ఫస్ట్ లేడీ, జూనియర్ బుష్ తల్లి అయిన భార్బరా బుష్ కూడా దాదాపు 93 సం.లు జీవించారని తెలిపారు. భర్త మరణానికి ఏడు నెలల ముందు 2018 ఏప్రిల్‌లో బార్బరా కన్ను మూశారు. మరో ఆసక్తికర విషయం ఏమంటే ఇప్పుడు ఇంకా బతికి ఉండి అత్యధిక కాలం జీవించిన మాజీ అధ్యక్షుడిగా కొత్త రికార్డు సృష్టించిన జిమ్మి కార్టర్ మాదిరిగానే సీనియర్ బుష్ కూడా 1924లో జన్మించారని తెలిపారు.

**ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన అధ్యక్షుడిగా రుజువయ్యాక రాజీనామా చేసిన నిక్సన్**

అమెరికా చరిత్రలో అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు రుజుపై తన రెండో పదవీకాలం ఆరంభంలోనే పదవికి రాజీనామా చేసిన నేత రిచర్డ్ నిక్సన్ ఆయన మొదటిసారి 1968లో దేశాధ్యక్ష పదవికి ఎన్నికయ్యారని తెలిపారు. నాలుగేళ్ల తర్వాత 1972 నవంబర్ ఎన్నికల్లో రెండోసారి పోటీ చేసినప్పుడు ప్రత్యర్థి డెమొక్రాటిక్ పార్టీ నేతల మాటలను దొంగచాటుగా రికార్డు చేయించి విన్నారనే అభియోగం రుజువయ్యాక ఆయన 1974లో రాజీనామా చేశారు. 1913లో జన్మించిన నిక్సన్ 1994 వరకూ జీవించారు. 81 ఏళ్ల వయస్సులో ఆయన కన్నుమూశారు. ఆయన రాజీనామా చేసినప్పుడు ఉపాధ్యక్షుడిగా ఉన్న జెరాల్డ్ ఫోర్డ్ కూడా ఎక్కువ కాలమే జీవించారని తెలిపారు. ఈయన 1976 ఎన్నికల్లో జిమ్మి కార్టర్ చేతిలో ఓడిపోయారు. ఫోర్డ్ 2006లో 93 ఏళ్ల వయస్సులో మరణించారు. 1970ల నుంచి అమెరికా అధ్యక్షులుగా పనిచేసిన వారిలో 90 ఏళ్లకు పైగా జీవించిన మొదటి నేతగా ఫోర్డ్ రికార్డు సృష్టించారు. ఆయన మరో ప్రత్యేకత ఏమంటే 1972 అధ్యక్ష ఎన్నికల్లో రిచర్డ్ నిక్సన్‌తో పాటు రిపబ్లికన్ పార్టీ టికెట్‌పై ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నెల్సన్‌రాక్ ఫెల్లర్ ఒక అవినీతి కుంభకోణం వల్ల రాజీనామా చేయడంతో 1974 ఆగస్టులో ఫోర్డ్‌ను ఉపాధ్యక్షుడిగా నామినేట్ చేశారని తెలిపారు. ఇలా ఆయన ఎన్నికల్లో గెలవకుండానే ఉపాధ్యక్ష, అధ్యక్ష పదవులు చేపట్టారు. పైన వివరించిన అంశాల ప్రకారం చేస్తే అమెరికా మాజీ అధ్యక్షుల్లో 90 సం.లకు మించి జీవించిన వారి జాబితాలో నలుగురు గెరాల్డ్ ఫోర్డ్, జిమ్మి కార్టర్, రోనాల్డ్ రీగన్, జార్జి హెచ్‌డబ్ల్యూబుష్ అన్నారు. ఈ నలుగురిలో ఒకరైన జిమ్మి కార్టర్ వచ్చే ఏడాది అక్టోబర్ ఒకటిన నూరేళ్లు పూర్తిచేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుత అధ్యక్షులు జో బైడెన్ పదవీలో ఉండగా 80సం.లు నిండిన తొలి అమెరికా అధ్యక్షుడిగా చరిత్ర సృష్టించారని తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# విశాఖ పోర్టు అథారిటీ 90వ ఆవిర్భావ దినోత్సవం


విశాఖపట్నం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

విశాఖ పోర్టు అథారిటీ ఆవిర్భవించి నేటికి 90ఏళ్లు గడిచాయి. అక్టోబర్ 7వ తేదీన పోర్టు 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోంది ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోర్టు చైర్ పర్సన్ డా. ఎం అంగముత్తు పోర్టు సిబ్బందిని ఉద్యోగులను వ్యాపార భాగస్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. పోర్టు విజయవంతంగా నడవడంలో భాగస్వాములైన అందరికీ ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ తొలి పాసింజర్‌షిప్ ఎస్ఎస్ జలదుర్గ ను విశాఖ పోర్టుకు తీసుకుని వచ్చింది 19 డిసెంబర్ 1933 లో అప్పటి వైస్రాయి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా లార్డ్ విల్లింగ్డన నౌకాశ్రయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విశాఖ హార్బర్‌ను సుందరంగా తీర్చిదిద్దడంలో ఇంజనీర్లు డబ్ల్యూ సి యాష్ ఓ బి రాటెన బరీలు కీలక పాత్ర పోషించారు. విశాఖ పోర్టు అథారిటీకి విశాలమైన హింటర్ ల్యాండ్ ఉంది పోర్టు సమీపంలో స్టీల్ ప్లాంట్ సెయిల్ ఎన్టిపిసి నాల్కో ఎన్ఎండిసి ఎంఎంటిసి హిందుస్థాన్ షిప్ యార్డ్ కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఆర్పిఎల్ హెచ్ పిసిఎల్ వంటి భారీ పరిశ్రమలు ఉన్నాయి. విశాఖ పోర్టు ప్రధానంగా స్టీల్ పవర్ మైనింగ్ పెట్రోలియం ఎరువులు వంటి సరుకును నిర్వహిస్తుంది దీంతో పాటు దేశంలోనే అత్యంత లోతైన కంటైనర్ టెర్మినల్ ను కలిగి ఉంది 10ఏళ్లగా దేశ వాణిజ్యంలో ఆర్థిక ప్రగతిలోనూ తన వంతు పాత్రను పోషిస్తుందని, మోగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను నిర్వహిస్తుంది తద్వారా పోర్టుకు అవసరమైన విద్యుత్ మొత్తాన్ని సొంతంగా ఉత్పత్తి చెరేసుకుంటోంది ఏడాదికి 178లోల విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రదాన మంత్రి మత స్యసంపద యోజన కింద 150కోట్ల రూపాయలతో ఫిష్టింగ్ హార్బర్ ఆధునీకరణ పనులను పోర్టు చేపట్టింది. నవంబర్ 2024నాటికి ఇవి పూర్తి కానున్నాయి. కేంద్ర పర్యాటక శాఖ , ఏపీ ప్రభుత్వ పర్యాటక వాటర స్పోర్ట్స్ అభివృద్ధి ని చేపడుతున్నాయి. భవిష్యత్తులో శ్రీ లంక ను కలుపుకుంటూ బుద్ధిష్ట టూరిజం సర్క్యూట్ ను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మౌలిక వసతుల అభివృద్ధి కోసం పోర్టు అహర్నిశలు శ్రమిస్తోంది. ప్రపంచ స్థాయి ట్రక్ పార్కింగ్ సామర్థ్యంతో పోర్టు అభివృద్ధి చేసింది 84000 టన్నుల సరుకును నిల్వ ఉంచే విధంగా కవర్డ్ స్టోరేజ్ షెడ్ నిర్మాణం పూర్తి చేసింది నవంబర్ 23నాటికి 1 లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన మరో కవర్డ్ స్టోరేజ్ యార్డ్ నిర్మాణం పూర్తి చేయడానికి పోర్టు సన్నాహాలు చేస్తుంది. పోర్టులోని కార్యకలాపాలన్నింటిని యాంత్రీకరించేందుకు రంగం సిద్ధం చేసింది 655 కోట్ల రూపాయలతో ఈక్యూ 7, వెస్ట్ క్యూ 7 మరియు 8బెర్త్ లను యాంత్రీకరించే పనులను పిపిపి పద్ధతిలో చేపట్టేందుకు పనులను అప్పగించింది 600కోట్ల రూపాయల విలువైన మరో 2 పిపిపి ప్రాజెక్టు పనులను డిసెంబర్ 2023 నాటికి కాంట్రాక్టర్లకు అప్పగించనుంది.800 కోట్ల రూపాయలతో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ మరియ సిఎన్ జి బంకరింగ్ స్టేసన్ ను నెలకొల్పేందుకు విశాఖపోర్టు హెచ్ పిసిఎల్ ,ఐఓసిలతో పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది 655 ఎకరాలలో 5.7 లక్షల మొక్కలను నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని పోర్టు చేపట్టింది. ఈ ఏడాది ఇప్పటి వరకూ 6వేల మొక్కలను నాటింది.

# ఎమ్మెల్యే వాసుపల్లిని సత్కరించిన వివేకానంద సభ్యులు

జగదాంబ,అక్టోబర్ 6,ప్రభాతవార్త

దశాబ్దాల కాలం నుంచి జగదాంబ జంక్షన్‌నుండి పోస్టాఫీస్ వరకు 60 అడుగుల రోడ్లు విస్తీర్ణం చేయడానికి ఏ ప్రభుత్వం వలన కాలేనిది, దక్షిణి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నేతృత వ్యంలో రోడ్లు విస్తీర్ణ కార్యక్రమం జరగడం అభినందనీయమని, ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# భాగ్యలక్ష్మికి ఘన సన్మానం



ములగాడ, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి, సెయింట్ ఆన్స్ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మికి మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ కమిటీ పౌర సన్మానం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రజా వైద్యులు డా.పి.హేమలత ముఖ్య అతిథిగా విచ్చేసి భాగ్యలక్ష్మి గత 30సం.గా అనేక సేవా కార్యక్రమాలలో విద్యార్థులను నిమగ్నం చేసి, వారి వ్యక్తిత్వ వికాసానికి కృషి చేశారని అన్నారు. సమావేశంలో అభినందన పత్రాన్ని ప్రముఖ న్యాయవాది జి.కె.వి.రాజు సమర్పిస్తూ సామాజిక సేవలో, యువజన వ్యవహారాల్లో, బోధనా పద్ధతుల్లో ఆమె చేసిన విశేష కృషికి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ఆమెకు లభించాయని అన్నారు. వి.అజయ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ శాఖా గ్రంథాలయ అభివృద్ధికి ఆమె ఎంతో సహకారాన్ని అందిస్తున్నారని, అందుకు స్థానిక ప్రజలంతా ఎంతో సంతోషిస్తున్నారని అన్నారు. సమావేశంలో ప్రముఖ పాత్రికేయులు సుంకరి చలపతిరావు, ప్రముఖ కవి కె.సత్తిరాజు, ప్రముఖ కార్మిక నాయకులు సత్యానందం, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, మహిళా మండలి నాయకులు జగదాంబ, బుక్ సెంటర్ అధికారి రాఘవ తదితరులు భాగ్యలక్ష్మి గురించి మాట్లాడి, ఆమెని ఘనంగా సత్కరించారు. ఇటువంటి సత్కారాలు బాధ్యత ను పెంచుతాయని సన్మాన గ్రహీత భాగ్యలక్ష్మి అన్నారు. విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఇంటర్న్ షిప్ కార్యక్రమాలు

ములగాడ, అక్టోబర్ 6, ప్రభాతవార్త



2020 నూతన విద్యా విధానాన్ని అనుసరించి డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశపెట్టిన కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టును, రెండవ సంవత్సరంలో ప్రవేశపెట్టిన స్వల్పకాలిక నైపుణ్య ఇంటర్న్ షిప్‌ను, తృతీయ సంవత్సరంలో ప్రవేశపెట్టిన దీర్ఘకాల సెమిస్టర్ ఇంటర్న్ షిప్‌ను విజయవంతంగా సెయింట్ ఆన్స్ కళాశాలలో ముగించారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డా.సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ కలసికట్టుగా అధ్యాపకులు అందరూ ఈ ఇంటర్న్ షిప్‌లను విజయవంతం చేశారని, ఇది సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థుల క్రమశిక్షణకు, అధ్యాపకుల టీం వర్క్‌కు నిదర్శనమని అన్నారు. ఇంటర్న్ షిప్‌ల కళాశాల ఇంచార్జి, రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు వై.అనసూయదేవిని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఇంటర్న్ షిప్పుల విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అనసూయాదేవి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఇంటర్న్ షిప్పులలో భాగం పంచుకున్న అధ్యాపకులకు కళాశాల ప్రిన్సిపల్ ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల సుపీరియర్ సిస్టర్ జయశీల మాట్లాడుతూ లక్ష్య సాధనకు అంత కలసికట్టుగా పని చేయాలని అన్నారు. ఇంతటి విజయాన్ని కళాశాలకు అందించిన అనసూయదేవిని ప్రశంసించారు.

# 74వ వార్డులో డ్రైడే ఫ్రైడే



గాజువాక, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వవార్డు పరిధి సిద్దేశ్వరం ప్రాంతంలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధుల నిర్మూలనకు తీసుకోవల సిన జాగ్రత్తలను స్థానిక ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటించాలని ప్రజ లందరికి సూచించారు. అలాగే ప్రతిఒక్కరూ ఇంట్లో లభ్యమయ్యే వ్యర్థాలను తడి-పొడి చెత్తతో పాటు ప్రమాదకర చెత్తగా వేరు చేసి తమ వద్దకు వచ్చే క్లాప్ వెహికల్స్ కు అందజేయాలన్నారు. యూజర్ చార్జీలు కూడా నిర్ణీత సమయానికి చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ సంచులు, వినియోగిం చరాదని వాటికి ప్రత్యామ్నాయంగా గుడ్డ, నారతో తయారు చేసిన సంచులను వినియోగించి తద్వారా పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు. ప్రజలంతా భాగస్వాములై విశాఖ మెరుగైన ర్యాంక్ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఇ ఎస్ వెంకట్రావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ టి.నర్సింగరావు, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, కన్వీనర్స్, గృహ సారథులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో వైకాపా విజయానికి పాటుపడాలి : ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, అక్టోబర్ 6, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం క్లస్టర్ 2 ఇంచార్జ్ రాజాన వెంకటరావు ఆధ్వర్యంలో ఆంధ్రాకి జగన్ ఎందుకు కావాలి అనే అంశంపై సమావేశం జరిగింది. శుక్రవారం టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి జగనన్న సచివాలయ క్లస్టర్ ఇన్చార్జ్‌లు అధ్యక్షులు, కార్పొరేటర్లు ఇన్చార్జిలు, కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు ఈ ఆరు నెలలు కష్టపడాలని, ప్రతీ సచివాలయం సందర్శన, వైసీపీ పార్టీ జెండా ఆవిష్కరణ, ముఖ్య నాయకులతో రాత్రి భోజనం తదుపరి బస చేయడం మరల మరుసటి రోజు తెల్లవారుజామున సచివాలయం పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలు అమలు జరుగుతున్నాయా లేదా జరిగితే ఎంతవరకు జరిగాయి ప్రజలు ప్రభుత్వ పని తీరుపై స్పందన ఎలా ఉంది వారిని అడిగి తెలుసుకొని ఇంకేమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలని పిలిపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇమ్రాన్,రాజానా రామరావు, భూపతిరాజు సుజాత, చందు, 72వార్డ్ ఇంఛార్జి సీరాట్ల శ్రీనివాస్, రోజారాని, కల్పన, ఉమ, వైఎస్ఆర్సిపి నాయకులు, జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వైకాపాకు చిలువూరి రామ సూర్యనారాయణ రాజు (పెంకులరాజు) రాజీనామా...!




నక్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్, జిల్లా నాయకులు మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ చిలువూరి వెంకట రామ సూర్యనారాయణ రాజు (పెంకుల రాజు) వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం మధ్యాహ్నం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2013సం.లో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉంటుండగా పాదయాత్రకి తూర్పుగోదావరి జిల్లా తుని ప్రాంతానికి వచ్చినప్పుడు పార్టీపై ఆకర్షితులై తన సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని చెప్పారు. అప్పట్నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అంటూ పెట్టుకుని నియోజకవర్గ స్థాయిలో మండల స్థాయిలో గ్రామస్థాయిలో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశానని, కానీ ఈనాటికి పార్టీ అధిష్టానం గాని, స్థానిక పార్టీ నాయకుల నుంచి ఎటువంటి గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోకి చేరినప్పుడు తనతో పాటు వచ్చిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటదని హామీ ఇచ్చానని కానీ వారికి న్యాయం చేయలేకపోయా అన్న బాధ ఈనాటికీ వెంటాడుతుందని అన్నారు. పార్టీ కోసం పనిచేసే అన్ని విధాలుగా నష్టం వాటిలిందని అన్నారు. ఇటువంటి పార్టీలో గుర్తింపు దక్కనప్పుడు ఆ పార్టీలో కొనసాగాలని అనుకోవట్లేదని పెంకులు రాజు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులకు పంపించనున్నట్లు చెబుతూ తన అనుచరులతో మాట్లాడి తన రాజకీయ భవిష్యత్తు ఏ పార్టీతో నడవాలో దసరాలో ప్రకటిస్తానని చెప్పారు. తన అనుచరులతో కలసి ఏ పార్టీలో చేరేది కొద్ది రోజుల్లో ప్రకటిస్తానని త్వరలో అందరూ సమావేశం కానున్నామని రాజు తెలిపారు. దయుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎటువంటి ఒత్తిడి చేయొద్దని వేడుకున్నారు. ఇప్పటివరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు రాజు అన్నారు.

# నేనున్నాను... సమస్యలు పరిష్కరిస్తాను...

## గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత సమస్యలు అంటూ ఉండకూడదని ఉంటే తక్షణమే పరిష్కరించడమే ఈ గడప గడప కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఎక్కడైనా సమస్యలుంటే ఆ సమస్యలు పరిష్కరించేందుకు మీ ఎమ్మెల్యేగా నేనున్నానంటూ పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు గడపగడప కార్యక్రమంలో గ్రామస్తులతో ముఖాముఖిగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నక్కపల్లి పట్టణం లోని పలు వీధుల్లో ప్రజలను కలసి ప్రభుత్వం చేపట్టిన పథకాలు అందుతున్న పథకాలు అడిగి తెలుసు కున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2024 సంవత్సరంలో రావడం ఖాయమని పలు వురు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఏ సమస్యలైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వెంకట నగర కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, చేనేత కాలనీ, సాయి నగర్‌లో ఎమ్మెల్యే గొల్ల బాబురావు పర్యటించారు. ఆ సందర్భంలో గ్రామస్తులు సక్రమమైన కాలువలు లేవని, సిసి రోడ్లు లేవని, ఇళ్లస్థలాలు లేవని, మొరపెట్టుకున్నారు. ఆ సమయంలో రాజీవ్ నగర్ కాలనీ పరిస్థితులను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆయనకు వివరించారు. రహదారులు లేక వీధి కాలువలు లేక ఎక్కడకక్కడ మురుగునీరు నిల్వ ఉండిపోయి నానా అవస్థలు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏనుగుపల్లి రత్నం, జడ్పీటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్న కుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు వార్డు సభ్యులు గొడుగుల బంగారాజు, కోల్నాటి నానాజీ, అల్లాడ కొండబాబు, మామిడి కనకమాలక్ష్మి, కొలనాటి లక్ష్మి, సురేష్, కోలనాటి దుర్గాప్రసాద్, దేవవరపు వెంకట సత్తయ్య, ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, ఏవో దెందుకూరు సీతారామరాజు, పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, ఏఈలు కృష్ణ, నాగభూషణం, ఏవో ఉమా ప్రసాద్‌లతోపాటు పలువురు మండల స్థాయి అధికారులు, గ్రామానికి చెందిన అల్లాడ రమణ బాబు, అమరపల్లి శ్రీహరి, హనుమంతు సూరకాసులు గోవిందు, గొర్ల బాబురావు, నల్లల రామకృష్ణ, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జిలు పాల్గొన్నారు.

## ప్రజలకు, పోలీసులకు మధ్య వారధులు జర్నలిస్టులు

### వెస్ట్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తిని కలిసి సత్కరించిన మాధవధార జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



మాధవధార, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రజలకు, పోలీసులకు మధ్య వారధులు జర్నలిస్టులు అని, పోలీస్ శాఖ వారి అత్యంత ముఖ్యమైన, విలువైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని వెస్ట్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి అన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శుక్రవారం వెస్ట్ ఏసీపీ కార్యాలయంలో వెస్ట్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తిని మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో సత్కారం చేసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న మీడియా రంగంలో ఇటువంటి జర్నలిస్ట్ వెల్ఫేర్ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు.

## సీతం ప్రథమ సంవత్సరం విద్యార్థుల క్షేత్ర పర్యటన

మాధవధార, అక్టోబర్ 6, ప్రభాతవార్త

సీతంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇండ క్షన్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రామవరం వద్ద గల ఇలైట్ ఎల్ఇడి బల్బుల పరిశ్రమకు ఈసిఈ ప్రథమ సంవత్సరం విద్యార్థులను తీసు కుని వెళ్లడం జరిగినది. అక్కడ వారికి ఇలైట్ ఎండి కళ్యాణ్ చక్రవర్తి లైట్ ఎమిషన్ డయోడ్ ఉపయోగించి ఎల్ఇడి బల్బుల తయారీ విధానం, ఎల్ఇడి బల్బుల అమరిక, విద్యుత్ కనెక్షన్ ఇచ్చే విధానం, వివిధ రకాల రెక్టిఫయర్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సెన్సార్లు ఎల్ఇడి బల్బుల తయారీలో ఏవిధంగా ఉపయోగపడతాయో వివరించారు. విద్యార్థులంతా ఉత్సుకతతో పర్యటనలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో విద్యార్థులతో పాటు సహాయాచార్యులు కె.వెంకటేశ్వర రావు, జెఎస్ శైలజ పాల్గొన్నారు.

## వాకపల్లి నుంచి వైఎస్ఆర్సిపిలో పలువురి చేరిక

### కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, అక్టోబర్6, ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం నర్మతి గ్రామ సచివాలయం పరిధిలోని వాకపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు శుక్రవారం పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ భాగ్యలక్ష్మి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంబరి నాగరాజు, కొర్ర స్వామి నాయుడు, బుటారి చిన్నయ్య, గెమ్మిలి రామారావు, ఎంద్రపల్లి పండన్న, వావిడి పూర్ణచంద్రరావు, తల్లే చితుకాన్న, బుటారి సోమన్న, కొరెదేసి సన్యాసయ్య, తల్లే రావు, వెంబటి రామారావు, బుటారి భీమయ్య, కుసంగి పంతులు రావు, పూజారి జుంబాన్న, వెంబరి మత్స్యలింగం, వెంబారి కర్రన్న, తుర్రి అప్పారావు, తెల్లే రామారావు, తల్లె లక్ష్మయ్య, వెలగ రామన్న దొర, అంద్రపల్లి కర్రన్న, లావేటి లింగేశ్వరరావు, తల్లే లక్ష్మణరావు, బుటారి శ్రీను, లావెటి లచ్చన్న, బుఠారి శివకుమార్, ఎంద్రపల్లి మత్స్యలింగం, బుటారి మత్సలింగం, తొర్ర సన్యాసమ్మ, ఇంతటి పండన్న, బుటారి అప్పన్న, గెమ్మిలి అర్జున్, గెమ్మిలి మల్లేశ్వరరావు, గెమ్మిలి శోభన్, గెమ్మిలి శంకర్రావు. గెమ్మిలి కూర్పురావు, గెమ్మిలి దాసుబాబు, వెంగి రామన్న దొర, ఎల్లమ్మ శ్రీను ఆ వెంబరి ప్రసాదమ్మ, వెంబరి సత్యవతి, వెంబరి శాంతి, బుట్టిలి కనకమ్మ, బుట్టిలి రాజులమ్మ, కరేందేసి పుష్పలమ్మ, లావేటి శాంతి, వెంబరి ముత్యాలమ్మ, గొర్రె లక్ష్మి, తల్లే మత్యాలమ్మ, తల్లే మచ్చమ్మ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి సిద్ధాంతాలు నచ్చి జగన్ నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. పార్టీలో శ్రమించి వ్యక్తులకు కచ్చితంగా ఆదరణ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, నర్మతి వైస్ ప్రెసిడెంట్ గడుగు వరలక్ష్మి, సచివాలయ కన్వీనర్ ఎన్ శ్రీనివాస్ నాయుడు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొర్ర సోంబాబు, మణుగూరు బాలన్న, ఎంబరి పోతురాజు, ఒంపూరు హేమ సుందర్, మండల నాయకులు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండలాధ్యక్షులు నర్మాని మత్స్యకొండ నాయుడు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, బొయితిలి సర్పంచ్ లస్సంగి మల్లన్న, గెమ్మిలి సర్పంచ్ సీదరి కొండబాబు సింగర్బ ఎంపిటిసి చిట్టిబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సురబంగి రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాంగి రామకృష్ణ, పాంగి ఆంధ్రయ్య, యువ నాయకులు ప్రశాంత్, మండల సేవాదళ్ అధ్యక్షుడు బి.బాలయ్య, సచివాలయ కన్వీనర్లు ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మీపడాల్, కన్వీనర్ వంతల రమణ, సీనియర్ నాయకులు వలసయ్య, నరసింహమూర్తి, జి.మాడుగుల ఎంపిటిసి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇ-క్రాప్ బుకింగ్ వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఇకె వైసీ, ఇ క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, సబ్ కలెక్టర్లు, తాహశీల్దారులు, వ్యవసాయాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఇ-క్రాప్ బుకింగ్, ఇకె వైసీ, ఓటరు సవరణ ప్రక్రియ, భూముల రీసర్వే, కులధృవీకరణ పత్రాలు జారీపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతుకు పి.ఎం.కిసాన్ అందించడమే లక్ష్యంగా వ్యవసాయాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. జిల్లాలో ఇకె వైసీ 88 శాతం పూర్తయ్యిందని చెప్పారు. ఈ నెల 13వ తేదీలోగా ఇకె వైసీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇ క్రాప్ బుకింగ్‌లో మరింత పురోగతి సాధించాలని స్పష్టం చేసారు. జి.కె. వీధి, పెదబయలు, అరకు వ్యాలీ మండలాల్లో ఆర్ఓఎఫ్ఆర్ భూముల డిజిట లైజేషన్ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. జగనన్నకు చెబుదాం ఫిర్యాదుల త్వరగా పరిష్కరించాలని సూచించారు. అడ్డతీగల మండలంలో మ్యుటేషన్లు పెండింగ్ ఉన్నాయని వెంటనే పూర్తి చేయాలని తహశీల్దారును ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా పూర్తి చేసి ముసాయిదా ఓటరు జాబితా తయారీకి సిద్ధం కావాలని స్పష్టం చేశారు. రీ సర్వే లక్ష్యాలను నిర్దేశించిన గడవులోగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. కుల ధృవీకరణ పత్రాలు జారీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు, రంపచోడం ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ పి.అంబేద్కర్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, 22 మండలాల తహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రభావిత గిరిజన గ్రామాల్లో పోలీసులు అవగాహన సదస్సులు



పెదబయలు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

పెదబయలు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ పి.మనోజ్ కుమార్ అధ్వర్యంలో గత నాలుగు రోజులుగా పెదబయలు మండలంలో గల మావోయిస్టు ప్రభవిత గ్రామలైన సాకిరేవు, కొత్తూరు, జామిగుడ, కెందుగూడ, మెట్టగూడ, కొజ్జారిగూడ, సొరిజి గూడ, జడిగుడ, గబ్బర్ల, చింతలవీధి, గుంజివడ, పిట్టలబొర్రా, చేమగడ్డ, గబ్బర్ల మామిడి గ్రామాలలో గ్రామ సందర్శన చేసి, గంజాయి పంట పండించటం గాని, రవాణా చేయడం గాని, అమ్మడం గాని చేయవద్దని, దానికి బదులుగా ఇతర సంప్రదాయ పంటలు పండించుకొని జీవనం సాగించాలని, ఆన్లైన్‌లో జరుగుతున్న మోసల గురించి, జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి, మావోయిస్టులకు గ్రామాలలో ఆసరాలు కల్పించడం, వారికి సహకరించడం వంటి పనులకు దూరంగా వుండాలని అక్కడ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో చిన్న పిల్లలకు చాక్లెట్స్, వైరల్ జ్వరాలకు సంబంధించిన మెడిసిన్స్, వాలీబాల్ కిట్స్ యువకులకు పంపిణీ చేశారు.

## రెడ్డినగర్ గ్రామంలో పోలీసులు అవగాహన సదస్సు



మోతుగూడెం, అక్టోబరు 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చింతూరు ఇన్‌చార్జి ఏఎస్పీ మహేశ్వర రెడ్డి చింతూరు సీఐ అప్పలనాయుడు వారి ఆదేశాల మేరకు సూచనల మేరకు డొంకరాయి ఎస్సై శివ కుమార్ స్టేషన్ సిబ్బంది రెడ్డి నగర్ గ్రామంలో గంజాయి అక్రమ రవాణా నిషేధిత గంజాయి సాగు సారాయి బాల్య వివాహాలు క్షుద్ర పూజలు విద్యుత్‌ని ఉపయోగించి జంతువుల వేట, చదువు ప్రాధాన్యత వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శివ కుమార్ మాట్లాడుతూ రెడ్డి గ్రామాల్లో పంట చేతికి వచ్చే సమయానికి పంట నాశనం చేయడానికి వచ్చే అడివి పందులను వేటడటానికి కరెంట్ తీగలు ఉపయోగించి చంపడానికి ప్రయత్నం చేస్తారని కొన్ని సందర్భాల్లో జంతు నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా వాటిల్లుతుందని అలాంటి పనులు ఎవరైనా చెస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్షుద్ర పూజలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, క్షుద్ర పూజలు ఎవరూ నమ్మకూడదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ మధు, కళ్యాణ్ కానిస్టేబుల్ పోసయ్యా పాల్గొన్నారు.

## వివాహిత మృతి..

యలమంచిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎర్రవరం కొటారి శీను బంకు ఎదురుగా నివాసముంటున్న అంగా సాయి విమల (25) ఉరి వేసుకుని మృతి చెందినట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలియజేశారు. టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలియజేసిన వివరాలు ప్రకారం శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో సాయి విముల ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలియజేశారు. మృతురాలు తల్లిదండ్రులు కటక్‌లో నివాసం ఉండడంతో వారికి సమాచారం అందించామని వారు వచ్చిన తర్వాత కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. అంగ శశికాంత్ సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారని ప్రస్తుతం వర్క్ హోం విధులు నిర్వహిస్తున్నారని మృతురాలికి ఐదు నెలలు పాప ఉందని తెలియజేశారు. మృతురాలు తల్లిదండ్రులు వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో వివరాలు తెలియజేస్తామని టౌన్ ఎస్ఐ తెలియజేశారు.

## ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

### ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,అక్టోబర్6,ప్రభాతవార్త

ఈ నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించి 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో భాగ్యలక్ష్మి శుక్రవారం నర్మతి సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సచివాలయ గృహసారథులు, కన్వీనర్లు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు తన గ్రామాల పరిధిలో ఉన్న ప్రజలను తీసుకెళ్లి చూపించాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో సేవ చేయడం ద్వారా కింద స్థాయి నుంచి నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకునేందుకు ఇదొక సువర్ణ అవకాశంగా ఆమె పేర్కొన్నారు. లిఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ప్రతి సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల రూపంలోనూ ఏ మేరకు సాయం అందించిందన్న వివరాలను ప్రత్యేకమైన బోర్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని దాన్ని ఆరోజు ఆవిష్కరించాలన్నారు. అదే రోజు రాత్రి నాయకుడి ఇంట్లో వార్డు మెంబర్ నుంచి సచివాలయ కన్వీనర్ వరకు అందరూ సమావేశమై అక్కడే రాత్రి బస చేయాలని చెప్పారు. ఆ బస చేసే కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఈరోజు వరకు సంక్షేమ రూపంలో అందినటువంటి సాయం, అభివృద్ధి రూపంలో అందినటువంటి సాయాన్ని చర్చించి ప్రజలకు వివరించాలని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అది జల్ జీవన్ మిషన్లో భాగంగా జరిగిన అభివృద్ధి కావచ్చు, రోడ్లు, తాగునీటికి సంబంధించిన అభివృద్ధి కావచ్చు... వైఎస్సార్ పెన్షన్ కానుక, అమ్మ ఒడి, రైతు భరోసా రూపంలో ఇచ్చినటువంటి సంక్షేమ సాయం కావచ్చు ఇలా ఏ రకమైన సాయం అయినా సరే ఎంత మొత్తంలో అందించినా ఆ వివరాలను ప్రజలకు అవగాహన పరచాల్సి ఉందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. దీంతోపాటు ఆ పంచాయితీ అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు గురించి కూడా అక్కడ నాయకులు అడిగి తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, నర్మతి వైస్ ప్రెసిడెంట్ గడుగు వరలక్ష్మి, సచివాలయ కన్వీనర్ ఎన్ శ్రీనివాస్ నాయుడు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొర్ర సోంబాబు, మణుగూరు బాలన్న, ఎంబరి పోతురాజు, ఒంపూరు హేమ సుందర్, జి.మాడుగుల మండల నాయకులు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండలాధ్యక్షులు నర్మాని మత్స్యకొండ నాయుడు, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, జిల్లా అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, బొయితిలి సర్పంచ్ లస్సంగి మల్లన్న, గెమ్మిలి సర్పంచ్ సీదరి కొండబాబు సింగర్బ ఎంపిటిసి చిట్టిబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సురబంగి రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాంగి రామకృష్ణ, పాంగి ఆంధ్రయ్య, యువ నాయకులు ప్రశాంత్, మండల సేవాదళ్ అధ్యక్షుడు బి.బాలయ్య, సచివాలయ కన్వీనర్లు ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మీపడాల్, కన్వీనర్ వంతల రమణ, సీనియర్ నాయకులు వలసయ్య, నరసింహమూర్తి, జి.మాడుగుల ఎంపిటిసి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఫలవంతమైన ప్రధాన కార్యదర్శి పర్యటన రూ.20 కోట్ల బిల్లులు చెల్లింపు

### ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కలెక్టర్



పాడేరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జిల్లాలో గత నెల 9న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పర్యటన జిల్లాకు సత్ఫలితాన్ని ఇచ్చింది. ప్రధాన కార్యదర్శి జిల్లాలో సమీక్ష అనంతరం ఇక్కడి భౌగోళిక పరిస్థితులు, గిరిజనుల ఇబ్బందులు పట్ల చలించి ప్రాధాన్యేతర నిర్మాణాలకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపులకు రూ.20కోట్లు విడుదల చేసారని, వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించటం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ప్రాదాన్యతేతర నిర్మాణాల బిల్లులు ఇప్పటివరకు రూ.71 కోట్లు చెల్లించగా ప్రధాన కార్యదర్శి పర్యటన అనంతరం కేవలం 15 రోజులలో రూ.కోట్లు విడుదల చేసి గిరిజనుల పట్ల, ఏజన్సీ అభివృద్ధి పట్ల సిఎస్ కున్న ఆసక్తి కనపడుతోందని, మిగిలిన బిల్లులు కూడా త్వరగా మంజూరు చేస్తారన్న ఆశా భావాన్ని కలెక్టర్ వ్యక్త పరిచారు. జిల్లాలోని 22 మండలాల ఫరిధిలో ఈ మొత్తాన్ని చెల్లించటం జరిగిందన్నారు. ఆ నిధులతో జిల్లాలో ముఖ్యమైన రహదారులు పూర్తి చేయటం జరిగిందని, ముంచింగిపుట్టు, చిన్తపాలి, వై.రామవరం లాంటి మండలాలలో మారు మూల ప్రాంతాలతో బాటు ముఖ్యమైన సీలేరు రహదారి ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఏజెన్సీపై ప్రత్యేక దృష్టి కనపరిచి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసిన ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలులి తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్టర్లు ప్రాధాన్యత, ప్రాదాన్యతేతర నిర్మాణ పనులను నిధులు లేవన్న సాకుతో ఆపివేయవద్దని విజ్ఞప్తి చేస్తూ, బిల్లులను ఎప్పటికప్పుడు త్వరితగతిన చెల్లించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యం : ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్



పాడేరు,అక్టోబర్6,ప్రభాతవార్త

పది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా నాణ్యమైన బోధన అందిస్తామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించడానికి శుక్రవారం లోచలిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల-1, శ్రీకృష్ణాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో రాత పరీక్ష నిర్వహించారు. రాత పరీక్ష విధానాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ అభిషేక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడే విధంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామ న్నారు. పాడేరు డివిజన్ పరిధిలోని 107 ఆశ్రమ పాఠశాలల నుండి 305 మంది విద్యార్థులు రాత పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. లోచలిపుట్టు పాఠశాలకు 183 విద్యార్థులకు 172 మంది హాజరయ్యారని, శ్రీకృష్ణాపురం పాఠశాలకు 138 మందికి 133 మంది బాలికలు పరీక్షకు హాజరయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు,సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్.రజని తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అంటే వైసిపికి ఎందుకంత భయం

### తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర



అరకులోయ, అక్టోబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రంలో తమకు తిరిగి లేదని, దమ్మున్న పార్టీ అని చెప్పుకుంటున్న వైసీపీకి చంద్రబాబు అంటే ఎందుకంత భయమని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా అరకులోయలో చేపట్టిన దీక్ష శిబిరంలో దొన్ను దొర మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో 175కి 175 స్థానాలు గెలిచేస్తామని చెబుతున్న వైసిపి పార్టీ అధినేత జగన్, అవినీతిపై మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకులను ఎందుకు అన్యాయంగా అరెస్టు చేయిస్తున్నారని ప్రశ్నించారు. ఏ తప్పు చేయకపోయినా చంద్రబాబు నాయుడు బయట ఉంటే తమ గెలుపు సాధ్యం కాదన్న భయంతోనే ఆయనను అక్రమంగా అరెస్ట్ చేశారన్న విషయం నిజమా? కాదా? అని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేస్తామని నమ్మించి మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని ఈరోజు రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తుండడాన్ని భరించలేక ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే దురుద్దేశంతో చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు నాయుడు చేసింది మంచిదే అని ఎవరన్నా వారిపై వైసీపీ మూకలు దాడికి దిగి భయాందోళన గురి చేయడం ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. త్వరలోనే వైసిపి నుంచి రాష్ట్రానికి విముక్తి లభించబోతుందన్నారు. కాగా టిడిపి చేపట్టిన దీక్ష లకు జనసేన పార్టీ తమ సంఘీభావం తెలిపింది. దీనిలో భాగంగా ఆ పార్టీ నాయకులు దీక్ష శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ శిబిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మహదేవ్, ఆ పార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బూర్జ లక్ష్మి, నిర్మల, సుబ్బారావు, సర్పంచ్ శ్రీనివాసరావు, త్రినాధ్, శంకర్ నాయుడు, శ్యామ్, సిహెచ్ లక్ష్మి, జగన్, చందు పాడి, జనసేన పార్టీ నాయకులు కె లక్ష్మణ్, చిరంజీవి, రామ్ దాసు, సురేష్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో 28వ రోజున కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



యలమంచిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 28వ రోజున యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చెప్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈదీక్షను ఉద్దేశిస్తూ చలపతిరావు మాట్లాడుతూ ఒక నీతిమంతుడైన చంద్రబాబు అక్రమకేసులో జైల్లో పెట్టడం వల్ల మేము బయట ఉన్న జైల్లోనే ఉన్నట్టు ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో పూర్తిగా ప్రజాస్వామ్యం మంటలో కలిసిపోయిందని.. అన్యాయాన్ని ఎదిరించే గొంతునొక్కి ప్రయత్నం చేస్తుంది అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.. రాజ్యాంగబద్ధంగా ప్రతి మనిషికి వాక్ స్వతంత్రం హక్కు ఉంటుందని మా హక్కుని మంట కలుపుతుంటేచూస్తూ ఊరుకోమని చెప్పారు. ఈ రాష్ట్రంలో ప్రజలు నీ సైకో పాలనకి బుద్ధి చెప్పే టైం ముందుందని చెప్పారు. ఒక గొంతుకి తోడు వందగొంతులు గళం ఎత్తుతాయి అన్నారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు మౌన దీక్ష చేపట్టడం జరిగింది ఆయనకు మద్దతుగా మాజీ జెడ్పిటిసి రాజన నారాయణమ్మ, రాంబిల్లి మహిళా అధ్యక్షురాలు కొటారు దేవి మౌనదీక్ష చేశారు. నియోజవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి రమణబాబు, జనసేన నాయకులు బొద్దపు శ్రీను, లాలం సోమ నాయుడు పాల్గొన్నారు. క్లస్టర్ ఇంఛార్జిలు, ఆడారి ఆదిమూర్తి, బొద్దపు రమణ, ఊడి రామకృష్ణ, రెడ్డి నానాజీ, టిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి పోన్నమల్ల కొండబాబు కాళ్ళ సత్యనారాయణ, కూనిశెట్టి రమణ, కరణం రవి, సాగర్ హుస్సేన్, బీసెట్ చెన్నారావు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఏటికొప్పాకలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం



యలమంచిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలో ఏటికొప్పాక గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య రక్ష కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకించి గ్రామాల్లో పేద ప్రజలకు వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రకటించారని ఈ కార్యక్రమంలో వైద్యులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ప్రజలందరూకు వైద్య సేవలో అందుబాటులోకి వస్తున్నాయనీ యలమంచిలి శాసనసభ్యులు యువి రమణ మూర్తి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పోషక ఆహారాన్ని ఆహారాన్ని ప్రదర్శన చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి అధ్యక్షులు సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదేపు గోవిందు, ఎంపీడీవో సత్యనారాయణ, తహశీల్దార్ రాణి అమ్మాయి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోద్దపు ఎర్రయ్య దొర, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, సర్పంచలు బజంత్రీల లక్ష్మి, మర్రి రాజు, రాజాన మహాలక్ష్మి, పండు, వైసిపి నాయకులు గొర్లె వెంకట్, శానాపతి రాము, రాజాన శ్రీను, గంధం శివ, తోకల రాజు, అప్పారావు, బొడ్డేడ లక్ష్మణ్, సచివాలయం ఉద్యోగులు, వెలుగు ఉద్యోగస్తులు, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద రక్తదాన శిబిరం



యలమంచిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గాంధీ నగర్‌లో హెరిటేజ్ రాము యూత్ ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద మెగా రక్తదాన శిబిరం శుక్రవారం నిర్వహించారు. కిమ్స్ ఐకాన్, మదర్ బ్లడ్ బ్యాంక్, అమ్మ బ్లడ్ బ్యాంక్ వైద్యులు ఈ రక్తదాన శిబిరంలో దాతల నుండి రక్త సేకరణ చేశారు. ఈ సందర్భంగా హెరిటేజ్ రాము మాట్లాడుతూ ప్రతి ఏడాది గణేష్ మండపం నిర్మాణం చేసి వేల సంఖ్యలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని, వీటితోపాటు ఏడాది సమాజానికి ఉపయోగపడే రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆలోచన రావడంతో తమ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. హెరిటేజ్ రాము తీసుకున్న నిర్ణయం పట్ల స్థానికుల హర్షం వ్యక్తం చేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులని సద్వినియోగం చేసుకోవాలి : ప్రజా ప్రతినిధులు



ఎటపాక, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండల పరిధిలోని పరిధిలో ఎటపాక సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని క్యాంపును శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్‌కు ముఖ్య అతిథిగా, సర్పంచు వెంకటేష్ ఎంపీపీ కామేశ్వరి, జెడ్పీటీసీ సుష్మిత సచివాలయం కన్వీనర్ కుర్నాల వెంకటేశ్వర్లు, కోపూరు రాంబాబు హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు అరోగ్య పరంగా చాలా ఉపయోగం అని అన్నారు. ఈ అరోగ్య క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జగనన్న ప్రజల అరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ క్యాంపులో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా దీర్ఘ కాళికా వ్యాధులకు, బీపీ, షుగర్, మలేరియా, డెంగు కల్లే పరీక్షలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవల గురించి అవగాహ కల్పించడం జరిగింది. అలానే థైరాయిడ్ సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో గ్రామ పంచాయితీ కార్యదర్శి హైమవతి, జనరల్ సర్జన్ డా.విజయ మనోహర్ గైనలజిస్ట్ డా.వెన్నెల డా.ప్రశాంతి, డా.గౌతమీ డా.విష్ణుప్రియ పీహెచ్ ఎన్.అరుంధతి, ఎం.ఎల్.హెచ్.పి., కంటి వెలుగు పార్వతి, ఏ.ఎన్.ఎం.హెల్త్ అసిస్టెంట్, ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నిషియన్, 104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ పంటలు పండించాలి : ఎస్ఐ పి.మనోజ్‌కుమార్



పెదబయలు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

పెదబయలు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.మనోజ్ కుమార్ గత నాలుగు రోజులు పెదబయలు మండలంలో గల మావోయిస్టు ప్రభావిత గ్రామలైన సాకిరేవు, కొత్తూరు, జామిగుడ, కెందుగూడ, మెట్టగూడ, కొజ్జారిగూడ, సొరిజి గూడ, జడిగుడ, గబ్బర్ల, చింతలవీధి, గుంజివడ, పిట్టలబొర్రా, చేమగడ్డ, గబ్బర్ల మామిడి గ్రామాలలో గ్రామ సందర్శన చేసి, గంజాయి పంట పండించటం గాని, రవాణా చేయడం గాని, అమ్మడం గాని చేయవద్దని, దానికి బదులుగా ఇతర సంప్రదాయ పంటలు పండించుకొని జీవనం సాగించాలని, ఆన్లైన్‌లో జరుగుతున్న మోసల గురించి, జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి, మావోయిస్టులకు గ్రామాలలో ఆసరాలు కల్పించడం, వారికి సహకరించడం వంటి పనులకు దూరంగా వుండాలని అక్కడ ప్రజలకు అవగాహన కల్పించడమైనది. అలాగే గ్రామాలలో చిన్న పిల్లలకు చాక్లెట్స్, వైరల్ జ్వరాలకు సంబంధించిన మెడిసిన్స్, వాలీబాల్ కిట్స్ కూడా పంచడమైనది.

## మా బకాయిలు మాకు చెల్లించండి మహాప్రభో

### యాజమాన్యానికి మొరపెట్టుకున్న జనసైనికులు, రైతులు



చోడవరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

గోవాడ చక్కెర కర్మాగారంలో రైతులకు చెల్లించాల్సిన గత సంవత్సరం వరకు ఉన్న బకాయిలు తొమ్మిది కోట్ల రూపాయలు చెల్లించాలని యాజమాన్యానికి జనసైనికులు, రైతులు మొరపెట్టుకున్నారు. గత సంవత్సరం జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌లో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ 9 కోట్ల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం జరిగిన జనరల్ బాడీ మీటింగ్ సంవత్సరం పూర్తి కావస్తున్న ఇచ్చిన హామీలను దొంగలో తొక్కి తూట్లు పొడిచారు రైతు బకాయిలకు సంబంధించి జనసేన పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఫ్యాక్టరీకి వెళ్లి వినూత్నంగా కండువాలు చాచి దేహి దేహి అంటూ మా బకాయిలు మాకు చెల్లించండి మహాప్రభో అని యాజమాన్యానికి వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు అనంతరం వినతిపత్రం అందజేశారు. రెండు మూడు రోజుల్లో పేమెంట్లు ఇవన్నీ ఎడల శాంతియుతంగా ధర్నాలు దీక్షలు చేపట్టడం జరుగుతుందని యాజమాన్యానికి తెలియజేశారు. జనసేన చోడవరం నియోజక వర్గం ఇన్చార్జ్ పి వీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ రైతులకు అసలే గిట్టుబాటు ధర లేక నష్టపోతుంటే సప్లై చేసిన రైతుకు ఇవ్వాల్సిన మొత్తాన్ని కూడా నెలల తరబడి ఇవ్వకుండా బకాయిలు పెట్టడం అనేది చాలా దుర్మార్గమైన చర్యనే అలాగే బకాయిలు చెల్లించని ఎడల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులు, పార్టీ సీనియర్ నాయకులు గునురు సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గూనూరు మూలి నాయుడు, డీఎస్ నాయుడు, బలిజ మహారాజు, ప్రధాన కార్యదర్శి అల్లం రామప్పరావు, పీలా మహేష్, ఆడారి నాయుడు, వెంకట అప్పారావు, పరవాద దొరబాబు, కర్రి రమేష్, మంగా శ్రీనివాసరావు, ముదుర్తి శంకర్, ఉదయ్ వంశీ, కరణం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల్ని నివారించాలని ఎక్సైజ్ అధికారులకు సిపిఐ డిమాండ్



చోడవరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

చోడవరంలో బెల్ట్ షాపుల ద్వారా 24గం.లు మద్యం అమ్మకాలు జరుగుతున్న చోడవరం ఎక్సైజ్ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని ప్రజలు భావిస్తున్నారు. గవర్నమెంట్ షాపుల ద్వారా మద్యం బెల్ట్ షాపులకు నిరంతరం అడ్డదారుల్లో వెళ్తున్న తూతూ మంత్రంగా అధికారులు కేసులు పెట్టి వాళ్ళని వదిలిపెట్టడం జరుగుతోంది. కూలి పని చేసుకుని కార్మికులను కల్తీ మద్యంతో మోసం చేస్తున్నారు. బెల్టు షాపులో కల్తీ మద్యం అధిక ధరలకు విక్రయించి ప్రజలు ప్రాణాలను తీసివేసే పరిస్థితిలో బెల్ట్ షాపులు ద్వారా విక్రయాలు జరుగుతున్న అధికారులు ఇటువంటి చర్యలు చేపట్టడం జరగటం లేదని బెల్ట్ షాప్ వ్యాపారస్తులతో అధికారులు కుమ్మక్కయి అమ్మిస్తనార్. చోడవరంలో ప్రభుత్వ మద్యం షాపుల చుట్టుప్రక్కల పాన్ షాపుల్లోబెల్ట్ షాపులు పెట్టి కల్తీ మద్యం అధిక ధరలకు అమ్ముతున్న ఎక్సైజ్ అధికారులు నిమ్మకి నీరు పుట్టినట్లు ఉన్నారు. అధికారులు బెల్ట్ షాపుల్లో నియంత్రించకపోతే టైం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని చోడవరం ఎక్సైజ్ అధికారులు తీరుపై పై అధికారులకు తెలియజేస్తామని అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఎక్సైజ్ అధికారులు డిమాండ్ చేశారు.

## భానోజి నగర్ తదితర ప్రాంతాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, అక్టోబర్ 6,ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు పలు పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వాటిలో అల్లిపురం పట్టణ ఆరోగ్య కేంద్రం భానోజి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం, జ్ఞానాపురం పట్టణ ఆరోగ్య కేంద్రం, లక్ష్మినగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. అల్లిపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే 8 సచివాలయాలు, భానోజినగర్‌లో 10 సచివా లయాలు సర్వే త్వరితగతిన చేయాలని తెలియచేశారు. ప్రజలందరికి హెల్త్ క్యాంప్స్ గురించి తెలియ చేస్తూ ముందు రోజు బీటా టామ్ టామ్‌తో దండోరా వేయించి తెలియచేయాలని, స్పెషలిస్ట్ సేవలు డెంటల్, కంటికి సంబందించిన అనేక ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు ఈ హెల్త్ క్యాంప్స్‌లో అందుతాయని అందరికి తెలియచేయాలని ఇవే కాకుండా అవసరం ఐన అందరికి రక్త పరీక్షలు చేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ హెల్త్ క్యాంప్స్ ప్రతీ రోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5గం.వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ఈ సందర్భనలో డా.బి.ఉమావతి, జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా సమన్వయ కర్త బి.నాగభూషణం, పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## 398 మందికి ఆరోగ్య తనిఖీలు



కొత్తవలస, అక్టోబర్ 6, ప్రభాతవార్త

కొత్తవలస పిహెచ్‌సి పరిధిలో గల కాటకాపల్లి, చినరావుపల్లి పంచాయితీ కాటకాపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్య శిబిరంలో 398 మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి డా.డి.సీతల తెలిపారు. సర్పంచ్ బూశాల దేముడు, కార్యదర్శి కె.వెంకటరావు, ఎం.సత్యవతిల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎంపీపీ గోపమ్మ, జెడ్పీటిసి నెక్కల శ్రీదేవి, ఎమ్‌ ్పడిఓ వై.పద్మజ, మాజీ ఎంపిపి, ఈఓపిఆర్‌డి, వైసీపీ నాయకులు అప్పారావు, ఒబ్బిన నాయుడు, వెంకటరావు, ధర్మారావు వైద్య శిబిరాలను సందర్శించారు. జనరల్ ఓపి 240, గైనిక్25, చిన్నపిల్లలు 41 మందికి, కంటి తనిఖీలు81 మంది, ఇఎన్‌టి9, ఆర్థో8 మందికి తనిఖీ చేసినట్లు తెలిపారు. ఆర్థో డా.డివిఎస్ ప్రసాద్, జనరల్ సర్జన్ ఆర్.రజిత, డా.సింహాద్రినాయుడు, డా.సీతామహలక్ష్మి, కంటి డా.పి.రామలక్ష్మి తదితర వైద్యులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబును శుక్రవారం రాజమండ్రిలో ఎస్‌కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మర్యాదపూర్వకంగా కలుసుకుని సంఘీభావం తెలిపారు. అక్రమ అరెస్టులకు వ్యతిరేక ంగా జైల్లో రిమాండ్‌లో ఉన్న చంద్రబాబు త్వరగా విడుదల కావాలని రోజూ నిరసనలు, రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని ఆమె లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్, విశాఖ టిడిపి పార్లమెంటరీ బిసీ వెలమ సాధికారత సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, పలువురు టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షం ఉండకూడదన్నదే సీఎం లక్ష్యం



పార్వతీపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం తెదేపా ఇన్‌ఛార్జి బోనెల విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో పార్వతీపురం నియోజకవర్గం జమదాల గ్రామంలో చంద్రబాబు నాయుడుకు మద్దతుగా నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్‌చంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేసి జగన్ రాష్ట్రాన్ని పాలించాలనే దురుద్దేశ్యంతో తమ అధినేత చంద్రబాబుని తప్పుడు కేసులలో ఇరికించి జైల్లో నిర ్బంధించారన్నారు. యువత భవిష్యత్ కోసం దృష్టిలో పెట్టుకుని నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ డెవలప్‌మెంట్ తీసుకొచ్చి వేలాదిమందికి ఉపాధి కల్పించడం తప్పా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉన్న సిఐడి అధికారులు, పోలీసులతో తప్పుడు కేసులు పెట్టి తమ అధినేతను అరెస్టు చేసారి ఆరోపించారు. నియోజకవర్గంలో మరింతగా తెలుగుదేశం బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో తమ అధినేతను విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన, నిరాహార దీక్షలు చేస్తామన్నారు. టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనా యుడు, జమదాల గ్రామ సర్పంచ్, మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన డిఓఎల్పీ



గరుగుపిల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గరుగుబిల్లి మండలంలో మండల ప్రజా పరిషత్ కారా ్యలయాన్ని డిఓఎల్పీ ఎన్.రామెన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన ్న అన్ని గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలలో అర్హ ్లైన వారందరికీ అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. చాలా మందికి భూములు ఎక్కువగా ఉన్నాయని పింఛనులు అలాగే చాలా మంది విద్యార్థులకు అమ్మఒడి రావడం లేదని చాలామంది ఇబ్బందులు పడుతున్నారని రామన్ అన్నారు. కొన్నిచోట్ల వాలంటీర్ల పనితీరు వలన అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వీటిపై దృష్టి సారించి సరి చేయాలని ఎమ్పీడిఓకి సూచించారు. ఎమ్పీడిఓ జి.పైడితల్లి పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించని కాంట్రాక్టర్లను తొలగించాలి



విజయనగరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున ్న శానిటేషన్, పెస ్ట కంట్రోల్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్, కాంట్రాక్ట్ వర్కర్లకు ప్రతి నెలా జీతాలు సక్రమంగా ఇవ్వకుండా వర్కర్లతో గొడ్డు చాకిరీ చేయించుకుంటున్న టివిటి, స్కాట్లాండ్ కాంట్రాక్టర్లను తొలగించి ప్రభుత్వమే జీతాలే వేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేసారు. శుక్రవారకం డిసిఎల్ కార్యాలయం ఎదుట ఎపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ వర్కర్ల యూనియన్ (ఎఐటియుసి అనుబంధం)ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేసి ఎఓకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో రోగులకు ఇబ్బంది కలుగకుండా ఆసుపత్రులని ప్రాణాలను లెక్కచేయకుండా శుభ్రం చేస్తున్న టివిటి గ్రూప్, స్కాట్లాండ్ గ్రూపు కాంట్రాక్టర్లు పాలకుల దన్ను చూసకుని నెలల తరబడి జీతాలు చెల్లించకుండా గొడ్డు చాకిరీ చేయించుకుంటారా అని మండిపడ్డారు. రోడ్డెక్కి ధర్నాలు చేస్తేనే జీతాలు వేస్తారు లేకుంటే వారిని పండగలో కూడా పస్తులు ఉంచుతారా అని ప్రశ ్నించారు. కాంట్రాక్లర్లు అనబడే దళారీల చేతుల్లో పెట్టడం వలన వేతనాలు ఇవ్వకుండా వర్కర్ల బతుకులతో ఆడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూర వాసు, పాఆర్ఓ కాళ్ల పాపారావు, ఆయా ప్రభుత్వాసుపత్రుల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, పెస్ట్ కంట్రోల్ వర్కర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## అరాచకపాలన చేస్తున్న జగన్‌ను ఇంటికి పంపిచాలి ...



గరివిడి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

అరాచకపాలన చేస్తున్న జగన్‌ను ఇంటికి పంపించాలని చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లిలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. గుర్ల మండలం ఎస్‌ఎస్‌ఆర్‌పేట మాజీ సర్పంచ్ ఖమ్మండి శ్రీరాములు ఆధ్వర్యంలో దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసి చంద్రబాబు ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెన్నె సన్యాసినాయుడు, రౌతు కామునాయుడు, పైల బలరాం, గవిడి నాగరాజు, ఖమ్మండి రమణ, దామిశెట్టి అప్పారావు, నాగులపల్లి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కుట్ర రాజకీయాలకు చెల్లుచీటీ చెబుతాం : మాజీ మంత్రి పతివాడ, ఇన్‌చార్జ్ బంగార్రాజు




నెల్లిమర్ల, అక్టోబర్ 6, ప్రభాతవార్త

సిఎం జగన్మోహనరెడ్డి కుట్ర రాజకీయాలకు చెల్లు చీటీ చెబుతామని మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా నెల్లిమర్లలో టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్య క్షుడు కడగల ఆనంద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నెల్లిమర్లలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం శుక్రవారం నాటికి 24వ రోజుకు చేరింది. శుక్రవారం నాడు శిబిరంలో పూసపాటిరేగ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు దీక్ష వహించారు. దీక్ష వహించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, మండల కమిటి అధ్యక్షుడు మహంతి శంకరరావు, పతివాడ తమ్మినాయుడు, ఆకిరి ప్రసాదరావు, ఇజ్జురోతు ఈశ్వరరావు, వెంపడాపు సూర్యనారాయణ, దంతులూరి సూర్యనారాయణమూర్తి రాజు తదితరులతో పాటు కార్యకర్తలు ఉన్నారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు మాట్లాడుతూ జగన్ కుట్ర రాజకీయాలు, కుహనా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఈ తరహా రాజకీయాలు ఎంత కాలం నిలవబోవని అన్నారు. జగన్ కక్షసాధింపు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు నెల్లిమర్ల, భోగాపురం మండల కమిటిల అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్, కర్రోతు సత్యనారాయణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదరి ్శ లెంక అప్పలనాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, డెంకాడ మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, రైతు విభాగం నాయకుడు తాడ్డి సత్యనారాయణ, దన్నాన రామ్మూర్తి ,రెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

**సంఘీభావం తెలిపిన లోకం మాధవి ...**

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నెల్లిమర్లలో కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జనసేన నియోజక వర్గ నాయకురాలు లోకం మాధవి, లోకం ప్రసాద్ శుక్రవారం సందర్శించారు. దీక్షల్లో ఉన్న వారికి తమ పార్టీ తరపున దండలువేసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడారు. నిరంకుశ పాలన సాగిస్తున్న జగన్మోహనరెడ్డికి సరైన విధంగా బుద్ది చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



నెల్లిమర్ల, అక్టోబర్ 6, ప్రభాతవార్త

నెల్లిమర్లలోని పలు ఎరువుల దుకాణాలను రాజాం వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.చంద్రరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నెల్లిమర్లలోని మన గ్రోమోర్ సెంటర్, శ్రీనివాస ట్రేడర్స్‌లను తనిఖి చేసి రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే ఎరువుల నిల్వలు, లైసెన్స్‌లు, ఈపోస్ మిషన్‌లు, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. ఎరువులను ఎంఆర్‌పి ధరలకు మాత్రమే అమ్మకం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఎం.పూర్ణిమ, ఎఇఒ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



గజపతినగరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఉచితంగా అందిం చాలనే ఉద్దేశంతోనే సిఎం జగన్మోహనరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రూపొందించారని ఎంఎల్ఎ బొత్స అప్పల నర్స య్య అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం మండలంలోని పురిటిపెంటలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక ్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి నిపుణులైన వైద్యులతో పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనేదే సి.ఎం సంకల్పం అని అన్నారు. నైపుణ్యం గల వైద్యులతో చికిత్సలు జరిపించడం జరుగుతుందని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో పాటు మందులను కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి గార తవుడు, బెల్లాన త్రినాధరావు, వైసిపి మండల కమిటి అధ్యక్షుడు బూడి వెంకటరావు, సర్పంచ్ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ మండల సురేష్, కరణం ఆదినారాయణ, ఎంపీడీఓ కె.కిషోర్‌కుమార్, తహసీల్దార్ అరుణకుమారి, డాక్టర్ వెంకటకృష్ణారెడ్డి, డాక్టర్ సుష్మ పంచాయితీ కార్యదర్శి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలకుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి : ఎమ్మెల్యే అప్పలనర్సయ్య



గజపతినగరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

సంక్షేమ పాలకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఎంఎల్ఎ బొత్స అప్పలనర్స య్య అన్నారు. మండలంలోని మరుపల్లి గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ అప్పలనర్స య్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి పర్యటించారు. ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సిఎం జగన్ సంక్షేమ పథకాల లబ్ధిచేకూర్చారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌ను ఆశీర్వదించాలని అన్నారు. మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధిని సాధిస్తామని ఎంఎల్ఎ బొత్స అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి గార తవుడు, రాష్ట్ర అవుట్‌సోర్సి ంగ్ కార్పొరేషన్ రెడ్డి పద్మావతి, మాజీ సర్పంచ్ గెద్ద రమేష్, వైస్ ఎంపీపీ గెద్ద దమయంతి బెల్లాన త్రినాధరావు, బూడి వెంకటరావు, వైస్ ఎంపీపీ దమయంతి, , మండల సురేష్, కరణం ఆదినారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సామంతుల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో టడీపీ నేత శివరామకృష్ణ నిరసన ప్రదర్శన

### ముఖానికి చంద్రబాబు మాస్కులు, చేతికి బేడీలు



గజపతినగరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ శుక్రవారం గజపతినగరంలో వినూత్న రీతిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముఖానికి చంద్రబాబు చిత్ర మాస్కులు తగలించుకుని, చేతికి బేడీలు వేసుకుని మెయిన్‌రోడ్డుపై నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన అందర్ని ఆకట్టుకుంది. ర్యాలీ రిలేనిరాహార దీక్ష శిబిరానికి చేరుకుంది. అనంతరం శిబిరం వద్ద శివరామకృష్ణ మాట్లాడారు. చంద్రబాబును అధికార మదంతోనే సిఎం జగన్ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని అన్నారు. సిఎంకు భవిష్యత్తు్‌లో డబుల్ గిఫ్ట్ తప్పదని ఆయన హెచ్చరించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో రాష్ట్ర ప్రజలు రగిలిపోతున్నారని అన్నారు. ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. భవిష్యత్తులో సిఎం జగన్ రాజకీయ జీవితం బోల్తా పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అరుణ, మిత్తిరెడ్డి ఈశ్వరరావు, చిన్నంనాయుడు, సత్యనారాయణ, పైడిరాజు, అప్పారావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డికి ఓటుతో బుద్ధిచెప్పాలి



### జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ నేత లోకం మాధవి

విజయనగరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

సిఎం జగన్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్పేందుకు ప్రతి ఒక్కరు సంసిద్ధులు కావాలని జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ నాయకురాలు లోకం మాధవి అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ కేంద్రం నెల్లిమర్లలో గత 24 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. దీక్షాధారుల మెడల్లో పూలదండలు వేసి తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు వయసు ను సైతం పరిగణలోనికి తీసుకోకుండా అక్రమ కేసులు బనాయించడంతో పాటు జైలు కి పంపించడం దుర్మార్గమని అన్నారు. దీనికి సమాధానం ప్రజలే చెప్పాలని , అందుకు అందరు సన్నద్ధులు కావాలని అన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అడుగు జాడల్లో తామ ంతా నడుస్తున్నామని ఆయన ఇచియన సూచనల మేరకు టిడిపి కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. జగన్ కు రాజకీయంగా ఎదుర్కొనేందుకు ఐక్యత అవసరమని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరుతెలుసుకోవాలని అన్నారు. జగన్ కుయుక్తులను ప్రజలు తెలుసుకున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు లోకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు పార్టీ నాయకులు సువ్వాడ రవిశేఖర్, పతివాడ తమ్మినాయుడు, మహంతి శంకరరావు, ఆకిరి ప్రసాదరావు, దంతులూరి సూర్యనారాయణమూర్తి రాజు, ఇజ్జురోతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉత్కృష్టమైనది : లయన్స్ రీజనల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరేష్



గజపతినగరం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉత్కృష్టమైనదని, ఉపాధ్యాయులు సమాజానికి దిశా నిర్దేశకులు అని లయన్స్ రీజనల్ చైర్‌పర్సన్ బెల్లాన లక్ష్మీనరేన్ అన్నారు. గజపతినగరంలో చైతన్య భారతి సంస్థ అధ్యక్షుడు బుద్దరాజు వెంకట శ్రీరామ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఆరుగురు ఉపాధ్యాయులను ఈ సంధర్భంగా ఘనంగా సత్కరించారు. రాష్ట్రపతి అవార్డుగ్రహీత బొంతల కోటి శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా బెల్లాన లక్ష్మీనరేంద్ర హాజరూ ఉపాధ్యాయులను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడారు. ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసినా మాజీ ఉపాధ్యాయుడు అనబోరని, మాస్టారు అని మాత్రమే పిలువబడతారని, ఉపాధ్యాయ వృత్తి కి ఉన ్న గౌరవం అలాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్ని అరుణకుమారి, గుండ్రెడ్డి రామకృష్ణ, నడిపేన అప్పారావు, వల్లూరు పార్వతీశం, గుల్లిపల్లి సరళ, పూడి మహేష్ లను ఘనంగా సత్కరించారు. అలాగే ఇంటర్మీడియేట్‌లో రాష్ట్ర స్థాయి ఐదో ర్యాంకును సాధించిన ఎం.లీలావాణిని కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం, బొండపల్లి, మెంటాడ ఎంఇఓలు ఎస్.విమలమ్మ, అల్లు వెంకటరమణ, మోహనరావు, శివాజీ, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సన్యాసిరాజు, డాక్టర్ వి.కృష్ణారావు, గంట్రేటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు


## సవాళ్లను ఎదుర్కొనేందుకు ఐటి రంగం సిద్ధం : సెంచూరియన్ పూర్వ విద్యార్థి భావసమీరి



నెల్లిమర్ల, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాల సవాళ్లను ఎదుర్కొవడానికి ఐటి రంగం సిద్దంగా ఉందని సెంచూరియన్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి, కాగ్నిజెంట్ లో అసోసియేట్ క్లౌడ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న మామిళ్లపల్లి భావ సమీరి అన్నారు. శుక్రవారం జరిగిన పూర్వవిద్యార్థుల సమావేశంలో ఆయన వర్చువల్ పద్ధతిలో మాట్లాడారు. డైనమిక్ ఐటి రంగంలో విజయాలకు అనుకూలత, నిరంతర అభ్యాసాల వల్ల కలిగే ప్రయోజనల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ఐక్యూ ఎసి డీన్‌పిఎస్‌వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, దేవికారాణి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

## అధిష్టానం ఇచ్చిన పదవికి వన్నె తెస్తా : వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రామారావు



నెల్లిమర్ల, అక్టోబర్ 6, ప్రభాతవార్త

నెల్లిమర్ల ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుకు నెల్లిమర్ల నగరపంచాయితీ వైస్ చైర్మన్, వైసిపి పార్టీ సీనియర్ నాయకుడు సముద్రపు రామారావు శుక్రవారం దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. స్థానిక నగర పంచాయితీ కార్యాల యానికి వచ్చిన ఎంఎల్ఎ బడ్డుకొండను ఈ సందర్భంగా కృతజ్ఞ తా పూర్వకంగా సత్కరించి మాట్లాడారు. తనకు జిల్లా వైసిపి ట్రేడ్ యూనియన్ విభాగం అధ్యక్ష పదవి రావడంలో కీలకంగా కృషి చేశారని, అతని ఆశీస్సులతోనే తనకు జిల్లా స్థాయి పదవి లభించిందని రామారావు పేర్కొన్నారు. అధిష్టానం తనకు ఇచ్చిన భాధ్యతలను శక్తి వంచనలేకుండా చేస్తానని, పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. అలాగే ఉద్యోగులకు, కార్మికులకు అండగా ఉండి వారి సమస్యలను పెద్దల దృష్టిలో పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎంఎల్ఎ బడ్డుకొండ సహకారం తోనే ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. పార్టీ నియోజక వర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబుతో పాటు నెల్లిమర్ల నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ కారుకొండ వెంకట కృష్ణారావు, పార్టీ నాయకులు మైపాడ ప్రసాద్, బూర సత్తిబాబు, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, మొయిద శ్రీనివాసరావు, పైల మురళీ, బూర సత్తిబాబు, మజ్జి గణేష్, మద్దిల వాసు, నౌపడ శ్రీనివాసరావు, చిక్కాల సంతోష్, జనా సంధ్యారాణి, కనకల హైమావతి, మాత సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి ...

### సకాలంలో పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ నిశాంత్‌కుమార్



సీతంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

సీతంపేట ఏజెన్సీ ప్రాంతంలోని జరుగుతున్న వివిధ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం సీతంపేట ఏజెన్సీలో ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్ ఆడలీ వ్యూ పాయింట్ అభివృద్ధి పనులను పరిశీలించారు. నిర్మాణ పనులకు వినియోగించే సామాగ్రిని పరిశీలించారు. వ్యూ పాయింట్ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయాలని గిరిజనసంక్షేమ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారమే పనులు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. అనంతరం సీతంపేటలోని గిరిజన మ్యూజియం పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్‌తో పాటు ఐటిడిఎ పీవో కల్పనకుమారి, టిడబ్ల్యు ఇఇ సింహాచలం, జేఇ భూషన్‌లు ఉన్నారు.

## కొనసాగుతున్న శిక్షణలు



సీతంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

నూతన విద్యావిధానంలో భాగంగా ఉపాధ్యాయులకు వివిధ సబ్జెక్ట్‌ల పై ఇస్తున్న శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. శుక్రవారం స్థానిక గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో బయోలజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్ సబ్జెక్ట్‌లపై ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలను ఉద్దేశించి డిప్యూటి డిఇఓ లిల్లీరాణి మాట్లాడుతు సబ్జెక్ట్‌ల వారీగా ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తద్వారా గిరిజన విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో భోదించేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జీసిడివో రాములమ్మ, ఏఎంఓ కోటిబాబు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## చంద్రన్న విడుదలయ్యేవరకు పోరాటం ఆగదు



సీతంపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి విడుదలయ్యేంత వరకు పోరాటం ఆగదని తెదేపా కార్యదర్శి కర్నేన అప్పల నాయుడు, మండల పార్టీ కన్వీనర్ సవరతోట మొఖలింగంలు అన్నారు. పాలకొండ నియోజక వర్గం తెదేపా బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ ఆదేశాల మేరకు 28వ రోజైన శుక్రవారం బాబుతో నేను రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొని ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. అక్రమ అరెస్ట్‌లతో ప్రతిపక్షాలను అడ్డుకోలేరన్నారు. వైకాపా ప్రభుత్వ అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని విమర్శించారు. ఈ దీక్ష శిబిరంలో తెదేపా ఎసీ ్టసెల్ నాయకులు బిడ్డిక చంద్రరావు, టిఎన్‌టియుసి అరకు పార్లమెంటరీ అధ్యక్షులు నివర్తి శశికుమార్, తెదేపా నాయకులు ప్రకాశం, బిడ్డిక స్వామినాయుడు, సువర్ణమ్మ, రామారావు, కిషోర్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య అవసరాల కోసమే ఆరోగ్య సురక్ష



గరివిడి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రజలందరి ఆరోగ్య అవసరాలను తీర్చేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారని రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత ్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని వెదుళ్లవలసలో శుక్ర వారం సాయంత్రం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బొత్స ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నిరుపేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పురోగమిస్తుందన్నారు. వైద్య శిబిరంలో మంత్రి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అందరూ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. శిబిరంలో పలువురికి ఆరోగ్య సురక్షకిట్లు, కళ్లజోళ్లు అందజేసారు. జెసీ మయూర్ అశోక్, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, వైస ఎంపిపి గుడివాడ శ్రీరాములనాయుడు, సర్పంచ్ లక్ష్మనాయుడు, ఎమ్పీడిఓ జి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సర్పంచ్ విరాళం



వేపాడ, అక్టోబర్ 6, ప్రభాతవార్త

చినగుడిపాల గ్రామస్తుల ఆరాధ్య దేవత శ్రీ పైడిమాంబ ఆలయ అభివృద్ధికి సర్పంచ్ బోజంకి రామునాయుడు 20వేల రూపాయలను విరాళంగా అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఆలయ నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో ఆలయ అభివృద్ధి కోసం సమకూర్చిన నగదును శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు వేచలపు నాయుడుబాబు, నచ్చిరెడ్డి లక్ష్మణ, కుబిరెడ్డి వెంకటరావు, వంటకు దేముడు, డోకల వెంకటరావు, తదితర సభ్యులకు సర్పంచ్ అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లండ దేముడు, వైఎస్సా ర్‌సిపి నాయకులు శీరంరెడ్డి జగ్గునాయుడు, బోజంకి ఈశ్వరరావు, బోజంకి రమణ, లండ అప్పడు, బొబ్బిలి దేముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలి



లక్కవరపుకోట, అక్టోబర్ 6, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారిస్తే ప్రజలకు ఆరోగ్యం, రైతులకు లాభం చేకూరుతాయని ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మార్లాపల్లి గ్రామ సచివాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన సభల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయం రావాలని ప్రకృతి వ్యవసాయం మానవ జీవన విధానంలో ఒక భాగమన్నారు. రైతులు అధిక దిగుబడులకు ఆశపడి రసాయన ఎరువులను, పురుగుమందులను వాడడం వలన భూమి ఆరోగ్యాన్ని భూసారాన్ని నాశనం చెయ్యడంతో పాటు రసాయనిక ఎరువులు వాడడం వలన పండే పంటలు తినడం వలన అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. రెతులందరూ ప్రకృతి ద్వారా లభ్యమయ్యే కషాయాలను ఎరువులుగా వాడడం వలన నేల ఆరోగ ్యమే కాక సమాజానికి ఆరోగ్యకరమైన పంటలను అందించినట్లు అవుతుందన్నారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు. సభల సంస్థ కో ఆర్డినేటర్ ఈశ్వరరావు పాల్గొన్నారు.

## కాన్షీరాం వర్ధంతి ఘనంగా జరపాలి




విజయనగరం కలెక్టరేట్, అక్టోబర్ 6, ప్రభాతవార్త

కాన్షీరాం 17వ వర్ధంతి సందర ్భంగా స్థానిక కంటోనె ంట్ బహుజన సమాజ్ జిల్లా కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోము రాంబాబు చేతుల మీదుగా కరపత్రాలు వాల్‌పోస్టర్లు విడుదల చేసారు. ఈ సందర్భంగా సోము రాంబాబు మాట్లాడుతూ అక్టోబర్ 9న నిర్వహించే మాన్యశ్రీ కాన్షిరాం 17వ వర్ధంతిని బహుసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్ ్టీ జిల్లా ఇన్‌ఛార్జి శివప్రసాద్, ఉపాధ్యక్షులు కారు గౌరీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌జె రెడ్డి, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు ఆర్జె పైడిరాజు, ఉపాధ్యక్షులు గొల్లాడ రాంబాబు, ప్రధాన కార్యదర్శి పి.శ్రీను, టి.అప్పారావు, సోము రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

7-10 Pg 9 cheli :Layout 1 1/1/02 6:29 AM Page 1




# యంగెస్ట్ ఫిమేల్ 'సిఎ'గా గిన్నిస్ బుక్‌లోకి..



**విజయం గురించి కలలు కనేవారికి.. విజేతల నోటి నుంచి వచ్చిన మాటలు ఆణిముత్యాలు అవుతాయి. ఆచరణకు కొత్త మెరుగులు దిద్దుకునే పాఠాలు అవుతాయి. వరల్డ్ యంగెస్ట్ ఫిమేల్ చార్టర్డ్ అకౌంటెండ్‌గా గిన్నిబుక్‌లోకి ఎక్కిన నందిని అగర్వాల్ జోష్ టాక్ (ఇన్‌స్పిరేషనల్ టాక్స్)తో వ్యక్తిత్వ వికాస కోణంలో విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన మాటలు చెబుతోంది.**

నందిని అగర్వాల్‌కు ఎప్పుడూ తొందరే. పరీక్షలు ఇంకో వారంరోజుల్లో ఉంటే రేపే అయితే బాగుండేది అనుకునేది. ఈ తొందర ఆమెను రెండు క్లాసులు జంప్ చేసేలా చేసింది. అలా అన్నకు క్లాస్‌మేట్‌గా మారింది. మధ్యప్రదేశ్‌లోని మొరెనా జిల్లాకు చెందిన నందిని అగర్వాల్ పందొమ్మిది సంవత్సరాల వయసులో సిఎ ఫైనల్ పరీక్ష ఫలితాలలో (2021)లో ఆలిండియా టాపర్‌గా నిలిచింది. అన్న సచిన్ అగర్వాల్‌కు 18ర్యాంకు వచ్చింది. మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ట్విట్టర్‌లో ఈ అన్నాచెల్లెళ్లను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఒక రోజు నందిని చదువుతున్న స్కూల్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ వచ్చారు. ఆ వ్యక్తి అపురూపంగా కనిపించారు. తాను కూడా గిన్నిస్‌బుక్‌లో పేరు సంపాదించాలని ఆ సమయంలోనే కల కన్నది నందిని. అప్పుడే ఆమె దృష్టి సిఎపై పడింది. అయితే సిఎ ఎంట్రెన్స్ కోచింగ్ సమయంలో తనను ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. వారి నిర్లక్ష్యం, చిన్నచూపు తనలో మరింత పట్టుదల పెంచింది. అనుకున్న లక్ష్యాన్ని అవలీలగా సాధించి ఔరా అనిపించింది. నా విజయంలో మా అన్నయ్యది ప్రధాన పాత్ర. మాక్ టెస్ట్‌లో నాకు అతెసరు మార్కులు వచ్చాయి. చాలా నిరాశగా అనిపించింది. మాక్ టెస్ట్‌లోనే ఇలా ఉంటే రియల్ టెస్ట్‌లో ఎలా ఉంటుంది అని భయ పడ్డాను. ఆ సమయంలో అన్నయ్య ఎంతో ధీమా ఇచ్చాడు. నువ్వు కచ్చితంగా మంచి మార్కులు తెచ్చుకోగలవు అన్నాడు. ఆ మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించాయి అంటుంది నందిని. నందినిలోని నాకు బాగా నచ్చిన విషయం. బాగా కష్టపడి చదువుతుంది. ఒక విధంగా చెప్పాలంటే చెల్లి నాకు స్ఫూర్తి. నందినిని చూసిన తరువాత నేను కూడా చదువుపై బాగా దృష్టి పెట్టాను అంటారు సచిన్ అగర్వాల్. ఇక నందిని అగర్వాల్ 'జోష్ టాక్'లో ఆకట్టుకునే కొన్ని మాటలు..



కొత్త వ్యక్తులు, కొత్త ప్రదేశాలతో నిరంతర పరిచయం మన ప్రపంచాన్ని విస్తృతం చేస్తుంది. జీవితం సులభంగా సాగిపోవాలంటే కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదు. వ్యక్తిగత స్వార్థంతో చేసే సహాయానికి విలువ ఉండదు. నువ్వు ఇలాగే ఉంటావు. ఇది మాత్రమే సాధించగలవు అనే మాటలు అవతలి వ్యక్తుల నుంచి రాకుండా చూసుకోవాలి. మనం ఎలా ఉండాలి అనేది మనం నిర్ణయించుకోవాలి, మనం ఏది సాధించగలమో మనకు తెలిసి ఉండాలి. నీవల్ల ఏమవుతుంది అనేది ఎంతో మంది విజేతలకు సుపరిచితమైన మాట. ఆ మాటను తేలిగ్గా తీసుకొని కచ్చితంగా నావల్లే అవుతుంది అని వారు అనుకోవడం వల్లే విజేతలయ్యారు. జీవిత సత్యాలను ఎక్కడినుంచైనా నేర్చుకోవచ్చు. చివరికి ఐస్‌క్రీమ్ నుంచి కూడా! ఎంజాయ్ ది లైఫ్ బిఫోర్ ఇట్ మెల్ట్స్.

సక్సెస్‌ఫుల్ లీడర్‌లు వర్క్‌ను ప్లాన్ చేసుకుంటారు. ప్లాన్ చేసుకున్న దానిపై బాగా వర్క్ చేస్తారు. నిన్ను నువ్వు కంట్రోల్ చేసుకోలేకపోతే ఇతరులను ఎప్పుడూ కంట్రోల్ చేయలేవు. కలల సాధనకు కష్టాన్ని జోడించకపోతే కల కనే అర్హత కోల్పోతాం. మన జీవితానికి హ్యాపీ వెర్షన్ ఏమిటంటే బాల్య జ్ఞాపకాల్లోకి వెళ్లడం పనిలో తప్పు చేసినా ఫరవాలేదుగానీ ఏమీ చేయకపోవడమంత తప్పు మరొకటి లేదు. మనం ఎక్కువగా భవిష్యత్ గురించి ఆలోచిస్తుంటాం. గతంలో జరిగిన పొరపాట్ల గురించి అదేపనిగా పశ్చాత్తాపడుతుంటాం. నిజానికి మనం చేయాల్సింది. వర్తమాన జీవితాన్ని ఆనందంగా ఆస్వాదించడం. మీ టైమ్‌ను సేవ్ చేసుకోకపోవడం తెలియకపోతే, టైమ్ మిమ్మల్ని సేవ్ చేయదు. కలలు అనేవి మనకు ఉన్న అతి పెద్ద ఆస్తులు, ఇతరుల అసూయ, ద్వేషాలతో అవి కరిగిపోకుండా చూసుకోవాలి. ❑

# పడుకునే ముందు ముఖం కడుగుతున్నారా?

**కొందరూ రాత్రి పడుకునేటప్పుడూ చక్కగా ముఖం కడుక్కొని పడుకుంటారు. ఇలా చేయడం మంచిదా? కాదా? మరికొందరూ మాత్రం రాత్రిపూట ముఖం కడిగితే ఎక్కడ నిద్రపట్టదనో అస్సలు కడగరు. ఫ్రెష్‌నెస్ ఉంటే ఇంక నిద్ర ఏం వస్తుందని అనేవారు ఉన్నారు. అసలు ఇది ఎంతవరకు మంచిది. అలాగే కొందరు దగ్గర దుర్గంధం వస్తుంది. ఎన్ని ఫెర్‌ఫ్యూమ్‌లు వాడిన ఆ దుర్వాసన ఓ పట్టాన పోదు. ఇలాంటి వాళ్లు ఎలాంటి చిట్కాలు పాటిస్తే మంచిదో తెలుసుకుందాం..**



రాత్రి పడుకునే ముందు ముఖాన్ని కడుక్కుంటే మీ ముఖం మరింత కాంతిమంతంగా తయారవు తుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో చూసేయండి.

- సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రంగా కడిగి, కాటన్ వస్త్రంతో తడిలేకుండా తుడిచి ఆ తరువాత పడుకోవాలి.
- రోజూ పడుకునేముందు ఇలా చేయడం వల్ల ముఖం మీద పేరుకుపోయిన మురికి, మట్టి వదిలి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.
- చర్మం మీద ఉండే సూక్ష్మ రంధ్రాలు చక్కగా శ్వాస నిస్తాయి. దీనివల్ల ముడతలు తగ్గి చర్మం కాంతి మంతంగా, యవ్వనంగా కనిపిస్తుంది మొటిమల ముప్పు తగ్గుతుంది.
- పడుకునే ముందు ముఖాన్ని కడగడం వల్ల చర్మానికి తేమ అంది పొడిబారకుండా ఉంటుంది. పొడిచర్మం ఉన్నవారు రోజూ పడుకునేముందు ముఖం కడుక్కోవడం అలవాటు చేసుకుంటే మంచిది. చర్మం మీద ముడతలు, కాలిన గాయాలు, మొటిమలు, బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్, గీతలు, మచ్చలు తగ్గాలంటే పచ్చి బంగాళాదుంపను తురిమి ముఖం మీద ప్యాక్‌వేయాలి లేదా మర్దన చేయాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా నెల రోజులుచేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**శరీరం దుర్వాసన లేకుండా తాజాగా ఉండాలంటే...**

- స్నానం చేసే నీటిలో పట్టికముక్కలను వేసి రెండు గంటలపాటు నానబెట్టాలి. పట్టిక మొత్తం కరిగిన తరువాత ఆ నీటితో స్నానం చేయాలి. స్నానం తరువాత శరీరాన్ని తడిలేకుండా శుభ్రంగా తుడుచుకోవాలి. ఇలా స్నానం చేస్తే రోజంతా దుర్వాసన లేకుండా తాజాగా ఉంటారు. వీలైతే రాత్రంతా పటికను నానబెట్టుకుని ఉదయాన్నే ఆ నీటితో స్నానం చేస్తే మరీ మంచిది.
- అరటిపండు, బ్రకోలి, సిట్రస్ జాతి పండ్లను ఆహారంలో అధికంగా చేర్చుకుంటే.. చర్మం జిడ్డుతనం తగ్గి ఆరోగ్యంగా తయారవుతుంది. ❑

**చెలి చిట్కా**

బఠాణీన్ని ఉడికించేటపుడు చిటికెడు వంట సోడా కలిపితే నీరు పొంగదు. అవీ త్వరగా ఉడుకుతాయి. ❑

# అందమైన ఫిష్‌కట్ లెహెంగాలు

**చేపకళ్ల సుందరి అంటూ అమ్మాయిల అందాన్ని వర్ణించడంలో మత్స్యంతో అనుబంధాన్ని కవులు ఎప్పుడో కలిపారు. మరి అందమైన అమ్మాయిలకు ఫిష్‌కట్ లెహెంగాలు తోడైతే మత్స్య కన్యల్లా మరిసిపోమా.. ముదురు లేదా లేత వర్ణం వస్త్రానికి బీడ్ , ముత్యాలు, క్రిస్టల్స్‌తో ఫిష్‌కట్ బటర్‌ఫ్లై, ఫ్లోరల్, రఫెల్, బ్రైడల్, కాక్‌టైల్ అవుట్‌ఫిట్‌లుగా యువతుల మనసును కొల్లగొడుతున్నాయి.**









**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో కిడ్నీ వ్యాధులు-2



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

**వ్యాధి నిర్ధారణ :** రక్త, మూత్ర పరీక్షలు, కల్చర్ టెస్ట్, స్కానింగ్ ఎక్స్ రే, సిస్టోస్కోపీ, యూరిత్రోగ్రామ్, ఇంట్రావీనస్ ఫైలోగ్రఫీసిటీ, ఎమ్మార్ఐ, బయాప్సీ వంటి టెస్ట్‌ల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** పిల్లల వయస్సు వ్యాధి కారణం, వ్యాధి తీవ్రతను బట్టి మందులు తక్కువ మోతాదులో వాడి మూత్ర వ్యాధులు తరుచుగా రాకుండా చూసుకోవాలి. అవసరమైతే హాస్పిటల్‌లో ఉండి ఐ.వి. ఫ్లూయిడ్స్ ఎక్కించాలి. రోజూ అరగంట వ్యాయామం అవసరం, రెగ్యులర్ హెల్త్ చెకప్ పిల్లలకి అవసరం. రక్తపోటు, షుగర్ అదుపులో ఉంచుకోవాలి. జంక్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్‌కి దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన జీవన సరళి, ఆహారపుటలవాట్లుండాలి. నీరు ఎక్కువగా తీసుకోవాలి. మలబద్ధకం లేకుండా చూసుకోవాలి. టాయిలెట్, చేతుల పరిశుభ్రత అవసరం. టీనేజర్స్ స్మోకింగ్, మద్యం అలవాట్లకి లోనుకాకుండా చూసుకోవాలి. తల్లి గర్భిణీగా ఉన్నప్పుడే పోషకాహార లోపం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరాన్ని బట్టి స్క్లెరోథెరపీ, మందులు, సర్జరీ డయాలసిస్ చేయించాల్సి ఉంటుంది. స్థూలకాయం లేకుండా, పోషకాహార లోపం, విటమిన్ డి లోపం లేకుండా, ఉప్పు, క్రొవ్వు, ప్రాసెస్డ్ ఆహారాన్ని తగ్గిస్తూ సరైన ఆహారం పద్ధతుల్ని నేర్పించాలి. పిల్లలకి తగిన విశ్రాంతి అవసరం. అధైర్యపడకుండా సకాలంలో కిడ్నీ, మూత్రనాళాల వ్యాధుల్ని గుర్తించి తగిన జాగ్రత్తలు, చికిత్స తీసుకుంటూండాలి. నిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అవగాహన కల్గి ఉండాలి.



**హోమియో చికిత్స :** ఎకోనైట్: చంటి పిల్లల్లో ఉన్నట్టుండి వాపు, బాధ, జ్వరం ఉండి ఏరద్వవడం, పాలు త్రాగ లేకపోవడం ప్రారంభ దశలో ఉన్నప్పుడు ఇవ్వదగ్గ మందు.

**ఎపోసైనం :** శరీరం వాపు, జ్వరం పొట్ట ఉబ్బరం, ఒక కాలు ఒక చేయి కదులు తున్నప్పు, వికారం, వాంతులు, అక్యూట్ కిడ్నీ వ్యాధులకిది మంచి మందు.

**టెరిబెంతినా :** మూత్రం దుర్వాసనతో, రక్తం ప్రొటీన్స్‌తో పోవడం, శరీరం, ముఖం వాపు, మూత్రం చుక్కలు చుక్కలుగా మంటగా, బాధతో పోవడం, మూత్ర పిండాలు, మూత్ర నాళంలో మంట, లాగునట్టి నొప్పులతో పిల్లలు ఏడ్వవడం, ఆహారం తీసుకోక పోవడం, వికారం, వాంతి, పొట్ట ఉబ్బరం, ఆకు పచ్చని విరేచ నాలు అయ్యే పిల్లలకిది సూచించదగ్గ మందు.

**కాంథరిస్ :** రక్త స్రావాలు, ఆపరేషన్ ఇన్ఫెక్షన్స్ తర్వాత వచ్చే యూరిన్, కిడ్నీ ఇన్ఫెక్షన్స్‌కిది మంచి మందు. నీరసం, శరీరం పచ్చిపుండు లాగా ఉంటుంది. నీళ్ళు త్రాగితే మూత్ర కోశంలో నొప్పి ఎక్కువవుతుంది. కిడ్నీ వ్యాధుల్లో మంట నొప్పితో మూత్ర విసర్జన చుక్కలు చుక్కలుగా రావడం ఉంటుంది. చర్మంపై చిన్న పొక్కులుండి ఎర్రబడి దురదలుంటాయి.

**కెన్నబిస్ సటైనా :** మూత్ర నాళంలో నొక్కినట్లుండి మూత్రం రాకపోవడం మూత్రం విసర్జించు నప్పుడు వెనుక భాగంలో మంట, నొప్పి, తాకిన బాధగా ఉండి కాళ్ళను దగ్గరగా పెట్టుకొని నడవలేరు. పడుకున్న, నడిచినా ఆయాసం, చేయి, కాళ్ళలో బెణికినట్లు నొప్పులు, మలబద్ధకం ఉన్నవారికిది ఇవ్వదగ్గ మందు. ఇవేగాక లక్షణాల్ని బట్టి కాష్టికం, అయోడియం, ఎపిస్, పల్సటిల్లా, కుప్రంమెట్, కాప్సికం, మెర్క్‌సాల్, తూజా, ఆక్స్ఆల్ఫ్ మందుల్ని ఇవ్వవచ్చు. ❑

**ఆధ్యాత్మికం**

# దశఖంఠుడు

**రామాయణం** మనకు ఉన్న ఇతిహాసాలలో గొప్ప గ్రంథం. అందులో దశఖంటుడు అయిన రావణుడు పరమ గొప్ప శివభక్తుడు. తన ప్రేగులను బయటకు తీసి లయబద్ధంగా వాయిస్తూ శివుణ్ణి ప్రసనం చేసుకున్న వ్యక్తి అంతటి మహోన్నత భక్తుడు సీతా వ్యామోహంలో పడిపోయాడు. వాస్తవానికి సీత కంటే మండోదరి అందెగత్తె. సీతా వ్యామొహం వలదు అని ముందుగా హెచ్చరించింది. మండోదరే. తరువాత వీభీషనుడు సుతిమెత్తగా చెబితే హుంకరించాడు. మాకు తెలుసు మీరేమి చెప్పనక్కర్లేదు. అని తమ్ముని వైపు కఠినంగా చూశాడు. తల దించుకున్నా వీభీషనుడు. ఇక ఎవరూ చెప్పడానికి సాహసించలేదు. మండోదరే పలు మార్లు హెచ్చరించినా దారికి రాలేదు రావణుడు. ఆమె సాధ్వి. నా మాట విను శ్రీరామునితో కయ్యం వలదు సీతను శ్రీరామునికి అప్పగించు. దయార్ధహృదయుడయినా శ్రీరాముడు నిన్ను క్షమిస్తాడు. మీ ఇద్దరి మైత్రి ఈ విశ్వానికే తలమానికం అవుతుంది అంది. ఆ మాటకు ఉగ్రహూద్రగ్గుడయినాడు రావణుడు మండోదరి! అనీ గట్టిగా అరిచాడు. నీకు ఈ రావణుని పరాక్రమం తెలియదు. సీతను తెచ్చింది రామునికి అప్పగించడానికి కాదు. పరిణయం ఆడడానికే అని వికటాట్టహాసం చేశాడు. ఈ దశఖంతున్ని జయించడం ఎవరి తరం కాదు. అని విసురుగా వెళ్ళాడు. వినాశకాలే విపరీత బుద్ధి అంటే ఇదే. మండోదరి మంచి మాటలు చెప్పింది. రావణుడు క్షణం ఆలోచించి ఉంటే, సీతను శ్రీరామునికి అప్పజెప్పి ఉంటే రామాయణం మరోలాగ ఉండేది. రామరావణ యుద్ధం కాక రామరావణ మైత్రి అని ఉండేది. వచ్చిన అవకాశాన్ని చేజేతులా పోగొట్టకున్నాడు. మూర్ఖంగా ఆలోచించాడు. ఫలితమే లంకకు పట్టిన గతి రామణుని మరణం. అందుకే పరస్త్రీల వ్యామొహం ఎప్పుడూ ఉండరాదు. స్త్రీని గౌరవించాలి. అలా గౌరవించకనే మూర్ఖుడిలా ప్రవర్తించి పరమ భక్తుడు అయిన దశ కంటుడు మరణించాడు. తన భక్తుడైన రావణుని శివుడు కూడా కాపడలేకపోయాడు. దేవుడు భక్తుని హృదయాన్ని చూస్తాడు గాని పైపై మెరుగులుకాదు. అన్ని తెలిసి దశ ఖంటుడు రాముని చేతిలో పరలోకగతుడైనాడు. పరమ శివభక్తుని చంపానని శ్రీరాముడు ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు.

**- కనుమ ఎల్లారెడ్డి.**

# కురుల నిర్లక్ష్యం వలదు



**పొడిబారడం, చివర్లు పగలడం, జుట్టు రాలిపోవడం.. ఇవన్నీ శిరోజాల సమస్యను సూచించేవే. వీటిని నిర్లక్ష్యం చేస్తే కుదుళ్లు బలహీనపడి కురులు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇంట్లోనే చిన్న చిన్న చిట్కాలతో కేశాలను ఆరోగ్యంగా మార్చుకోవచ్చు.**

❖ జుట్టు దెబ్బతింటోంది అంటే సరైన పోషణ లేదని అర్థం. కురులకు గుడ్డు పచ్చసొనను పట్టిస్తే ఇది కండిషనర్‌గా, మాయిశ్చరైజర్‌గానూ పనిచేస్తుంది. గుడ్డు పచ్చసొనను జుట్టుకు పట్టించాక గంట తరువాత షాంపూతో తలస్నానం చేయాలి.

❖ పొడిబారిన జుట్టు తిరిగి మెత్తగా, పట్టులా మారాలంటే గోరువెచ్చని ఆలివ్ ఆయిల్‌ను పట్టించాలి. 45 నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి.

❖ శిరోజాల చివర పగుళ్లు ఉన్నట్లయితే వెన్నతో మసాజ్ చేసుకోవాలి. జుట్టు తరువాత షవర్ క్యాప్‌తో శిరోజాలను కవర్ చేసుకోవాలి. అరగంట తరువాత షాంపూతో స్నానం చేయాలి.

❖ పొడిబారిన జుట్టు సహజసిద్ధమైన మెరుపును సొంతం చేసుకోవాలంటే బ్లాక్‌టీని జుట్టుకు పట్టించాలి.

❖ అరటిపండు, బాదం నూనె హెయిర్‌ప్యాక్ కురులను మృదువుగా చేస్తుంది.

❖. తేనెలో కొంచెం నీరు కలిపి జుట్టుకు పట్టించి అరగంట తరువాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే కుదుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

❖. టీస్పూన్ చొప్పున యాపిల్ సిడార్

# ఇడ్లీ, దోశ పిండి పాడవకుండా..



- ఇడ్లీ, దోశ పిండి త్వరగా పాడు కాకుండా ఉండాలంటే.. ఇడ్లీ, దోశ పిండికోసం నానబెట్టే పప్పు, బియ్యం, రవ్వలను కడిగేటప్పుడు కొద్దిగా ఉప్పువేసి కడగాలి. ఇలా కడిగి రుబ్బిన పిండి నాలుగైదు రోజులపాటు పులవకుండా ఉంటుంది.
- కోడిగుడ్లు ఉడికించే నీళ్ళలో కాస్త ఉప్పువేసినా, ఉడికించిన వెంటనే గుడ్లను చన్నీళ్లలో వేసినా పెంకు సులభంగా వస్తుంది.
- కిచెన్ షెల్ఫులు, తలుపులు రోజూ శుభ్రం చేస్తున్నా కూడా జిడ్డు పడుతుంటాయి. నెలకొకసారి లీటరు వేడి నీటిలో ఒక టేబుల్‌స్పూన్ల అమోనియా, రెండు టేబ్ స్పూన్ల వెనిగర్ కలిపి స్ప్రే బాటిల్‌లో పోసుకుని జిడ్డుగా ఉన్న ప్రదేశాలలో స్ప్రే చేసి తడి పీల్చుకునే పొడి వస్త్రంతో తుడవాలి .

మామూలుగా దోసెలు పెనానికి అతుక్కుపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే అందుబాటులో వంకాయలు ఉంటే, ముందుగా పెనంపై వంకాయ ముక్కతో రుద్దండి.

- బొంబాయి రవ్వ హల్వా మరింత రుచిగా ఉండాలంటే ఒక టేబుల్ స్పూన్ శెనపిండిని కలుపుకోవాలి.
- కూరల్లో కారం కాస్త ఎక్కువైతే అందులో కొంచెం నిమ్మరసం లేదా రెండు టీస్పూన్ల నెయ్యి కిపితే కారం తగ్గుతుంది.
- కలిపిన చపాతీ పిండి మిగిలిపోతే ఆ ముద్దపైన కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అప్పుడు సాఫ్ట్‌గా ఉంటాయి.
- ఎరుగు పుల్లగా అవ్వ కుండా ఉండాలంటే.. పెరుగులో కొబ్బరి ముక్క ను వేసి చూడండి. ❑

# బాలకృష్ణాపురంకు రూ.1.40 కోట్ల ఉపాధి నిధులు మంజూరు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



బాలకృష్ణాపురం పంచాయతీకి ఉపాధిహామీ పథకం కింద 1.40 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బదకల కుమారి ప్రతినిధి బోరుభద్ర లోహిదాసు, పంచాయతీ కార్యదర్శి ఊర్మిళ గ్రామ సభ నిర్వహించారు. సిసి రోడ్లు, కచ్చా కాలువలు, చెరువు గట్టు, రిటైనింగ్ వాల్, రోడ్డుకు ఇరువైపులా చెట్లు తదితర అంశాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బదకల మోహనరావు, టెక్నికల్ అసిస్టెంట్ దక్కత పితాంబరం, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేయి కోల్పోయిన బాధితునికి రూ.5 లక్షల వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురం 2వ వార్డుకు చెందిన కాతిల మోహనరావు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై ఎడమ చేతిని పూర్తిగా కోల్పోయాడు. పాక్షిక అంగవైకల్పం కింద 5లక్షల రూపాయల వైఎస్సార్ బీమా పరిహారం మంజూరైంది. ఈ చెక్కును మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, 2వ వార్డు ప్రతినిధి చాట్ల తిరుపతి, దనపాన కేశవరావు, రత్నాల ఢిల్లీ, సిహెచ్ కృష్ణ, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# డొంకూరులో పల్లె నిద్ర

ఇచ్ఛాపురం, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలం బూర్జపాడు పంచాయతీ డొంకూరు గ్రామంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హుల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఎఎంసి వైస్‌చైర్మన్ ప్రతినిధి బైపల్లి రామారావు, సర్పంచ్ ప్రతినిధి బుడ్డ రుషి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఖజానాను చంద్రబాబు లూటీ చేశారు : వైవి సుబ్బారెడ్డి

బొబ్బిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



బొబ్బిలి వైఎస్ఆర్‌పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకటచినప్పల నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక సూర్యరెసిడెన్సిలో జిల్లా వైఎస్ఆర్‌పార్టీ కన్వీనర్ మజ్జిశ్రీనివాసరావు(చిన్నశ్రీను) అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈసమావేశంకు ముఖ్యఅతిధిగా వైఎస్ఆర్‌పార్టీరీజనల్ కోఆర్డినేటరు వైవి సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ 2014నుంచి 19వరకు చంద్రబాబు ప్రజలను ఎన్నిలలో ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలేసి ప్రజాధనం లూటి చారని అన్నారు. ఏ కోర్టుకువెళ్ళిన బెయిల్ రాలేదని అన్నారు. ప్రజలను మోసం చేసి అక్రమాలు చేసినందుకే అన్ని ఆధారాలతో చంద్రబాబునాయుడును జైయిల్లో పెట్టించామని ఆయన వెల్లడించారు. మన ముఖ్యమంత్రి అందరికి ఆరోగ్యం పేరుతో గ్రామాలలో ప్రతీ ఒక్కరకు ఆరోగ్యం నమోదు చేయు కార్యక్రమం ప్రతీ సచివాయలం ద్వారా జరుగుతుందని అన్నారు. చిన్న శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టిన అక్టోబర్ 11నుంచి ప్రతీగ్రామంలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలో కార్యక్రమం జరుగుతుందని దీనిపై నేతలంతా పాల్గొని ప్రలకు ఆవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాస్థాయి నుంచి వాటికి మేము కూడా హాజరవుతామని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాంతంలో రాజులు చేసిన సేవలు ఎక్కడని వాటిని ప్రలలో ఆవాస్తవాలు చెప్పడం ఇక్కడ ఉన్న ఇన్‌చార్జ్ చెప్పడం చూస్తే పారాది బ్రిడ్జి నేనే నిర్మించామని చెప్పకొవడం చూస్తే అయన ఎంత నిజాలు చెప్పుచున్నాడొ ప్రజలకు తెలియదా అనిఅన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గస్థాయి పార్టీనాయకులు , కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పారాది బ్రిడ్జిను పరిశీలించిన వైవి సుబ్బారెడ్డి

బొబ్బిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ఇటీవల విజయనగరం - పార్వతీపురం మధ్య ఉన్న పారాది జాతీయ బ్రిడ్జి మర్మత్తులకు గురికావడంతో రహాదారి మూసివేసి ఇంకోక దారిన వాహానాలు మళ్లిస్తూన్నారు. దీనిని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన్నలనాయుడు, సోదరుడు శంబంగి వేణుగోపాలనాయుడు జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, వైవి సుబ్బారెడ్డికి తెలియ జేయడంతో వారు బ్రిడ్జి వద్ద ఆగి పరిశీలించారు. ఈవిషయం అధికార్లును అడిగి తెలుసు కొన్నారు. దీనిని ముఖ్యమంత్రికి తెలియజేస్తామని వారు ఎమ్మెల్యే సోదరలకు తెలియజేసారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం వైవి సుబ్బారెడ్డికి వినతి

బొబ్బిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రఅధ్యక్షులు పావులూరి హనుమంతురావు ఆదేశాలు మేరకుఇటీవల గుంటూరు లో జరిగిన విశ్వబ్రాహ్మణలు సమస్యలుపై సమావేశం జరిగింది. ఈసమావేశంలో 18సమస్యలుపై ముఖ్యమంత్రి దృష్టికి తీసురావాలని తెలియజేసారు. దీనితో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ముగడ వెంకటరమణ, ములగపాటి, బంగారు రాజు, సర్వశిద్ధి త్రినాథతదిరులు వైఎస్ఆర్‌సిపినాయకులకు, జిల్లాపరిషత్ చర్మన్‌కు వినతిపత్రిం అందజేసారు. ఈవియాన్ని ముఖ్యమంత్రిదృస్టికి తీసుకు వెళతామని తెలియజేసారు.

# పేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ

సంతబొమ్మాళి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామానికి చెందిన కూచెట్టి అప్పలస్వామి దంపతులు శుక్రవారం పేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. చేనేత కుటుంబానికి చెందిన అప్పలస్వామి మహాలక్ష్మి దంపతులు పేదలకు ఏమైనా సహాయం చేయాలని ఆలోచన వచ్చింది. ఈ మేరకు సంతబొమ్మాళి యువజన సేవా సంఘం ప్రతినిధుల సహాకారంతో గ్రామంలో నిరుపేదలు గుర్తించారు. ఏ ఆధారం లేని 21 మంది పేదలకు దుప్పట్లును పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి యువజన సంఘ ప్రతినిధులు కూచెట్టి భానుప్రకాష్, అట్టాడ సాయికుమార్, కొన్న రాము, కట్ట మన్మధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

ఆముదాలవలస, అక్టోబర్ 6, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు గ్రామాల్లోనే వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు అన్నారు. మండలంలో కొర్లకోట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఏడు కీలక వైద్య పరీక్షలు నిర్వహించి అనారోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయానికి సూచనలు అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ముందుగా సర్వే నిర్వహించి వైద్యం కోసం టోకెన్లు జారీ చేయడం జరిగిందని, అందులో భాగంగా వైద్యశిబిరాలు నిర్వహించడంతో విశేష స్పందన వస్తుందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ఈ ఆరోగ్య సురక్ష కీలకంగా మారుతుందన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గుండెకు సంబంధించిన ఈసీజీ ఉచితంగా నిర్వహించడం రోగులకు ఉపయోగకరంగా మారుతుందన్నారు. పిఏసిఎస్ డైరెక్టర్ తిర్లంగి రామారావు, ఈఓపిఆర్‌డి డి.గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి సాగర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దిగువరాయిగూడలో ప్రమాదాలకు పొంచి ఉన్న విద్యుత్ స్తంభాలు

కొత్తూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మారుమూల అల్తి పంచాయతీ పరిధికి చెందిన దిగువరాయిగూడ గ్రామంలో తిత్లీ తుపాన్ సమయంలో ఏర్పడిన పెద్దపెద్ద ఈదురు గాలులకు అల్తి ఏరియాలో చాలా వరకు విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, పక్కకు వంగిపోవడం తదితర సమస్యలు ఉత్పన్నమయ్యాయి. అప్పటి నుంచి నేటికి స్తంభాల సమస్యలు అలాగే ఉన్నాయని అల్తి ఏరియా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే దిగురాయిగూడ గ్రామంలోని వీధిలో విద్యుత్ స్తంభం పక్కకు వంగి ఉండడంతో గ్రామస్తులు కరెంటు పోలుకు సపోర్టుగా వేరొక స్తంభం నిలిపి కాలం చెల్లిస్తున్నప్పటికి వీధి ప్రజలు బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాన్ని వారంతా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొత్తూరులో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా సబ్ కలెక్టర్ నవీన్ సమస్యను బ్రెడ్స్ హెచ్ఎస్‌బిసి ప్రతినిధి ఆర్.హేమలత వివరిస్తూ గ్రామస్తులతో ధరఖాస్తు ఇచ్చారు. ధరఖాస్తును పరిశీలించిన జెసి తక్షణమే సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులు డీఈ, ఏఈలను పిలిపించి సమస్యను వారం రోజుల్లో తక్షణమే పరిష్కరించాలని అధికారులకు నేరుగా ఆయన సూచనలు అందించడం విశేషం. దీంతో పాటు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేకపోవడంతో గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. అలాగే 1 బి అడంగల్ సమస్యలు ఏరియాలో ఎక్కువగా ఉన్నాయని కమ్యూనిటీ నేరుగా సబ్ కలెక్టర్‌కు భూముల జిరాక్స్‌లు అందించారు. అడంగల్ సమస్యలను పరిష్కరించాలంటూ తహశీల్దార్ ఎం.చక్రవర్తికి వీఆర్వో శరత్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికైనా పంచాయతీ సర్పంచ్ మండలస్థాయి అధికారులు శాఖాపరమైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని అల్తి ఏరియా ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ప్రజా ఉద్యమాలను గృహ నిర్బంధాలతో ఆపలేరు : జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పేడాడ

సంతబొమ్మాళి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మూలపేట పోర్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ మహాధర్నాకు పిలుపునిచ్చిన అఖిలపక్ష పార్టీ నేతలను గృహనిర్బంధించడం రాజ్యాంగ హక్కులు కాలరాయడమేనని ఇటువంటి నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. మూలపేటలో నిర్వాశితులు సమస్యలపై శుక్రవారం అఖిలపక్షం నేతలను ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి పాలనాయుడుపేట కూడలిలో గట్టి బందోబస్తు పెట్టారు. పరమేశ్వరరావు పోలీసులు వేకువజామున గృహనిర్బంధంలోకి తీసుకున్నారు. పరమేశ్వరరావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ టెక్కలి నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కోత మధుసూదనరావు, చింతాడ దిలీప్ ఖండించారు. మూలపేట నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కా ంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని, మౌళిక వసతులుంటే చోట వారి గృహ నిర్మాణానికి స్థలం కేటాయించాలని తాము కోరుతున్నామని వారు ప్రకటనలో స్పష్టం చేశారు. చుక్క మంచినీరు పడని ఉప్పునీరు దొరికే ముంపు ప్రాంతంలో గృహనిర్మాణానికి స్థలం కేటాయించడం నిర్వాసితులకు అభ్యంతరకరమన్నారురీ విషయంలో పోరాటానికి పిలుపునిచ్చిన తమ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పరమేశ్వరరావును సంతబొమ్మాళి ఎమ్మార్వో సమక్షంలో బైండోవర్ చేయడం, మహాధర్నాకు వెళ్లకుండా అడ్డుకోవడం కనీస హక్కుల్ని హరించడమేనని విమర్శించారు. నిర్వాసితులపైన, రాజకీయ పక్షాలపైన నిర్బంధాన్ని నిలుపు చేసి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరారు.

# మాకే ఎమ్మెల్యే టికెట్ అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం : వైకాపా మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి

ఆముదాలవలస, అక్టోబర్ 6, ప్రభాతవార్త



వైకాపా పార్టీలో ఉండే కొందరు నాయకులు మాకే ఎమ్మెల్యే టికెట్ అని గ్రామాల్లో, వార్డుల్లో తిరగడం ఎంత వరకు సమంజసమని వైకాపా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం తన నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొందరు వైకాపా నాయకులు మాకే టికెట్ ఖరారు అయ్యిందని మండలాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో అట్టహాసంగా తిరుగుతూ మాకే టికెట్ ఎమ్మెల్యేగా ఖరారు అయ్యిందని ఇంటింటికి ప్రచారం చేయడం నిష్టూరంగాంగా ఉందన్నారు. నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆదేశాల ప్రకారం పని చేయడమే తప్పా ఎవరికి వారు టికెట్ వచ్చిందని తిరగడం పద్ధతి కాదన్నారు. ఇలాంటి వ్యక్తులపై క్రమశిక్షణ చర్యలు నిమిత్తం అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా పార్టీ కోసం పని చేయాలని సూచించారు. ఇటీవల సమావేశంలో మంత్రి బొత్స సత్యన్నారాయణ పార్టీకి వ్యతిరేకంగా పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారని అన్నారు. అధిష్టానం ఎవరికైనా టికెట్ ఇచ్చినా వైకాపా గెలుపుకు కృషి చేస్తామని మరల జగన్‌ను ముఖ్యమంత్రిని చేసే వరకు కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దుంపల శ్యామలరావు, రమణమూర్తి, రాజు, రవికుమార్, కూన రామకృష్ణ, చిన్నారావు, చింతాడ వెంకటరమణ, మామిడి రమేష్, శ్రీను, సాధు కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా...

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారు : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, అక్టోబర్ 6, ప్రభాతవార్త



గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామ సచివాలయాలను స్థాపించి దానికి అనుబందంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి అవినీతికి, వివక్షకు తావు లేకుండా పాలనను అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని నేడు దేశమంతా కీర్తిస్తుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస పంచాయతీ పరిధిలోని శ్రీహరి పురం, గోవిందపురం మరియు రాధాకృష్ణపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ అధికారులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొండేటి కూర్మారావు, పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సచివాలయాల మండల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, పార్టీనాయకులు పేడాడ శ్యామసుందరరావు, బొడ్డేపల్లి రాజశేఖర్, బొడ్డేపల్లి రామకృష్ణ, సురవరపు గోవిందరావు, గురుగుబెల్లి గణేశ్వరరావు, కూటికుప్పల సన్యాసిరావు, గురుగుబెల్లి ప్రభాకరరావు, గొంటి కృష్ణ, గురుగుబెల్లి చలపతిరావు, చల్ల సింహాచలం, తాండ్ర ధనుంజయరావు, బెండి జయరాం, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ శ్రీకేష్‌బి లాట్కర్

సంతబొమ్మాళి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాట్కర్ అన్నారు. మండలంలోని ఇజ్జువరం సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాట్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో ధనాన్ని వెచ్చించి ప్రతి పేదవాడికి వైద్యం అందించాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అవసరమైన మేరకు ఉచితంగా మందులు అవసరమైన చికిత్సలు ఉచితంగానే నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడికి ఉచితంగా వైద్యం అందించాలనే సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. అందరికీ ఉచిత ఆరోగ్యపరీక్షలు ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది నిర్వహించాలన్నారు. గ్రామాల్లోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావల్సిన వైద్య సహాయాన్ని అందించనున్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్టుగా చెప్పారు. స్థానికంగానే స్పెషలిస్ట్ వైద్యులతో ప్రజలకు కావల్సిన వైద్యం అందించడం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి నయమయ్యే వరకు తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పూర్తి స్థాయిలో పని చేయాలని కోరారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

వీరఘట్టం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి పేర్కొన్నారు. శుక్రవారం వీరఘట్టం మండలం కత్తులకవిటిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కళావతి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. వివిధ దశల్లో రోగులకు స్పెషలిస్టు వైదుయలు, సిబ్బంది చేస్తున్న స్క్రీనింగ్, వైద్యపరీక్షలు, తదితర వాటిని పర్యవేక్షించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద 3,256 వ్యాధులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలను అందుబాటులోకి తెస్తున్న ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యురాలు విశ్వాసరాయి కళావతి, వీరఘట్టం మండలం ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, తహశీల్దార్ చందక సత్యన్నారాయణ, బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎ.మానస, సర్పంచ్ గేదెల సరోజనమ్మ, ఎంపీటీసీ కొత్తవలస పరిమళ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైద్య సిబ్బంది, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం రవాణాకు ఇప్పటి నుంచే ముమ్మర ఏర్పాట్లు : జిల్లా రవాణాశాఖ అధికారి మల్లికార్జునరెడ్డి

వీరఘట్టం, అక్టోబర్ 6, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ నెల నుంచి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన సరుకులను తీసుకు వెళ్లేందుకు వీలుగా ఇప్పటి నుంచే రూట్ మ్యాప్‌లు తయారు చేసి ముందస్తుగా ముమ్మర ఏర్పాట్లును చేస్తున్నట్లు జిల్లా రవాణా శాఖ అధికారి సి.మల్లికార్జునరెడ్డి శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ధాన్యాన్ని రవాణా చేసే ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలకు సంబంధించి తప్పనిసరిగా జిపిఎస్‌ను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. జిపిఎస్ నమోదు చేసేందుకు అయ్యే ఖర్చు సుమారు 3వేల రూపాయలను వాహన యజమానే సమకూర్చుకోవాలని ఆయన అన్నారు. జిపిఎస్ ఉంటేనే రవాణాకు అనుమతి ఉంటుందని ఆయన తెలిపారు. దీని వలన మోసాలకు చెక్ పెట్టవచ్చని గుర్తు చేశారు. అయితే ఇప్పటికే గ్రామాల వారీగా మండలాల వారీగా అందుబాటులో ఉన్న వాహనాలను, వాటి చిరునామాలను సంబంధిత రైతు భరోసా కేంద్రాలకు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వాహన యజమానులు దగ్గరలో ఉన్న ఆర్‌బికె కేంద్రాలకు వెళ్లి తమ వాహనాల వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన వివరించారు. గత ఏడాది ట్రక్కు సీటు సమస్య ఏర్పడిందని దీని వలన ఇప్పటికీ కొంత వరకు పేమెంట్లు అందలేదని ఆయన గుర్తు చేశారు. గత ఏడాది చేసిన పొరపాట్లు జరగకుండా ఉండాలంటే తప్పనిసరిగా వాహనాలకు జిపిఎస్ అనుసంధానం ఉండి తీరాలని అన్నారు. ఈ ఏడాది ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత ఏడాది రవాణాకు 1200 వాహనాలను సమకూర్చడం జరిగిందన్నారు. అయితే ఈ ఏడాది వరి పంట దిగుబడి ఎక్కువగా ఉంటుందన్న ఆశాభావంతో సుమారు 4వేల వాహనాలను సమకూర్చేందుకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. ఈ ఏడాది సకాలంలో స క్రమంగా ధాన్యం రవాణా వేగవంతం అయ్యే విధంగా అన్ని శాఖలు కలిసికట్టుగా కృషి చేసి రైతన్నలకు అండగా నిలుద్దామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




శ్రీకాకుళం వార్త 25 Glorious years


# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

బూర్జ, అక్టోబర్ 6, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు దేవుడిచ్చిన వరమని వైఎస్సార్ సిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తోటవాడ గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా నిరుపేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించి తద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, టిడ్కో రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లోకి వైద్యులను పంపించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయించి పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కంకణం కట్టుకున్నారన్నారు. ఈ శిబిరంలో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రి నుంచి ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ వి.సౌమ్య, డాక్టర్ ఆర్.మాధురి, బూర్జ పిహెచ్‌సి డాక్టర్ రాజశేఖర్, గుత్తావల్లి పిహెచ్‌సి డాక్టర్ రమ్య వైద్యసేవలు అందించారు. ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రసాదరావు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో సూపర్‌వైజర్ పద్మ, శంభాన సూర్యనారాయణ, వైద్య సిబ్బంది మజ్జి అప్పలనాయుడు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు సహకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణనాయుడు, సర్పంచ్ ఆనందరావు, ఎంపీటీసీ గుండు సుధాకర్, సర్పంచ్ ఆనందరావు, ఎంపీటీసీ గుండు సుధాకర్, ఉపసర్పంచ్ జి.వెంకటరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, ఎంపీడీఓ రవీంద్రబాబు, తహశీల్దార్ ఎస్.రమణారావు, వైఎస్సార్ సిపి నాయకులు నాగేశ్వరరావు, బొడ్డేపల్లి నాగరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, 104 సిబ్బంది, పెద్దలు పాల్గొన్నారు.

# గురండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం గురండి గ్రామంలో శుక్రవారం గ్రామ సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలని ఆమె కోరారు. అలాగే శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఆరోగ్య తనిఖీలు జాగ్రత్తగా చేయాలని వైద్యాధికారులకు సూచించారు. దేశంలోనే పేదల ఆరోగ్యం కోసం ఇంటింటికి వైద్యులను పంపించే ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమే అని అటువంటి జగనన్నకు తోడుగా మనం ఎప్పుడు ఉండాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. అలాగే పేదల కోసం ఆరోగ్యశ్రీ గ్రామస్థాయిలో విలేజ్ క్లీనిక్‌లు, పిహెచ్‌సిలు, మెడికల్ కాలేజీలు ఇలా ఎన్నో రకాలుగా పేదల ఆరోగ్యం కోసం నిత్యం ఆలోచించే ముఖ్యమంత్రి మన జగనన్న అని ఆమె అన్నారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట గురండి సర్పంచ్ కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావులతో పాటు పలువురు మండలస్థాయి వైకాపా నేతలు, కార్యకర్తలు, వైద్యాధికారులు వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామ వలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.



# హెచ్ఎంకు ఎంఈఓ ఆదేశం

వంగర, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలో కొప్పర కొత్తవలస పాఠశాల పనులు సత్వరమే పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారి వై.దుర్గారావు ఆ పాఠశాల హెచ్ఎంకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆ పాఠశాల పనులు అర్థాంతరంగా నిలిచిపోవడంతో శుక్రవారం ఎంపీపీ, ఎంఈఓలు పాఠశాలను సందర్శించారు. అర్థాంతరంగా నిలిచిన పాఠశాల పనులను పరిశీలించి మిగులు పనులను సుందరంగా తయారు చేయడానికి వెంటనే పనులు పూర్తి చేయమని హెచ్ఎంకు సూచించినట్లు దుర్గారావు తెలిపారు. అంతే కాకుండా ఆ పాఠశాలకు మూడు తలుపుల పనులు పూర్తి చేయాలని కోరినట్లు ఆయన చెప్పారు. అదే విధంగా అర్థాంతరంగా ఉన్న పనులు సకాలంలో పూర్తి చేసేటట్లు చూడాలని హెచ్ఎం జనార్ధనరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పలనాయుడు పాల్గొన్నారు. అంతే కాకుండా ఎంఈఓ దుర్గారావు కొండ చాకరపల్లి ఎంపీపీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నాల్గవ తరగతి విద్యార్థులను ఆయన పలు ప్రశ్నలు వేశారు. ప్రశ్నలకు విద్యార్థులు సమాధానం చెప్పినట్లు తెలిపారు. పాఠశాలలో పరీక్ష పేపర్లను వెంటనే దిద్ది మార్కుల ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించి తల్లిదండ్రులతో ఇంట్రాగ్రేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేయమని సూచించారు. పాఠశాలలో హెచ్ఎం నాగరాజు, కనకారావులు హాజరైనట్లు తెలిపారు.

# ఉత్తమ పెర్సిస్టెన్సీను నమోదు చేసిన టాటా ఏఐఏ

సరుబుజ్జిలి, అక్టోబర్ 6, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ జీవితబీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ (టాటా ఏఐఏ) భారతీయ జీవిత బీమా కంపెనీలలో అత్యుత్తమ కార్యాచరణ పనితీరును నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2024 మొదటి త్రైమాసికం కోసం కంపెనీ పరిశ్రమ-ఉత్తమ పెర్సిస్టెన్సీ రేషియోని 5లో 5 కోహోర్ట్‌లలో నమోదు చేసిందని టాటా ఏఐఏ లైఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ సంజయ్ అరోరా చెప్పారు.

# బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరణ

కొత్తూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



ఇటీవల బార్ కౌన్సిల్ న్యాయవాదులు సంక్షేమ నిధి పేరుతో 20 రూపాయల స్టాంప్‌ను రిలీజ్ చేస్తూ ప్రతి చిన్న పిటిషన్‌లకు కూడా స్టాంప్ అతికించాలని నిర్ణయం చేయడం ఏకపక్ష ధోరణి అని ఈ నిర్ణయం వల్ల కిందిస్థాయి ట్రయిల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న జూనియర్ న్యాయవాదులకు, కక్షిదారులకు చాలా నష్టదాయకమని ఇటువంటి ఏకపక్ష చర్యలు నిరసిస్తూ కొత్తూరు బార్ అసోసియేషన్ శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపింది. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.అప్పారావు, వి.సుధాకరరావుల ఆధ్వర్యంలో న్యాయవాదులు ఎ.ధర్మారావు, సిహెచ్.రవికిరణ్, ఆర్.ఉమామహేశ్వరరావు, జి.ఫల్గుణరావు, ఎస్.హరిబాబు, వి.ఫల్గుణరావు, టి.కృష్ణారావు, సిహెచ్.ప్రసాద్ తదితరులు పాల్గొని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఐఎల్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కార్యదర్శి ఎం.అప్పారావు మాట్లాడుతూ ఇటీవల ఎన్ఐఎ గురించి వారు న్యాయవాదులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అలాగే ఇటీవల మీడియా సంస్థలపై కూడా దాడులు చేయడాన్ని స్వేచ్ఛని హరించడమే అని కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఎ ద్వారా భయపెట్టి వాక్ స్వాతంత్ర్యాన్ని మీడియా స్వేచ్ఛని హరిస్తుందని ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమని ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడం ప్రజాస్వామ్యం కాదని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల శ్రీకాకుళంకు చెందిన సీనియర్ న్యాయవాది కిలారి ఈశ్వరరావుపై ఎన్ఐఎ దాడులు చేయడాన్ని జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు




పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగమేళా కార్యక్రమానికి పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభాతవార్త-పాతపట్నం



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పాతపట్నం మండలం తిడ్డిమి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రభాతవార్త-పాతపట్నం

07-10Pg10fVS:Layout 1 1/1/02 6:34 AM Page 1






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.